ఓమ్

శ్రీరామాయణసారము.

ఇది

వారాణసి సెంట్రల్ హిందూకాలేజి బాలురకు

అనుకూలము [illegible] గాఁజే

నాంగ్లేయభాషలో [illegible] గ నుడువఁబడి

పర్లాకిమిడి ఎస్టేటు ఎంజినీరు

వి[illegible] గోపాలయ్య, బి. ఏ., బి. సి. ఇ.

[illegible]

టి. రామచంద్రరావు, బి. ఏ., బి. యల్. గార్లచేత

నాంధ్రీకరింపఁబడి

వసంతా ఇన్‌స్టిట్యూట్ సభవారిచేఁ

ప్రకటింపఁబడినది.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్సువారిచే

ముద్రితము.

1912.

PRINTED AT THE AUDISARASWATI NILAYA PRES
323, Tiruvatlyur High Road, Madras.

పీఠిక

"థియసాఫికల్ సొసైటి" యను నామమునఁ బ్రసిద్ధిఁ గాంచి లోకమునం దన్ని దేశముల యందును వ్యాపించి యుండు దివ్యజ్ఞాన సమాజమునకుఁ బ్రస్తుత మగ్రాసనాధిపత్యము వహించి లోకమునకుఁ బెక్కువిధముల మహోపకారము చేయుచుఁ గీర్తి వహించి యుండు శ్రీమతి ఆనిబీసెంటు దొరసానిగారు హిందూదేశపు బాలుర యభివృద్ధిఁ గోరి శ్రీవారాణసీ క్షేత్రమున "సెంట్రల్ హిందూ కాలేజి" యనునట్టి యొకగొప్ప కళాశాల నేర్పఱిచి యున్నవా రని యనేకులకుఁ దెలిసియే యుండును. ఆపాఠశాలను స్థాపించుటకు ముందు మనదేశమునం దెల్లయెడల ననేకములగు పాఠశాలలు స్థాపింపఁబడి యాంగ్లేయభాషయు లౌకికశాస్త్రములును విశేషముగ బాలురభ్యసించుచుండియు, నాపాఠశాలలయందుఁ బరమార్థవిషయములు కొంచెమైనను వారికి నేర్పకుండుటచేతను, గొన్నిపాఠశాలలయందు ఆర్యమతమునకు విరుద్ధములగు విషయములను బోధచేయుటచేతను, సామాన్యముగ హిందూబాలురకు మతాభిమానము లేకపోవుటయే గాక కొందఱకుఁ దమ మతమునందు ద్వేషబుద్ధియుంగూడఁ

బుట్టుటంజూచి యెంతయుఁ జింతించి బాలురకు తమతమ మతసారమును యుక్తియుక్తముగఁ జిన్నతనముననే బోధించక పోయినయెడలను, బాలురకు మంచి ధర్మములను గఱపి వారలచే వాని ననుష్ఠింపఁ జేయనియెడలను, మంచిస్వభావము, సౌశీల్యము, ఉదారగుణములును బాలురయందు దృఢపడుట యసాధ్యమని యెంచి యిప్పటి విద్యాభ్యాస పద్ధతులయందుండు నీగొప్పలోపమును సవరించు నుద్దేశ్యముతో నీపాఠశాల బహుప్రయత్నముతో నేర్పాటు చేసిరి.

అందుఁ దక్కిన గొప్ప కళాశాలలయందు విద్య నేర్పు రీతిని నాంగ్లేయభాషయందును, పాశ్చాత్యుల పద్ధతుల ననుసరించి యనేక ప్రకృతిశాస్త్రములయందును విద్య బాహుళ్యముగ నేర్పుటయేగాక సంస్కృత భాషయును సనాతన ధర్మము అనఁగా హిందూమత సిద్ధాంతములును, కర్మములును, ఆచారములును, వానికి మూలములగు కారణములును బాలురకుఁ జక్కఁగ నేర్పఁబడుచున్నవి.

మఱియు నా సనాతనధర్మములు బాలురకు బోధచేయుటలోఁ దమతమ యాచారములను, దమతమ సిద్ధాంతములను దానవలంబించుచు నితరులయాచారములను

గాని సిద్ధాంతములను గాని ద్వేషించక యాదరించవల యు నని నొక్కి చెప్పుచు మతవైషమ్య మనునది వాసన గూడ లేకుండఁ జేయుచున్నారు. ఆదలును భగవద్భక్తి, రాజభక్తి, పెద్దలయందు గురుత్వము, తోడి వారలయం దనురాగము, చిన్నలయందును, బీదలయందును గరుణ యుఁ, బరోపకారబుద్ధియు, భూతదయయు నభ్యసించుచు దేశాభిమానము, మతాభిమానమును వృద్ధిచేసికొనుచుఁ బెద్దవారలైనపుడు దేశాభివృద్ధి కొఱకుఁ బాటుపడుటకు యోగ్యులగుటకుఁ బ్రయత్నపడుచున్నవారు.

ఇంతియగాక హిందువులచేఁ బవిత్రములని యెంచఁ బడు నితిహాసగ్రంథములగు శ్రీమద్రామాయణ మహా భారతములనుండియు నాచారవ్యవహారములం దెల్పు నితర గ్రంథములనుండియు సారమంతయు గ్రహించి బాలుర మనంబుల వికసింపఁజేయునటుల, వారలయందు దేశాభి మానము, మతాభిమానము, సదాచారము, సద్ధర్మాను ష్ఠానము లోనగునవి వృద్ధిచేయునటుల, అనిబెసెంటు దొర సానిగారు పైని పేర్కొనఁబడిన విషయములను వేఱువే ఱుగ బాలుర కుపన్యసించియున్నారు. ఆగ్రంథములయంద లి విషయములు బాలురకు మాత్రము గాదు. బాలురకు వృద్ధులకు స్త్రీలకుఁ బురుషులకును విశేష జ్ఞానదాయక ములై వెలయుచున్నవి. అందు శ్రీమహాభారత విషయ

మును గుఱించి వారిచ్చినయుపన్యాసము లాంధ్రభాష లో “ భారతసార ” మనుపేర ముందే ప్రకటింపఁబడియు న్నది. రాజశ్రేష్ఠుఁ డగు శ్రీరామచంద్రుని చరిత్రము నుండి తెలియఁదగు నుత్తమధర్మములను వెల్లడిచేయుచు శ్రీమద్వాల్మీక రామాయణము ననుసరించి యామె యి చ్చిన యుపన్యాసములను దెలిఁగించిన నాంధ్రదేశజనుల కెల్ల నత్యంతోపయోగముగ నుండు నను నమ్మకమున నిప్పుడీగ్రంథమును బ్రచురించుచున్నారము. అందలి కథా స్వారస్యము మాత్రము గాక యందలి నీతులను సయిత మెల్లరు చక్కఁగ గమనించి యందలిధర్మములను అభ్య సించి చదువరు లందఱు మేలు పొందుదురు గాక.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీ రామాయణ సారము.

శ్రీ పరమేశ్వరాయ నమః

శుభమస్తు.

శ్రీ రామాయణసారము

అవతారిక.

క. శ్రీలీలాభావిత మై
మూలప్రకృతి పరిణామముల నేడింటం,
గీలుపడు ప్రపంచములోఁ
గ్రాలుచిదానందసత్ప్రకాశు స్మరింతున్.

చ. మలినము గాని భక్తిగిరిమన్ గురునాథుని విఘ్ననాథునిన్
నలువ సరస్వతిం గమలనాభు సలక్ష్మి మహేశుఁ బార్వతిన్
దెలచి పరాపరజ్ఞులగు దివ్యజగద్గురులం దలంచి మం
గళకర కావ్యకన్యకలఁ గన్నకవీంద్రుల నెంచి కూరిమిన్.

ఆ.వె. అనివసంతమాంబ యాంగ్లేయ భాషలో
భరతవర్షబాల బాలికలకుఁ,
దెలివియును గుణంబు - సలర రామాయణ
సార మొత్తి పలికె జనులు నమ్మ.

ఆ-వె. విశరకారణముల విలసిల్లియాపుస్త
కమునఁ దేఱి తోఁచు విమలబుద్ధిఁ
దెలుఁగుచిన్నవారు తెలియంగనడువంగ
వ్రాయువాఁడ దాని వచనసరణి.

శ్రీకాశీక్షేత్రమున నార్యబాలకుల కొక్కకలాపాఠశాల కలదు. దాని ననివసంతమాంబ యనునాంగ్లేయస్త్రీరత్నము స్థాపించెను. అందు భారతవర్ష బాలురకు నైహికాముష్మికఫలములఁ బొందించు విద్యగఱపిన నేర్చి సంతుష్టహృదయులై పిల్లవాండ్రుల్లసిల్లుదురు. కరుణానిధియు విద్యానిధియు నగునాయుపాధ్యాయ పెనుచుచుండఁ బెరిగిపెద్దలై బిడ్డలు దృఢశరీరములఁ జెలువారుచుఁ జక్కనిగుణముల సాగియుచుందురు.

శిష్యులు తన్నుఁజుట్టుకొని కూరుచుండియుండ నొక్క సమయమున ననివసంతమాంబ వారికి భారతసారమును దెలిపి యందలి తత్త్వార్థముల వారిమనసుల కలవియగునట్లు కొన్నింటిని విశదముగా నెఱింగించిన సత్కథవిని బాలురు ప్రమదమునఁ గ్రాలిరి. ఆమీఁద రెండుసంవత్సరములు గడచిన రామాయణమునందలి సారాంశములఁ గఱపెను. తత్క్రమం బెట్టిదనిన.

ఉపోద్ఘాతము.

వత్సలారా! రెండుసంవత్సరములకుఁ బూర్వము లోకమునందలి యుత్తమగ్రంథములలో నొక్కటియగు మహాభారతమును బఠించితిమి. ఇఁక నిప్పుడు రామాయణమును జదువుదము. ఇది యార్యావర్తమునందలి యితిహాస పురాణములలో రెండవది. ఈరెండుగ్రంథములును బండితులు రచించిన యితరార్యగ్రంథములకంటె నుత్తమములై మేలుబంతులన స్పష్టముగఁ దోఁచుచుండును. వేదములును మనుధర్మశాస్త్రమును బండితులకు నుత్కృష్టములగు ప్రామాణిక గ్రంథములయ్యు సామాన్యజనులకుఁ దమంతటఁ దా ముపయుక్తములుగావు. పండితముఖ్యులకే ప్రయోజనకములగును. అట్లుగాక రామాయణమహాభారతములు భరతఖండమున నెల్లరకుఁ బ్రమాణములు. అవిరెండును స్త్రీపురుషులయు, బాలవృద్ధులయు నడవడికలందుఁ బెనంగియుండును. వారివర్తనములం బొంది పొసఁగియుండును. తల్లులీకథల బిడ్డల కెఱింగింతురు. గురువులు శిష్యులకుఁ గఱపుదురు. పెద్దవారు చిన్నవారికి నేర్పుదురు. పిల్లలందఱు బాల్యమునుండి యీకథానా

యకులను బిడ్డియమిత్రులుగ భావించుచుండ జనులును
వారలంబోలెం దామును సాత్త్వికమోదముల ననుభవిం
చుచుం బెరుగుదురు.

౨. ఇట్టి రెండు పుస్తకములును జనుల కాదర్శా
ర్థములై యుండియు నవి పూర్వమునందువలె నీకా-
లపుజనుల శీలములను జక్కచేయుటయం దంతసమర్థము
లుగ నుండలేదు. జనుల శీలముల నీయితిహాసములు నే
అపు బోధనలకు ననుకూలములుగాం జేయుచున్నను భరత
ఖండ ముద్ధృత కీర్తిని వహించును. ఈగ్రంథములు
సదాచారనిదర్శనములు. వీనియందుం బెద్దలనుం బిన్నలనుం
బతులకుం బత్నులకుం దల్లిదండ్రులను బిడ్డలను నన్నద
మ్ములకు నక్కసెల్లెండ్రకు మిత్రములను శత్రువులనుం దగి
నలోకవ్యవహారధర్మములు పొందుపడి నిదర్శనముల
ములుగం జూపట్టును. ఈరెంటిలోను మహాభారతమునకం
టె మిక్కుటముగ రామాయణమునం గనంబడును.

మహాభారతము ద్వాపరయుగాంతకాలము ప్రక
టించు చిత్రపటము. అందలి కథయుం జెనది. అప్పటిజ
నుల వర్తనములు పలువాయలం బడిపోయియుండెను. అ
ప్పటిజనులు పలుత్రోవల పోవుచుండిరి. అప్పుడు వారి
మనోవృత్తులు చిక్కుపడి వివిధ మాలినతం బొందియుం

మును. పుస్తకమంతయు నాధునిక నాటక మట్లుండును. అందు నెందును మేలుగీడులు గలిసి యుండును. దాని యందు నకలంక చరిత్రుఁడగు భీష్ముఁడొక్కఁడగు దక్కఁ దక్కిన వారలలో నొక్కఁడేనియు సత్పురుషలక్షణము లకు సంపూర్ణముగ నిదర్శనముగ నొప్పఁడు. వారిలో న మానుషమగు కృష్ణావతారమును జెప్పరాదు. కృష్ణుఁడు మహాసియుఁడు. శ్రీకృష్ణుని వేఱువేఱుగ వలయును. మిగిలి నవారందఱియందును సుగుణదుర్గుణములు గలిసియుం డును. కావున మహాభారతము బుద్ధికుశలత గలిగి పాప మునకును దానివలని దుఃఖమునకును సంబంధము తెలిసి కొననేర్చిన వివేకవంతులకే యుచితమగు కావ్యము.

3. రామాయణ మట్టిదిగాదు. ఇది చిక్కులఁ బొర యదు. కుటిలవర్తనులుగాని వీరుల వ్యాపారములఁ బోలి చదువరులకుఁ దెల్లమగుచుండు. ఇందుదహరించిన స్త్రీపురుషుల లక్షణములు స్పష్టములు. ఒక్కనిచారిత్ర మనుసరింపఁ దగియుండు. వేఱొక్కని నడవడి నింద్యమై చేయరానిదై యుండును. ఇందు వేఱుపడి మేలు మేలేయాగు ను. కీడు కీడేయగును. సితాసితములు ప్రత్యేకించి కనఁబడును. గుణసంకరములు లేవు. ధర్మాధర్మములు మూర్తీభవించి మహాశక్తిమంతులఁ జేసియుండును. బాలుర కొక్కవిరుసి

చరిత్రము మనోజ్ఞమయి యభ్యాసమునకుం దగి యుత్సా-
హమును గలిగించును. వేఱొక్కని చరిత్ర మసహ్యము పు-
ట్టరానిదై యుండును. పంకజముఖియగు సీతవంటి సద్గు-
ణగ నింపును సొంపును గల కోమల స్త్రీరత్నమును భరత-
ఖండ స్త్రీలకు నొండెడ దొరకునే. రాజ్యమునందభిరాముఁడగు
రాఘవుని యేలుబడిఁగడవ నార్యరాజుల కలవియే. అన్న-
యుఁడు రామునియందు నిలిపిన భ్రాతృభక్తికంటె మేలై-
యి తమ్ములు నడుచుకొనఁదగు ధర్మము భరతఖండమునను
సోదరులకుఁ గనఁబడునే. ఇంతయేల యీ సీతారాముల కథ వి-
నంతన యీయార్యజనులు పులకితగాత్రులు గాకుందు-
రే. తన్నామోచ్చారణమే శ్రుతిగాఁ దచ్చరిత్రములు
శ్రవణానందగానములుగా స్ఫురించి జనులమనస్సులకుఁ
ప్రియంబులగును. ఇట్లు రామాయణమును జదివి సులభ-
ముగఁ దెలిసికొని యీతెలివి నలవాటునకుఁ దేవచ్చు.

౨. జను లభ్యసింపఁదగు ధర్మముల నెన్నింటినో
గాక యీగ్రంథములవలన వేఱొక్కప్రయోజనము
గలదు. దానిని మఱువరాదు. పూర్వకాలమున భరతఖండ-
మునందలి నాగరికావిషయములం జూడఁగోరునెడల
యీయుత్తమకావ్యములే ముఖ్యములగు నాధారములు.
వీనిలో నప్పటి దేశములస్థితియు, జనులయోగక్షేమము-
లును, గృహధర్మములు, జనులయాచారములును, నా-

చిత్తవృత్తులును, నానావిధసుఖదుఃఖములును, భావివిషయక్రమమును గనఁబడును. కావున నట్టివిషయములచేఁ గలుగు దేశకాలజనలక్షణజ్ఞానమును బట్టి పురాతన భారతవర్షమును జూడఁగోరువారికి జీవమూర్తియైన చిత్రపటమును విడిచి వన్నెలు వ్రాసి వర్ణసంకరమైన పటములను జూచుచున్నట్లగును.

౫. అట్టిలోకోత్తర మహిమల రాజిల్లు గ్రంథములలో నొక్కదానిని బూర్వము చదివితిమి. ఇఁక నిప్పుడు రామాయణమును జదువవలయును. ఈగ్రంథమును బఠించిన ఫలము మనకు సార్థకముగుఁగాక. ఒక్కొక్కపురుషుని స్త్రీని గుఱుతించి తద్గుణములఁ బరీక్షించి చూతము. దానిచేఁ బొందఁదగు జ్ఞానమును దెలియుదము. ఆతెలివి యిప్పుడు మనకేర్పడియు క్రమముగ నెఱయు నగుయుదముగాక.

౬. ఏ కాలమునందో రామాయణమహాగ్రంథ మెట్టి సందర్భమున రచియింపఁబడెనో యని విచారించి చూడవలయును. ఒక్కనాఁడు వాల్మీకిమహాముని నారదమహామునిఁ జూచి యిట్లనెను. సర్వజ్ఞా! భూలోకమునఁ బరిపూర్ణుఁడును, ధర్మజ్ఞుఁడును, కృతజ్ఞుఁడును, సత్యవ్రతుఁడును, శమదమాదిగుణసంపన్నుఁడును, బుద్ధిశాలియును నగు పురుషుండు గలఁడా? యని యడిగిన నారదుం డిట్లనియె. అట్టివాఁడు గలఁడు. అతఁ డిక్ష్వాకు మహారాజవంశమునఁ బుట్టెను

రాముఁడను రాజకుమారుఁడు. ఆభూకాంతుఁడు క్షమావంతుఁడు. నియతాత్ముఁడు. వివేకభూషణుఁడు. విపులకల్యాణవిగ్రహుఁడు. మహాబలశాలి. రణమున శౌర్యనిధియయ్యు లోకరక్షణమున శాంతనిధి. పరిజన ప్రియమాన్యుఁడు. అని కొనియాడి సంక్షేపముగ రామచరిత్రము నెఱింగించి వారక్కాలమునఁ బ్రజలకుఁ దాఁ బ్రీతిగా పిలిచి న్యాయమునను గనికరమునను రాజ్యము పాలించిన విధమును వర్ణించెను.

2. అప్పుడు దేశమునఁ గఱవులును, వ్యాధులును లేవు. వహ్నిబాధలు, వఱదబాధలు గనఁబడవు. బిడ్డల చావులు తలిదండ్రులెఱుంగరు. పతులమరణములు సతులెఱుంగరు. ధనధాన్యము లెల్లయెడల సమృద్ధములై యుండుఁగావున క్షుద్భయంబును జోరభయంబును లేవు. అని శ్రీరామచంద్రుని రాజ్యస్థితిని నారదముఁడు మేలుగా రువర్ణనల వర్ణించెను. ఇదియుత్తమరాజ్యముల భాగ్యము. వానియందు రాజులు ప్రజలును ధర్మమునకుఁ గట్టుపడి సర్వజనసౌఖ్యమున శ్రద్ధగలిగి వర్తింతురు. ధర్మము వర్ధిల్లిన నర్థము వర్ధిల్లును. అర్థసంపద దేవతానుగ్రహమునఁ గలుగు. ధర్మపరాయణులై యుదారచిత్తముల నడుచు జనులుండు దేశమునందట్టి దేవతానుగ్రహము గలుగును. అట్లులేనిచో దేశము క్షీణించును. అన్యదేశములతోఁ

చులందూఁగనేరదు. ఆక్షీణతకు జనులే కారణము. మరల నాదేశ ముత్తమపదవికి రావలయునని జనులు ధర్మమున నడువవలయు. ధర్మమునందే భాగ్యలక్ష్మి నిలిచివర్ధిల్లును. వేఱొకచోట నిలువనోపదు. కావున భారతకుమారులారా! భారతఖండమునకు నభివృద్ధిగలుగునేని మీమూలముననే కావలయును. మీరు పెరుగను బెరుగను ఉదారవర్తనులరై ధర్మమున సహితులేని మీకును దేశమునకు నభివృద్ధియగును. అంతట మీదేశమును ఇతరదేశముల తో సంపత్తున సమానమగును.

ర. అట్లు నారదుఁడు వర్ణించిన రాజోత్తము రాజ్యమునందలి మహిమలచే నిండారుమనంబుతో వాల్మీకి యిచ్చవచ్చిన చోప్పున చనువాఁడెందును సౌందర్యముల నె చూచె. మనము రమణీయమయ్యె. కన్నులకుఁ బంధువులై మృగంబులు క్రీడించె. పక్షులుసంతోషమునఁ గలగవములఁ గూయుచుండె. ఇట్లు మనోహరవిషయముల ననుభవించుచు సంతసించుచుఁ జనియె. అందొక్కచోట క్రౌంచమిథునము వేడుకగాఁ గ్రీడించుచుండఁ గనియె. నిరపరాధములగు నాపక్షులలో గండుఁబులుఁగు నొక్కమ్మున నొక్కబోయ గూలనేసిన దానికి మరణమాసన్నమయ్యె. పెంటి శోకంబున మగనివలగొని తిరుగుచు విలపించె. కనికరము సత్పురుషుల లక్షణముగావున వాల్మీకి

పక్షిని గమనించి చూచి క్రూరవర్తనమును వెంటనె గాంచి దుఃఖము వచ్చినదియెఱింగి వేటకాని నిట్లు శపించె.

కం. మదమొప్ప నాటలాడఁగ
నదయుఁడవై యమ్ముఁబఱపి యండజమును గూ,
ల్చెదవో నిషాద యేసం,
పదయును నీకెన్నఁడేని పాల్పడకుండున్.

ఆశాపవచనములు గానార్హమును శ్రావ్యమునునగు శ్లోకముగఁ గుదిరె. అంత బ్రహ్మ ప్రత్యక్షముగ వచ్చి, ఋషివరా! నీవు రామచరిత్రమును చెవులకింపగు ఛందంబునఁ గీర్తింపుము. నీకావ్యము పర్వతములు సముద్రములు నుండు నంతకాలము నిలిచి లోకులకుఁ బ్రియమై యుండు. ఇట్లు కరుణావాత్సల్యరసభరితమగు ఋషిమనంబున నుదయించిన గానామృతము రామాయణము. ఆ కావ్యముఁ బఠించునపుడెల్లెడలఁ బ్రేమయుఁ గరుణయుఁ బుట్టుచుండును.

౯. వాల్మీకి కావ్యమున కిట్లు ఛందస్సు కుదిరినది. ఛందస్సొక్కటియే చాలదు. కావ్యవిషయములను గూడ సమకూర్చవలయును. అందులకై యాతండు కూరుచుండి సమాహితచిత్తుఁడై తపంబొనరించె. కొంతకాలమునకు నంతర్దృష్టి వికసించినఁ దన యెదుట నున్నట్టులు సీతా-

రామలక్ష్మణాదశరథులను, కౌసల్యాసుమిత్రా కైకలను, రాజ్యమునఁ దక్కింగలవారిని గనియె. ఒక్కొక్కరు నిక్కంబున నెట్టులుండెనో అట్టులునవ్వుచు, మాటలాడుచుఁ దమతమ వర్తనములతోఁ గనఁబడెను. అట్లు కనఁబడిన కథాంశముల వాల్మీకి చక్కఁగ గమనించె. ఎల్లవిధంబుల జరిగినది జరిగినట్లు తోఁచె. అది యెట్లనిన నింద్రియగోచరములగు స్థూలపదార్థముల నెల్లనిండి యంతర్భూతమై వానికి వెలుపలను గొంత వ్యాపించి సూక్ష్మమగు నాకాశముగలదు. ఆయాకాశమందు సూక్ష్మములుగ నేర్పడి ప్రపంచములో జరుగుసంగతులెల్ల నిలిచి యెల్లప్పుడుండును. ఆసూక్ష్మరూపములుగ నున్న రామాయణచిత్రములను వాల్మీకిచూచెను.

౧౧. జ్ఞానోదయమునకు రెండుమార్గములుండు. గ్రంథపఠన మొకటి. ఎఱుకగలవారు సేకరించిన జ్ఞానమును వారుగ్రంథరూపముగ రచించి యెఱుకలేనివారి కుపయోగ్యముగఁ జేయుదురు. ఆగ్రంథములంజదివి జనులు జ్ఞానము సంపాదింపనగు. జ్ఞాననేత్ర పరిపాకము రెండవమార్గము. మనము నేత్రేంద్రియముచే గోచరములగు వస్తువులను జూచి వానిస్వరూపమును గ్రహించువిధమున జ్ఞాననేత్రమును వికసింపఁ జేసికొని మనము కోరువిషయముల నన్నింటిని స్వతంత్రముగ గ్రహింపవచ్చును. రెండవమార్గ

మెంతయో కష్టతరమయ్యెను నదియు రెండింటిలో మేలైనది. రెండవదానికి మొదటిమార్గము త్రోవ. పుస్తకములఁ జదివి కొంత తెలివిని సంపాదించిన పిమ్మట జ్ఞానదృష్టిపరిపాకము కొఱకుఁ బాటుపడి దానిని సాధింపవలయును. ఉజ్జ్వలమతులైన పండితులుచూచి యనుభవించి మనకుఁ జెప్పియిచ్చిన జ్ఞానమును మనము నేర్చి యనుభవించినఁగాని ప్రయత్నపూర్వకముగ ద్వితీయమార్గమున నడువ నేరము. ఇట్లు నడువ నడువ నంతరింద్రియము వికసించును. సర్వమును నెఱుంగనేర్తుము. అంతట గ్రంథములసహాయముఁ గోర నక్కఱ లేదు.

౧౧. ఇవ్విధమున యోగదృష్టిచే రామకథను జూచి ఛందస్సును గుదుర్చుకొని వాల్మీకి రామాయణమును రచించె. దానికథ నిరువదినాలుగు వేల శ్లోకములుగ రచించి వానినేనూఱు సర్గములుగ భాగించి యేడు కాండములుగఁ జేరిచి గ్రంథమును ముగించెను.

౧౨. గ్రంథము ముగించియు నది జగముల వెలయుటెట్లు? లోకప్రకటనమున కుపకరణము లెవ్వియని వితర్కించెను. ఇప్పుడు చేతవ్రాసియు నచ్చొత్తించియు గ్రంథములఁ బ్రకటించిన వానిని గన్నులఁజూచి చదివి విద్యను గ్రహింతురు. అప్పు డట్లుకాదు. పండితుల ముఖంబుల

నుండి వెలువడి విద్య పామరుల చెవుల సోఁకఁగా వారు విద్యనేర్చుచుండిరి. కావున వాల్మీకి సజ్జనుల సభలయందు నీకావ్యము నెవ్వరుపఠించి పాడి ప్రచురముచేయుదురో యని తలపోయుచో నిద్దఱు మునికుమారులు వచ్చి యమ్మునిపాదంబులకు మ్రొక్కిరి. వారు కుశలవులు. వారన్నదమ్ములు. వారు రాముని కుమారులయ్యు నాసంగతి నెఱుఁగరు. ఈవింత యెట్లు కలిగె? దీనికిం గారణమే మి? అనిన దాని నుత్తరకాండమునఁ దెలిసికొనియెదము. వారు సంగీతవిద్యాకుశలులు. మధురస్వరముగలవారు. కావున నామునివరుఁడు తనచేసిన యద్భుతకావ్యమును వారికిఁ గఱపెను. ఆసోదరులు చనిచని మునిజనసభలను, బ్రాహ్మణగోష్ఠులను, సజ్జనసంఘములను రామాయణమును బాడిరి. ఇట్లు క్రమమొప్పఁ బాడుచు నయోధ్యను జేరి పురవీథులఁ బోవుచుండ నాపురంబును నుజ్జ్వలవైభవంబున నేలుచుండిన శ్రీరామచంద్రుఁ డాయమడబిడ్డలం గనియె. కనినంతన గోమలసుందరాకారులును, వినయాలంకారులును నగు నాకుమారులయందు రామునిహృదయంబు చిక్కె. రాజవరుండు వారలం గొలువునకు రప్పించి వారిగానమును వినఁగోరిన వారు పాడిరి. రాముని జననంబును, రమణీయచరితంబును వానిపొందిన దుఃఖములును, వానికిం జేపడిన యలజడులును బాటల

యుంచుఁ బాడిరి. సీతా లక్ష్మణ భరత [illegible] గానము సేసిరి. ధానాయకులగు [illegible] ల నిట్లు పాడిన విని యయ్యయోధ్యా [illegible] తప్పవేయుక పాడుచుండిరి. వారు [illegible] కుమారు లయ్యు రాజచిహ్నములు [illegible] సభ్యులు తలంచి వింతపడిరి.

౧౩. ఆకుమారులు రాజసభలోఁ బాడిన రామా యణమును వినుటకుఁ బూర్వమా [illegible] కుఁ గారణములను, నాకారణములను [illegible] మును గొంతవిచారించిచూతము. శ్రీరాముఁడు [illegible] మున కేమికారణము? ఆకాలమున [illegible] యుండెనో యనియనుగుదు [illegible].

౧౪. శ్రీరాముఁడు త్రేతాయుగమున [illegible] రాజ్య పాలనము చేసెను. ప్రపంచసృష్టి మొదలు [illegible] దనుక వ్యాపించు కాలపరిమాణమును గాని దేశమునకు [illegible] యము మొదలు దానికి [illegible] కాలపరిమాణ మునుగాని నాలుగు భాగములుగ భాగించిన నవి నాలుగు యుగము లగును. వానికి సత్య త్రేతా ద్వాపర కలియుగము లనిపేరులు. భారతఖండమునందు సత్యయుగము [illegible] రువాతఁ త్రేతాయుగమున నాలుగవపాదమున [illegible]

సుగ్రీవుఁడు భూమి నేలెను. రాముని నిర్వాణము కాఁగా ద్వాపరం బారంభించె. అమ్మెయి ద్వాపర యుగాంతమునఁ గృష్ణు డవతరించె. కృష్ణుఁడు భూలోకమున నుండి వెడలినప్పుడు కలియుగంబు ప్రారంభ మయ్యె.

౧౫. ఇఁక శ్రీరాముఁ డెవఁడని విచారించవలయును. రామచంద్రుఁడు వీరేంద్రుఁడు. రాజేంద్రుఁడు. అంతియగాదు. భగవంతుని యవతారము. సంపూర్ణ భగవదైశ్వర్యమునఁ శ్రేష్ఠుఁడయినవాఁడు. మనుష్యులందఱు భగవదంశ సంభవులే. సర్వజనుల హృదయములందుఁ బరమాత్మ నిలిచియేయున్నాఁడు. హృదయస్థుఁ డగు పరమాత్మయే మనలఁబుట్టికొలిపి యభివృద్ధి చెందఁదగును. పరిపక్వ స్థితికై ప్రేరేపించుచుండును. ఆపరమాత్మ చోదనమునకు లోఁబడి నడచిన భాగ్యవంతులమే యగుదుము. ఇది సకలజీవాత్మలకు సమానమగు ధర్మము. అవతారపూరుషు లంతకధికులు. అవతారములయందు భగవంతుఁడు మానవశరీరముఁ దాల్చి మఱుఁగుపడి యుండియు నాపురుషుల మహిమలచేఁ దన మహిమల వెలుఁగఁ జేయుచుండును. అస్మదాదులయందు నీశ్వరుని యంశము బీజమునఁ జెట్టుండునట్లు లడఁగియుండు. అవతారపూరుషులయందు నీశ్వరుఁ డవతరించి తన్నుఁదానే మానవని కాయమునకుఁ గనఁబఱచుకొనును. తన దివ్యగుణములఁ బ్రకటించును.

౧౬. ఇట్లు మనుష్యశరీరము నొంది యీశ్వరుండవతరించుటకుఁ బ్రబలకారణములుండును. లోకపరిపాలనమునకుఁ దోడుపడునవి ధర్మములు. వానికిఁ బ్రతికూలములగునవి యధర్మములు. ధర్మముఁ బ్రబలము చేయ నధర్మమును దుర్బలము చేయ నీశ్వరుండవతరించుట కొక కారణము.

యదాయదాహి ధర్మస్య గ్లాని ర్భవతి భారత,
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్.
పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే.

గీత. ౪ అ. ౭-౮ శ్లో.

క. ధర్మము దుర్బలమయిన న
ధర్మము మించినను దుష్కృతము లడఁపఁగ స
త్కర్మముల మనుప నిలుపఁగ
ధర్మముఁ బ్రతియుగముఁ బుట్టుదును నేన సదా.

సాధారణముగ నిది యవతారములకు ముఖ్యకారణమగును.

౧౭. దోషములను ఖండించుకొఱకును స్వామి [illegible] యవతారముల ధరించుచుండెను. ఇవ్విషయమున నొకసంశయము కలుగవచ్చును. సంసార ప్రవర్తనమునను [illegible] పరస్పర విరుద్ధములుగఁ దోఁచు శక్తులుగలవు. పరమేశ్వరు నుండి ప్రపంచమున వెలువడిన జీవులందును సర్వోత్కృ[illegible]

లన్నియుఁ బరిపక్వములు గావలయును. భూమిలో విత్తనముల నాఁటిన నవి మొలకలై పెరిగి చెట్లై పూచియు నప్పూవ్వులనుండి కాయలుగాచియుఁ బండ్లు పండించునట్లు ప్రకృతియం దీశ్వరాంశమను విత్తనము మొలిచి ప్రపంచ పాదపమై వ్యాపించి మానవ ప్రసూనములఁ బ్రసవించును. అందుండి యీశ్వరసమానములనఁదగు చైతన్యము లనుఫలంబులు పరిపక్వములగును. కావున మన మెల్లరము నీశ్వరస్వరూపులమే. అనఁగాఁ గ్రమక్రమముగ నీశ్వరులుగఁ బరిణమింపఁ గలవారము.

౧౦. పరిణామమునఁ జక్కఁగ సాగవలయుననిన రెండుశక్తు లవశ్యములు. పైచూపున కీ రెండును బరస్పర విరుద్ధములుగఁ దోఁచును. ఒకటి యనుకూలమై పరిపాకమునకుఁ బ్రోత్సాహకమును నగుచు. వేఱొకటి ప్రతికూలమై యడ్డుచేయునట్లు గనఁబడుచు. కానియట్లది ప్రతికూలము గాదు. ఇది సిద్ధము. ప్రపంచ పరిణామమునకు ననుకూల ప్రతికూలశక్తులు రెండు సమముగ సార్థకములు. ఎట్లనిన నిదర్శనములచేఁ దెలిపెద. బండిచక్రము నొక్కదానిఁ జూతము. అది భూమినంటక యుండిన దానిని సులభముగ గిఱ్ఱగిఱ్ఱఁ ద్రిప్పవచ్చునుగాని యాభ్రమణమున బండికి గమనము కలుగదు. చక్రము భూమిపై నిలువఁగా భూనిరోధము గలిగినంగాని చక్రభ్రమణమున

బండిసాగదు. నేలమీఁదనుండి బండినడపిన కదలదు. ఇట్లే సకలపదార్థములకును విరోధము ముఖ్యము. గాలిపైని [illegible] పినప్పుడు పడకగ ధరణి స్థిరముగ నిలిచినఁగాని [illegible] యెగురనేరము. లోకాభివృద్ధి నిగ్రహము [illegible] లోకపు ప్రవృత్తికి సహకారియగు నదియు [illegible] గాని దానినణఁచి యెదిరించినఁగాని [illegible] రదు. దీనిని జక్కఁగ నెఱుఁగుఁడు. [illegible] తు లేని భూమిపైఁబనుండినఁ గార్యసిద్ధిఁ గనుగొని [illegible] కొలఁదిఁ గాల్లుమోపి నేలను దొలఁగఁదో[illegible] పనియగును. తొలఁగద్రోయక [illegible] లేని మోశక్తి వికసింపదు. మోబుద్ధి [illegible] ర్మము వలని ప్రయోజనము మనసుచిత్తు [illegible] చుటయే. దాని నిగ్రహించి యో[illegible] ప్రయో[illegible] [illegible] యందలి దివ్యశక్తులు వెలువడి వికసింపును. [illegible] ప్రయోజనముఁ బ్రయోగమును గని [illegible] మేని మేలెట్లు కీడును దైవమున కనుగా[illegible] వగును. ఇదియే ధర్మాధర్మము లందలి రహస్యము.

౧౯. గరడీలో సాము నభ్యసించు నప్పుడు [illegible] ముఖన బలమును సంపాదింతురు. సంగడములు (లో[illegible] ను) జేతఁబూని త్రిప్పుచో వాని బరువునోర్చి [illegible] గాని కండలు బలియవు. పరుగు లిడుచో బంతు[illegible]

నష్టముల మించి దేహదార్ఢ్యమును బెంతురు. అట్లు గాక యుత్సాహము లేక సోమరి తనమున నూరకున్న బలవంతులగుదురే. దేహశ్రమంబుననే దేహశక్తి మించును. ఈవిధమునఁ బరిశ్రమంబునఁ బోరాడి పాపములకు లోఁబడక కడచిన నంతరాత్మ శక్తి వర్ధిల్లును. అధర్మమునకు లోఁబడిన నది మనుజుని గ్రిందికి దిగఁద్రొక్కును. అధర్మము నెదిర్చినప్పుడు దాని నిరోధముననే ధర్మము మీఱి జనుల యభివృద్ధికి సాధనమగు.

౨౨. అధర్మములకు జనులు లోఁబడిన నవి బలవంతములై పెరిగి నిర్భరము లగుచు లోకయాత్రను మరలింపఁ బ్రయత్నించు. ఆసమయముల ధర్మాధర్మముల న్యూనాధిక్యముల నెఱపి సరిచేయ నీశ్వరుఁడవతరించు. రెండియు నట్టివేళల సాధారణముగ సకలదుర్గుణము లొక్కనిఁ జేరి మూర్తిభవించు నట్లొక్కని నాశ్రయించి యున్నత దశ యుపసంపను. అతఁడే యవతార పురుషునకు విరోధియై పోరును. రామాయణకథయందు రామచంద్రుఁడు ధర్మస్వరూపుఁడుగను, రాక్షసేంద్రుఁ డధర్మస్వరూపుఁడుగను నేర్పడి యొకరితో నొకరు పోరిరి. ఇట్లు ధర్మాధర్మ స్వరూపు లొకరితో నొకరు పోరఁగా యుద్ధమున శ్రీరాముఁడు జయముగనెను. ఇట్లు ధర్మపక్షము జయించిన నసత్తగు నధర్మము నీశ్వరునంద వృత్తైనని తేటపడె

నో యనునట్లు రామునిచేత ప్రాణములఁ గోలుపోయి రావణుఁడు వైకుంఠమును జేరెను.

౨౧. ఇట్లు ధర్మసంస్థాపన మీశ్వరావతారముల కొక్కముఖ్యకారణముగాని యితరకారణములును గలవు. కొన్ని యెడల నీశ్వరుఁడు గురువై యవతరించి జ్ఞానోదయము గావించును. శ్రీకృష్ణావతారమున గురువై భగవద్గీతల నుపదేశముగావించె. ఆగీతాశాస్త్రమెంతయు వింతయై యిప్పటికిని లోకమున వెలయుచున్నది. మఱికొన్ని యవతారముల నీశ్వరుఁడు సద్గుణనిధియై లోకములకుఁ బ్రత్యక్షమగు విధివిధాన స్వరూపుఁడై దీపించును. రామావతార మిట్టిది. రామునిచరిత్రము విజనప్రదేశముల నొంటరిగ నుండు యోగులకును సన్న్యాసులకును దృష్టాంతము గామగాసి గృహస్థులై యుండి సద్గతినిగోరి ధర్మమార్గమున నిశ్చలముగ నిలువఁ బ్రయత్నించువారికి నైహిక సంబంధములందుఁ బుత్రుఁడై, భ్రాతయై, పతియై, ప్రభువై, యుద్ధవీరుఁడై చరింపఁదలంచు వానికి వారి వారి ధర్మముల నిరూపణము సేయు దృష్టాంతముగ నిలిచి రామచంద్రుఁ డొక్కొక్కసంబంధము నందలి మేలు తెఱంగు గఱపించుచును. ఆమహానుభావుఁడు పరాక్రమమందును లోకపాలనక్రమమునందు నుత్తముఁడై యెట్టులొప్పెనో యట్లే యింటి వ్యవహారములందును బౌరసాంఘిక వ్యవహారము

లందును మెప్పులఁబడసి ప్రకాశించును. అన్యోన్యో దార
గుణాను బద్ధులగు వంశ సంభవులంగను, దెగవారియందు
ను, నైకమత్యము తాండవమాడును. భారత వర్షమునం
దుఁ బురాణ ప్రసిద్ధులైన మహనీయులలో రామునిమీ
అఁజాలునతఁడు లేఁడు. లౌకికవర్తనంబుల మేలుబంతియై
రాముఁడౌదార్యమును బ్రకటించె. సద్గుణంబులందు రా
మునిమించువారు లేరు. మానవదశయం దున్నతదశ యిట్టి
దని రాముఁడే నిరూపించెను. సంసారము నందేయుండియు
దివ్య జ్ఞానము తోడ లోకమునఁ జరింపఁదగు మార్గ
మిట్టిదని వెల్లడిగఁ బ్రచురించిన దివ్యావతారము శ్రీరా
మావతారము.

౨౨. ఇల్లరకు దృష్టాంతమయ్యు ముఖ్యముగ
క్షత్రియ నిదర్శనముగ నుండ రాముఁ డవతరించెను. దా
నికిం గారణము ముందు తెలిపెదను. క్షత్రియులు తమ
బలశౌర్యములఁ బెడత్రోవలఁ బ్రయోగించి దొరతన
ముచేయు యోగ్యతను బోఁగొట్టుకొనిరి. సామాన్య బల
వంతులు లోకులఁ బీడించుట సహజమగునట్లు క్షత్రి
యులును లోకులఁ బీడించుచుండిరి. బాహుబలంబున
జగద్రక్షణముచేయక జగముల బాధపెట్టుచుండిరి. ఒరు
లమేలు పాటించి యుప యోగింపఁదగు స్వశక్తిని స్వప్రి
యోజనమున కుపయోగించిరి. "దుర్బలస్య బలంరాజా"

యనుట శక్తిమంతులగు రాజుల నీతి. బలహీనులను రక్షించుటయే బలవంతులకొప్పును. అదియే వారికిం గర్తవ్యము. అదియే వారికి ధర్మము. అబలులఁ బీడించుట యొప్పనిపని. ఇట్లు బాలురందఱును, దృఢగాత్రులు దుర్బలులకుఁ జెఱుపు రానీయక వారిని గాచుటమేలు తెఱంగు. కుఱ్ఱవానిం గొట్టు పెద్దవాఁడు శూరుఁడగునే? కాఁడు. పిఱికియే యగును. ధీరులగు బాలురు వానిని నీచునిగ భావింతురు.

౨౩. అట్లు బాహుబల దుర్వినియోగముచేఁ జెడిన రాజవంశములఁ బరశురాముఁడు శిక్షించి మొదలంట నఱికి నాశము చేసెను. ఈక్షత్రియకుల నాశముచేతఁ దమ బాహుబలంబుల దుర్బలులఁ బీడించి వధించు బలవంతులు దమ్ముమించు బలవంతులచేఁ జచ్చువారని పరశురాముఁడు క్షత్రియులకు బుద్ధిగఱపెను. ఇట్లు పరశురాముఁడు నిష్ఠుర శిక్షణంబున నేర్పిన పిమ్మట శ్రీరామచంద్రుఁడు క్షత్రియ ధర్మమూర్తియై పూనికతో నాధర్మముల మరలస్థాపింప నవతరించెను.

౨౪. ఇట్లు రామునందు నచ్చుపడిన ధర్మము రామాయణమును జదివి గ్రహింపవచ్చును. బాలకులారా! అచ్చటచ్చట దానిని నేను మీకుఁ దెలిపెదను. ఐనను ఆ ధర్మ మిప్పుడు భరతఖండమున క్షీణించి యున్నదనియు

దానిని మరల లేవనెత్తి స్థిరముగ నిలుపుట యావశ్యకమ
నియు నీప్రథమోపన్యాసమునఁ జెప్పకతీరదు. ధైర్యము
దేహదార్ఢ్యముఁ దాలిమియు, సహనము, శిష్టరక్షణము
న శ్రద్ధయు, దుష్టశిక్షణమునఁ జొరవయుఁ జాఱుకుఁదన
ము, గుండెపట్టు మొదలగు గుణము లీదేశము నుద్ధరింప
నవశ్యకములు. ఈగుణంబులు రామాయణమున లెన్నగఁ
దేటి కనఁబడును. ఈపౌరుషగుణములు పూర్వము వీరు
లందుఁ జనితార్థకులై స్పష్టముగఁ బ్రకాశించుచుండె. ఇ
ప్పుడవి కొఱంతపడినవి. దక్షులకుండఁ దగిన యీగుణము
ల జాఱవిడిచినవారును, నాదేశమును ఉన్నత దశకు
రాఁజాలవు. కావున నీ గుణంబుల భరతఖండమునఁ జ
న్నవారియందు మరల నెలకొల్పవలయు.

౨౫. తఱచుగ నిట్టిదక్షులు పాపవ్యయమునకోఁ బరు
లఁ దిరస్కరింతురు. అదిపోలని పనియని మీరు గ్రహిం
పవలయును. శ్రీరాముఁ డొరులఁ బెగడఁడు. కఱకులాడఁ
డు. ఎల్లప్పుడును గరుణతోడను, మార్దవముతోడను ప
రులగౌరవించుచు సభ్యుఁడై పాలుపొందె. తల్లిదండ్రుల
భక్తిరసార్ద్రహృదయుఁడై పూజించెను. పెద్దల గౌరవిం
చెను. ఎఱుకగలవారి నట్లు మన్నించెను. రాముని ట్లు మీ
రు పరుల యెడ మార్దవమును గౌరవమును గలిగి ధైర్య
మును వృద్ధిచేసికొనుచు మానమును గాపాడుకొనుడు.

అట్లు చేయుచుండేని యకలంక పౌరుషమున నొప్పి బలవంతులును దయావంతులు నగుదురు.

౨౬. వయఃకులాది సంపదల నధికు లగువారిని గని భయపడకుండు. తండ్రికి నుపాధ్యాయునకు జడియరాదు. వారు పూజింపఁ దగినవారు కాని భయావహులుగారు. వారు మీయందు వాత్సల్యముగలవారు. దీనిని గట్టిగ నమ్మి వారలయందు శ్రద్ధా భక్తులతో వర్తింపుడు. మీరు ధీరులై కుటిలమార్గములంబోవక సభ్యులై యార్జవమున నడుతురేని పెద్దలు మిమ్ముఁ బ్రేమించి చేరఁదీసి నమ్ముదురు. ధైర్యవంతులు పౌరుషవంతుల గౌరవింతురు. నీచభావమున నటించుట నిష్టపడరు. ఇట్టి పౌరుష సద్గుణంబులకు నిధియై రాముఁడు రాజ్యమేలెను.

౨౭. ఇఁక నాకథఁ జెప్పనారంభించెద. రామాయణమున మొదట నయోధ్యాపుర వర్ణనమున్నది. అది రాముని జన్మభూమి. కోసల దేశమునకు రాజధాని. అయోధ్యయనఁగా గెలువరాని దనియర్థము. దానిని మహా మహిమోన్నతి రాజిల్లుచు నిక్ష్వాకు కులమున జనించిన దశరథుఁడేలు. మనోహరమగు సరయువు జలంబులు పాఱుటచేఁ బొలములు చక్కఁగ ఫలించును. దేశము సంపదలఁ బొంపొందు. అయోధ్యాపుర వర్ణన మింపులు గులుకుచు మనోహర మయ్యెడు. అందుఁ బేర్కొనిన యంశ

ములచే నాగరికత యాకాలమున మిగుల వృద్ధియై యుం డెనని తోఁచును. రాజవీథులు విశాలములు. వాడ లందు దుమ్ము లేఁగక చక్కఁగ నీరుచల్లి సువాసనగల పూవుల వెదఁ జల్లుదురు. నానావిధ సంభార భరితము లగునంగళ్లుంగలవు. అందు నానా శిల్పకళా కోవిదులును, వర్తకులు నుందురు. జనోపకారకముగ నాటక శాల లు, దివ్య హర్మ్య సదనములు, నుద్యానములుఁ గ్రీడా వే దికలునుల్లసిల్లు. అస్త్రవిద్యానిపుణులు, యుద్ధ ధర్మకో విదులు నగువారు వీరభటులుగా నియోగింపఁ బడుదురు. వారు కాఱడవులఁ దిరుగుచుఁ జెలరేఁగినపందులను, బెబ్బులుల సింహములఁ జంప నోపుదురు గాని యనాథల ను, విగత ప్రాణులను, దాఁగిన వారలను, వెన్నిచ్చిపా ఱువారలను జెనక నోడుదురు. దుష్టమృగ దుర్జన బాధ లు లేక సుఖంబుండ జనులను రక్షింతురు. అప్పురి విప్రు లు ధర్మపరాయణులును, బుణ్యశీలురు, జ్ఞానవంతులు, సత్యసంధులు, నుదారచిత్తులు, మహర్షి సన్నిభులు.

౨౮. ఇవ్విధమున నుత్తమగుణములచే నాప్పురి ప్రజలు యోగక్షేమములఁ బెంపొందిరి. అది స్వభావసి ద్ధము. జనులెల్లరుఁ దమ తమ భాగ్యములఁ దనియుదురు. అందు దరిద్రుఁడేని చదువులేని వాఁడేని యొక్కఁడుఁడు లేఁడు.

౨౯. ఇప్పుడు నల్లెల్లరు విద్యావంతులైరేని హృదయరంజకముగా నుండదే. అట్లుగాక కొందఱే విద్యావంతులుగ నుండఁ బెక్కండ్రు విద్యావిహీనులై వెనుక నిలుతురు. సౌఖ్యమునకు సంతుష్టియే ముఖ్యసాధనమయ్యు నది యిపు డెల్లయెడలఁ గానరాదు. ధనము, పదవి మొదలగువానివలన సంతృప్తి గలుగును. అది చిత్తవృత్తి ననుసరించి యుండును. ఉల్లమున నుల్లసిల్లునదిగాని బాహ్యసందర్భములవలనఁ గలుగునది కాదు. దరిద్రులయ్యు ననేకులు దమకుండు స్వల్పభాగ్యములఁ దనియుదురు. ధనికులయ్యు ననేకులు దమకుండు భూరిభాగ్యములఁ దనియరు. మనస్సే సంతుష్టికి మూలకారణము.

౩౦. వెండియు నానగరమునఁ బౌరులెల్లరు సుశీలురు. విమలాత్ములు. విమలాంగులు గావునఁ జొక్కపుఁ జక్కఁదనంబున మక్కువయును లేని మానినినిగాని, మానవునిగాని యందుఁ జూడము. అదియట్టిద. ప్రసన్నశీలాచారముల ననుసరించియే దేహసౌందర్యమాధుర్యములు కుదురుట సిద్ధము.

౩౧. ప్రజాసౌఖ్యమునకు మఱియు నొక్కకారణము రాజుగుణములు. ఆనగరమేలు భూపాలుఁడు దశరథుఁడు. సద్గుణముల ప్రోదియై యక్కఱతో నేలును. వివేకమునఁ జక్కఁగఁ బరీక్షించి మంత్రుల నియమించును. ఆమంత్రులు

భక్తితోఁ దమరాజుమేలు పాటించువారనియుఁ జదువరుల నియు వినయాలంకారులనియు, నీతికోవిదులనియు, నియ తాత్ములనియు, సతతోద్యోగులనియు, మంజుభాషణుల నియుఁ, గామక్రోధ లోభమోహములఁజిక్క యెన్నఁడే ని యనృతములలోఁ గూలరనియు వాల్మీకి వర్ణించెను. అట్టి రాజు నట్టిసచివులు పాలించినఁ బ్రజ లెంతయు సుఖిం తు రనుటకు సందియ మేల?

౩౨. ఇట్లా రాజ్యము సకలకల్యాణముల నుల్లసిల్లు చుండియు నందా సౌఖ్యసంపదల కన్నింటి కప్రియంబుఁ గూర్చునదియై యొకకొఱంత వ్యాపించియుండెను. రాజు నకు బిడ్డలు లేరు. ముదిమియుఁ బ్రాప్తించెను. తన వెను క సింహాసనమునఁ గూర్చుండఁగల కొడుకునకై రాజువా చియుండెను. ప్రజలు నట్లేకోరిరి. పుత్త్రప్రాప్తికై పుడ మిఱేఁడు జన్నము లొనరించె. దేవతలఁ బ్రార్థించె. తుట్ట తుద కశ్వమేధయాగము సలుప విద్యాయశోనిధియగు ఋష్యశృంగ మునినాథునివరించి యధ్వర్యునిగఁ జేసెను. దానికొఱకు నెల్లపనులు సిద్ధముకాఁగా రాజును రాజప త్నులును యజ్ఞదీక్షను వహించిరి. ఆయజ్ఞమున వేదవే దాంగవేత్తలును, బండితశ్రేష్ఠులును, ఆడినమాట తప్ప నివారును దక్కఁదక్కినవారిని యాజకులుగఁ జేకొనరైరి. సదస్యులు వాదకుశలులైయుండిరి. మేలగు నాకాలమున

నజ్ఞానియు విద్యావిహీనుఁడు నగు బ్రాహ్మణుఁడు బ్రాహ్మణుఁడనిపించుకొనఁడు. మనుస్మృతిలోని యీ వాక్యములమోఘములై చెల్లును.

"యథా కాష్ఠమయో హస్తీ యథా చర్మమయో మృగః,
యశ్చ విప్రోఽనధీయానః త్రయస్తే నామధారకాః" 157.

"కొయ్యయేనుఁగు, తోలుజింకవలె విద్య లేని విప్రుఁడు నామమాత్రుఁడగు." ఋత్విజుఁడగు పురోహితుఁడు విద్యావిశారదుఁడు గాఁడేని యజ్ఞమును సఫలము గా నేరఁడు. సత్యజ్ఞానశౌచములు లేనిపురోహితులుచ్చరించు మంత్రములు సురలఁ జేరవు. అట్టివారి హోమములు దేవతలు గైకొనరు. వేలుపులు చేరనికర్మములు నిష్ప్రయోజనములగును. చక్కఁగ యజించిన కర్మములందు సంతృప్తులై సురలు యనుగ్రహింతురు.

33. ఆమహాధ్వరమునకు భూపాలురును, బ్రాహ్మణులును, సామంతులును, వీరవరులును వచ్చిరి. ఎల్లవారును జూచుచుండ నప్పుడు దశరథుని పట్టపుదేవియగు కౌసల్య ముఖ్యనిర్వాహకురా లగుటయే విశేషము. పురాతన భారతస్త్రీలు ప్రాభవమున వెలయుచుండిరి. ప్రాచీనకాలమునఁ జెల్లుచుండి యిపుడు నశించిన యాచారవ్యవహారములలో నిదియొకటి. స్త్రీలప్పు డున్నతపదవి నుండిరి. అట్లిప్పుడు వారుండవలయు. బాలురయభివృద్ధికి సాధనంబుగాఁ

చెల్లులు కారణంబులు. బిడ్డలను వారు సన్మార్గమున నడు
పఁగలరు గావున నాఁడువారి నున్నతదశకుఁ గొనితేవల
యును. ఇది భారతవర్షోద్ధారణమునకు నవశ్యకమగు
సంగము.

38. అశ్వమేధంబుఁ గావించి భూపతుఁడు పుత్త్రకా
మేష్టి జేసె. అట్టియెడ దేవతలు పితామహుని జేరి "దేవా,
రావణవధోపాయము చేయుము. ఆమహారాక్షసుఁడు
నీయొసంగిన వరప్రాభవమున ముజ్జగమ్ములఁ గడగండ్ల
ముంచెడు. సూర్యుఁడు వానికివోడి వానిపై వేఁడిమి నెఱ
పఁడు. గాలియు వీవ భయపడు. అగ్ని శాచరునిగన్న సము
ద్రుఁ డలలను హారముగ ధరించియుండియుఁ గదలవెఱచు
ను. అట్టి త్రిలోకకంటకుని జంపింపుమా." అని వేఁడిన బ్ర
హ్మ వారి కిట్లనియె. దశవదనుఁడు నరులచేఁ జచ్చును గాని
యమరులచేఁ జావఁడు. మనుష్యేతరులచే మరణంబురాని
యటు నే నిచ్చిన వరంబులు వానిని గాచు. మదాంధుఁడై
నరులనరకు సేయక వారు దన్నెదురొడ్డన నేరరని తలంచి
వరం బడుగునప్పుడు వారిని జేకొనఁడయ్యె. కావున
మానవులు వానిని జంప వలయునని పలుకుచుండ విష్ణు
మూర్తి శంఖచక్రగదాధారియై ప్రత్యక్షమయ్యె.

39. శంఖచక్రగదలు విష్ణుమూర్తికి చిహ్నము
లు. ఈచిహ్నములను విష్ణుదేవాలయము లందు మీరు

చూతురు. వాని యర్థముల మీరరయ వలయు. ఈవస్తు త్రయంబు లోకరక్షకుఁడగు పుండరీకాక్షుని విగ్రహ ములందు హస్తముల నిరంతరముండును. ఇవినిరర్థకము లుగావు. అవియీశ్వర శక్తిసూచకములు. శంఖముశబ్ద సూచకము. శబ్దము రూపముల సృజించుశక్తి. శబ్దము చేఁ బ్రకృతి రూపముల గ్రహించును. చక్రము సంహార సూచకము. జగంబులఁ బగులఁ జేయు మండలస్పందన శక్తి. గద యధికారసూచకము. ప్రపంచముల రక్షిం చుచుఁ బ్రపంచా ధారముగ నుండి దానిని గాపాడుశక్తి.

౩౬. ఇట్లు ప్రసన్నుఁడై కనఁబడి విష్ణువుదేవతలంగని నేనులోకమున మానిసినై పుట్టి రావణుని జంపెద. దశ రథరాజునకు నలుగురు కొమరులుగఁ బొడమెద. అని యభయంబిచ్చి తిరోహితుండయ్యె.

౩౭. అటయజ్ఞప్రణీతాగ్నినుండి దేదీప్యమాన విగ్ర హుఁ డొకఁడు దివ్యపాయసపూరిత కనకపాత్రమును హస్తమునధరించి వెలువడి రాజున కిట్లనియె. ఏను బ్రజాపతి పంపినదూతను. ఈపాయసము నీసతులకు ముప్పొరకిమ్ము. అని యంతర్ధానము నొందిన నానంద భరి తుఁడై ధరణీకాంతుఁడు నిజకాంతాత్రయంబునకు దానిని బంచి యిచ్చిన వారుం బరిగ్రహించి గర్భములఁ దాల్చిరి.

౩౭. వెండియు దేవతలా విష్ణుమూర్తి యవతారమునకు సహాయముగ రావణ వధోపాయములఁ బన్నిరి. రామరావణ యుద్ధములకు నంగములనేర్పాటుచేసిరి. దానిచే దేవాంశసంభూతులైన నానావిధ భూతములుజనించె. అవి దేవతాశక్తులు గలిగి మృగరూపములను ధరించిన భల్లూకములు, కోఁతులు. వాని శక్తిలోకమందలి సాధారణ జంతుశక్తుల మించినది. అవి కామరూపములు. భువర్లోకభూతములు భూలోకమునఁ బుట్టె. వారిలో వాలిని వాసవుఁడు సృజించె. సూర్యుఁడు సుగ్రీవునిఁ బుట్టించె. వాలి సుగ్రీవులు వానరరాజులు. వారికథలను మనము చదువుదము. దేవశిల్పియగు విశ్వకర్మ వలన నలుఁడుదయించెను. నలుఁడే వనరాశికి సేతువు కట్టినవాఁడు. వాయువు వలన హనుమంతుఁడు గలిగె. హనుమంతుఁడు కీర్తిమంతుఁడు. వారు బ్రహ్మచే నప్పుడు పడసిన వరంబున వానరము లిప్పుడును నీదేశమున దేవాలయములందును, నుద్యానము లందును స్వేచ్ఛావృత్తి విహరించుచుండును.

౩౮. ఇట్లు రాముని రాకకై సర్వప్రయత్నములు సిద్ధములయ్యె. అనిన నంతేవాసిగణంబు లనంతర కథాక్రమం బెఱింగింపు మని వేఁడుటయు నని వసంతమాంబ వారి కిట్లనియె.

మ. లలిత శ్యామల నీరద ప్రియతనూ లావణ్య సౌంద
[ర్యుం డు
జ్జ్వలపీతాంబరధారి సర్వజగదాధారుండు శ్రీవత్సనాం
గళచిహ్నుండును కౌస్తుభాభరణుఁ డుగ్ర గామోదగ్రి
[సాంపదజ
న్యలసత్ఖడ్గ ధను స్సుదర్శన ధరుం డావాసుదేవుం
[డప్పగిన్.

బాలకాండము.

రెండవ యధ్యాయము.

క. శ్రీవరుఁడు బ్రహ్మగురుఁడును
దేవగణ శిరః కిరీట దీపిత పాదుం
డీవగుఁడు ఘనమాగత నా
నావిధ నిబిడాఘభార నాశంకరుఁడున్.

౪౦. వసుంధరామనోహరుఁ డగువిష్ణువు భూమిపై నవతరించు నని కౌతుకమున లోకులెల్లరును, గాఢకుతూహలంగను తమిచే నెదురుచూచుచు దశరథుండును నయోధ్యలో సుఖంబుండిరి. తాన యెల్లెడల నిండి యుండియుఁ దాన సర్వమునకు రక్షకుఁ డయ్యు దశరథుని రాణుల గర్భముల నెలకొని యుండు కుమారులందుఁ దన చైతన్యమును నెఱపి తన్నిదర్శనమున లోకాభివృద్ధిని జేయు నారాయణునకుఁ బ్రియమయ్యె.

౪౧. క్రమంబున నెలలు నిండె. అంత సూర్యుండు మేషమందును, చంద్రుండును గురుఁడును కర్కాటకమునందును, అంగారకుఁడు మకరమందును, శుక్రుండు మీన

మందును, శని తులయందు నుండఁ గౌసల్యకు దివ్యతేజోబల సౌందర్య సుకుమారుండగు కుమారుండు జనార్దను నర్ధాంశమునఁ బుట్టె. అంతఁ గైకకొక్క కొడుకును, సుమిత్రకుఁ బుత్త్రిద్వయంబు నుదయించిరి. పురుషోత్తము ధర్మ సత్య విశ్వాస శౌర్యము లను గుణచతుష్టయంబు నాల్గురూపంబులం దాల్చిన ట్లాయన్నదమ్ములు నలుగురు నొప్పిరి. వసిష్ఠుండు వారికి యథావిధిగ నామకరణంబు సేసె. కౌసల్యాసూనుఁడు రామాభిధానుఁ డయ్యె. కైకసుతుఁడు భరతుం డనంబరఁగె. సుమిత్రాపుత్త్రియుగళంబునకు లక్ష్మణ శత్రుఘ్ను లను నామంబు లిడిరి.

౭౨. అయోధ్యానగరం బప్పు డానందముల వెల్లివిరిసె. రాజమార్గములం దెల్లెడల నృత్యములు సల్పిరి. ఆటలాడిరి. పుడమిఱేఁడు ప్రజల నెల్లర భోజనమ్ములం దనిపె. బ్రాహ్మణులకు నగణ్యధనములు దానము లిచ్చె. రమణీయక్రీడావినోదు లై యప్సరోగంధర్వు లాటలు నానందకర మగు గానము చేసిరి. జయార్భటుల చేతను నవ్వుల చేతను నాకాశంబు నిండె. శ్రీరాముఁడు తాను దమ్ములతో జనియించె నని నరులు సురలు సర్వభూతములు సంతసించిరి.

౭౩. మహనీయులగు పురుషశ్రేష్ఠులు భూమియందుఁ బుట్టుచో ముజ్జగముల వారు నేకీభవించి సంతోషిం

తురు. ఇది యార్యావర్త దేశమునకు విశేషము గాదు. లోకమునందు, నానామతగ్రంథములయందిట్లగునని యిదియె గానంబడుచున్నది. మాయాదేవికి బుద్ధుఁడుదయించుతఱి దేవతలు గాన మొనరించిరి. మేరి కడుపున జీస సుద్భవించినపుడు నివ్విధంబున వారామోదించిరి. పరలోకములు మనకు దూరమున నుండునవి గావు. అవి భూలోకము నావరించియే యుండును. కొన్ని వేళల నిహపరలోకముల మధ్యమునసుండు తెఱవిచ్చిన పరలోకవాసులు మనతోఁ గలిసి మెలసి యుందురు.

౨౨. ఆకుమారులు వర్ధిల్లుచుండ వారికిఁ గాలక్రమంబున నెల్ల విద్యలఁ గఱపిరి. ఆవిద్యాభ్యాసబలంబున వారు పెద్ద పెరిగినప్పుడు దేశమునకు మేలు చేయఁ జాలిరి. ఆవిద్యావిధానమును గమనించితిమేని యక్కాలమున మనదేశమున నెట్టి విద్యలు లోకయాత్ర కనుకూలము లని గ్రహించిరో మన మెఱుంగుదుము. ఆవిద్య నేర్చిన వారు రాజకుమారులు గాని వానప్రస్థులు గారు. సన్న్యాసులును గారు. వారు గృహస్థులై వర్తింపఁ గలవారు. జగన్నాటకమున నాడఁగలవారు. అట్టివారికి శిక్షించిన విద్యలవలన బాలురను, మంచి గృహస్థులుగఁ జేయు క్రమ మిట్టిదని తేటపడును. ఆకాలమున నన్నిటికి ముఖ్యముగ సదాచారములు నాముష్మికధర్మములును బోధిం

చుట ముఖ్యమని పాటించిరి. అట్లు రాకొమరులును వేద పారంగతులైరి. ఎల్లప్పుడు మెలఁకువతోఁ బనులనే యాచరించవలయుననియు నేర్చిరి. మఱియును సమస్తకళ లందును జక్కఁగ శిక్షితులైరి. అస్త్ర శస్త్ర ప్రయోగో పసంహారక్రమంబునను సారథ్యమందును నశ్వారోహణము నందును బారీణులైరి. సంపూర్ణవిద్య నాలుగు భాగంబు లుగ వెలయును. అవి వరుసగాఁ బారమార్థిక జ్ఞానసాధ నము, సదాచారాభ్యాసము, బుద్ధికౌశల్యాభివృద్ధియు, శరీరదార్ఢ్యసంపాదనము ననునవి. ఈ నలుఁదెఱంగుల నేర్చి రాజనందనులు సర్వజనానందాస్పదులై జవ్వన మున మేటిమగలై వెలసిరి. దశరథుఁడు సుతులం గని హృదయమున నతులానంద మందుచుండెను.

౮౧. ఈనాలుగు శిక్షలలో దేహారోగ్య సంపాద నము ముఖ్యమని ప్రాచీనగ్రంథములు నొక్కి ఘోషించు చున్నవి. దీనియం దిక్కాలమున నశ్రద్ధ చేసిరి. బాలునకు బుద్ధియెట్లు కుదురవలయునో యట్లు దేహమును దృఢ ముగఁ గుదురవలయును. శరీరమారోగ్యవంతమును బలి ష్ఠమును సౌష్ఠవమును నై యుండినం గాని నరున కొండెలు సత్కార్యసాధనము గాదు. శరీరము దుర్బలమైన బుద్ధి కుశలతయు లోపించును. శరీరము మనకు లోఁబడి మనసు నియమించు పనుల మెలఁగవలయు. దీని నెల్ల రంగీకరించ

వలయును. ఇట్టి పలువిధములై రామాయణమును దక్షిణ దిశ నిష్ఠురమాగాలను నింద్రియములు నిగ్రహించి దేహమును వశపఱచుకొని రసి రామాయణమున నున్నది. దేహము పై నాధిపత్య మవశ్యమయ్యెను నాదేహము దక్కఁగ నమారయుండవలయును. సుఖము నొక దానిని గొనవలయు నను బలహీనస్థు రోగపీడిత మగుదానిని గొనమునకదా! గుహ్యమునందుఁగ గంతలుదీటుప్రను దేహప్రమాణమును ప్రహారమును దాలిచిని బరీక్షించి దానిని దీసి మనకు వశమగునట్లు శిక్షించునట్లు మనశరీరములను బలపఱచి యారోగ్యమును బిగువును బాటవమును సౌర్యమును వీన్నను సముపార్జ్యి బుద్ధియనుసారధినికి లోఁబఱచవలయును. ఇట్లు చేసిన దేహము బుద్ధి సంపుల్నపుసననుసుము మంచిపనులను గొప్ప కార్యములను సాధించును. ఈశ్వర సంకల్పమునకనుకూలముగ సత్వర సేవయు మానవ సేవయు మనచేయుము దనమొంతో ప్రశంస మొలంగును.

౯౯. ఈసాధనాదికలాలయందును మూడు దేవతాసిద్ధ పూర్వాంతములు ననుసరించి నాలుగుచందంబులఁ జెప్పబడును. సాధనాదిక్షానము ప్రధాన మని గణించి దానిని ముఖ్యముగాఁ జదివింతురు. అజ్ఞానము వసిని ధనతఖండమునందలి ముఖ్యశాస్త్రముల యాభివృద్ధికి నాల్గవిద్యలఁ గినుగలుగు నసియు నిందలి జను

లున్నతత్స్థితికి రానేర రనియు నీపాఠశాలాధ్యక్షు లెఱింగి యే మీకు ధర్మగ్రంథముల నేర్పుదురు. మఱియు నీపాఠశాలయందు సదాచారములఁ గఱపియు బుద్ధికుశలతఁ గలిగించుమార్గములందును బాలుర శిక్షింతురు. ఇంతియు కాదు. అట్లు సామును నేర్పి విద్యార్థుల దేహములఁ దీర్తురు. ఇట్టి చతుర్విధవిద్యల నేర్పి పూర్వఖ్యాతివహించు సజ్జనులు భరతఖండమున నెగడుదురు గాక.

౪౭. దశరథుఁడు నలుగురుకొడుకుల యభివృద్ధిఁ గని మనంబున నతులానందమందుచు వారిని గారాబమున జూచుచుండియు వారలలో సద్గుణముల నుత్తమోత్తముఁడైన రామునియందుఁ గడుఁ గూరిమితో వర్తించుచుండెను. అన్నలున్న దమ్ములు జతలుగఁ గూడి రామలక్ష్మణు లొక్కటిగ, భరతశత్రుఘ్నులొక్కటిగఁ గలిసి మెలఁగుతురు. లక్ష్మణుఁడు రాముని బహిఃప్రాణముగా నాతని స్నేహించి యెల్లప్పుడు శ్రద్ధతో వర్తించును. తాను సౌఖ్యముల సరకుసేయఁడు. రాముని విడిచి నిద్రపోఁడు. రాముఁడు తిననిరుచిగల భక్ష్యముల భుజింపఁడు. రాముఁడు గుఱ్ఱమెక్కి వేటకై వెలువడిన లక్ష్మణుండును గదలి వెనువెంటఁ దగిలి విల్లుంబూని వానిని గాచుచుండును. ఆతెఱంగున లక్ష్మణుని సోదరుఁడు శత్రుఘ్నుఁడు భరతునియెడ వర్తించి తనప్రాణములకంటె నెక్కుడు ప్రియమునఁ గొలిచి యుండును.

౨౮. వాల్మీకి రామాయణమందు లేని రామచంద్రుని కథ యొకటి తెలియ వచ్చెడి. చదువు లెల్లఁ గ్రమంబునఁ జదివిన వెనుక రాజ్య వైభవమును యౌవన ప్రమదంబును ననుభవింపఁ దగిన సమయమున రామునికిఁ బెను వైరాగ్యము తోఁచి మార్దవము, ఇంపితము, అణఁకువయుఁ గలవాఁ డయ్యె నెక్కడాసినేని నరకు సేయక యెందును బ్రియంబందక సర్వతో విముఖుఁడై యుండె. అన్నింటియం దుదాసీనత వహించును. లోకమునందలి రమణీయవస్తువులం బాటింపక విసికి కన్నుల మరలించును. తండ్రియుఁ దమ్ములు వాని కుత్సాహంబుఁ గుదుర్ప నమకట్టి వానిఁ బ్రోల నలుఁగెలంకుల వినోదములఁ గూర్చిన నవియెల్ల వ్యర్థములయ్యె. ఉపాధ్యాయులు, సహవాసులు వాని కక్కట గిలుపలుపఁగడఁగిరి గాని వారి ప్రయత్నములు నిష్ఫలములయ్యె. రాముఁడు వివిక్తదేశమున నొంటరిగఁ గూర్చుండును. చూపుల జాఱవిడుచు. తలవ్రేల విడుచు. ఇట్లు రాముండు వైరాగ్యమున మునింగియసత్తు ననిత్యమునగు ననాత్మయందు వెగటుపడియె. నిత్యసత్య తత్త్వము నెఱుంగ నువ్విళ్లూరుచుండె. నిష్ప్రహాయాను సముద్రమునుండి యుద్ధరించి ఋషిశ్రేష్ఠుఁడగు వసిష్ఠుఁడు రాముని నిత్యతత్త్వజ్ఞానమును రమణీయారామమునందు

విహరింపఁజేసెను. ఇదియంతయు యోగరహస్య సా[illegible] యగు యోగవాసిష్ఠమున నున్నది. దీనిని మానవులెల్ల వారై చదువవలయును. ఎట్టకేలకు రాముఁడు మేలు కొని విషయలోలుఁడు గాక జ్ఞానిష్ఠుఁడు జ్ఞాననిష్ఠుఁడై లౌకికవ్యాపారములలోఁ దండ్రికిఁ దోడుపడుచుండెను. ఈ మెలఁకువకుఁ గారణము మా ముని యొద్ద శ్రీరాముఁ డాధ్యా త్మవిద్యను సాధించి శాంతినొందుటయే. ఆత్మజ్ఞానము సంపూర్ణమయి నప్పుడు విషయములన్నియు నిస్సారము లనియు సుఖదాయకములు గావనియు జ్ఞాని చక్కఁగా నెఱింగినవాఁడయ్యెఁ. బాలురకు విషయసుఖములు క్రమక్రమముగ జ్ఞానసాధనము లగునని తెలిసి పామరులం కంటె నెక్కుడు శ్రద్ధతో లౌకికకార్యముల నెల్ల నెఱపెను. తనకై ఫలాపేక్ష కొంచెమైన లేక యాత్మయందే స్వా నానంద మందును.

౪౯. అన్నివిధముల నిట్లు రాముఁడు సర్వోత్తముఁడై యుండినంతన లోకోపకారము చేయు సమయ మాసన్న మయ్యెను.

౫౦. అంత నొక్కనాఁడు మనుజేశ్వరుఁడు మంత్రులు గొలువుండి రాముని పెండ్లిమాటల మాటలాడు చుండ సంయమీశ్వరుఁడగు విశ్వామిత్రుఁడు రాజద్వార మును జేరవచ్చి ద్వారపాలకులఁ బిలిచి మీ రేగి నా

రాకను రాజునకుఁ దెలుపుఁ డని ప్రార్థించిన వారట్లు గావించిరి. ఈతపసి చరిత్రమును * ముందు మీ రెఱుంగుదురు గాక.

౫౦. సంయమి సమాగమమునకు సంతసించి యుపాధ్యాయసహిత సంభ్రమమునఁ బ్రత్యుత్థానము సేసి యమ్మహాసీయునకు విధివిధానమున నర్ఘ్యాది పూజలను గావించి సదనములోనికిం దోడుకొనివచ్చి యుచితాసనమునఁ గూర్చుండఁబెట్టి యక్కౌశికునితో నిట్లనియె. మహాత్మా! నీ రాకఁ గడలుకొను భక్తి తేటపడ నిన్నెట్లు పచరింతు? నీయభీష్టం బెయ్యది? నీ కే నేమి యొనరింతును? ఎల్ల విధంబుల నీకోరికలఁ దీర్చెద. నీవే నాకు దైవమ వని కొంకులేక యాలోచనయు లేక మాట యిచ్చెను.

౫౧. దానిని విని చిఱునగవు మొగమునఁ జిగురొత్త విశ్వామిత్రుండు భూకళత్రున కిట్లనియె. "రాజేంద్రా! నోటిమాటలఁ జాలకనఁగఁ బలికితివి. అట్లు కార్యము వెనుదీయక నీవు నెఱవేర్తువుగాక. నా రాకకుం గతంబు వినుము. ఏనొక్క జన్నము నొనరించువాఁడ. దాని నే నారంభించినప్పుడెల్ల రాక్షసులిద్దఱు మారీచసుబాహు లనువారు యజ్ఞకుండమున రక్తమాంసములఁ గురియుచు దాని నపవిత్రము గావించుచు నది పూర్తికాకుండ బాధించు

* శతానందుఁడను మునివరుండు రాముని కెఱింగించు ఘట్టమునందు.

చున్నారు. కావున భూవరా! నాకుఁ దోడుగ నీ పెద్ద
కుమారుని రామునిఁ బంపుము. రాముం డుక్కడలిర్వు
వారిని జంపును. రాముండు తప్పఁ దక్కొరు లీపనికిఁ
జాలరు. పదిప్రొద్దు లాయాగరక్షకై యున్నఁ జాలు.
అంతలో జన్నము ముగియు. ఎల్లరకు మేలగు. రాముండు
యుక్తవయస్కుండు. ఊర్జిత తేజస్కుండు. అట్లుగాన
మానవాధీశ్వరా! రాముని నాకిమ్ము."

63. అని మునివరుం డిట్టికోరికఁ దెలుపఁగాలునఁ దెలిపిన
నమ్మాటలు చెవులసోఁకఁగ భూకాంతుం డదరిపడి కొంత
వడి మాటలాడనేరక యూరకుండి మనంబున నిట్లు తల
పోసెను. వైరు లట్టిబల్లిదులఁట. పోరట్టి యపాయకర
మఁట. రాముని బంపుదునఁట. హా! నారాముండు. నా
తొలికూన. ఎలప్రాయంపు బాలుండు. ఇది నారాముని పని
అని మనంబునఁ గొంకి తొట్రుపాటున దగ్గుత్తికతో నిట్ల
నియె. ఓ సంయమివరేణ్యా! నేనే చనుదెంచుచున్నాఁడ. నా
సేనను దోడు తెచ్చెద. ఓ కరుణానిధీ! ముదిమిని మునింగి ము
ద్దుకుమారులం గంటిని. వారిలో రాముండు నాహృదయ
మున కెంతయుఁ బ్రేమఁ గూర్చును. కావున నాముద్దుపట్టి
నెడఁబాయనోప. గాధేయా! "యాగరాక్షసు లెవ్వరు?
వారికిఁ బ్రాపెవ్వరు?" అని మనుజనాథుం డడిగిన మునీ
నాథుండు రాముండు వినుచుండ నిట్లనియె. విశ్రవసు

సుతుండును, రాక్షసకులనాథుఁడును, త్రిలోకవిజయుండు నగు రావణుం డీ నాయజ్ఞభంగము తనకీర్తిని జిన్నఁబుచ్చుపనియని దాని నాదరించక మారీచసుబాహువుల నందులకు నిర్ణయించెను. అని చెప్పిన అన్నన్నా ! రావణుని మార్కొని పోరనేనోప. యుద్ధమున నారాక్షసుని నెదిర్చి నిలువ నెవ్వరికి నసాధ్యము. దశముఖుని ముఖములవలోకించి యెవండు బ్రదుకనోపు. కటకటా ! రాముఁడా ! వేలుపుల చందమున నందము, బలమును గలవాఁడయ్యుఁ బసిపాపఁడు. నాకొడుకును నేవిడనాడనోపను.

౫౮. అనిన దశరథునితోడ విశ్వామిత్రుఁడు కఠినోక్తులతో నిట్లనియె. "తొలుత నాడియు నాడినమాట విడనాడెదు. రఘుకులసంభవుల కిది యనుచితంబు. దీనిచే నీయింటికిఁ జేటువాటిల్లు. ఇదె తొలఁగిపోయెదఁజుమీ. జనపాలా ! నీ వసత్యమాడితివి. నీవు నీమిత్రులతో సుఖముగ నుండుము. అని పలికెను.

౫౯. బలవంతుఁ డగు విశ్వామిత్రు నుగ్రకోపమునకు సభనున్న మునులు వడఁకిరి. లోకము లదరిపడెను. మహాత్ముల కోరికలను ఱిచ్చపుచ్చిన నెగ్గులఁ దెచ్చుఁగదా! వారు గోరునవి తమకై తాము గోరరు. లోకులమేలు దలంచియే కోరుదురు. వారి వాంఛితములు శ్రేయస్కరములు. అట్లగుటం జేసి వసిష్ఠుండు రాజును వారించి యు

ట్లనియె. "చేసినబాస ద్రెంపరాదనుట మఱవకుము. నీ పుత్త్రుని విశ్వామిత్రున కొసంగుము. రాముని మేలు దలంచియే వాని నడిగెఁగాని వలయునన్న ముని తనయజ్ఞమును గాపాడనోపు."

౫౬. అని యూరడిలంబలికినఁ బురోహితు వచనంబులఁ జేకొని దశరథుండు రాఘవుని విశ్వామిత్రున కప్పగించెను. అమ్మహానీయుఁడు పురంబు వెడలి చనుచు రామలక్ష్మణు లనుగమించి యనేకదినములు త్రోవ నడిచిరి. మార్గమునఁ జిన్నికుమారులు నిత్యకృత్యముల నొనరించుచు నుచితవిధంబుల మునినాథు నుపచరించి సంయమీంద్రు సంభాషణముల విని యానందించుచుండిరి.

౫౭. మార్గమున రాముండు మారీచుని తల్లియగు తాటకయను ఘోరరాక్షసిని దునిమె. విశ్వామిత్రునివలన ననేకదివ్యాస్త్రముల రహస్యమంత్రములతో గ్రహించెను. ఇట్లు నడిచి తుదకు సంయమీంద్రు నాశ్రమమును జేరిరి. విశ్రుతకీర్తియగు వామనమూర్తి యాశ్రమంబగు దానిమాహాత్మ్యంబును మునివర్ణించి రాఘవా! యిదె వైరులతో నీవు పోరాడవలయు నని యెఱింగించి యజ్ఞమారంభించిన రాక్షసులు పొడచూప మారీచునిపై నొక్కయమ్మునుబఱపిన నది వానిహృదయంబునఁజక్కఁగ నాటి వాని మూర్ఛావివశునిం జేసి కనఁబడకయుండ సము

ద్రములోఁ బడవైచెను. మారీచుం డట్లు మరణమునుద
ప్పించుకొని భావికాలమున రాముని కెగ్గొనరించును. అట్టి
సుబాహువు శూరకుమారు దాడికి నిలువక వానిమోఁ్రిల
నేలంగూలెను. తక్కుంగల రాక్షసాధములు మడిసిరి.
అంత నధ్వరము సంపూర్ణమయ్యెను.

౫౮. జన్నము ముగిసిన మఱునాఁడు అందఱి ముని
వరులు మిథిలాధిపుఁ డొక్క మహాక్రతు వొనరించెడు.
అందులకుం బోవుదమని నిశ్చయించి యామహీపతి కొక్క
మహాధనుస్సుగల దదియెంతయు నబ్బురం బని ప్రశంసించి
పలికిరి. గాధిసుతప్రముఖులై మునులు మిథిలకుం దరల
రామలక్ష్మణులు వారి ననుగమించి చనిరి. పోవుచో నం
దందు విశ్రమించునెడ నాతాపసవరేణ్యులచే భూప
కుమారులు బహుకథల వినిరి. త్రోవలోని పుణ్యస్థలముల
చరిత్రములును, విడిదిచేయు నాశ్రమంబుల మహిమలను
దెలియుచు నెండియు మహాదేవు శిరస్సున గంగ యవత
రించుటయు, సగరోపాఖ్యానంబును, సగరకుమారచారి
త్రంబును, సాగరమథనంబును, నందుశివుండు విషమును
ద్రాగుటయు నెఱింగిరి. మిథిలాపురి దరియవచ్చుచో నిర్జ
నాశ్రమము నొండు గనిరి. అయ్యది పూర్వము గౌతమ
ముని తపోనిలయము. అందమ్మునిభార్య యహల్యయను
నది దుర్వృత్తిఁ బ్రవర్తిల్లి యప్పాపమునకుగా శాప

మంది యదృశ్యయై రామునిరాకచేఁ దనశాపము విమో
చన మగునని నిరీక్షించియుండెను. శ్రీరాముఁ డాచోటు
చేరిన నాకీమణి తొల్లిటిచందమున దేహమంది క్రమ్మఱ
నిజనాథునిం గూడి సుఖంబుండె. పదంపడి తపోధనులు
దాశరథులు మిథిలాపురిని బ్రవేశింప జనకుండు వారల
స్వాగతం బడిగి పూజించిన మార్గమున రామ లక్ష్మణు
లొనరించిన వీరకృత్యములఁ బ్రకటించి పలికి విశ్వా
మిత్రుండు అద్భుతగుణముగు ధనుస్సును రాముండు
చూడఁ గోరెనని తెలియఁజెప్పె.

సర్గ. అప్పుడు మిథిలలోనుండిన గౌతమ మునీంద్ర
నందనుఁడు శతానందుఁడు నిజ జననీజనకులు క్రమ్మఱఁ
గూడిరని విని యానందించి రామలక్ష్మణులకు విశ్వా
మిత్రుని మహామహిమము నెఱిఁగించె. కౌశికచరిత్రము
చేఁ దెలియఁదగిన యంశము లనేకములుగలవు. జీవుఁడు
సంసారయాత్రలోఁ దన్నుఁ దా నుద్ధరించుకొనఁ బట్టు
దలతోఁ బూనెనేని తప్పక పరమపదమును జెందునని
యామునివరుని కథచేఁ దెలియఁదగును. విశ్వామిత్రుఁడు
క్షత్రియకుల సంభవుఁడు. గాధికుమారుండు. తండ్రిపిదప
రాజ్యభారము వహించి గద్దియ నెక్కెను. రాజ్యము చిర
కాలము పాలించునెడ నొక్కనాఁడు సేనయుఁ దానును
బురంబువెలువడి వసిష్ఠు నాశ్రమంబునుజేరిన నమ్మునీశ్వ

రుఁడు మనుజేశ్వరు నాదరించి స్వాగతంబడిగి కొంతవడి సంతసమున సంభాషించి ధరణీశా! నేఁడు నీవు నీసైన్యము తోడ నిందు నాతిథ్యంబును గ్రహింపవలయునని వేఁడఁగా వసుధాధిపుండు మునినాథా! కనికరమునఁ దీపారు నీవచనంబుల నాకర్ణించి యాతిథ్యంబు గ్రహించినట్లె సంతుష్టహృదయుఁడనైతి నని పోవందలంచిన వసిష్ఠుండు నిలుమని నొక్కి పలికి యియ్యకొలిపె. వారల యాతిథ్యంబునకు వలయుభోజనాదివస్తువు లెల్ల శబలయను కామధేనువు గలిగించిన నాశ్చర్యమున వారందఱు విందారగించిరి. ఇట్టియావును జూచి విశ్వామిత్రుఁ డోర్వఁజాలక దానిని బడయఁగోరి వేలకొలఁది ధనంబు లిత్తునని చెప్పినను వసిష్ఠుండు తనకుఁ బెన్నిధియగు నాయావు నెడఁబాయ నోపఁడయ్యె. అంత మానవేశ్వరుఁడు ధేనువుపైనున్న యాశచే నధర్మమునకుఁ గడంగి దానిని బలిమిఁ గొనిపోయిన నది విడిపించుకొని నిజస్వామిని జేరి అంకె వేసిన నారవమున ననేక భూతంబు లుద్భవిల్లి భూవల్లభు దండు నుద్దండపరాక్రమంబునఁ జెండాడిన సేనలో నందఱు మ్రిందిరి. సైన్యంబు శూన్యంబైనఁ గనిని కౌశికుతనయులు నూఱుగురు వసిష్ఠునిపైఁ బడఁగా నమ్ముని నిమేషంబున వారినీఱుగావించె. అట్టిబ్రహ్మర్షిమహిమకు దిగ్భ్రమమంది యారాజెట్టకేలకుఁ బురంబునకుఁ గ్రమ్మఱి చని మనంబున వితర్కించి వసిష్ఠు

నోడించుపొంటెఁ దపంబొనరింపఁబూనె. వసిష్ఠుండును నిజ దండంబున బ్రహ్మతేజోబలంబు పొందించి భూపతి తపమ్ము వమ్ముచేసె. ఇట్లు తనక్షత్రియ బలంబు బెండుపడిన విన్నఁ బోయి మగిడి నిజనగరంబునకు గాధేయుండు పోయె.

౬౦. ఆవలికథ నట్లుండ నిండు. తొలుత సంకల్ప మాత్రమున వస్తువుల సృజించువిషయము నెఱింగించెద వినుండు. మనస్సును నియమించి సంకల్పించినచో మనము గోరువస్తువుల సృజింపఁగలము. సామాన్య వ్యవహారము లందును దొలుత మనస్సున భావించియే పనులొనరింతుము. కోరినపని మనస్సునఁ దీర్చుకొనియే పనులుచేయుదురు. వడ్లవాఁడు బల్లనొక్కటి చేయక మునుపు దాని రూపమును మనస్సున నేర్చుకొనియే చేయును. కొయ్యఁగొని బల్ల చేయువడ్లంగికిని వస్తువులేకయే బల్లను జేయు వడ్లంగికిని నెంతయు నంతరమున్నదని తోఁచును. ఏమియులేనిచో నెవ్వం డేదియుఁ జేయనేరఁడు. సహజముగ నేండ్లకొలఁది పట్టుపని నతఁడు సూక్ష్మకాలమున నొనరించును. దీని నుదాహరణముతో వివరించి చెప్పెదను. చెట్టులోని యాఁకులు గాలిని లోనికిఁ బీల్చి స్థూలము లగు రేణువుల నిలిపికొని మిగత భాగమును దొలఁగఁ ద్రోయును. ఈస్థూల రేణువులు చేరుచుఁ గ్రమక్రమముగ గొయ్య యెదిగి ముదురును. సహజముగ నింత కాలముగ

నింతకాలము పట్టుచుండ సంకల్ప సిద్ధి గలపురుషుఁడు బాహ్య ప్రపంచమందలి నైసర్గిక శక్తులను వశపఱచుకొని తాను సృజింపఁగోరు వస్తువునకు వలయు స్థూలరేణువుల గాలినుండి గైకొని వాని నన్నింటిని నిచ్ఛామాత్రమున సృజింపనోపును. తొలుతఁ దాను జేయనోపు వస్తురూపమును మనస్సున స్థిరముగ నిలుపుకొని దాని యందుఁ దాను సంకల్పశక్తిచేఁ జేర్చిన స్థూలరేణువుల నిముడ్చి తాఁ గోరువస్తువును సృజించును. ఇట్టిపనులు పూర్వకాలమందు వలె నిప్పుడును సాధ్యములు. దీనిని నే నెఱుంగుదు. ప్రాచీనగ్రంథములందు నిట్టి సిద్ధుల వర్ణించి యుండఁ జదివి వానిని నమ్మక నవ్వువారలు తమ యజ్ఞానమును దాము ప్రకటింతురు. ఎఱుకలేనివారు నవ్విన మీరు భయంపడకుఁడు. మనస్సుల దార్ఢ్యము గలిగి వారిని సరకు గొనకుఁడు.

విశ్వామిత్రుఁడు బ్రహ్మర్షి యగుట.

౬౧. ఇఁకఁ గథ వినుఁడు. అట్లు విశ్వామిత్రుఁడు బ్రాహ్మణమునీశ్వరునకుఁ గ్రిందుపడి బ్రహ్మతేజస్సును సాధించెదఁగాక బ్రాహ్మణుఁడ నయ్యెదఁ గాక యనినిశ్చయించి యింద్రియముల నిగ్రహించి తపంబునకు నమకట్టె. చిరకాలమునకు బ్రహ్మ వాని పూనికమెచ్చి రాజ

ర్షి వైతివని వాని ననుగ్రహించిన దానికిఁ దనియక గాధితనయుండు వెండియుఁ దపంబు సలిపె. ఇట్లు పెక్కువత్సరములఁ గడచి మఱియొక మెట్టు గడచిన బృందారకులు సంతోషించి ఋషి వైతివని వానిని శ్లాఘించిరి. అంతలకు సంతృప్తి నొందక బ్రాహ్మణుండఁ గాక పూనినపని మాననని మఱల దపంబునకుఁ జొచ్చె. చొచ్చియు నక్కటా! మేనక యను నప్సరసం గని విషయలోలుండై తపోబలముం బోఁగొట్టుకొనియె. ఐన విసువక యాముని క్రమ్మఱఁ జిరకాలము తపంబొనరించినఁ జతుర్ముఖుండు మనంబునఁ బ్రియమంది మహర్షి వైతివని వానిని దీవించి నీవింద్రియములు సంపూర్ణముగ జయింప వలయునని బోధించి తిరోహితుఁ డయ్యె. అట మఱియొకసారి తపంబును జేయుచు నప్సరస యొక్కతె వచ్చిన దాని చిక్కులకుం దగులక విశ్వామిత్రుండు నిలుకడయై నిలిచియు దానిని గోపంబున శపించెను. కోపమున వాని తపస్సు నశించె. ఇట్లు మొనసియు నోడియుఁ బట్టు దల వీడక మిగుల సమకట్టి మహావ్రతంబును జేకొని కోపంబును జయింప నిశ్చయించి మొండకేసి ఎన్నియోని విధంబులఁ గోప ముద్రేకింపఁ జేయఁ బూనినను హృదయమునఁ గోపంబు పుట్టకుండ శాంతుఁడై నిలిచె. ఇట్లు తుదకు విజయుఁడయ్యె. బ్రహ్మర్షి యనఁ బరఁగె. క్షత్రియజాతిని గడచి బ్రాహ్మణజాతిని

బడసె. పెనుకువగలిగి యెడతెగని ప్రయత్నములఁ జేసి జీవుఁ డాత్మసాఫల్యమును ద్వారాఁబడయు ననుట కితని చరిత్రము ఎల్లప్పటి కుదాహరణము.

౬౨. జాతికి నైజము లగు ధర్మములఁ దనశీలములఁ బ్రకటించునంతవఱకే యాజాతిని యథార్థముగ నుండనోపు. బ్రాహ్మణకులమున నూఱుపుట్టుకలఁ బుట్టియు నరుఁడు విషయాభిలాషలను శృంఖలములఁ దెగనఱకఁడేని, కోపవచనముల విడనాడఁడేని, వాని శీలము పరిశుద్ధము కాదేని, బుద్ధి వానియందు వికసింపదేని వాఁడు బ్రాహ్మణుఁడు కానేరఁడు. బ్రాహ్మణకులమున జన్మించక యుండియు నాజాతి గుణములు కలవాఁడు బ్రాహ్మణుఁడగును. జాతిధర్మములు లేనిచోఁ గులమును మాత్రము మహాత్ములు గణింపరు. తాత్త్వికముగ విచారించినచోఁ జాతుర్వర్ణ్యవిభాగము సూక్ష్మదేహమునకుఁ గాని స్థూలదేహమునకుఁ గాదు. స్థూలసూక్ష్మదేహములు రెండును వర్ణమునకు జతపడియుండిన నతఁడు ముఖ్యుఁడగు పుణ్యపురుషుఁ డనఁదగు. అట్లు రెండును లేనిచో గుణములు లేక యుత్తమకులమునఁ బుట్టువాని కంటెను గుణముల నుత్తముఁడై తక్కువకులమునఁ బుట్టినవాఁడు మేలగును. అట్లు శతానందుఁడు రామునకు విశ్వామిత్రు మహిమలం దెలిపిన నతఁ డానందించెను.

౬౩. మిథిలానగరమున రామునకుఁ బెండ్లియగును. న రునకు వివాహ మెంతయు సంతోషసమయము. అట్టిసం తోషకాలము రామున కాసన్నమయియుండునది. అతఁ డు వివాహమున కర్హుఁడు. విద్యాభ్యాసము సమావర్తన మున ముగిసె. దేహపటుత్వము పౌరుషలక్షణమును రా క్షసులలయందుఁ గన్పడెను. ఇట్లు మెఱయు వాఁడు పత్నిని జేకొనిగృహస్థుఁడై పౌరుషధర్మములఁబూనుటొప్పు. పురా తనకాలమున నిదియే విధిగా నుండెను. అప్పుడు విద్య నే ర్చుకొను ప్రాయమున బాలునికి వివాహమును జేయరు. బ్రహ్మచర్యవ్రతంబుననే యతండుండవలసె. చదువరికి నస్ఖలితవటువృత్తియే నిర్ణీతము. ఇదియే మార్గమని సర్వ శాస్త్రసమ్మతములగు యుక్తులచే స్థాపింపనగును. బాలుని దేహము కోమలము. విద్యాభ్యాసమును బూనికతోఁ జే యుటయు, దాంపత్య ధర్మాచరణము ననుసరించును రెండవ విధముల దేహాయాసమును గలుగఁజేయును. ఈరెంటికి నో ర్చుకొనుటకు వానిదేహము తాళదు. ఇప్పుడా న్యాయము నతిక్రమించుచున్నారు. కావున నీరెండుభారముల నేక కాల మున వహింపఁ జేయుటచే వారు యౌవనమున దుర్బలు లగుదురు. వారికి ముదిమి శీఘ్రమునఁ బ్రాప్తించుచున్నది. ఇదియెల్లరకుం దెల్లము. లోకానుభవసిద్ధములగు నైసర్గిక ధర్మములు శాస్త్రరహస్యములవలె నీశ్వరానుశాసితము

లు గావున వానిని నిరాకరించియుసుఖంబున నుండఁ జెల్లు
నే. ఇప్పుడరయ భరతఖండమునందు నిందుప్రాయమున
నుండుమనుజులు దుర్బలు లగుటనుజూడఁగా "విద్యార్థిబ్ర
హ్మచర్యవ్రతము నుల్లంఘింపఁగూడదను సనాతనసద్ధర్మ
మును నిరాకరించిన దుష్కర్మమువలనిఫలములఁ జూపె
దఁ జూడుఁడీ" యని వారి దుష్కర్మము ఘోషించి విశ
దీకరించెదునని తోఁచెడి.

౬౮. మఱునాఁడు జనక జనపతి యతిథిపూజలఁ జేయ
వచ్చినవేళ గాధేయుండు మహావిశ్రుతిం గాంచిన మహా
దేవుని యాశ్చర్యకరమగు శరాసనముం బ్రశంసించి రాజా!
రామునకు దానిని జూపవేయని వేఁడినఁ బుడమిఱేఁ
డిట్లనియె. ఇదిశివునివిల్లు. శివుఁ డీధనూరాజమును దక్షుని
యజ్ఞకాలమున దేవతలకొసంగెను. దానిని దేవతలు నా
వంశమునఁ బుట్టినదేవరాతున కిచ్చిరి. అదిమొదలుగ నా
మేటికోదండము మాయింట నున్నది. అంత నేనొక్క
నాఁడు యజ్ఞభూమి విశుద్ధ్యర్థము దున్నుచుండఁ జాలు
నుండి యనుంగుఁ గన్నియ పొడసూపె. అదియ సీతా
నాతనయఁగఁ బెంచెద. శివుని విల్లు నెక్కుపెట్ట నోపు
బల్లిదుఁడు సీతఁ బెండ్లియాడఁ గలఁ డని నిశ్చయించిన
వాఁడ. రాజులు రాజకుమారులు పెక్కండ్రు ఆపనికిం

బూని విగతాశులైరి. అని జనకుండు పలికిన మునివరుండును సంశయింపక యాయుద్దండ కోదండమును రామునకుం జూపు మని కోరిన జనకు నాజ్ఞచే నావిల్లును బుష్పమాలాలంకారసుందరమగు మందసమున్న దానిం బండ్లపై నిడికొని తెచ్చిరి. తెచ్చినం గౌశికుండు రామునింగని "రామా! యీమహాధనుస్సును జూడు" మనిన నతండును ప్రఫుల్ల విశదవికచారవిందనయనములం జూచి "విల్లును జేకొందునా" యని యడిగెను. జనపతియు మునిపతియు నట్లే యనిరి. రాఘవుండు పెట్టెనుండి కోదండమును గ్రక్కున దీసి తప్పక యెక్కుపెట్టి నారిలాగుచో విల్లు పెటపెట లాడుచు విఱిగె. ఆచప్పుడు మేఘనాదంబు చందంబున మిన్నంటి నెగడి యొప్పె. ఇతరులు చేతుల నెత్తనోపని యామహేశు ను చాపంబును దునుమనోపిన పసి పాపని శక్తికి నెల్లవారును వెఱగందిరి. అందఱాశ్చర్యమునం దోఁగి తేలిన భూపుఁడు ముని కిట్లనియె. నాయనుంగుం గూఁతు సీత వింటిని విఱిచిన వాని సొమ్ము. వేవేగ దశరథుని రామ వివాహమహోత్సవము నడిపి వధూవరుల నాశీర్వదింపంగ రప్పింపుము. అని ముదితాత్ముఁడై పలికినం దగువా రట్లు లేఖలం గొని చనిరి.

౬౨. జనకనరపాలుని శుభలేఖను దశరథనరపాలుండు సంతుష్టహృదయుఁడై యాదరించి మంత్రు

లంతట నాలోచించి యయ్యోధ్యకోని పయనమై తరలి మిథి
లానగరమును చేరిన జనకుం డుత్సాహ ప్రేమాచరణంబుల
నాతని మన్ననలఁ గావించి సీతారాములకు సుముహూర్తా
లయ్యుండఁగఁ శాస్త్రప్రమాణముల ననుగ్రహించెన వివాహము
నశ్రియాసి దశరథుండును వెండియు విశ్వామిత్ర వసిష్ఠులచే
జనక మహారాజు తమ్ముడగు కుశధ్వజుని కుమార్తెల శ్రుత
కీర్తిని భరతునకును, మాండవిని శత్రుఘ్నునకును ధర్మ
పత్నులుగ నియమింప నడిగించెను. ఇట్లు నలుగురు రఘువంశ్యు
లకు నొక్క దినముననే పరిణయములు జరిగె. వివాహా
నంతరోత్సవములో.

ఉ. రామునిఁ జూచి పుత్త్రికను రాజు సమర్పణసేసి పల్కె
[ముం,

ప్రేముడిఁ జేర్చి పుత్త్రికగఁ బేర్చి పదంబుల నిల్పి పల్కె నీ,

కోమలి సీత నాదుహితఁ గూరిమిఁ బొందుము చేయి
[పట్టి నీ,

కేనును ధర్మమార్గమున నెల్లపనుల్ పొనరింపఁ దో
[డ్పడున్.

ఉ. ఉన్నత పుణ్యశీలముల నొప్పును భర్తను గొల్చుభక్తి
[తోన్,

నిన్నుఁ దమ మెచ్చి నీడవలె నేగి పిలుపుదన నీకుఁ గూర్చు నీ,

కన్నియ కీర్తితో వఱలుఁ గావుత మన్న నరేంద్రుమాటలున్,
విన్ననువొప్పఁ జెల్లె రఘువీరుకతంబున గారవంబునన్.

ఉ. అంతటఁ దోడఁబుట్టులు మహావిభవాఢ్యులు కోసలావనీ,
కాంతుకుమారు లాత్మ కరకంజములన్ సుకుమారకన్యకా,
కాంత కరాంబుజాతములఁ గైకొనిభక్తిని నగ్నిహోత్రున,
త్యంతముదంబు దోఁపఁగఁ బ్రదక్షిణముం బొనరించుచుండఁగన్.

ఉ. ఇందిర లోకమాత జనియించెను సీతగ భూమి నాజగ
త్సుందరియున్ ముకుందుఁడు వసుంధరయందు వివాహబాంధవా,
నందముఁ బొంది పొందిక మనంగలరంచు నిలింపబృందములన్,
దుందుభిమ్రోఁత చేసి విరితుంపరఁ జేసి సుఖించిరత్తఱిన్.

౬౬. ఇట్లువివాహము తెలమిని సంపూర్ణమయిన మఱునాఁడు పెండ్లివియ్యంకులు నూతనదంపతులు వాహోత్సవంబున నయోధ్యాపురమార్గముంబట్టి ప్రయాణమయిరి. త్రోవలో నబ్బురంబొప్ప నొక్కయెడ నలుఁ

గెలంకులఁగలఁతలు గలిగించు శకునములు తోఁచె. సుడి గాలిభయంకరముగ వీచె. నేలకంపించె. సూర్యబింబము నఁ జీఁకట్లు క్రమ్మె. ఆకాశమున భస్మవర్షముగురిసె. ఎల్ల వా రుత్తలపాటొందిరి. అంతఁ బరశురాముఁడు భీమాకారమునఁ గ్రాలుచు మహాకార్ముకమును జేతఁ బూని మూపురమున గ్రొడ్డలిమోపి వచ్చినఁ గోపదీపితుఁ డగువానిని బురోగమను లగు మునివరులు పూజించిరి. జామదగ్న్యయు రాముని౯ జేరఁడి పిలిచి యిట్లనియె. "రామా! నీవావిల్లుం దునిమితివని వింటిని. ఇదినావిల్లు. దానిజత. దీనినెక్కుపెట్టుము. తొల్లి దేవశిల్పి యగువిశ్వకర్మ రెండు కోదండంబుల నిర్మించి యుమాపతికిరమాపతికి నిచ్చె. విష్ణువు తన కానయమ్మును భృగు తనయున కొసంగె. నాఁటంగోలె మాకొలముననుండి నన్నుం జెందినది. శైవ చాపమును ద్రుంచినట్లురామా! యీయుద్దండ వైష్ణవకోదండమును సంధింపనోపుదే. అట్లేని నీతోఁబవరంబున నేఁ బోరెద. నావుడు రాఘవుఁ డామహాధనుస్సును గ్రహించి నారి నెక్కిడి శరసంధానముచేసి యంతలో భార్గవుఁడు బ్రాహ్మణుఁడుగదా, పోరికిఁజీరినను విప్రునిఁ జంపరాదని చింతించి రఘురాముఁడు భృగురాముని నిశ్చలదృష్టితోఁ జూచియిట్లనియె. మునినాథా! నీదగువాయుగమన శక్తిని దునుమాడుదునా, కాదేని నీవు తపోమహి

మునుచే బడసిన యూర్ధ్వలోకవాసమునకు భంగముఁగలి గించునాయని సరసమాడుచుండె. అప్పుడు కుమార రాముని నిజవాలుఁ జూపులు పరశురామునికడిఁది బలంబును జూఱలాడిన వృద్ధరాముఁడు తనబలనాశన మరసి యావిన్నికుమారునకు నమ్రతతో మ్రొక్కి— దేవ దేవా! భువనత్రయనాయకా, నీవు నారాయణుండవతరించిన వనియెఱిఁగితిని. విష్ణుమూర్తి తొల్లింటి యవతారములు నా యందు నెలకొల్పినశక్తిని గ్రమ్మఱ నాకర్షించెను. నీకే నెట్టిసాటి రామా, నీవే మేటివని యనేకవిధంబుల సంస్తుతించి తపంబున కేగె.

౩౭. పరశురాముఁ డోడి యేగిన వినువీథి సూర్యరశ్మి కనంబడెను. అందఱు సంతసించిరి. భూవల్లభుఁడు సపరివారముగఁ దరలి యయోధ్యానగరమును జేరెను. పురలక్ష్మి లలితాలంకారముల వెలుఁగుచు నావధూవరులకు స్వాగతమిచ్చుచున్నంచె. కౌసల్యా కైకేయీ సుమిత్రలు వీరమాతలు గారవమునఁ గుమారులను ముద్దుగోడండ్రను సంతోషములఁ జేరఁదీసి ప్రేమతో విందులు గావించిరి. రాజమందిరమున నమందానందంబిట్లు చిందువాఱె. అప్పుడు రాముఁడు స్వధర్మము నాచరించుచు నెల్లచోట్లఁ బ్రేమను గడించుచుండె. వానిమనస్సంతో నెమ్మది నాటి నిల్వఁగా సీతతోడ నతులసౌఖ్యములతో నహో

ధ్యయం బుండె. ఏమనుజుఁడు రామమూర్తికి నప్పుడు సౌఖ్యసంపదలయందు సమానుఁ డగును? వార లట్లు కొన్ని దినంబులు సుఖింతురు గాక. అక్కటా! మబ్బులు త్వరలోఁ బైకొని వారికమనీయభాస్కర రశ్మినిగప్పె. ఇప్పుడు వారు సుఖింతురు గాక.

అనిన నది యెట్లు వినవలతుమని బాలురు వేఁడిన నని వసంతమాంబ యిట్లనియె.

చ. అనఘువసిష్ఠ బోధితనిరంతర నిత్యసుఖాభిలాషునిఁ
ఘనతరగాధినందనమఖప్రియ రక్షణ దక్షకార్ముకుఁ
జనకవసుంధరాధిపతి సంస్తవపాత్రశుభాంగునిం ద్రిలో
చనవరచాపఖండనసమస్తపరిపూరితు బ్రహ్మచర్యునిఁ.

శ్రీ. శ్రీ. శ్రీ.

అయోధ్యాకాండము.

మూఁడవ యధ్యాయము.

క. శ్రీ లక్ష్మీదేవీ భా
గ్యాలంకృతజానకీస్వా దారామ శ్రీ
డాలోలుఁ బరశురామా
భీలమదగ్రహణఖేలుఁ బృథులకృపాళున్.

వ. శ్రీరాముని లక్ష్మణుని విడిచి భరతుఁడు తన మేనమామ యగునశ్వపతి పొంతఁ గొన్నిదినంబులుండ శత్రుఘ్నునితోనరిగె. రాముఁడు యౌవన తేజంబుల నున్నతస్థితిఁ గ్రాలుచు శీలమున లోకోత్తరుండై యసాధారణాస్వప్రకాశమున వెలిఁగెను. రాముఁడు నిర్మలాత్ముఁడు. మృదుభాషణుఁడు. నిష్ఠురవచనములకు మాఱుగొడ్డి నిష్ఠురములాడఁడు. ఉపకార మొక్కటియైన తనకొనరించినవారియెడఁ గృతజ్ఞతను జూపును. అపకారములు నూఱుచేసినను వానిని బొత్తిగ మఱచును. ఆపుణ్యావర్తనుఁడు పుణ్యశీలురను, వివేక వంతులను వెదకి వారితోఁ బొందొనరించును. బలధైర్యముల యుద్ధతిచే గర్వింపఁడు. రామచంద్రుఁడు సత్యసాంద్రుఁడు. పెద్దలను గౌరవించును. పితృప్రజలఁగని

కరమునఁ బలికించును. దీనులఁ గరుణించును. దుష్టులఁ బరుషదృష్టిని జూచును. తగని మాటల రోయును. తగని పనులఁ బాయును. లోపల వెలుపల శుచియై యుండును. ఏండ్లకు నక్కఱగు సమయస్ఫూర్తియు వివేకమును గలవాఁడు. శ్రద్ధాళువు. వెరవరియై పనుల యోగ్యత నరయును. యుక్తిశాలియుఁ బనులాచరించును. రాముఁడు వేదపారంగతుఁడు. సంస్కృతప్రాకృతభాషావిశారదుఁడు. ఆకాలమునఁ గలవిద్యలలో నిపుణుఁడు. ఇంతియే కాదు. రాముఁడు కరితురగముల నడిపి శిక్షించును. శస్త్రవిద్యావిశారదుఁడు. స్థిరుఁడు. శూరుఁడు. సామర్థ్యమున దండనాథుఁడు. ఇట్టి మహాభాగుఁడు దశరథరాజమానసానందుఁడయ్యె. ప్రజల కుత్సాహహేతువు. రాజ్యమున కాలపట్టు.

దశరథుఁడు రాముని యువరాజుగఁ జేయనెంచుట.

ఉ-గా. రాముఁ డిట్టియతులగుణాంబురాశి యగుటచే దశరథుండతని యువరాజుగ నభిషిక్తునిఁ జేయఁ గోరెను. ఇది సహజముగాదే. కావునఁ దనకోరికను దెలుపఁ గోరి కొలువునఁ దొరలును, సామంతరాజులును గొలిచియుండ వారలతో నిట్లనియె. నేను వృద్ధుఁడను. రాజ్యభారము మోసిమోసి యలసితిని. ఇఁక విరమించుట ప్రియంబయ్యెను. రామునకుం బట్టమును గట్టెద. రాజ్యకార్యములు వాఁడు నడుప నేను విశ్రమించెద. రాముఁడు ప్రభుత్వ

ర్హుఁడు. విశ్వాసపాత్రుఁడు. ఇఁక మీ చిత్తంబులలోని యభిప్రాయముల నెప్పుడుఁ దెలుపుఁడు. నా చెప్పునది సమ్మతమగునో కాదో యోజింపుఁడు. పుత్త్రవాత్సల్యముచే నా వివేకము మఱుఁగుపడి యుండనోపును. అట్లని ఇంతకంటె మేలైనమార్గ మొక్కటి మీకుం దోఁచినదియా? తోఁచినచో దాని నాకుం జెల్పుఁడీ యని వేఁడెను.

౨౦. పూర్వకాలమునఁ జక్రవర్తియగువాఁడు తన సామంతరాజులయెడలను దన ప్రజలయెడలను ఎట్లు వర్తించుచుండెనో ఆకొలువున జరిగినచర్యచేఁ దేటపడియెను. అట్లుపలికిన దశరథుని వచనముల విని సభనున్న ద్విజప్రజాసేనాధిపప్రముఖులేకీభవించి యాలోచించి యేకగ్రీవముగ రాముని యౌవరాజ్యమునకుఁ బట్టము గట్టుమని రాజును బ్రార్థించిరి. దానికి మనంబున సందియమంది నాప్రీతికై యిట్లాడితిరే యని జనపతి యడుగ వారలట్లు కాదనిపలికి రామచంద్రు సద్గుణంబులు ప్రశంసించి తుద కిట్లనిరి. రాముఁడు దేవదేవుని కెనవచ్చువాఁడు. ఉదారగుణాభిరాముఁడు. రాజ్యక్షేమము నిచ్చలు గోరువాఁడు. ఇట్టిసుకుమారుని వేవేగ గద్దియపైఁ గూరుచుండఁ బెట్టుము.

౨౧. అని యెల్లరొక్కముఖంబునఁ బలికిన రాజీయకొని పట్టాభిషేకమునకు సర్వసంభారముల సిద్ధముచేయ

నియమించిన జయజయాదిసంతోషార్భటులు సెలంగ నెల్లెడ
లఁ గార్యముల నుపక్రమించిరి. ఇట్లు ప్రజలానందసంరంభ
మున నుండ దశరథుండు నిజనందనుని బిలువం బనిచె.
రాముఁడు నిండుమనంబున గంభీరముగఁ బూర్ణశశాంక
మనోజ్ఞముఖంబు గ్రాల జనులు గుమిగూడి జయజయ
శబ్దంబులు చేయుచుండ వచ్చి తండ్రికిఁ జేతులుమోడ్చి
సాగిలి పాదములకు భక్తితో మ్రొక్కినఁ దండ్రి లేవనెత్తి
ముద్దాడి యిట్లనియె. సభ్యులు నేనుఁగూడి నిన్ను రాజ్య
మునకు యువరాజుగ నియమింప నిశ్చయించితిమని యెఱిఁ
గించి మఱియు గాదిలిసుతున కిట్లని బుద్ధులు గఱపెను.
పుణ్యశీలములు నీకు స్వాభావిక శిరోభూషణము లయ్యు
వత్సా! వాత్సల్యమున నీ మేలుగోరి నే నెఱింగించునది
వినుము. నానాఁటికి వినయము వర్ధిల్లఁ జేయుము. ఏమఱక
యెల్లప్పుడింద్రియముల నిగ్రహింపుము. మోహలోభ
ములం గలుగు కీడులఁ బాఱఁదోలుము. భాండాగారము
నాయుధశాలయు నిండియుండున ట్లుంచు చుండవలయు.
నీవ చూచియుండె నొరులవలన నరసియుండె రాజ్య
స్థితిని జక్కఁగాఁ దెలియవలయును. న్యాయమును బాలిం
చుచు సామంతులయుఁ బ్రజలయుఁ బ్రేమను సాధింపుము.
ప్రజలు సంతసిల్లఁగా రాజ్యముచేయు ఱేనింగని వాని

నెచ్చెలులు నిర్జరు లమృతపానమున హర్షించునట్లు హర్షింతురు. కావున నాపట్టి! యాత్మనిగ్రహ మొనరించి రాజ్య పరిపాలనముచేసి తేజంబున రాజిల్లుమనియె. బాలురారా! చూచితిరే, దశరథుడు రాజ్యవైభవమును, మహిమను గుఱించి యొకమాటయైనను జెప్పడు. రాజ్యాధికారమును బెంపును బ్రశంసించి గర్వమునకుఁ బురికొల్పఁడు. వినయము, నాత్మశిక్షణము, నింద్రియ నిగ్రహము ధర్మాచరణశ్రద్ధను గఱపెను. ఇదియే ప్రాచీనకాలమున భరతఖండ చక్రవర్తుల పద్ధతి.

౭౨. అంత నభిషేకమహోత్సవమునకు సమస్త కార్యములు సిద్ధమైనఁ గొండొకపరి నరనాథుఁడు రాముని బిలిపించి యెల్లిపట్టబంధనకల్యాణము గావున నేఁటిరేయి సీతతోఁ బుణ్యోపవాసంబునఁ గడుపవలయు నని యాన తిచ్చిన రాముఁ డట్లుగావించె. సంతోషమున నుప్పొంగి యయోధ్యయం దెల్లరుఁ దనియని విందులఁ దేలుచుఁ బున్నమనాఁటి సముద్రఘోషమున కెనయగు జయజయ శబ్దములు సేయుచుండ రామసదన మొక్కటి యుపవాస దీక్షచే నిశ్శబ్దముగను శాంతముగను నుండెను. అందు రాజనందనుఁడు నిజసుందరియుం దానును రాజ్యభారమును మోయ నాయత్తపడుచుండెను.

౨౩. ఇట్లుండియు రాజాగారమున ననర్థసూచకములగు కలకలములు పుట్టుచుండెను. ఇదియెంతయు నాశ్చర్యమయ్యెడు. పౌరులెల్లరు మరలఁ గ్రొత్తసింగారములఁ దళుకొత్తఁజేసి మార్గముల నలువాఁకఁ బూవులతోరణములఁగట్టుచు ద్వారముల గవాక్షములఁ జిత్రపుఁబట్టుతో నమరించియుండఁ బురమెల్లను బూలపటువువలె విలసిల్లె. సుగంధిధూపమున నంతటను గుమగుమ లాడుచుండె. ఎల్లకెలంకుల హర్షగానము వీనులకు విందుకొలిపె. గీతవాద్యము లెల్లెడల వినఁబడెను. రాముఁడు రాజగును. శ్రీరాముఁడు రాజగు ననుజయస్వరంబులు శ్రావ్యములయ్యె. అట్లుండ నెవ్వని యానతిచే నీయానందసందోహము గలిగెనో యాతేనిమందిరమున మబ్బుగ్రమ్మి లోకాపకారహేతువగు గుబగుబలు పుట్టనేల? దానిని వినుండు.

౨౪. ఇట్టి సన్నాహములను గని కైకేయీమందిరమున నుండు మందరయను నొకగూనిచెలికత్తె యాసన్నాహములకుఁ గారణము వేఁడి యువరాజుగ రాముని గద్దియపయి నిలుపువారని విని వేగంబునఁ దన రాణికడకు నరిగి చిన్ననాఁటనుండియుఁ గైకచెంతఁ బెరిగినది గావున నోర్వలేని తనముచేఁ బక్షపాతముచే ధర్మమును వివేకమును లేక యత్యంతమోహమునఁ గోప ముట్టిపడ రాముని

పట్టాభిషేకమహోత్సవము జరగు. నీకు నీతనయునకు ముప్పుచొప్పడు నని పెలుచనఱచెను. ఆసువార్తకు రాణి సంతోషించి యట్టి హృద్యంబగు వార్తను దెలిపెనని దానిని మెచ్చుకొని యొకదివ్యాభరణమును దానికి నొసంగి యిట్లనియె. నీవార్తలు నాకెంతయు సంతసంబుఁ గావించుచున్నవి. నాకరయ రామభరతుల కేమియు భేదము దోఁపదు. యౌవరాజ్యమునకు రాముని రాజు నియోగించెను నన ముదమయ్యెడు నని తెలియఁబలికె. ఇట్లు ముగ్గురు తల్లుల యుల్లములకు శ్రీరాముఁడు ముద్దులుగూర్చువాఁడు. వాఁడు ముగ్గురి నొక్కతీరునఁ దల్లియని ప్రియమారఁ బిలుచును. కన్నతల్లిని గారవించు వడువున ముగ్గురిని ప్రియ గౌరవముల మన్నించుచుండును.

౨౫. మందర యాసువర్ణాభరణమును బాఱవైచి కైకనిట్లుదూఱెను. నీవు నీసుతుని హితమును జూడవు. రామునివైభవమున భరతునకుఁ గీడు మూఁడును. నీవును గౌసల్యకు దాసివయ్యెదవు. అని బిట్టుగఁదిట్టిన దానిమాటలను వినక కైక యత్యంతోత్సాహమున రామునిఁగొనియాడి రాముఁడు పెద్దవాఁడుగదా. రాజ్యము వానిది సుమ్ము. ప్రేమదలిర్పఁ బ్రాణములరీతిని దమ్ములఁ గాచువాఁడు. ఇదినిశ్చయమనిన నామాటలఁ బాటింపక చలమునఁ గంకణముగట్టుకొని కుటిలమార్గమునుబూని క్రమ

క్రమంబుగ వాదించియు బెదరించియు బుజ్జగించియుఁ గైకహృదయము మరలునట్లు బోధించెను. తుదకు నిరపరాధియగు రామునిపైఁ గైకకు విరోధము గాఢమయిన భరతునకు రాజ్యమునుబొందింప గట్టిగఁ బూనుకొనియె. అయిన నిట్టి విపరీతమెట్లుసమకూరు ? దానికి మార్గమెద్ది ?

౭౬. అని చింతించుచుండ మందర నీకేనుపాయంబుఁ జెప్పెద. వినుము. దాని నీవు మఱచితివి. అదియెట్లంటివేని బహుకాలమునకుఁ బూర్వము సంగరరంగమున నీపెనిమిటి గాఢముగ నొచ్చిన నీవు ప్రియంబునఁ బరిరక్షించుటఁజేసి తెప్పిరిల్లి కృతజ్ఞతతోడ మనుజేశ్వరుండు రెండు వరంబులిచ్చిన వాని నింకను నడుగకయున్నదానవు. ఇదియే యిప్పటికిబలము. వరముల నిప్పుడిమ్మనుము. ఒక్కవరంబున భరతునకుఁ బట్టముగట్టుమనుము. వేఱొక్కవరంబున వనంబునకు రామునిఁ బదునాలుగేఁడులు పంపుమనుము. అట్లైన భరతుండు రాజ్యంబున దృఢముగ నెలకొని జీవితకాలమంతయు రాజ్యమేలును. ఇదియే తగునుపాయము. నీవు కోపగృహంబునకుఁ జనుము. నీకై రాజువచ్చుడు దుఃఖంబున వెక్కివెక్కి యేడ్చుచుండుము. నిన్నుంగని జనపతిచిత్తంబు మెత్తఁబడునందాఁక నూరకుండుము. పదంపడి నాఁడొసంగిన రెండువరంబుల నేఁడు నాకిమ్మనుము. రాజు వల్లెయని యొడంబడి బాసచేసినంగాని

వానిని బోనీకుము. తదనంతరము వరంబులఁ దెలుపు-
టొప్పు. అని మందర చెడుబుద్ధులను గఱపినఁ గైకయు న
క్కటా! యీదుష్టాశయములు మల్లడిగొని యుల్లంబు
జెడియ నాయుపాయమ్మునకు సమ్మతించి శోచనీయమగు
నానాటకము నాడఁబూని కోపగృహంబు సొచ్చె. మణిమ
యహేమాభరణముల నలుదిక్కులఁ బాఱవైచెను. అ
మూల్యదుకూలములను దిగవిడిచెను. మలినాంబరములఁ
గప్పెను. దుఃఖాక్రాంతయగు దుష్టకాంత చందంబున నం
దము డిందుపఱచె. కఱకునేలపైఁ గూలి చాపకట్టుగఁ బ
రుండె. ఇట్లు నటించుచు రాజురాకకై వేచియుండెను.

కైక వరము లడుగుట.

22. అట దశరథుండు రాముని పట్టాభిషేకమున
కు సకల సంభారముల జతపఱచి యెల్లపనుల సమకూర్చి,
తన ముఖ్యప్రియురాలగు కైకం దలంచి యీమహోత్సవ
మును నేన ముద్దరాలికిఁ దెలిపెదనని ప్రియంబున వచ్చెను.
తన ప్రియకాంతను గానక యరయుచు నొక్క దాసి వల
నఁ గోపాగారమును బ్రవేశించెనని యెఱింగి కలవిల పా
టొంది తానా యింటఁ బ్రవేశించి భూమిపైఁ బరుండిన
దానిని, దుఃఖించు దానిని దన మోహనాంగిని జూచి
మచ్చికతోఁ బ్రియురాలిపై వ్రాలె. మార్దవమున దాని
దేహమును స్పృశించి బుజ్జగించును. చింతకు గతంబేమి.

యని యడుగు. అంతకంత కగ్గలంబగు కామ తాపంబున వెఱ్ఱి వింతలుగ వ్యాఖ్యానములు చేయు. నిరపరాధి నెవ్వనిని జంపవలయు. అపరాధి నెవ్వనిఁ గాపాడ వలయు. ఏ నిఱుపేదను ధనవంతునిగఁ జేయవలయు. ఏధనికుని దరిద్రునిగఁ జేయవలయు. వసుంధరలో సారవంతము లగు భూముల నేనేలువాఁడ. నాధనప్రాభవంబు లెయ్యదియొసంగు నయ్యది నీయదియ కాదే. ఇట్లు చెలువపడుని వలపునఁ గన్నులు గానక పలికె. తనముగ్గురు భార్యలలోఁ గైక సొగసుఁగత్తియ యని యతిమోహంబున దానిని వలచి యుండును. మోహంబునఁ జేటు దెచ్చుకొనియె. నిగ్రహము లేక తనకష్టమును సంపాదించుకొనియె. కైకయు సమయము వేచి రాజునకు సందియక చక్కఁగ బంధించు నదియై కుటిలముగ నిట్లనియె. "దేవా! ఏనొక్కయేర్పాటును జేయఁగోరి యున్నదానను. దానిని నీచే సాధింప వలయునని మనం బువ్విళ్లూరెడు. నాకోరినది చేయుదువేని మాటయిమ్ము. ఏమ్మాట నీకుం దెలుపుదుననిన రాజు గొంకక యాపెశిరస్సును నిజాంకతలంబున నునిచికొని నాకుత్తమోత్తమ ప్రియుఁడగు రాముని తోడుగ శపథంబు చేసెను. నీ కిచ్చవచ్చిన కార్యంబు తెలియంగుపడఁ గావించెదనని రామునిపైని ఒట్టుపెట్టుకొని వానిని వనయాత్రకుఁ బాల్పడఁ జేసెను. ఇట్లురిలోఁ దగిలిన జిం

కనుబోలె మగని బిగియఁబట్టి వాని వాగ్దానమునకు దేవ
తలను సాక్షులఁ జేసి శోచనీయమగు తన వాంఛితముల
నిట్లు పలికెను. ప్రాణేశ్వరా! తొల్లి రణంబున రెండువరం
బుల నొసంగితివి. మఱచితివే. వాని నిప్పుడు కోరెద. నీవు
ను గావించెద నని నమ్మఁబలికితివి. రామునియభిషేకము
నకని సమకూర్చిన సకలద్రవ్యములఁ గొని భరతునకుఁ బ
ట్టముఁ గట్టుము. ఇదియొకవరము. రేపే కృష్ణాజినమును
గట్టి రాముఁ డడవుల కేగి యందు భిక్షాటనమునఁ బదు
నాలుగేండ్లుండ వలయు. ఇది రెండవది. బాస యిచ్చితివి.
మాటను జెల్లింపు మని యడిగె.

౭౮. ఆదారుణ వాక్యములను విని భూరమణుఁడు
విస్మయమందెను. వెండమవిసిపడియె. కొంతవడి మూర్ఛి
తుఁడయ్యె. తెలిసికూర్చుండె. పశ్చాత్తాపమునఁగుందె.
కాముకుఁడై మరులునఁ జిక్కితినని చింతించె. బేలయై
చావునొడికట్టుకొనిన విధముగ మాట యిచ్చితి నని
లోనడలెను. మైమఱచి నేలంగూలె. భీభత్సశోకంబులచే
విస్మృతిఁగనె. ఎట్టకేలకుఁ బట్టరానికోపవశంబునఁ గైకను
గఱకులాడి తిట్టెను. వెండియు నడలునఁ జిక్కి దీనుఁ
డై దుర్బలుఁడై యబలను బ్రార్థించెను. దేవీ, సూర్యుని బా
సి భూమి యున్నను రాముని బాసి నేబ్రదుకను. రామే
తరములనెల్లఁ దొలంగుడుఁ గాని రాముని గుణరత్నము

ను సేవిడువను. కేకయరాజపుత్త్రి! నాయుత్తమాంగము నీ పదారవిందముల సోఁకఁ బ్రమొక్కెద. నన్నుంగరుణింపుము. అని మనోవేదనచే నొచ్చి దీనాలాపములతో వెండియు నిట్లని విలపించెను. ఏను వృద్ధుఁడను. చావ నున్నవాఁడ. నన్నుఁగనికరమునఁ జూడుమా. కైకా, నీకుఁ బ్రమొక్కెద. నీపాదములకుఁ బ్రణమిల్లెద. రామునికి రక్షకురాలవు గమ్ము. పాపదూషితునిగ నన్నుఁ జేయకుము. అనిపలుకుచుఁ దనపరువును బదమును మఱచి వృద్ధరాజు నిజాంగన పాదముల పయింబడి పెలుచ శోకించెను. కాని కైక యెడమీయదు. ఎన్నియోమాఱు లడిగించుకొనియుఁ జేసినబాస చెల్లింపు మని మోకరించి నిలిచె. నిలిచిన రాజిట్లు పనివి దుఃఖించెను. అయ్యో! నే నెట్లిఁకఁ గౌసల్యంజూతును. అది మెత్తనిచిత్తంబున శ్రద్ధతో నన్ను నిత్యమును గొలుచుచుండును. ఈకైకసొగసులకుఁ జిక్కి దాని కెగ్గుసేసితిని. దాని నొల్లనైతిని. ఎట్లుగృహసౌఖ్యముల రాముఁడు విడనాడు. వనవాసాయాసముల నెట్టులోర్చును. అయ్యో, నాయనుంగుఁగోడలు సుకుమారి సీత మగని సంతతాదరములేక యేయిడుమలఁ బడునో, రాముఁడో యవశ్యము నామాటలకుఁ గట్టువడును. నేఁ బోఁజాలనని నామాటకెదురైన నాడువాఁడు కాఁడే. వాఁడు పితృభక్తుఁడు. ఈకైక, యీకులనాశని, ఈవిపత్తులకు

మూలము, నాకపఖ్యాతికి హేతువైనది. భార్యావశవర్త
నుఁడై కన్నకొడుకునకు నిరపరాధికిఁ జేటుగావించెనను
మాటఁ దెచ్చిపెట్టినది. ఇట్లెన్నివిధముల మొఱ్ఱపెట్టినను
కమలాక్షియామెయొద్ద నిష్ప్రయోజకములయ్యె. ఆమె చల
మునఁ బట్టినపట్టు వదలక చేసినబాసఁ జెల్లింపుమని పెనుఁ
గులాడుచుండఁగ రాత్రిగడిచెను. మఱునాఁడు వఱువాఁత
వసిష్ఠుఁడు పంప సారథియగు సుమంత్రుఁడు నరపాలు పా
లికరుదెంచి రాజా! ప్రయత్నము సిద్ధమైనది. రామునిఁ
పట్టాభిషేకమునకుఁ బిలిపింపఁదగుననిన విని యు దశర
థుఁడు ఖిన్నుఁడుండె. కైకయు సాహసవృత్తితోడ నీవేగ
రాముని నిచ్చటికిఁ దోడితెమ్మని యాజ్ఞాపించిన సుమం
త్రుఁడు రాజాజ్ఞనిరీక్షించి నిలిచియుండ రాజు రాముని
సద్గుణాభిరాముని నిటకుఁదోడుకొనిరమ్ము. వానిఁజూడ
వలతునని పనిచిన సారథికార్యగతు లెఱుంగక వల్లెయని
సంతోషముతోఁ జనియె.

౭౯. అట రాముని ధామమునఁ బండుగవేడుకలు
నిండి వెలసె. మహోత్సవము బయలువెడలుటకు సిద్ధ
మగుచుండె. ఆయింటిలోఁ బ్రవేశించి సుమంత్రుఁడు సీ
తాదేవి చేరువనిలిచియుండఁగా సుఖాసీనుఁడై యున్న రా
మునిఁగని తండ్రియానతిఁ దెలిపెను. దానిని విని యతిసం
భ్రమమున రాముఁడు లేచి పయనమయ్యెను. జానకియుఁ

నలవాకిటికి వెంటవచ్చి భక్తక్షేమములం గోరుచు వెనుక కుం బోయె. సిద్ధమైయున్న తేరెక్కి యెప్పటియట్ల లక్ష్మణుఁడు వెంటరా రాముఁడు దశరథునిజూడ వెడలెను. రాజమార్గమున రామచంద్రునిగని జనులుగుంపై జయజయధ్వనులు సేసిరి. రాముఁడు దా రాజ్యభారమును వహించును. రాముఁడు రాజ్యముసేయుటచే నెల్లయెడల శుభమగును. అని గంభీరధ్వనులుసేసిరి. రాముఁడు రాజసదనమును జేరి తేరుదిగి జనకునిఁజూచెఁగెఁ జెన్నెఱనేగి భక్తితోఁ దండ్రికిం బ్రణమిల్లె. తండ్రి దీనవదనుండై గద్గదస్వరుండై రామాయని యొక్కమాటనే పలికి వేఱొండుపలుకకుండిన రాముఁడు భయంబంది తొట్రుపాటునఁ గైకనిట్లని యడిగె. తల్లీ, యేవిషయమునందైనను దప్పుచేసితినా. అజ్ఞానంబునఁ దండ్రిమనసు నొప్పించితినాయని యడిగిన రాణి కనికరములేక యిట్లనియె. "మీతండ్రి నీచే నహితంబుఁ బొరయఁడు. ప్రియతమకుమారుండవగు నీకు నప్రియంబని తనమనోభావంబును బలుకఁడు. మీతండ్రి నాకునిచ్చియు నిప్పుడు నెఱవేర్ప నోడెడు. మాటనిలుపుట నీకుఁ గర్తవ్యము. తండ్రిమాట నడుపుటకు సమ్మతించితివేని నీకు నేనంతయు నెఱిఁగించుదాన. భూనాయకుఁడు దాను బలుకనేరఁడు" దీనివిని మనంబున రాముఁడు తండ్రియభిమతంబుల నేనొనరింపనేమో యను సందియ

ము వచ్చెఁగదా యని కడునొచ్చి చెచ్చెఱ నిట్లు ప్రత్యుత్తరం బిచ్చె.

క. గురుఁడును రాజును జనకుఁడుఁ
బరికింపఁగ నితఁడ యితఁడు పనిచినఁ దల్లీ
గరళంబేఁ గొనియెద సా
గరమునఁ జొత్తుఁ జొత్తుఁగా శిఖినైనన్.

కావున రాజుకోరికను దెలుపుమా. దానిని నేనానచ్చెదఁగాని మరలను. నేనెన్నఁడు నాడి బొంకను.

౮౦. అనిరాముఁడు ప్రతిజ్ఞచేసిన మోమోట లేక కైకవానికిట్లనియె. "మున్నొక్కయెడ సంగ్రామంబున భూనాయకుఁడు పోరుచు గాయమునఁది కడు నొచ్చిన నే నతని మచ్చికతోఁ బరిరక్షించితిని. దానికిఁ మెచ్చి భూపాలుండు రెండు వరంబులనిచ్చె. ఆరెండు వరములు నాకిప్పు డిమ్మని యడిగితిని. అవియేవనిన భరతునిపట్టాభిషేక మొకటి. నీకుఁ బదునాలుగేఁడుల వనవాస మొకటి. కాఁబట్టి రామా! నీకని సమకూర్చిన సంభారములతోడ భరతుని యౌవరాజ్యమునకుం బట్టము గట్టవలయు. భరతుఁ డాభరణాలంకృతుఁడై మహీతలము నేలుచుండ నీవు జడదారివై నారచీరలంగట్టి యడవి కరుగవలయు. ఇవియ నాకోరిన వరంబులు. నీవు పితృవాక్య పరి

పాలనమును జేయుము. చేసిన బాసఁ జెల్లింపఁ డనునవజ్ఞ రానీయక రాజును గావుము.''

౨౧. భళిరా! కైక పల్కిన యీకఠిన వాక్యములు చెవిసోఁకినపుడు రాముని శాంతముఖము వికారమొందదు. సహజమగు నిశ్చల సంతోషము వికసించియుండె. రాముఁడు మంజుల వచనంబుల నీవు చెప్పినట్లేయగుఁగాక యని జననికి వెండియు నిట్లనియె. తండ్రిమాటను శిరసావహించు నాయెడ రాజునకుఁ దూష్ణీంభావమేల? ఇది నేనెఱుఁగఁగోరెద. భరతునకు రాజ్యమొక్కటియేగాదు. ఏదియైనను సంతోషమున నిచ్చెద. కన్నతండ్రి యిచ్చగించిన దెల్ల నాకు హితంబగును. తండ్రిని సేవించుటయు నతఁడు పనిచినపనిని జేయుటయు ననుపమ ధర్మంబులు. ఇంతయేల? నీయానతియే నన్ను వనముల కనుపనోపును. నీయాజ్ఞయు నాకనుల్లంఘనీయము. ఇదె పోయి తల్లియనుజ్ఞఁబడసి సీత నూరడించి నేఁడే యరణ్యముల కరిగెద. అనుచు నల్లన నయ్యకుఁ బ్రణామిల్లి లక్ష్మణుఁడును దానును వెడలిరి. రాముండు ఇంతకుఁ జనుచుండ సౌమిత్రివదనంబు నీలమేఘమువలెఁ గప్పువాఱెను గాని రామచంద్రుని ముఖబింబమునఁ గళంకమించుకయుఁ దోఁపదు. రాముఁడీరీతిని ఆకస్మికంబుగ గద్దియనుండి యడవికిఁ ద్రోయఁబడెను. రాజ్యముడిగి తిరిప మనుగ

వలసెను. అత్యంతౌన్నత్యమున వెలసియు నతికష్ట దశకుఁ బాల్పడియె. ఇటులయ్యు రాముఁడు శాంతిని దిట్టతనము నెడఁబాయఁడు. వసిష్ఠుని యుపదేశమును రాముఁడు బాగుగ గ్రహించి యుండెను. ఐహికసుఖములు కేవల నిస్సారములని పరమవైరాగ్యము మనస్సునఁ గట్టిగ నాటి యుండెనుగావున రాముని మనశ్శాంతియుఁ దొలఁగదు. ఐనను సీత కీవార్తఁ దెలిపిన నెట్లు దూలునో తల్లి యేమనునో యని చింతించెను.

రా. రాముఁ డేగుతఱిఁ గౌసల్య యిష్టదేవతలం బూజించుచుండెను. రాముఁడు తెచ్చిన దుఃఖవార్తవినియు నతివిషాదంబునఁ బొక్కి ఘోరముగ విలపించె. పుత్రా! విభుఁడు కైకయాదరిప్రేమచే నాయెడ విముఖుఁడయ్యెను. నీయాశతో బ్రదికి యుంటిని. నన్ను నెడఁబాసిన నాకేమిదిక్కు. అని విలపించినఁ దల్లి పగఁగను నన్నకుఁ జేకూరిన యపకృతికిని గినిసి లక్ష్మణుఁడు కోపమున మండిపడుచు నిట్లనియెను. రాముఁడు రాజ్యభ్రష్టుఁడుగానేరఁడు. దశరథుఁడు ముదిమిని మదిఁదప్పి యాఁడిమాటల వినువాఁడు. రాముఁ డుద్ధతిమై సింహాసనమును గ్రహింపుఁగాక. నే నెదిరించిన వారినెల్లఁ బోరి చంపువాఁడ. అనియనెను. తల్లియు నన్నిట్లు వాసి వనవాసమునకుఁ బోకుము. నిన్నుఁబాసి ప్రాణంబుల దక్కించుకొందునే

యని పలవించెను. ఇట్లు తల్లి యొక్క శోకవివశ్యరామచం ద్రుఁడేమిచేయఁదగును. ధర్మమరసి మెత్తనిమాటల నమ్మ కిట్లనియెను. అమ్మా! అయ్యపనుపు నతిక్రమింప నాక లవియే. నీ కింతయు వినయంబున మ్రొక్కెద. నేనడవి క రుగవలెను. ఇట్లు పలుకుచుఁ గోపదీపితుండగు లక్ష్మ ణుని ననునయించుచుఁ దల్లియనుమతి నొందఁగోరి యల్ల న మఱియు నిట్లనియెను. దేవి! నేను తండ్రివచనంబులఁ జె ల్లించి క్రమ్మఱ వచ్చెదను. నన్నుఁబోనిమ్ము. నిష్ఠుర కా ర్యమును బూన్చె నని కైకపై నలుగకుము. అయ్యమ్మను మన్నింపుము. నాగమనమునకు సమ్మతింపుము. అనిసారె సారెకుఁ దండ్రి యాజ్ఞానుసారముగఁ బోయివచ్చెదననుజ్ఞ యిమ్మని ప్రార్థించెను. దానికిఁ గౌసల్యయిట్లనియెను. నా ముద్దుపట్టీ! దూడ వెంబడినేగు నావువలె నీవెంబటికరి గిన నచ్చుటకి నీతోడవచ్చెద. అనుడు దయార్ద్రహృదయుఁ డగు రాముఁడు తల్లి కిట్లనును. పతిసేవ సతులకు మఱువఁ దగునే. పతి పెద్దకుమారుని బాసఁ బొఱలుచు దుఃఖించెను. గృహము పాడుపడెనని శోకించెను. అట్టిఁడగుపతిని వి డుచుట ధర్మము గాదని ధర్మమెఱిఁగి కౌసల్యయు నొ డంబడి తండ్రీ! జనకుని మాట పొందుపఱిచి వనవాస స మయాబ్దంబులు గడిపి క్రమ్మఱ క్షేమంబున రమ్మని వా నిని బుత్తెంచెను.

53. తల్లిని సమ్మతపఱచి రాముఁడు సీతకడ కేగెను. సీతతోఁ జెప్పికదా రాముఁ డడవులకరుగును. ఆపని నెట్లు నిర్వహింప నోపును? దుఃఖమునఁ దల్లియుఁ గోపమునఁ దమ్ముఁడును విలవిలపడుచుండఁ జూచి ఆయువుపట్టులు దాఁకినట్టుల వేదననొందియు ధీరస్వాంతుఁడై రాముఁడు చంచలింపక నిలుకడగా నిలిచె. ఆగంతుమగనిగుండియలు మనోనాయిక మనఃఖేదమునఁ దూగాడక యోర్చి యుండవలసె. రాముఁడు రాజ్యాభిషిక్తుఁడై మరలివచ్చునని సీత యువ్విళ్ళూరుచుండ నాతఁడు గంభీరముననె యేమియుంబలుకక యరుదెంచుచుండ సీతచూచి దుఃఖము రానైయున్నదని యూహించి చిత్తంబు గుంద రామునిఁ జేరి యెన్నియేని ప్రశ్నలనడిగె. రామా! నీకేదీ రాజచిహ్నమగు శ్వేతచ్ఛత్రము? పరివారమెక్కడ? గాయకులెక్కడ? ధ్వజులేరీ? ప్రజలేరీ? రాజవైభవచిహ్నములగు పట్టపేనుంగులేవి? అని యనేకవిధంబులనడిగెను. సీతమనోదార్ఢ్యమెఱుంగుదు గావున రాముఁడు వేఱుమాటలు చెప్పక గంభీరంబుగ నిట్లనియె. సీతా! మహనీయకుల సంజాతా! ధర్మజ్ఞా! వివేకవతీ! పుణ్యకర్మవర్తినీ! అరణ్యమునకుఁ దండ్రినన్ననిచె. రాజుమున్ను కైకకు రెండు వరముల నిచ్చియుండెను. దానింబట్టి భరతుఁడు రాజు గావలెననియు, నేనడవులకుఁ బోవలెననియుఁ గైకకోర

ను. కావున సేవనముల నుండునంతదాఁక నీవింట శాంత హృదయుఁడవై యుండి నాతల్లిదండ్రులకుం దక్కుంగలతల్లుల కును భక్తిశ్రద్ధలచే సేవచేయుచుండఁదగు. కులమునకు దేశమునకును రాజగుభరతునకుఁ బ్రియముగ వర్తిల్లు ము. వాని యానతుల నాదరించి నెఱపుము. ప్రియకాం తా! అడవులకే నేగెద. నేనువచ్చునందాఁక నీవిచ్చట నుండుము. అనిన నవ్వుమొగమునఁ బ్రియముగ సీతయి ట్లనియె.

౮౮. రామా! నీకును నాకును వియోగముకలుగునే. ఇది యెక్కడిదియెన్నిక? బంధువులనెల్లరిలో నిల్లాలొ కర్తుకయ పురుషునితో సుఖదుఃఖముల రెంటిని సమముగ ననుభవించును. కావున నీకుఁ దండ్రియిడిన య నుజ్ఞయే నాకునుం జెల్లు. నీవు పోవుత్రోవన నేను ను నడచెద. నన్నుం ద్యజింప నేనెట్టి యపరాధముం జేయలేదుకదా! కావునఁ బ్రాణవల్లభా, నీవుండునెల వున నేనుండనొప్పు. ఇల్లాలెల్లపుడుఁ బెనిమిటితో నరు గవలయునని చిన్ననాఁటనుండి నాకు నేర్పిరి. కావున వనమందేనియు నీతో సంతోషముతో వసించెద. అపా యములకు జడియను. ఓమహాబాహూ! నీభుజబలము నన్ను రక్షింపదే. నాప్రార్థనమంగీకరింపుము. నాస్వాంత మంతయు నీయదియు. ఒండొరు నెఱుంగదు. నిన్నేయంటి

యున్నది. ఇంక నేనేమందును? స్వామీ, నన్ను విడిచితివేని ప్రాణములవిడుతు. ఇది నిశ్చయము. అని పలుకుచుందన్నెడఁబాయనోపఁడని తద్దయునమ్మెను. నమ్మినప్పను. అంతలోఁ దన్నెడఁబాయునోయని భయముగలుగఁ గన్నులఁదడిపెట్టును. నాథునికంఠము మృదుకరములం గౌఁగిలించుకొనును. మృదువైన తనచెక్కును జెక్కునకుంజేర్చును. దానింగని రాముండు మనంబున నిది యత్యంతసుకుమారాంగి. ఓడుగాలియేసి యెఱుంగనిది. అడవులిడుమలకునికిపట్టులు. ఎట్టులోర్చునోయని చలించి చంచలాక్షికిట్లనియె. అబలా! కాననభూమిలోఁ బడరానిపాటులు పడవలయు. పెక్కుఁగష్టములఁబడవలయు. ఈదుఃఖములు నీకేల? ఇంటికడ నెచ్చగ సుఖంబుండుము. అని యెన్నివిధంబులనో వనవాసకష్టముల వర్ణించినను ఆమె నిశ్చయము మరలదయ్యె. రామా! నీవు చలికి నాఁకలికి నల్లాడుచు నడవుల నిడుములఁ గుడుచుచుండ నేనెట్లు సౌఖ్యములఁగుడుతును. ఎల్లవిధంబుల నిన్ననుగమింప నిశ్చయించితి నని కట్టకడకు బోరున నేడ్చుచు నిట్లనియె. స్వామీ, నీవందుండుకతంబున నాకు ముండ్లు మెత్తలుగావే. భూరజంబు చందనరజమ్ముగాదే. అచ్చటిగడ్డి కంబళముగాదే. ఆఁకులు గడ్డలు సుధామధురములుగావే. వేయేల?

శ్రీరామా ! నీసహవాసమే స్వర్గవాసము. నీయెడఁబాటు నరకము. నీవు త్యజింతువేని చయ్యనఁ జత్తును. ఒక్కని మునమేని యీదుఃఖమును భరింపనేరను. ఇఁకఁ బదునా లుగేఁడులేనెట్లు భరించుదానను ?

౮౫. అని మొత్తుకొట్టిన సీతను గట్టిగ నాలింగన ముచేసి మెత్తనిమాటల రాముఁడనునయించుచు నిట్లని యె. దేవీ, నీవేయిట్లు నిశ్చయించిన నేను వలదననేర్తునే. అనుచు చిఱునవ్వున సీత ముఖకాంతి వికసించి యొప్పె. దానింగని కలంకదేఱి రాముఁడు నీయాభరణాంబరాదుల నెల్లరకుంబంచిపెట్టి సిద్ధముగనుండుము. వెంటఁ జనుదెం తువుగాకయనిన సీత ప్రియమంది తనమైదొడవులు డులి చి దానమిచ్చెను. వనవాసము సిద్ధమాయెను.

౮౬. అట్టియెడ లక్ష్మణుఁడెంతయుఁ దాళఁజాలక యన్నపాదముల బిగియంబట్టి యేనుంగానలకు రావలయు నని పార్థించి రామచంద్రుఁడెంతయు వలదని వారించి నను సందీయక దృఢనిశ్చయుఁడై యిట్లనియె. అడ వులలో నేదిక్కునను నీకును వదినెకును నపాయ ములు డాయకుండఁ గాచు పని నాదియ. మీరారు గుడువ నాహారముల నరసి తెచ్చుపనియు నాదియ. పెక్కులేల ? రేయింబవళ్లు మిమ్ముఁగొలుచుచుండుట

నాపని. అని వక్కాణించినఁ దుదకు శ్రీరాముఁ డియ్యకొని దివ్యాస్త్రములఁ గొనిరమ్మని పుచ్చెను. అంత నన్నదమ్ము లిద్దఱు తమసొమ్ముల ధనమ్ములఁ బంచిపెట్టిరి. భృత్యవర్గము తాము మరలివచ్చునందాఁక సుఖంబుండు నుపాయంబు గావించిరి. ఇట్లు సిద్ధముచేసికొని దశరథుని చేత వనయాత్ర కానతిఁగొనువారై వెడలిరి. వీథులలో సీతారామలక్ష్మణు లరుగుచోఁ బురలక్ష్మి కన్నీరుగార్చుచుండె. ఉదయమున రాముఁ డరుగుచో నడరిన జయజయాధ్వానులడరవు. రాజమార్గమున జనసంఘము లానందతరంగములవెలుంగవు. పురజనుల ముఖంబుల దుఃఖములు గ్రిమ్మె. ఆక్రందనమ్ము లడరె. సీతారామలక్ష్మణులు మువ్వురు తప్పఁ దక్కినవారు లెల్లరుఁ గుందుచుండిరి. ఆమువ్వురు శాంతులై నిర్వికారులై నడిచిరి.

౮౭. నడిచి కేనిమందిరముఁ జేరి రాజును డాసిరి. రాజు శోకవిహ్వలుఁడై కూర్చుండియుండ రాముఁ డిట్లనియె. నా కనుజ్ఞయొసంగుము. సీతాలక్ష్మణసహితుఁడనై యరణ్యమున కరిగెద. భరతునకుఁ బట్టము గట్టుము. నీ బాస నీపెద్దకొడుకు చెల్లించుఁగాన నుల్లంబున సంతసిల్లుము. అయోధ్యయందు భవదాజ్ఞావశవర్తనుఁడనై యుండినట్లు నీమాట జవదాఁటక యరణ్యమున నుండెద. ఇదియే నాకు

సుఖము. ఇదియే నాకుసంతుష్టి. నీవేలతండ్రీ! దుఃఖించె
దవు. దానికి గతమేమి? అనిన దశరథుఁడు చేయునది లేక
యొడంబడి రాముఁ డడవులకేగెడు. ఎందును గొఱవపడక
సకలరాజ్యసంపదల నేకరింపుఁడు. సైన్యములు వెంట నరు
గ నాయతము చేయుఁడు. ఎల్లభాగ్యములఁ గొనిపొండని
పనుచుచుండ రాముండు కైకకిచ్చిన మాటలఁ బాటించి
యొల్లఁడయ్యె. అయ్యా! నాతమ్ముని రాజ్యమునుండి నేనె
య్యదియేని యెట్లు కొనిపోవ నగును? అది ధీరులకుఁ జేయ
రాని పని. కావున నెక్క నారచీరఁ బూని వెడలెద. ఇదె
నారాజవస్త్రముల నానలఁ బెట్టెద. అనుచు లక్ష్మణుఁడు
దానును నట్లు నారచీరలఁ గట్టుకొనిరి. కట్టిన యన్నదమ్ము
లు నవయావన సంపన్నులయ్యు మునివేషధరులైన వారి
నెమ్మేనులు చక్కఁగాఁ బొడవుగా సుందరముగా వెలింగె.
కటకటా! ఆపురుషసింహులకు వల్కలము లొప్పునే?
అప్పుడు కైక సంతోషమున నుప్పొంగి విజృంభించె. దశర
థుండు గుండె పగిలి ఖేదంబున వారిఁ జూచె. అంత సీతయు
ముద్దులొలుకు దేహంబున ముని వేషమును బూనుటఁ గని
చూడనోపక భూపతి యీబాలయేని దుకూలాభరణంబు
ల ధరించునని వేఁడుటయు సమ్మతించి క్రమ్మఱ నాముద్ది
య దివ్యశృంగారములఁ గైకొని తద్దయు వెలింగె.

౮౮. రామచంద్రుఁడు తండ్రీ! నాతల్లిని ప్రియంబున నాదరింపుము. ఆదేవి వృద్ధురాలు. మహాయశస్విని. మహాత్మురాలు. కన్నబిడ్డను గోలుపోయి నెవ్వగచే హృదయము పగులవగచుచున్నది యని ప్రార్థించి భక్తిప్రేములారఁ బాటికి మాటికినియ్యకొని వెలువడెను. మొగసాలలోఁ జేరునిలిచి యుండిన సీతయుఁ దమ్ముఁడును దానును దాని నెక్కి వనము నకు వెడలిరి. దానిఁ గని రాజవీథులఁ బౌరసంతతి యాకులమంది యాకసము బ్రద్దలుగాఁగ బోరున నెలుఁగెత్తి యేడ్చుచుండుడు రాజును రాణులును గాలినడకలఁ దేరు ను వెంబడించిరి. పౌరజనము లట్లుగావించె. అప్పుడు సుమంత్రా! రథము మెల్లగా మెల్లగా నడుపుమని దశరథుండును బౌరులును బ్రార్థించుచుండ రాముండా శోకరంగంబును బాపి వేవేగ పొమ్మని తెంపున నాజ్ఞాపించిన గుఱ్ఱములు వడింబాఱె. ఇట్లుండ చీఁకటివచ్చె. రామచంద్రుఁడు లేనిచో నంధకారము వచ్చెనో యనునట్లు రాత్రి క్రమ్మెను.

౮౯. దశరథుండు నిలిచి రథమును జూచియుఁ దిరుగ రథపరాగమ్మును గనియుఁ బదంపడి యదియును గానఁ డక మూర్ఛ మునింగి నేలంగూలినఁ బతివ్రతాశిరోమణి యగు కౌసల్య లేవనెత్తిన నామెపై నొరగి [illegible]

తొట్రుపడ మరలి రాముఁడు లేకయుండుటఁ బాడుపడిన యిల్లు సేరెను. కైక తోడ్పడి రా దాని నించుకేనియు నెల్లక శ్రీరామచంద్రుని తల్లి యింటికిం గొనిపొండని యనుచుండె. అందుఁగదా గుండెలు పగిలిన రాజునకు విశ్రాంతి నొందఁగలుగును. అంత రాజు విహ్వలమాన సుండై పడియుండఁ గౌసల్యయు విలపించుచు నాథుని ప్రక్కనఁ జేరియుండె. ఇట్లు అడవి కేగుట విధిగనుండ ఖిలంబనుఁ గోరు దశరథుని మూర్ఖ ప్రేమచే నతని వగఁదీర్ప రాముఁడు గ్రక్కునఁ జనిన దశరథుం డోడి వెనుక నిలిచె ననినంత రామచంద్రుఁ డేమిచేసె నిరువలతు మని శిష్యుల డిగిన ననినసంతసమూంబ యిట్లనియె.

చం. సుగుణచిరసిలమేఘసుచి సుందరధాముఁడు సూర్య [వంశసా
గరపతిపూర్ణసోముఁడు వికస్వర శాంతముఖాభిరా [ముఁడ
స్థిరకరనాలఘాతరిపు దేహమహామహావరంగ భీముఁ [డుర్
వరముని చిత్తపంకజవదనైభవ ధాముఁడు రాముఁ [డెంతయున్.

శ్రీ. శ్రీ. శ్రీ.

నాల్గవయధ్యాయము.

క. శ్రీనిగమస్మృతిశాస్త్ర క
లానిభృతుఁడు ధైర్యశౌర్యలాఘవయుతుఁడున్
సూనృతకృతనిజపితృవా
గ్దానప్రాప్తవనవాస గమనాదృతుఁడున్.

౯౦. అగు రాముఁడు సీతాలక్ష్మణసమన్వితుఁడై యడవుల కతిత్వరితగతి నరిగెడు. వడి నడిచి చేరుదము. రండని పౌరులు మానక రథమును వెంబడించిరి. రాముఁ డెంత వారించినను రాజగువాని మాటలు వినరైరి. అంతట వారి వాత్సల్యమున మనం బిగురొత్తఁగ నిలువు నిలువుమని ప్రార్థించు వృద్ధబ్రాహ్మణుల మొఱనాలించి రాముఁ డు రదము దిగి వారితో నడిచెను. అట్లు చీఁకటులు గ్రమ్ము నందాఁక నడిచి తమసాతరంగిణీతీరముఁ జేరి యారాత్రి యందుండ నిశ్చయించిరి. అచ్చట రామచంద్రుఁడు సీతయు సుఖంబుగ నిద్రించుచుండ లక్ష్మణుండు నిద్రమాని చేత ధనుస్సు పూని రఘునందనుని నిద్రించువానిఁ గాపాడుచు శ్రీరాముని మహనీయచరిత్రంబును సుమంత్రునితో సంభాషించుచుండె. అరుణోదయమయ్యె.

౯౧. రాముఁడు మేలుకొనియె. ఆసమయమునఁ బౌరులు దుఃఖమునవొచ్చి శ్రమంబున డస్సినవారు గావున తె

స్సుఁగా నిదురించుచుండిరి. రాముఁడు సుమంత్రునిఁ బిలిచి నీవు తేరు పూనిచి కాననమును గూర్చిపోక పురంబును గూర్చి యరుగుచు నిపుణముగ మరల్చి మమ్ముఁ జేరుమని యుపాయం బెఱింగించి పంచి తా మేఱు దాఁటి సుమంత్రుఁ డచ్చటికిఁ దేరుగొనివచ్చిన దాని నెక్కి వనమార్గముఁబట్టి రాముఁడు సీతాలక్ష్మణులతోఁ జనియె.

౯౨. తమసాతటమునఁ బౌరులు మేలుకొని గాంచిలి రాకొమరునిఁ గానక తొట్రుపాటున నెల్లెడల వెదకి యరదము రిగిన మార్గముం గని దానిఁ గూర్చిపోయిన నది కొండొకవడికి నెందును జనక ముగిసిన నెయ్యదియుఁ జేయఁ దోఁపక రాముని జేరు నాశల దిగవిడిచి సూర్యుఁడు లేని యాకాశము చందమున రాముఁడు లేమిఁ బాడుపడి నట్లుండు గృహంబులఁ జేరిరి. ఆసుందరపురము శోకనిమగ్నమై యుండె. అప్పురంబునఁ దొలుచూలు మగబిడ్డలఁ గోలుపోయిన వారింబోలె స్త్రీలు దుఃఖించుచుండిరి. గానరావములు వినరావయ్యె. అంగడుల జనఘోషయు డఁగియుండె. ఆటపాటలెందును గనఁబడవయ్యె. రాజవీథులు జనశూన్యములై చీఁకటి గ్రమ్మినట్లుండె. రామచంద్రుని దివ్యకళ లేనిచో భక్తజనములకుఁ జీఁకటులు కప్పవే?

౯౩. అయోధ్య యిట్లుండఁగ రామచంద్రుఁడు

న్నచో నంతయు సుఖముగ నుండెను. కాననమున జానకి భర్తకడనుండుటవలన సంతసిల్లుచుండె. గాదిలియన్నను రక్షించుచు లక్ష్మణుండు తనిసె. రాముండును దండ్రి యనుమతంబును గాపించుచుఁ జిత్తమున శాంతిల్లె. ఇట్లు ముదితస్వాంతులయి పగలు నాలుగుజాములుఁ జల్లని రాత్రివేళయు దక్షిణమునకుం జనిచని మఱునాఁడు సూర్యోదయమున కోసలదేశము నతిక్రమించిరి. ఆదేశ మిప్పుడు రామునిది కాదు గదా. వెండియుఁ గొండొకకాలమరిగి శృంగిబేరపురిచేరువ గంగాతీరమున నారేయి గడుపువారై నిలిచిరి. అప్పుడు వారిరాక నిషాదరాజు గుహుఁడువిని దివ్యాన్నములఁ దెచ్చి రాముని పాదారవిందముల కర్పించిన రాముఁడు సంతుష్టమానసుఁడై యల్లన వాని కిట్లనియె. నీవు ప్రియంబున నిట్లొసంగినయన్నము నాకుం బ్రియమయ్యెడుంగాని దానిని భుజింపరాదు. ఏను మునివ్రతము సలుపువాఁడఁగావున గుఱ్ఱములకుఁ గావలసిన గ్రాసంబు తప్ప నొండేదియు గ్రహింపఁజాల. అని తిన్నని పలుకుల వాని నొడంబఱచె. మఱునాఁడు విశ్వాసపాత్రుని సుమంత్రుని వీడుకొనుచు రాముఁడు, తనకై పురంబున శోకించువారికిఁ బ్రీతిపూర్వకముగ దుఃఖోపశమనములగు పలుకులుపలికి పుత్తెంచెను. అంత గుహుండు తెచ్చినపడవ

నెక్కి సీతయును భ్రాతయుం దానును సురనదిని దాఁటెను. గృహాముసకు గృహాసౌఖ్యములను వడినడింబాటు వెడలుపైన గంగానదికవ్వలి దిక్కునవిడనాడి వారివ్వలిదరికిం జేరిరి. అందా రాత్రి నివసించిరి. ఇదియె విజనవనంబున నొంటరిగ వారు గడపిన తొలిరాత్రి.

౫౮. ప్రభాతమున వారు గంగాయమునా సంగమమునసుండు ప్రయాగకు నడిచి యందు మహాయశోనిధి యగు భరద్వాజమునీంద్రుని యాశ్రమంబును జేరిన నా ముని వారల నాదరించి కుశలప్రశ్నముల నడిగి యతిథిసత్కారములం బూజించెను. వారలా రాత్రి సుఖముగ వసియించిరి. ఉదయమున మునీశ్వరానుజ్ఞాతులై వారుచూపిన త్రోవనరుగుచు వాల్మీకియాశ్రమంబగు చిత్రకూటంబును బ్రవేశించిరి. అచ్చోట లక్ష్మణుం డొకపర్ణశాల నిర్మించిన సీతారామలక్ష్మణులు నిత్యకర్మములందీర్చి యాశ్రయఃభజించి దానిని సంతుష్టచిత్తులై ప్రవేశముచేసి కాపురముగఁ గుదిరిరి.

౫౯. అటసుమంత్రుఁడు రాముని వీడుకొని వ్యాకులచిత్తుఁ డగుచు నయోధ్యంజేరి రాజసందర్శనమున కరిగె. మొదట నరపతి దుఃఖమున మైమఱచి పలుకకుండియుఁ గొంతవడికిఁ దెలిసి వాత్సల్యమునఁ బుత్త్రిలక్షేమమును,

గోడలికుశలమును నడిగిన సుమంత్రుఁడు రాముఁడు చెప్పిన యనునయవచనంబులను జెప్పి యిట్లనియె. దేవా! సీత యెంతయు సుఖంబున్నది. అరణ్యమునఁ దరుప్రభులసందుల విరులపొందులఁ జిన్నకన్నియఁబోలి యాడుచున్నయది. క్రూరమృగంబుల కడలదు. ఆత్మస్వామి దృఢతరక్షణమును నమ్మి ధైర్యముతోఁ జరించును. నీకొడుకులును దృప్తులై యడవుల సంచరింతురు. వారికై చింతిల్లకుము. నేఁగ్రమ్మఱుచుండ రాముండిట్లనియె. రాజుతో నా మాటలుగ నిట్లనుము. మాసుఖంబునకుఁ గొఱఁత యని చింతింపకుమనుము. భరతుని నభిషిక్తుం జేయుమనును ము. సమ్మోదముననుండు మనుము. అని ఇట్లుసుమంత్రుఁడుపలుకఁ గౌసల్య తనకొడుకు రాజ్యమును విడిచి యాడవులకరిగెడు నని యుల్లమల్లాడ దశరథుని దుఃఖమును మగనియందలి మర్యాదను మఱచి దశరథుని మిక్కిలి నఱకులాడెను. అంత దశరథుఁడు మొత్తపడి చిత్తంబున శోకించి దీనుఁడై చేతులు పిసికికొనుచు మన్నింపు మని యామె నల్లనఁ బ్రార్థించెను. అంత నయ్యుత్తమసతి సిగ్గుపడి తలవంచి పతికరములఁ దనశిరమ్మునమోపి నాథా! నీవు నాకఠినవచనంబులను క్షమింపుమని వేఁడుకొనియె. ఇట్లా వృద్ధుఁడగురాజు మృదువగు వినయంబునం జేసి భార్యాభర్తల హృదయము లెడలేక కూడి యొప్పె.

౯౬. ఇదియేన్యాయము. ఇంపులుగులుకు వినయముచేత నోర్పుచేతను బగను ద్రోంచనగును. కౌసల్య నిష్ఠురవాక్యములకు రాజు వాడిమాటల మాఱాడియుండెనేని పోరాటము హెచ్చిహెచ్చి వారి కిరువురకు వారింపరాని యెడఁబాటు చేకూరియే యుండును. అట్లుగాక రాజు వినయముతోడఁ బలికి భార్యగర్వమును విఱిచెను. తన్ను నిందించు భార్యను దనయడఁకువచే జయించెను. దయచిగురొత్త మెత్తందనమున భార్యకోపమును బోఁగొట్టెను. దానిచేఁ దనభార్య యుల్లమున వినయము మెత్తందనముఁ బల్లవింపఁజేసెను. కావునఁ బోరాటముతప్పె. ఒడఁబాటొప్పె. నాప్రియ శిష్యులారా! దీనికిఁ గారణము కనుఁగొనుఁడు. సహజముగ మనహృదయంబున జనియించు రాగద్వేషవృత్తులు పరుల హృదయములఁ బొంది వాని కనురూపము లగు వృత్తులను వారలకుఁ బుట్టించును. మనమనోవృత్తులు దుష్టము లయ్యేనేని యవి తమను బొరయుచో మంచివారు వాని కెడమీయక ఆదుష్టవృత్తులకు వ్యతిరిక్తములగు సద్వృత్తుల వహింతురు. అట్టిసద్వృత్తులు మనంబుననాటి మనకును వాని కనురూపములగు సద్వృత్తులే పుట్టును. ఇట్లందఱును నడుతురేని కలహములు లేక యన్యోన్యప్రేమ వర్ధిల్లును.

దశరథుఁడు కౌసల్యతోఁ దనశాపమును జెప్పుట.

౯౭. మఱునాఁడు దశరథుఁడు కౌసల్యకుఁ దన చిన్ననాఁటి తప్పు నొక్కదానిం జెప్పువాఁడై యిట్లనియె. దేవీ, చిన్నతనంబున గర్వముచే నొక్క యొప్పని పని చేసితిని. రామువియోగమున నాముప్పిప్పు డనుభవించెద. అదియె ట్లంటివేని వినుము. అస్త్రవిద్యానిపుణుఁడనని విఖ్యాతిఁబడసి శబ్దవేధి యనువిద్యచేఁ జప్పుడు పట్టి బాణముల నెక్కుపెట్టి గుఱితప్పక వేయనేర్తునని పేరుగంటిని. ఒక్కనాఁడు రాత్రిసమయమునఁ జీఁకటిలోఁ బుబ్బదనినదమును విని యది యొక యేనుఁగు నీరుద్రావెడు నని యెంచి యొక్కయమ్మున్ బఱపిన నది చని యొక మునికుమారుఁడు తమసానదిలోఁ గమండలువు ముంచుచుండ వానిం దాఁకె. ఆతఁడు నొచ్చి యఱచిన నది విని నేను బశ్చాత్తాపమున మునింగి వానిఁ జేర నుఱికియు నాయువుపట్టు సోఁకుటం జేసి వానిని రక్షింప నేరనైతిని. తన వృత్తాంతము నాకెఱింగించి ముని తనయుఁడు వెనువెంటఁ బ్రాణములఁ ద్యజించెను. ఏనేగి వృద్ధులగువాని తల్లిదండ్రుల కీ దుఃఖవార్త నెఱింగించి వారిని గుమారుశవముపొంతకుఁ గొనితెచ్చితి. అప్పుడు వృద్ధముని పుత్త్రశోకభగ్నహృదయుఁడై యబుద్ధిపూర్వముగఁ బుత్త్రుని

జంపిన నన్నుఁగని నీవును బుత్త్రశోకమునఁ జావంగల వని శపించి భార్యతోఁ దానును మృతుండయ్యె. ఆశాపమున నాకిప్పుడు చావు వచ్చునని తనవృత్తాంతము రాజెఱింగించెను.

౯౮. ఇట్లు శాస్త్రములందు ఋషులును బుణ్యపురుషులును శపించిరని పలుమాఱు చదువుదుము. శాపముల స్వరూపము ఇట్టిదని యరయవలయు. కొందఱు కోపమున శపింతురుగాని యది కారానిపని. అట్లు శపించువారికిఁ జెడ్డకర్మమువచ్చును. ధర్మవేత్తలును, త్రికాలజ్ఞులునగువారు కార్యగతులఁ జక్కఁగ విచారించి యలుగక శపించినచో నట్టిశాపములు శాపకారణములగు దుష్కర్మఫలములఁ బ్రకటించునవియని గ్రహింపవలయును. మన మితరుల హింసించిన నాహింస మరల మనకవశ్యము రాఁబోవుకాలమున పోఁకవలయును. విల్లు వంచవచ్చును గాని వంచివదలినపిదప నది మరలఁ బూర్వరూపమును ధరించును. అట్లు సకలకార్యఫలములు గ్రమ్మఱఁ గర్తను జేరును. క్షోభము పుట్టించినచోఁ బుట్టించువానిని దానిఫలంబుచేరును. గోడతోఁ బంతులాడువాని చేతికి గోడనుండి చెండు మగిడివచ్చు విధమునఁ దనకర్మము మగిడి తన్నుఁజేరును. దశరథుఁడు నిరపరాధియగు నొక

మునికుమారునిఁజంపి తండ్రిమనస్సు నొప్పించెను. తాను ను నిరపరాధియగు తనకొడుకును గోలుపోయి మనస్సు న నొచ్చెను. మాత్సర్యంబునఁ గాక దంబమున నజాగ్రత వలనఁ జంపెను గావున శోకమునఁగుందెను గాని పాపము ను బొరయఁడు. ఆశోకమును జిరకాలమనుభవింపఁడు. ఇట్లు దశరథుఁడు తనవృత్తాంతమును ముగించి కొడుకు నకై యాక్రందించె. దానిచే బడలి గుండెలుపగిలి నిశ్చే ష్టితుఁడై దశరథుఁడు స్వర్గమున కరిగె.

౫౫. ఈఘట్టములన్నియుఁ గష్టములతోడను దుఃఖములతోడను బూరితములయి యున్నవి. వీనిని జదువు విద్యార్థులు ముఖ్యాంశ మొక్కటిదానిఁ జక్కఁగ నరయ వలయును. శ్రీరామచంద్రుని వర్తనమును జూడుఁడు. తనతప్పొక్కటియు లేనిదయ్యు దురదృష్టమునకు లోఁబడి యె. స్థూలదృష్టితోఁజూడ నీయిడుములు రామునకు రాఁ దగనివిగఁ దోఁచు. అవి వచ్చినప్పుడు రాముఁ డీమాయా నాటకముచేఁ బ్రమాద మించుకేనియుఁ బొందఁడు. తనపడుపాటులకువగవఁడు. ఇతరుల నాగ్రహింపఁడు. స్వకర్మ వశంబున సమస్తము వచ్చుఁగాని యితరులు మనకుఁ గీడునుగాని చెఱుపునుగాని చేయరు. ఇట్లు తానరసి రామచంద్రుఁడు తనమ్రోలనుండు వారలనుఁ గాఁపును. ఇదియే సనాతన సద్విధి. సుఖదుఃఖములు పురా

కృత పుణ్యపాప ఫలంబులు. తన తొల్లింటి కర్మముల నుండి కలుగని బాధను దనకుఁగావింప నెవ్వరికిని వలఁతిగాదు. ఆబాధకై దుఃఖింపనేల ? పరులఁగోపింపనేల ? దుఃఖక్రోధములు పొందఁ గారణమేమియును లేదు. తనకర్మమే యన్యుని బ్రేరేపించి తనకుఁ గీడొనరించును. తనకర్మమే తనపై రాగద్వేషాదుల నెఱపనన్యులఁ బురికొల్పును. తనకర్మమే వారిని దండధరులుగఁ జేసి కర్మఫలంబులఁ దనకుఁ గుడువనిచ్చును. వారును మాయామోహితులై తమలాభమునకుఁ బరుల కిట్టులొనరించితి మని తలంచెదరు. కాని తాము కర్మబద్ధులుగనుండుట యెఱుంగరు. ఈయంశమును విద్యార్థులు గ్రహింపవలయును. శ్రీరామచంద్రుని పుణ్యచరిత్రమున నిది తేటపడు. ఇది రామునికాలమం దెట్టు లట్టు లిప్పుడును సత్యమేయగును. మనముచేయని ఋణముల నితరులు మనచే గ్రహింపనేరరు. మనముచేసిన ఋణములను మంచిబుద్ధితోఁ జక్కఁగఁ దీర్చుటొప్పు. ఋణములడుగ నప్పులవాఁడు పంపిన భృత్యునిపై కోపించుటసరికాదు. అట్లే విధివశముగ మన ఋణము లడుగవచ్చి మనకు కీడొనర్చి మనల ఋణవిముక్తులుగఁ జేయువారిపై మనమలుగరాదు. అలిగిన మొదటియప్పును వృద్ధిచేసినట్లగును.

౧౦౦. ఆమహారాజు మృతుఁడైపడియుండ నందఱు
ను జుట్టునఁ జేరి యేడ్చిన నార్తనాదములు పెల్లుగఁ జెల్లె.
మంత్రులు వేవేగ సభకూడి మంత్రాలోచనచేసి వసిష్ఠుని
జేరి రాజకులమునుండి వేఱొకరాజును నియమింపుము.
రాజులేనిరాజ్యము నుదకములేని నదియుఁ బచ్చికలేనివన
మును గోపాలుఁడులేని యావులమందయుఁ గీడువడునని
ప్రార్థించిన నమ్మునివరుండు వారల కిట్లనియె. దశరథుఁడు
భరతునకు రాజ్యమిచ్చెను. ఇది మీ రెఱింగినదియేకదా!
భరతుఁడు మేనమామయింట శత్రుఘ్నునితో నున్నవాఁ
డు. వానినిబిలువఁ బంపుఁడు. వడిగల దూతలఁబంపుఁడు.
తేని నిర్యాణమునుగాని రాముని ప్రయాణమునుగాని
యెఱిఁగింపకుఁడు. నీచే నవశ్యము గావలసిన పనులున్నవి.
వేగముగ వచ్చి నడిపింపవలయునని సందేశమంపుఁడు. అని
న వారలట్లు చేసిరి.

భరతుఁ డయోధ్యకువచ్చి తల్లినిదూఱుట.

౧౦౧. తత్పూర్వమే భరతుఁ డొక్క చెడ్డ కలంగని
యయోధ్య కొండలమునఁ గుందుచున్నదని సందియ
మందియేయుండెను. కలలోఁ దనతండ్రి కల్మషకాసారము
న మునిఁగినట్లును, ఖరములఁ బూన్చిన తేరెక్కి దక్షిణము
నకుఁ జనుచున్నట్లును జూచి దానిచేభయమంది తనతం

్రడియో యున్నదమ్ములో మృతులైరని వగచుచుఁ దనక
ల స్నేహితులకుఁ జెప్పుచుండ నయోధ్యనుండి వచ్చిన
దూతలు వానికింబ్రణమిల్లి యేలినవారి నయోధ్యకుమన
లక పయనముసేయుమనిరని విన్నవించిరి. భరతుఁడు
దానినివిని మదిలోని కలఁత యినుమడింప బంధువులవీడు
కొని శత్రుఘ్నుని దోడ్కొని యేడుదినంబులు ప్రయా
ణముచేసి యయోధ్యను జేరెను. ఎడలేక జనసమ్మ
ర్దమునఁ గలకలలాడు విశాలవీథుల విలసిల్లు పుర
మేలొకో నిశ్శబ్దముగనుండెను. ఏలొకో రాజమార్గము
లఁ దుడువరు. ఏలొకో దీనవదనులై కన్నులు కలఁకఁ
బాఱఁ బారులున్నవారని మనంబున భరతుఁడు నొ
చ్చెను. ఇట్లు నొచ్చుచు రాజసౌధంబుఁ జొచ్చి జనని
నివేశమును బ్రవేశించి తల్లికెఱఁగి డగ్గుత్తికతోఁ దడఁ
బడుచుఁ దండ్రియేఁడి ? మాతండ్రి యెందున్నవాఁడు.
నీతోడనిందేలలేఁడు. అని యడిగినఁ గైకయుఁ దడఁబడక
మీయయ్య పరలోకగతుం డయ్యె ననియె. శకునము లా
మరణమును సూచించి యుండియు నది నిజమయ్యెనని
దుఃఖవార్త వినినంతన నిలువనోపక భరతుండు నేలంగూలి
మూర్ఛిల్లె. అంతఁ దెలిసి కూరుచుండి తల్లియెంత యోదా
ర్చిన నూఱడిల్లక విలపించుచుండె. అయ్యో! శ్రీరాముం
డును దక్కుంగల వా రెంతటి భాగ్యవంతులు? అంత్య

కాలమునఁ దండ్రిచేరువనుండి సేవించిరి. నాకింక రాముఁడే తండ్రి. రాముఁడే యన్న. రాముఁడే చెలికాఁడు. ప్రియ భృత్యుఁడనయి యింక నేను రాముని గొలిచెద. తల్లీ రాముఁ డెందున్నాఁడు. రామదర్శనమున కరిగెద. అమ్మా, తెలియఁ బలుకుమా. మఱియు నొక్కటి యడిగెద. తల్లీ తండ్రి యంత్యవార్తల వినిపింపుము. మొదట నావార్తల వినవలఁతును. అని యడిగినఁ గైకేయి తనతనయున కిట్లనియె. మీ తండ్రి కట్టకడపట నిట్టులనియె. శ్రీరామచంద్రుఁడు సీతాలక్ష్మణులం గూడి యయోధ్యకు మరల వచ్చునప్పుడు వారిని జూచుభాగ్యమే భాగ్యము. అనిన తల్లి చెప్పినదేమియుఁ దోఁచక భరతుఁడు వారెందుల కేగిరని యడుగఁ గైకయు మనంబునఁ గొంకక యిట్లనియె. రాముఁడు నారచీరలు గట్టి సీతాలక్ష్మణులతో నడవుల కేగెననిన నామాటలకు వెండియుఁగుంది భరతుఁ డేమిది,. మా యన్న తాపసియయ్యెనే. రాజ్యభ్రష్టుఁ డయ్యెనే. కటకటా! యనింద్యుఁడనుపముఁడు. నాకుంగూర్చు జ్యేష్ఠుఁడు. ఆ పాపదూరుఁడేమి పాపమునుజేయ రాజ్యము నుండి వానిని వెడలఁగొట్టవలసెనని యడుగుచు వేదనలం బడుచున్నఁ దల్లి తామసింపక వాని కిట్లనియె. రాముఁడే పాపముం జేయఁడు. వత్సా! నీతల్లినగు నేనే రాముని పోకకును రాజ్యము రాకకును గారణము. రాజునొద్ద మాట

చెల్లిన దానను గావున నిట్లనుచు పలుచితివి. కావున నీకని
చ్చిన రాజ్యమును జేకొనుము. మీతండ్రికి నుత్తర
క్రియలం గావించి కిరీటము ధరింపుము.

౧౧౨. అని యిట్లాకస్మికముగ వినరానిమాటలు పలికిన భరతుండు కుపితసింహమువలెఁ జెంగలించి తల్లిపై తిట్లను గ్రుమ్మరించెను. అన్న నడవికి వెడలించితివి. అయ్యను జంపితివి. అపకీర్తి నాకుం గూర్చితివి. పెద్దవాని పదవి నన్యాయముగ నాక్రమింపఁ జేసితివి. అయ్యో! మాతృరూపశత్రువా. అగ్నింబడుము. దండకవనముం జొరుము. కాదేని మెడ కురిపోసికొనుము. నీకుచితమగు గతి వేఱొండు లేదు. అని క్రోధమూర్తియై జననినిదిట్టి మంత్రులంగని యిట్లు పలికెను. మంత్రులారా, నే నెన్నండును రాష్ట్రముల కాశింపను. నాతల్లితో రాజ్యవిషయములగు మాటలాడను. ఈ మహాపాపములు చేసినప్పుడు నేనిందు లేను. అతిదూరమున నుంటిని. అని నొక్కివల్కి కౌసల్యం గనుంగొన శత్రుఘ్నుఁడుం దానునుం బోయెను. ఆమానవతియు భరతునిఁ జూడవచ్చునది మార్గంబున వారలంగని యిట్లనియె.

౧౧౩. బిడ్డా రాజ్యంబు నాశించితివే. నీకు శుభం బగుఁ గావుత. నన్ను వనభూములకు రామునిచెంతకుం బంపుమని పాపపుమాట లాడెను గాని యంతలో భర

తుఁడు నిరపరాధి యనియు నాచెడుమోస మెఱుఁగని వాఁడనియు నెఱింగి యగ్గలంబగు దుఃఖమున మునింగిన వాని నాశ్వాసించుచుండె. అంతట వసిష్ఠుఁడువచ్చి భరతుని దండ్రి యుత్తరక్రియలకుం గడంగుమని నియమించెను. భరతుఁడు దుఃఖభరితుఁడయ్యు నిగ్రహించి యట్లొనరించె. తైలరక్షితమగు తండ్రి శవమునుదీసి చితిం జేర్చి యగ్ని క్రియలాదిగ మృతక్రియల యథావిధిగఁ గావించెను.

శత్రుఘ్నుఁడు మందరను దండించుట.

౧౦౮. తదనంతర మొక్కయెడ భరతశత్రుఘ్నులు దుఃఖంబున రామునింగూర్చి సంభాషించుచుండ దురదృష్టవశంబున నచ్చటికి మందరవచ్చెను. అది స్వర్ణాభరణ భూషితయై మెఱయు వస్త్రంబుల సింగారించుకొని భరతునకుం గద్దియనిప్పించితినని తన్నా రాజు సత్కరించునని యువ్విళ్లూరుచు విచ్చేసిన దానియాడంబరములంగని సహింపనోపక క్రోధంబున మనంబెఱియ దానిని శత్రుఘ్నువలనకుం ద్రోసి యోదుర్బుద్ధీ! నీకారణంబున మాకింత దుఃఖము గలిగెనని దూఱుచు దానినీయిచ్చవచ్చిన విధంబున శిక్షింపుమనియె. శత్రుఘ్నుఁడు దాని దోషములఁ దలఁచెఁగాని యదియబలయగుట మఱచి నేలపైఁ బడఁద్రోసె. కైకయెదుర దానిఁద్రోసె. దానం దనియక పరుషవచనంబుల దాసినిం గైకను దిట్టిన భరతుండు

స్త్రీలవధ్యలను ధర్మమునుబోధించి దమ్ముని నివారించె. వీరు ముదితలు గదా. పాపియగుమందరనైనను జంపుట తెలిసిన రామచంద్రుడు మనపై నలుగును. అనుచు వానిని మరల్చి భీతలగు స్త్రీల విడిపించె

౧౦౫. అంత మంత్రిపురోహిత ప్రముఖులై మహాజనులు వచ్చి దేశంబనాయకంబై యున్నది. నీవు సింహాపీఠమునఁ గూరుచుండుము. అని భరతునిఁ బ్రార్థించినఁ జపలుఁడు గాక కోపంబున భరతుఁ డొల్లకుండెను. జ్యేష్ఠుఁడే రాజ్యము చేయుట మాకుల ధర్మము. ఈధర్మము తిక్రమింపుమని నన్నుఁ బ్రేరేపించుట ధర్మజ్ఞులగు మీకుం దగునే. మానలుగురిలోఁ బెద్దయగు రాముఁడే రాజు. ఇది నిశ్చయము. నేనేపదునాలుగేండ్లు లడవినుండెద. మంత్రులారా! దండును సమకూర్పుఁడు. వనమార్గములఁ జక్కఁజేయ మనుష్యుల నియోగింపుఁడు. రాముఁడు దనరాజ్యమును వహింప వచ్చును. తగు విధంబున రాజ్యాలంకారముల రాజోపచారముల నాయతము సేయుఁడని నియోగించెను.

౧౦౬. వారలెంత చెప్పినను నేనురాజుగాను. నేరాజునుగానని మాటిమాటికి నిశ్చలముగ భరతుఁడు మాటుపలుకుచుండెను. ఎట్టకేలకు వసిష్ఠుండును జనకుఁడు నీకనిచ్చినరాజ్యము పాలించుటుచితము. అట్లు చేయుమనిన గురువచ

నంబులను జెవిపెట్టక వాఁడిట్లనియె. రాజ్యమును రాముని నుండి నేనెట్లపహరింతును? దశరథుఁడెట్లట్లు రాముఁడు రాజ్యమునకు రాఁదగువాఁడు. వనవాసుండగు రామునకు మ్రొక్కెదను. వానివెంట నరిగెదను. పురుషోత్తముఁడగు రాముఁడే రాజు. అని గంభీరోక్తులఁ బలికె. ఎన్నివిధంబుల నితరులు వానిని రాజ్యమును గొనుమని మోహింపఁజేసినను వాని మనంబు కదలదు. ధర్మమునఁ జలించక నిలిచె. భృత్యుఁడనగుదును గాని రాజను గానని పట్టుపట్టి గట్టిగ నుండె.

భరతుఁడు రాముని జూడ నేగుట.

౧౦౭. అంతట రాముని రాజుగాఁ జేసి క్రమ్మఱ పురంబునకుఁ గొనితెచ్చువారై వేలకొలఁది మహోత్సవమునఁ గదలిరి. సేన దీరినడిచె. సేనతో వేనవేలు నాగరికులనుగమించిరి. ఎల్లరుల్లంబుల సంతసిల్లి రామచంద్రుఁడు మరలి వచ్చును. శ్రీరాముఁడు వచ్చి పాలించునని హృష్ట మానసులై నడుచుచు గంగానదిని జేరి విడిసిరి. అచ్చట నిషాదనాథుఁడగు గుహుఁడు వీరు రామున కెగ్గొనరింపఁ జనువారని తలఁచి వారి నడ్డగింప దండుఁజేర్చికొనియు సత్యము తెలియుటకై భరతుని దరియవచ్చి యతని మనోవాంఛిత మరయువాఁడై గుహుఁ డిట్లనియె. ఏలిన స్వామీ నాయోగిరమును గనికరమున నారగింపుము.

నేఁటి రాత్రి నా నెలవున నిలువుము.అని యాతిథ్య మొసం
గె. పదంపడి భరతుఁడు భరద్వాజు నాశ్రమం బెందుండు
ననియడిగిన గుహుండు సవినయముగ నయ్యా,అయ్యది నే
నెఱుంగుదు. అందేమి పనిపూని సేనంగొనిచని యెదవు.ఈ
మహాసేనను జూచిన రాముని కెగ్గు కలుగునని తోఁచె.అనిన
భరతుండొకింతయు దుష్టచింత లేనివాఁడగుటం జేసి శాంత
మున ముఖము వికసింప నోర్పు మెఱయ నల్లన నిట్లనియె.
రామునకుఁ గీడుచేయు కాలము నాకెన్నండును రాకుం
డునుగాక. నన్ను శంకింపఁ దగదు. రాముఁడు నాకు జ్యేష్ఠ
భ్రాత. కన్నతండ్రివలె నాకుఁ బ్రేమాస్పదుఁడు. వనవాసి
యగు రాముని బట్టణంబునకుం గొనితేర నేఁబోయెద.
అన్యబుద్ధినిగాదు. నేను సత్యము పలికెదననియెను.

౧౦౮. ఆమాటలకు గుహుఁడు ప్రహర్షమొంది భర
తా, నీవు ధన్యుఁడవు. సామాన్యుఁడవుగావు రాజ్యము
యత్నము లేక చేకూరినది.నీవు కోరుదువేని నిరాక్షేపము
గ దాని ననుభవింప వచ్చును. అట్లుకోరక రామునకు
దాని నప్పగింపఁగ నింత ప్రయత్నము చేసెదు. నీకీర్తి శా
శ్వతమై దిగంతవిశ్రుతమై వెలయునని కొనియాడియు నన్న
వార్తలు విన నువ్విళ్ళూరుచుండు భరతునకు సీతారాము
లక్ష్మణులందుండి రాత్రిగడిపిన చందము నెఱింగించె.అచ
ట నీశాద్వలమున రాముఁడును సీతయును బరుండి నిదు

రించిరి. లక్ష్మణుఁడు విల్లుపూని వారిని రక్షించుచుండె. అని గుహుఁడు భరతునకుఁ దెలిపిచూపె. ఆసంభాషణ మెంతయు హృదయంగమము. మీరలాది కావ్యమున మూలగ్రంథమునఁ జదువ వలయును. అన్నయిడుమలం దలంచి భరతుఁడు వేపమానహృదయుండై యొక్కొక్క విషయమును విస్తరముగఁ జెప్పుమని గుహునిచే నరయుచుఁ గరుణతో నన్నకై శోకించుచుండె. ఆయిడుమల వనవాసాగతులగు సీతారామ లక్ష్మణులేమో యెట్లో సులభముగఁ గడిపి పుచ్చిరి. [అంతట భరతుఁడు శ్రీరాముని కష్టములను దనసంపదలను దలంచి యిది పోలదని యప్పుడు సకలజనులు మంత్రులును జూచుచుండ నిట్లు ప్రతిజ్ఞపూనెను. నేఁడు మొదలు నేను భూమిమీఁదఁ బరుండెదను. తృణములపై నిదురించెద. నిత్యము ఫలములే భుజించెద. అని జటావల్కలముల ధరించెను. రామునిపై భక్తి నెఱపి యిట్లు చేసెను.]

౧౦౯. అమ్మఱునాఁడు తన సైన్యముతో భరతుఁడు భాగీరథినిదాఁటి క్రోశనడిచి ప్రయాగచేరెను. ప్రయాగ నగరప్రాంత్యమున నాసైన్యము నిలిపి యాయుధములఁ గవచము నవలఁబెట్టి భరద్వాజముని దర్శనమునకు వసిష్ఠుని వెంట నరిగె. అందు నమ్మునివరుండు భరతునింగని యన్నపైఁ బాపబుద్ధిఁ గొన్నవాఁడవేయని నేర

ము మోపిన సమ్రతయు స్థైరణయు మెఱయ నలుగక పద రక తానన్ను నగరమునకు మగిడితోడి తెచ్చెద ననవుడు సంయమీంద్రుఁడు ప్రసాదమున వానిని దీవించి నీమన స్సు నెఱింగియు నీపూనికధృఢముచేయ నట్లడిగితినని వెం డియు నిట్లనియె రాజకుమారా! నాయాశ్రమంబున నీవీ రాత్రి విశ్రమింపుము. నాయందలిగౌరవంబున దూరము న విడిది చేసిన దండు చుగొనిరమ్ము. అని యోగివరుండు భరతునకును వాని సేనకును నివాసంబులు సిద్ధపఱుప దేవ శిల్పియగు విశ్వకర్మను, వారలకు చితములగు విధినత్కా రంబులను గావింప దేవతలను వేఁడిన వారు నలుదిక్కు లనుండివచ్చి సహాయులైరి. భరతునకును వానిపరివార మునకును దగు భంగుల భవనములవిశ్వకర్మ నిర్మించి శుచిదివ్య ప్రభాభాసుర చతుశ్శాలలఁ గూర్చెను. దేవ తలు వివిధములగు నుత్తమభోజ్య పదార్థముల నమర్చిరి. గంధర్వాప్సరసలు మనోజ్ఞముగఁ బాడియాడిరి. అందఱు నానందహృదయులైరి. భరద్వాజముని యట్లు తనకై తృణమునైనను గోరని మానవుఁ డొరుల కిట్లు సంతుష్టిగ నీఁగలఁడు.

భరతుఁడు రామునిఁ జూచుట.

౧౧౦. ఇట్లు రాత్రిగడిపి ప్రభాతమున భరతుఁడు భరద్వాజానుజ్ఞాతుఁడై చిత్రకూటమునకు నడిచెను. అంద

తని యనుచరులు రాముని కై యెల్లెడల వెదకిరి. కొంత వడికి నొక్కచోట బొగ స్తంభాకారముగ నెగయుచుండిన నిది జననివాసముగనుండనగునని గుఱుతించి భరతునకుఁ దెలిపిరి. అంత భరతుఁడు మీరింక వెదకకుఁడని వారించి యెల్లర నందుండ నియమించి సుమంత్రశత్రుఘ్న సహితుఁడై తన కెంతయుఁ గూర్చుభ్రాత నరయఁ బోయెను.

౧౧౧. అచట లక్ష్మణుఁడు భక్తివిశ్వాసములఁ గొలుచు చుండ సీతారాములు వనంబున సుఖంబుండిరి. నాఁడు వారాహారముఁ గుడుచుచుండ మృగములు జడిసి యురవడిఁ బఱతెంచు కాలిచప్పుడు విని రాముఁడు తమ్మునిఁజూచి యిది యేమి శబ్దమో యొకచెట్టెక్కి తెలిసికొనరమ్ము. అని పలికిన లక్ష్మణుం డట్లుచేసి యిట్లని యఱచెను. ఓయగ్రజా! ఆయుధముల ధరింపుము. గుహాలోపల నేను బదిలముగ నుంచుము. ఇదిగో మనలఁ జంప భరతుఁడు సేనాసమేతుఁడై వచ్చెను. అసియుఁ గోత్రధనుమా కిక్కడ పెలుచన నిల్లనియె. భరతు నే నిప్పుడు చంపెద. వాని వలననే కదా వనవాసము మనకుఁ బాటిల్లి మహావ్యసన ములఁ బడెదము. అనఁగ రాముఁడు అల్లన లక్ష్మణుని బిలిచి తనయందలి ప్రేమచే వానికిఁ గలిగిన కోపమును శమింపఁ జేయుచు నిట్లనియె. కుఱ్ఱా ఇట్లుకోపింప ధర్మమా.

తమ్మునిఁ జంపెనని యపవాదమును దెచ్చిన రాజ్యసంపద నాకింపగునే. మీ మువ్వురు తమ్ములకుఁగాని యేసుఖంబును నాకు సుఖంబగునే. భరతుఁడెన్నఁడు నన్నదమ్ముల కప్రియంబు సేయఁడు. మనంబునను దలఁపఁడు. మనయందలి స్నేహంబున వచ్చెను. నీవు రాజ్యము కోరెదే చెప్పుము. అట్లైన భరతుఁడు నా వేఁడిన రాజ్యము నీకిచ్చును. అనిపలికిన లక్ష్మణుఁడు తత్క్షణంబ పశ్చాత్తాపమునొంది కోపంబుడిగి. ప్రణామమిడి. గుడిసెలోనికి వచ్చెను. అందు మువ్వురు కార్యగతుల పరీక్షించి యుండిరి.

౧౧౨. భరతుఁడును శత్రుఘ్నసుమంత్రులతో వచ్చి వనమునరసి కొంతసేపటికి రాముని పర్ణశాలఁ జేరి దాసియెదుటనిలిచి భరతుఁడు లోనఁజూచె. సీతాలక్ష్మణులతో నేలపైఁ గూర్చుండియుండు రాముని జటామండితభూషణుని కృష్ణాజినధారుని జీరవల్కలవస్త్రింగుని భరతుఁడాక్కయఱపఱచి పరుగెత్తి రాముని పాదారవిందములంబడి వివశుఁడై పొక్కుచు వెక్కివెక్కి యేడ్చెను. హా! మహాత్మా, హా మహాత్మా, ఉత్తమరాజ్యము నేలఁజాలు నీవిట్లు పేద తాపసివలె నుండెదే. నీకీవేసము వచ్చెనే. నారచీరలఁ గట్టవలసివచ్చెనే. జటాభారము దాల్పవలసెనే. మృగచర్మము సింహాసనమయ్యెనే యని యార్తస్వనముల విలపించె.

రామ భరతుల సంవాదము.

౧౧౩. రాముఁ డాదర మొప్పఁగా ననుజు నక్కునఁ జేర్చి కౌఁగిలించి కూర్మియు ముదంబును దోఁపఁగా నిట్లు పలికెను. భరతా, నీవిందు రాగతం బేమి? తండ్రి యెం దుండెను. సుఖంబగునే. కాదేని స్వర్గమందెనే. ఇది యేమి రాజ్యభ్రష్టునివలె నుండెదు. నీవు బాలుండవు. బలశాలివి. నీనుండి రాజ్య మెవ్వరు గ్రహింతురు? నీవెట్లు రాజ్యము గోలుపోయెదు? అది యట్లుండనోపదు. అని పలువిధం బులఁ బ్రశ్నలనడిగె. రాజ్యసుఖంబును, బ్రజలసౌఖ్యం బులును, భరతు రాజ్యపాలన కౌశలమును నాదిగఁ బె క్కువిషయములఁ జెచ్చెఱ రాముఁడడిగె. తనకుం బ్రి యంబైన దేశమునుండి వచ్చెనని యెంతయు మచ్చికతో నరయవేఁడెను. భరతా, నీవిందుల కేల వచ్చితివి. రాజగు నీవు జింకతోలేల కట్టితివి. జడలేల తాల్చితివి. మునివృత్తి నుండెదవేల? అనియు నడిగెను.

౧౧౪. అంత సంగ్రహముగ భరతుఁడు రామునకు జనకుఁడు పుత్త్రశోకపీడితుఁడై స్వర్గమున కరిగెననియుఁ దా రాముని నింటికిఁ గ్రమ్మఱఁ గొనిపోవవచ్చితిననియు రా ముఁడు తండ్రి రాజ్యపదంబునఁ నాఁడె ప్రతిష్ఠితుఁడు కా వలయుననియుఁ దెలిపెను. రాముఁడు చలింపక మృదు వచనములతో నిట్లనియె. మనతండ్రి పదునాలుగేఁడులు

వనవాసము నాకాజ్ఞాపించెను. నిన్ను రాజ్యమును బా
లింపం బంచెను. ఇట్లు నియమించె. తండ్రిమాటను మన
ము జరపవలయు. అనిన నప్పటికి భరతుఁడు ఆమాట
నట్లుండనిచ్చి తండ్రికిం బిండోదకము లొసర్పవలయు
ననియె. నలుగురన్నదమ్ములు సీతయు నదీతీరముఁ జేరి ప్రి
యంబుతోఁ దండ్రికి స్వర్గసుఖంబులు ప్రాపింపఁ దర్పణ
మొనరించి పర్ణశాలకుం గ్రమ్మఱ వచ్చిరి. ఇల్లుసేరి
తండ్రిని దలంచి దుఃఖించిరి.

౧౧౫. అంతటఁ బర్ణశాలకు వసిష్ఠుండును దశరథు
భార్యలును వచ్చిరి. అట్టరణ్యమున జనసీతనయు లొండో
రులతోఁ జేరి దుఃఖంబున రాత్రి గడిపిరి. పూర్వము నంద
ఱేకీభవించి సుఖమనుభవించిరి. అట్లే ఇక్ష్వాకులమున నం
దఱు కలిసి సంతోషము నొందిరి. ప్రభాతమున భరతుం
డన్నంగని రాజ్యభారము చేకొనుము. నీవంటి బలశాలి
యగువాఁడు పాలనము చేయఁదగునది. అని పలువిధంబులఁ
బ్రార్థించి భరతుఁడు దుఃఖమున విలపించుచుండ రాముఁ
డర్థవంతములగు బోధనలఁ జేసి మృతి వారింపరానిదనియు
నది దినదినము సన్నిహితమగుచున్నదనియుఁ దెలిపి భర
తా! నీవు తండ్రికై యడలకుము. ప్రాణంబులున్నప్పుడే
ప్రయత్నముచేసి స్వర్గసుఖంబుల నార్జింపుము. అని గఱ
పిన భరతుఁడు రాముని శాంతంబును బ్రశంసించి యుత్త

ముఁడవగు నీవు రాజ్యమేలందగుదువు. మరలిరమ్ము. అట్లు సేయుదువేని నాతల్లి కారణమునఁ జేసిన పాపమునుండి తండ్రిని విడిపింతువు. నీవు రాజవైతివేని పెద్దవానికి వెలి పుచ్చెనను దోషము నాకు వీడును. అని స్నేహోత్సాహములఁ బెక్కుభంగుల వేఁడినను రాముఁడు కదలక నిలిచియుండె. ఏకమియ్యెఁడయ్యె. భరతునకుఁ దోడుగఁ దక్కినవారును బ్రార్థించిరి. వసిష్ఠుఁడును నేను నీకును మీతండ్రికిని ఆచార్యుఁడను. నామాటల గౌరవింపవలయును. వినుము. కిరీటము ధరింపుము. దానం బాపము రాదు. ఇదియే నీకు సరియగునది. గురువాక్యములను జేకొనుము. అని పలికిన నమ్మహనీయుని వచనంబులకేనియుఁ జలింపక రాముఁడు ధర్మనిష్ఠుఁడై నిలిచి తండ్రియాజ్ఞను మిథ్యావాక్యముగఁ జేయరాదు. అనిన భరతుఁ డేనును గాననమునను౦డెద ననవుడు వానికి రాముఁ డిది తగదు. నీకిడినపని నీవుచేయవలయు. నేనుంజేసి నీవునొంగఁ దండ్రియానతి మీఱఁదగునే. అని సందీయక యున్న యన్నయడుగుఁ దమ్ములకుఁ దమ్ముఁడు మ్రొక్కి రామా, నీప్రతినిధిగ రాజ్యము సేయ నీకుం బ్రియంబగువానిని నియమింపుము. అని ప్రార్థించిన రాముఁడు వాని వినయమును గొనియాడి నీవే నాప్రతినిధివై యుండుమనియె. దానిని శిరసావహించి భరతుఁడు కోరిన హేమభూషితములగు

తనపాదుకల వానికిచ్చి కొంతకాలము రాజ్యతంత్రము నీకిచ్చితి. దానికి పాదుకలు చిహ్నములు. అనిన భరతుఁడును రాముఁడడవులనుండు పదునాలుగేఁడులు నేను దాపసివలెఁ గాషాయవస్త్రధారినై జడలఁదాల్చియుండెద. ఫలమూలముల భుజింతును. నగరమునకు వెలుపల వసింతును. రాజ్యాధిపత్య మీపాదుకలందునిచి రాజుమాఱుగ నుందును. జనులెల్లరు రాముఁడే మహీపాలుఁడని యెన్నుదురు. అని ప్రతిజ్ఞచేసి భరతుఁడట్లుచేసెను. వనంబుననుండి మగిడి నగరంబుఁజేరి భరతుఁడు రాణులనంతఃపురంబున నునిచి తాను నందిగ్రామమున నుండె. అందు నిట్లు ప్రకటించె. ఈరాజ్యము నాకన్నయగు రాముఁడు నాచేతుల నునిచినాఁడు. ఇది నాది కాదు. ఈరాజ్యమును హేమపాదుకలు వహించియుండు. ఈపాదుకలకు ఛత్రముఁ బట్టుఁడు. రాముఁడు వనములనుండి వచ్చిన నీపాదుకల రామునిపాదములకుఁ దొడిగి రాజ్యమప్పగించెద. అని చెలియుంబట్టి రామప్రతినిధియై రాజ్యము ధర్మజ్ఞుఁడగు భరతుఁడు భక్తితో నేలుచుండె. రాముని రాక వేచి మునివృత్తి నుండె.

౧౧౬. భరతుఁడు పిఱికి వడలిన రామునకు యథార్థముగ వనవాసమారంభమయ్యెను. సర్వవిఘ్నములు నిశ్శేషముగ గడచెను. అడవినునికిఁ దప్పింపరా నింకేము

యున్నది ? వేఱేదియును లేదు. ఆచిత్రకూటమునందు
దమ్ముని శోకంబుఁదలఁచి రాముఁడు వేపమానహృదయుఁ
డై యందుండనొల్లక తరలిచని ముందఱ మహాయశోని
ధియగు నత్రిముని యాశ్రమంబునకరిగె. ఆయాశ్రమంబు
న నత్తఱి నత్రిపత్నియగు ననసూయయునే తెంచె. ఆయ
శస్విని మహాయోగిని. అత్రి రామునకెఱింగించిన తెఱం
గున సర్వభూతములచే నమస్కరింపఁదగిన మహిమలు
వెలుంగునది. వృద్ధయగు నాయవ్వయు మవ్వంపు జవ్వని
యగు సీతయుఁ గొంతతడవు సంభాషించిన నాసీత కోమ
లమందవచనంబులకు నమ్ముద్దరాలిబుద్ధికి మహాత్మురాలగు
ననసూయ యరుదుగ మెచ్చుకొనియె. ఆమునిదంపతులచే
స్వస్త్యయనము (దీవనలు) వడసి క్షత్రియదంపతులు
వనమార్గమున నడిచిరి. రామునియందు నీడని విశ్వాస
ముతో వారినెప్పుడువిడువక మెలంగు లక్ష్మణుఁడును
వారివెంట నడిచెను.

అరణ్యకాండము.

విరాధవధ.

౧౧౭. తదనంతరము దండకమను మహారణ్యమును తపోజనాశ్రమమండలమయ్యు నిశాచరనిబిడమునగు దానిఁ బ్రవేశించి నడుచుచో సీతకు భద్రముగలుగ లక్ష్మణుండెదురను, రాముఁడు పిఱుఁదను నడువ వారిమధ్యమున సీతయరుగుచుండెను. మార్గమధ్యమున నెల్లసురక్షితయై చనుచుండిన వికృతాకారుఁడు భీమబలుఁడు నగు విరాధుఁడను నొక్కరక్కసుఁడు హఠాత్తుగఁ గవిసి వైదేహి నెత్తుకొని కొంతదవ్వరిగి దీనిని మగుడఁ జేకొనుఁడి చూతమని సగర్వవాక్యములఁ బలికె. అన్నదమ్ములెన్నియమ్ములు పఱపినను అవి వమ్ములై బండపైఁ రాలు వడగండ్ల వడుపునఁ జెదరుచుండె. అప్పుడు విరాధుండు మైథిలిం దిగవిడిచి రామలక్ష్మణుల బిగియఁబట్టి మూపులమోపి కొనిపోవుచుండ మృత్యుదేవతను మోయు నాసన్నమరణునిచందమయ్యె. రామలక్ష్మణులును వానితోఁ బోరాడి బాహువుల విఱుగఁగొట్టి నెట్టిన వాఁడు నేలంగూలెను. కూలిన రాక్షసదేహమును క్షత్రియపుత్త్రులు గ్రుద్ది మట్టిం

చిన వానిప్రాణము కంఠగతముకాఁగా రాజకుమారు లొక్కబొక్కఁద్రవ్వి దానిలో వానిని బడవైచిరి. రాక్షసుఁడత్తఱి వారింగని రామచంద్రుని నెఱింగి యితఁడే యనుగ్రహించివచ్చి తన్ను శాపవిముక్తునిఁ జేసెనని యానందించెను. పురాకృతపాపవశంబున వచ్చిన రాక్షసరూపం బనుచెఱనుండి రాముఁడు తప్పించెనని సంతసించుచు మృతుఁడయ్యె.

రాముఁడు శరభంగునిఁ జూచుట

౧౧౮. రాక్షసుఁడు బోధించిన విధంబున రాముఁడు సీతంగూడి లక్ష్మణునితో శరభంగమహర్షి యాశ్రమమునకుం జేరఁజనియె. పర్ణశాలప్రోల నింద్రుండు పెక్కు దేవతలంగూడి మునీశ్వరదర్శనార్థము వచ్చియుండె. దేవతలప్పుడును మునివరులఁ గొలువవత్తురు. ఇంద్రునిగని రాముఁడు సీతాలక్ష్మణుల విడిచి తానొక్కరుండ మునివరుంజూడ వచ్చెంగాని వానిరాకంగని యింద్రుఁడు చెచ్చెఱ శరభంగుని వీడ్కొనువాఁడై వానిఁగొలిచి యోగివరేణ్యా, రాముఁడు నీదర్శనమునకు వచ్చెడు. నన్నుఁజూడ నతని కింకను దఱిగాదని విమానమెక్కి వినువీథి స్వర్గమున కరిగె. పిదప సీతారామలక్ష్మణులు మునినాథుఁగొలువ వచ్చిరి. రాముఁడు సంయమీంద్రా! నేనేదిక్కునఁ జనఁదగు నానతీయవే యనియడిగిన శరభంగుఁడు సుతీక్ష్ణముని

పతిఁగని వాని చెప్పినతెఱఁగున నరుగుము. వత్సా, యొక్కముహూర్తకాలము నన్నుం జూడుము. పాము పొర విడుచు విధంబున నేను గాత్రముఁ ద్యజించెదనని రాముని నిలిపె.

౧౧౯. శరభంగుఁ డగ్నిసమాధానముచేసి మంత్రపూర్వకముగ నాహుతుల నిచ్చి యగ్ని ప్రవేశముఁ గావించె. సర్వభక్షకుఁ డతని జీర్ణదేహమును దహించెను. దానినుండి మానివరుఁడు తేజోవిరాజిత కుమారస్వరూపమున విలసిల్లుచు వెలువడి యూర్ధ్వలోకములకుఁ జనియె.

౧౨౦. ఇట్టిచావునకు మానవుని చావుబ్రదుకుల తత్త్వమెఱుఁగని వారి మనంబులకు కొంత యనుమానము నొందు. ఆత్మహత్యదూష్యమే యగును. ఇది సరియే. కావున నమ్ముని కథఁ జదువువారును వినువారును మహర్షు లిట్లు చత్తురే. ఈపాపమునఁ బడుదురేయని విచారింతురు.

౧౨౧. సంసారమందుండు ప్రాకృతస్త్రీపురుషులకు బాలురకును నాత్మహత్య యత్యంతనింద్యము. ఒక్కరుండు పెట్టిదంపుఁదప్పుచేసి యది బయటఁబడునని జడిసి తాఁజేసినపాపమునకు ఫలమును దప్పించుకొనఁగోరి తనను జంపుకొనును. అట్లుగాక తాఁగోరినది కొనసాగమికి

దురంత చింతాక్రాంతుఁడై మఱియొకండు ప్రాణాంతకము చేసికొనును. ఒక బాలుఁడు విద్యాపరీక్షులలోఁ దేరక వ్యసనావమానములచే నతిక్షోభమొంది యొడలువిడుచును. ఇట్టి గొప్పసంకటములు గలిగినచో నాత్మహత్య చేసికొనుట చూతుము. ఆత్మహత్యకు పిఱికితనమే కారణము. నిందకునోడియో యప్రియంబులఁ దప్పించుకొననో యిట్టిహత్యలఁ జేసికొందురు. ఇదియే పిఱికితనము. అట్టివాఁడు దాఁ జేయవలసిన యనేకధర్మములఁ దలంపక దా నశుభములఁ దప్పించుకొను సుఖమునే చూచుకొనును. తల్లిదండ్రులు నిల్లాలును బిడ్డలును జెలికాండ్రును మనకుండు వఱకు వారియెడ ధర్మమును జరపుట విధి కావున మనశరీరము మనదనరాదు. దానిని మనము కోరినట్లు వినియోగించు టొప్పదు. మనప్రాణము లోకమందంతట నిండియుండు భగవచ్చైతన్యములో నొకయంశమగుటచే మనము చేయఁదగినధర్మములు మనకేర్పడియుండును. కావున మనయిచ్ఛానుసారముగ మనప్రాణములను వదలినచో ధర్మలోపమగుట తప్పదు. మఱియు సాహసించి యాత్మహత్య చేసికొనినను మనకర్మఫలంబులఁ దప్పించుకొనఁ జెల్లదు. శరీరమును జంపుటచే మనకష్టములు హెచ్చి మఱికొంత యధోగతికిఁ గారణమగును.

౧౨౨. ఇది సామాన్యజనుల విషయము. ఇంకమహానీయులవిషయము వినుండు. అది వేఱు. మనము సంసారచక్రమునఁ దిరుగుచుండఁ గాలపరిపక్వము కాఁగా మనము చేయఁదగినకృత్యము లన్నియు నెఱవేఱును. మనధర్మము లన్నియుఁ జెల్లి కొన్నియయినను మిగిలియుండవు. మనకర్మమంతయు ననుభవముచే క్షీణించును. ఇట్లంతయుఁ బూర్ణమై మనము చేయఁదగిన దేదియు లేకుండుచో విశుద్ధులమైన నాత్మజ్ఞానము ప్రకాశమగును. అట్టిజ్ఞానముచే శరీరధారులమై మనముచేయఁదగినవి లేక శరీరము వలని ప్రయోజనమేమియు లేదని మనకుఁ దెలియవచ్చును. అట్లుండుచో మనము భగవదాజ్ఞాప్రవర్తనమునకై యీశరీరమును ధరించియుందుము. అట్టి కార్యమునకు నిష్ప్రయోజకమైనచో నాశరీరమును త్యజించుట యేధర్మము. ఈరహస్యము తెలియక యిట్టిమహానీయులఁ జూచి పామరులుచేసికొను నాత్మహత్య సరియనినమ్మరాదు. మనము చేసిన కర్మఫలము మనదేహమును విడిచిన మాత్రమునఁ దప్పించు కొందుమని యెంచుటయు సరికాదు. అట్లు నమ్మినఁ జెడిపోదుము.

౧౨౩. ఒకానొకనాఁడు మార్గమున రామచంద్రుఁడు శస్త్రధారియై నడుచుచుండుట నవలోకించి

జానకి చింతాకుల చిత్తయై యుండఁగ ననుఁ బల్కుల నిట్ల
నియె. ఆర్యా! రాజ్యమును త్యజించితిరి. మునివృత్తి
ని గ్రహించితిరి. మీరలమ్ములు విండ్లుధరించుట యుక్త
మా. శస్త్రములు పట్టిన యుద్ధము మనసునకు వచ్చును.
యుద్ధమును జింతించుటచే యుద్ధము గలుగును. తొల్లి
యింద్రుఁ డొక్క మునీశ్వరునకుఁ దపోవిఘ్నము చేయు
వాఁడై వానిచేత నొక కత్తినిచ్చెను. అదిపోవునను
భీతిచే దాని నెల్లప్పుడు ధరించియే ముని చరించుచుండె.
అంతటివానికి రౌద్రబుద్ధి గలిగెను. దానంజేసి తనత
పోమార్గమును విడిచెను. క్షత్రియుఁ డెక్కడ? ముని
యెక్కడ? స్వామీ నీవుమగిడి యయోధ్యంజేరి క్షత్రియ
ధర్మమాచరింపఁదగును. నీవు సర్వధర్మవేత్తవు. నిన్ను నే శి
క్షించుదానఁగాను. ఇదినీస్మరణమునకుమాత్రము తెచ్చి
తిని. నీకుధర్మమునుజెప్ప నెవ్వరు సమర్థులు? కావున నా
థా! విచారించి రుచించువిధమున నడువుమని జనకనందన
నిపుణముగ వివేకము తేటపడ ముద్దుగఁబలికెను. రాముఁ
డామాటలను గొనియాడుచుఁ దన వివేక మంతకంటె
గంభీరము గావున ధర్మసందేహము గలిగినచోఁ దులలోఁ
దూఁచి ధర్మముఁ దప్పక నిశ్చయించుచుసీతకిట్లనియె. దేవీ,
నాకైయీయాయుధములఁ జేకొని వనమునఁ గ్రుమ్మర

ను. అడవిలోఁ ద్రిమ్మరు రాక్షసులభీతిచే మునులు ప్రాణభయంబుననుందురు. వారిని గావవలదే. వారునన్నుఁ బ్రార్థింప నేను వారిని రక్షింప నంగీకరించితి. ఆవాగ్దానమును మరల్ప నేరను. సీతా, జీవితములు విడువనేర్తునుగాని నిన్ను లక్ష్మణునిని ద్యజింప నేర్తునుగాని ప్రతిజ్ఞ నతిక్రమింపనేరను. అని సమాధానము చెప్పెను.

౧౨౮. ఇట్లు వా రరణ్యమునఁ బదిసంవత్సరములుండిరి. అనేకులను మహర్షులం జూచిన వారందఱు ప్రియమంది దీవించిరి. ఇట్లు తిరుగుచుండ నొక్క నాఁడు గృధ్రరాజును దశరథుని మిత్రమును జటాయువునుసంధించి జానకి రక్షణమునకై యాతనినిలిపి యన్నదమ్ములు కాపురముండ ననువగు స్థలమును వెదుకఁజనిరి. గోదావరీతీరంబునఁ దగుదేశముం జూచి రాముఁడు మగిడివచ్చెను. అచ్చోట లక్ష్మణుఁడు విశాలముగఁ బర్ణశాల నొక్కటి గట్టి యన్న కెఱింగించిన సీతతో రాముఁ డచ్చటికివచ్చి కొంతకాలము హర్షములుల్లసిల్ల సుఖంబుగ వసించె.

౧౨౯. ఇట్లు సుఖంబుగఁ జిరకాలముండరైరి. మహావర్షమునకు సూచకముగ దినంబునఁ గాఱుమబ్బులు గ్రమ్మినట్లు రామునకు రాఁగల గొప్పకష్టములకు సూచనలగపడ సాగె.

క. అనికథ వినిపించిన విని
తనశిష్యగణంబవలికథం దెలుపంగ వేఁ
డిన ననివసంతమాంబిక
మనమున దయ మొలక లెత్త మఱియిట్లనియెన్.

ఉ. శ్రీరమణీయ యోగిజన చిత్తసరోజదినేంద్రుని న్మహా
శూరమృగేంద్రుని న్సుగుణశోభిత నిర్మలకీర్తిసాం
[ద్రుని న్
శారదచంద్రికాసరస శాంతవచోమృత పూర్ణచం
[ద్రుని న్
దారుణ రాక్షసాన్వయ విదారణవిశ్రుత మానవేం
[ద్రుని న్.

ఐదవయధ్యాయము.

క. శ్రీపరతత్త్వవిచార
వ్యాపారమునీంద్రరక్షణార్థధృతమహా
చాపుని విలసత్సుందర
రూపునిశాత్రవ మృతిస్వరూపునిఘనునిన్.

౧౨౬. వానకాలము రాఁగా శ్రీరామచంద్రునిఁ గూడి సీతాలక్ష్మణులు విపినావాసమునఁ దనివి నిండార నుండిరి. ఆఋతువు రామునకుం బ్రియంబగు. రామునకె య్యది యింపగు నదియే సీతాలక్ష్మణులకుం బ్రియంబగు. అప్పుడప్పు డా శోఁబుట్టువులు పూర్వకార్యగతులఁ జర్చించుచుందురు. ఒక్కనాఁడు లక్ష్మణుండు రామా, ఇదియే మివిచిత్రము? దశరథునకు నిల్లాలుగ భరతునకుఁ దల్లిగ కైకవంటిస్త్రీ యెట్లుచేపడెనో యనిన రాముఁడతని నయమున వారించి యిట్లనియె. మనరెండవతల్లిని దూఱకుము. ఆమాటవిడిచి భరతునిసచ్చరితమును వర్ణింపుమనియె. ఇదియే రామచంద్రునిపద్ధతి. కఠినోక్తులను నివారించును. సద్వార్తల భాషించును.

శూర్పణఖ రామునిఁజూచుట.

౧౨౭. ఒక్కనాఁ డుదయమున గోదావరిని స్నానమాడి ప్రాతరాహ్నికములఁజేసి వారు పర్ణశాలలోఁ

గూర్చుండియుండ నొక్క రాక్షస స్త్రీ భయంకరరూపము గలది ఆమార్గమునఁజనుచుండి రామునిఁజూచెను. దివ్య సౌందర్య విగ్రహుండగు నారాచకొమరునియం దత్యంత కామముగలది యగుచు నయ్యా, నీవెవ్వఁడవు? ఇదిరాక్షససేవితమగు నడవి. నీవిందేలయుండెదు? అనిప లుకరించిన రాముఁడు నామగోత్రములను వనవాస కారణములను నింపుగఁ దెలిపి యువ్వా,నీవెవ్వతవని యడిగెఁ. అడిగిన నది మోదంబున రామా, నేను శూర్పణఖయను రాక్షస స్త్రీని. రావణుని చెల్లెలను. కుంభకర్ణ విభీషణ ఖరదూషణులు నాతోఁబుట్టువులు. నన్నుఁ జేకొని పెండ్లాడుము. ఈసీత విరూప, శుష్కాంగి, దానిని ద్యజింపుము. నన్నుగ్రహించి నాతోఁ గాననమున నిచ్చ మెయి సంచరింపుము.

౧౨౮. అనిన నల్లన నవ్వుచు రాముఁ డిట్లనియెఁ. నేను భార్యతో నుండు వాఁడను. లక్ష్మణుం డట్లుండు వాఁడు కాఁడు. వాఁడు నీకబ్బునేమో. వానింగోర రాదే. లక్ష్మణుండు తరుణుఁడు. సుందరాకారుఁడు. నీకనురూపుఁడగు భర్తయగుననిన దానికి మనసార సమ్మతించి లక్ష్మణుని వేఁడెను. వాఁడును నగుచు నంగీకరింపక యిట్లనియె. నేనన్నకు దాసుఁడను. మరల నీవేగి రాముని బ్రార్థింపుము. నీప్రు,

సొగసులాఁడివి. జానకి కృశాంగి. విరూప. దానిని రాముఁడు త్యజించును. నిన్ను గ్రహించు. అనిన రక్కసియు మరలి మైథిలిపైనుఱికి మ్రింగవచ్చిన సౌమిత్రి గ్రక్కున నడ్డముసొచ్చి దానిముక్కు సెవులఁ దెగఁగోసి ప్రాణములఁ గాచె. శూర్పణఖయుఁ గూయుచుఁ బాఱి యన్న యగు ఖరుని జేరి తనభంపాటు నిట్లెఱింగించెను. ఇద్దఱన్న దమ్ములు. ఒక్క స్త్రీతోఁగూడి మనయరణ్యముఁ జొచ్చియున్నారు. దానికిఁ బ్రియంబుగ నన్నవమానించిరి. వారిని జంపించి నెత్తురు ద్రాఁగవలయును. అనిన సోదరి పలుకులువిని యలిగి ఖరుఁడు పదునలుగుర మహాబలులఁ బిలిచి మీరేగి మనవనమును దుర్వృత్తిఁ జొచ్చిన నరాధములఁ జంపిరండని పంచిన శూర్పణఖ చూపు మార్గమున వాయువేగమునఁ బాఱి రాముని పోరికిఁ జేరిరి. రాముఁడు వలదని వారించినను వినక పోరాడి యతనిచే నిహతులైరి. శూర్పణఖ మఱియు నరిగి ఖరున కీవార్తఁ దెలిపినవాఁ డతుల క్రోధమున దీపించుచుఁ దమ్ముఁడగు దూషణుని గొప్ప సేననుంగూర్చుకొని తేరెక్కి పోరికిం బోయెను.

ఖరదూషణాదుల రాముండు చంపుట.

౧౨౯. అంతలో రాముఁడు చేరువనున్న యొక్క గుహలో సీతనునిచి లక్ష్మణుని సీతారక్షణార్థము నియమిం

చే. తాను ప్రకాశమానమగు కవచముఁ దొడిగికొని ధనుష్పాణియై యొక్కఁడ రక్కసుల రాక వేచియుండె, ఎల్ల దిక్కులనుండి నల్లరక్కసి మూఁకలు పిక్కటిల్లి గవిసిన తేజోమూర్తియగు నాశూరుఁ డొక్కండయ్యుఁ గదలక నిలిచియుండె. కొండను దాఁకి చెదరు సముద్ర తరంగములవలె నాసేన పాఱి తునిఁగి మడిసె. తుట్టతుదకు దూషణుఁడు రాముని మార్గాని హతుఁడై నేలవ్రాలెను. ఖరత్రిశిరు లిద్దఱు దక్కఁ దక్కినవా రిట్లు మడిసినఁ ద్రిశిరుఁడు తాఁకి మరణమందెను. ఖరుండును రాముండును మల్లయుద్ధము చేయ రాముండు ఖరుని జంపె. పీనుఁగుల పెంటయగు నా రణరంగంబున నమ్మహావీరుం డొక్కరుండ మెఱసె.

౧౩౦. దీనిచే శూర్పణఖ వైరము మానదు. అది రామునితోఁ బోర రావణుని బురికొలుపును. రావణుఁడు పదితలల రాక్షసుఁడు. లంకేశ్వరుఁడు. మహాబలుఁడు. ఖరదూషణు లయన్న. వారికంటె నెక్కుడు. మేటిమగఁడు.

౧౩౧. రావణునివధయే రామావతారమునకుఁ గారణము. రామరావణు లొండొరులు గలియువేళ యాసన్నమై కార్యగతులు రాముని నాకార్యమున కీడ్చుచు వచ్చెను.

రావణుని పూర్వచరిత్రము.

౧౩౨. రావణుని పూర్వచరిత్ర మెంతయు నద్భుతము. ఈజన్మమున నతఁడు రాక్షసులలోఁ బెద్ద. పూర్వచరిత్రమువలన వాఁడు రాక్షసుఁడు గాఁడని తెలియవచ్చును. వాఁడు హరిహరు లిద్దఱికి నత్యంత భక్తుఁడు. భక్తాగ్రేసరుఁడు. విద్యావిశారదుఁడు. అధ్యాత్మ విద్యాశాలి. వేదవేత్తలలో నుత్తముఁడు. వైదికవిద్యానిధి. అతఁడు వైకుంఠవాసమును సంపాదించి యందు జయుఁడను పేరఁ దానును, విజయుఁడను మఱియొక భక్తుఁడును ఇద్దఱు ద్వారపాలకులై యుండిరి. అప్పుడు వైకుంఠమునకుఁ బోవలదని నివారింపరాని యొక మహాత్ముఁడు వచ్చిన జయుఁడు వారి నివారించె. ఆదోషమునకు శాపము వచ్చి శాప విమోచనమునకై రెండు తెఱఁగులలో నొక్కటి కోరవలసివచ్చె. అది యెట్టులనిన భూలోకమున నెప్పుడు విరోధియగు భక్తుఁడై యేడుజన్మము లెత్తుట యొక్క తెఱఁగు. అట్లు కాదేని మూఁడేజన్మములందు విష్ణువునకు విరోధియై భూమిలో మనుజుల నెల్లఁ దనక్రిందఁ జేర్చుకొని దనలోని నందఱిని నుడియఁ జేయుట రెండవవిధము. ఏడు మాఱులు ఋషిగాఁ బుట్టుచువా, కాదేని మూఁడు మాఱులు రాక్షసుఁడవుగఁ బుట్టుచువా, దీనిలో నొకటి

కోరుకొనుమనిన జయుఁ డిట్లనియె. భగవంతుఁడు నాకుఁ బ్రియుఁడు. అతని నెడఁబాసిన నొక్క సంవత్సరమేని యునరకమట్లుండును. కావున వాని విరోధినయ్యి మూఁడు జన్మములే యెడఁబాసియుందు. వాని భక్తుఁడనయ్యి నేను జన్మములు విడిచి యుండనోపనని కోరుకొనెను. జయుఁడు మూఁడుజన్మములలో రావణుఁడుగ రెండవజన్మమునఁ బుట్టె. రావణుఁడు నరసురుల జయించి రాక్షసులకు రాజై మునుల నడలఁజేయుచుండెను.

౧౩౩. జయుని దోషమునందు విజయుఁడు తోడై యుండెఁ గావున శాపానుభవమునందును దోడై పుట్టు చుండె. మూఁడుమాఱులు వారు సోదరులుగఁ బుట్టిరి. వారిని జంప భగవంతుఁడును రెండేసి యవతారము లెత్తెను. తొలుత జయవిజయులు దైత్యులై హిరణ్యాక్షహిరణ్యకశిపులనఁ బుట్టిరి. హిరణ్యాక్షుఁడు పుడమినిజుట్టి జలంబులలోముంచిన విష్ణువు వరాహావతారమున వానిని దునిమెను. ప్రహ్లాదుని తండ్రిని హిరణ్యకశిపుని స్వామి నరసింహావతారమునఁ జంపెను. రెండవతడవ రావణకుంభకర్ణులనుపేర రాక్షసులై పుట్టిరి. రావణుఁడు రాముని చేతను, కుంభకర్ణుఁడు లక్ష్మణునిచేతను జచ్చిరి. మూఁడవ పర్యాయము నరులై పుట్టిరి. వారిలో శిశుపాలుని

శ్రీకృష్ణుఁడును, దంతవక్త్రుని బలరాముఁడును జంపిరి. ఇది రావణుని పూర్వోత్తరచరిత్రము.

౧౩౮. ఇట్టి రావణుని చెంతకు జనస్థాన నివాసియగు నకంపనుఁడను రాక్షసుఁడు వేగముగవచ్చి యందలి రాక్షసులభంగము నెఱింగించె.

౧౩౯. అకంపనుని వచనంబులు విని యలిగి దశవదనుఁడు తానే చని రాముని జంపుకునని యుద్ధతితోఁ బలికెను. అకంపనుఁ డతని సంగరమునుండి వారించి రాజా రాముని సంగ్రామమున జయింప నెవ్వరికి నలవిగాదు. లోకోత్తరయగు వానిభార్య సీతను గొనిపోయినఁ జాలును. దానికై శోకించి వాఁ డతిత్వరగాఁ జచ్చును. అని మాఱుమోపదేశము చేసిన నది రావణుని చిత్తమునకు రుచింప వాఁడు తేరుగొని రమ్మని దాని నెక్కి తక్షణంబ యుత్తరదిక్కునకు నాకాశమార్గమునఁ బాఱి తాటకేయుఁడగు మారీచునాశ్రమంబున దిగి వానికిఁ దన పూనికఁ దెలిపెను. మారీచుఁడు జిన్ననాఁడే యతని బాఱిఁబడి నొచ్చెనని మీరు వినియున్నవారు. కావున మారీచుఁ డక్కఱయు నిక్కువంబును దోఁప రావణునకిట్లనియె. వెఱ్ఱితలపోతలమానుము. రామునిమనోనాయికయగు సీతను జెనకకుము. దానిచే నీకే కీడగును. అని పెక్కు

పలుకుల వివరించిన రావణుండు చెలికానిపలుకులకుఁ జెవి యిచ్చి తనపట్టుదలవదలి లంకకు మరలిచనియె.

శూర్పణఖ రావణునికడ కేగుట.

౧౩౬. ఇదియిట్లుండ శూర్పణఖయు లంకకువచ్చి రావణునితోఁ దన భంగమెఱిఁగించి ఓశేషుఁడా, రాముఁడు నాకంగవికారముచేసెను. నీతమ్ముల ఖరదూషణులఁ జంపెను. వారిదండును జెండాడె. వానియపకృతికిఁ బ్రతికృతియొనరించవు. అచ్చట రాముఁడు జనస్థానమును జొచ్చి ప్రజలఁ దఱుముచుఁ జీకాకుపఱచెను. ఇచ్చట రావణా నీ వప్రయోజకుఁడవై మహాతామసుఁడవై యుండెదు. అని నిందించి పురికొలిపిన సక్రోధుఁడై యెవఁడా రాముఁడని యడిగిన రక్కసి తేజోవిక్రమశాలియగు రాముని, వానితమ్ముఁడగు లక్ష్మణుని వర్ణించియు నుడుగక కుటిలాత్మయై సీతసౌందర్యమును వర్ణించెను. ఆమెవంటి పు జవ్వని యెవ్వరినేని సోయగమున సరకుసేయదు. దాని మేనిచాయ తప్తకాంచనతుల్యము. దానిరూపమతిశ్లాఘ్యము. భువిలో నొండెడఁ జూడరాని యందగత్తియ. లంకాధిపతీ, అది నీకనురూపయగు. తరలిపొమ్ము. దాని దెమ్ము. అట్లు తెచ్చెదవేని తమ్ములకు వారిపరజనమ్ములకు వచ్చిన యవమతితొలఁగును. అని వర్ణించి రావణునకు సీతపై ననురాగమును బుట్టించెను.

రావణుఁడు సీతకై బయలుదేరుట.

౧౩౭. రావణునకు జానకిని బొందఁగామము దారుణముగుడు వాఁడు మరలఁ బ్రయాణమై మారీచునింగని సంక్షేపముగ రాక్షసవధయు, సీతనుగై కొనిపోఁ దనపూనినపనియు నెఱింగించి మారీచా నివవశ్యము సహాయము చేయువలయు. అదియెట్లంటేని వినుము. నీవు పైడి లేడివై రాముని పర్ణశాలముంగలఁ దిరిగి యాడుము. నీయొయ్యారమును జూచి మెచ్చి నిన్నుఁబట్టితెమ్మని సీతమగని మఱందిని బుత్తెంచును. అత్తఱి నసహాయయైయున్న సీతపైఁ గ్రమ్మి దానింగొనివచ్చెద. ఇది నాయలంఘనీయశాసనము. నీవు గావింపవలయును. అని గట్టిపూనికతో నుడివిన విని మారీచుఁడు గుండెలదరి వెండియు నొక్కసారి వానిని వారింప నిట్లనియె. రాక్షసేశ్వరా, మృత్యుదేవత తెఱనోరనుఱికెదేల? రామునకు జీవితముకంటె సీత ప్రియతరము. ఆతం డతులబలశాలి. ఉత్తమశీలుఁడు. వాఁడు కోపించెనేని యెవ్వారును మాఱొడ్డి బ్రదుకలేరు. ఇంతయేల? నాకథవినుము. విశ్వామిత్రుని జన్నమును జెఱుప నేనేగిన నన్ను గాఁడ నేసియుఁ గృపామతియై ప్రాణములఁ గాచె. వెండియు నొక్కసారి యవివేకంబున వానిపైనెత్తిచని చిక్కఁబడితి. అదిమొదలు రాముఁడన్న భయమయ్యెడు. జాగ్రత్స్వప్నములయందును నాలు

గు దిక్కులందును సర్వకాలములందును రాముఁడేతోఁచె
డు. అని తెలిపి బోధించిన రావణుండును వానితో నిష్ఠురము
గ నిట్లనియె. నిన్ను బుద్ధులు చెప్పుమంటినే. నీకు నేను రాజును.
నీవు నాకు బంటువు. చెప్పినది చేయుము. ఇది నీకు విధి. అని
శాసించి యపాయము వచ్చిన వచ్చుఁగాక. నాచిత్తము
మెచ్చుఁ జేయవేని నాచేఁ జచ్చెదవు. అని యదలించిన
మారీచుఁడు లోఁబడిన వారిరువురును విమానమెక్కి
వినువీధినరిగి దండకారణ్యము చేరిరి.

మారీచుఁడు మాయామృగమగుట.

౧౩౭. ఆవనంబున మారీచుఁడు రాక్షసమాయచే
క్షణములో ముద్దులుగులుకు లేడియయ్యెను. దానిశరీర
ము బంగారపువన్నెది. అందంతుఁ దెల్లచుక్కలు విల
సిల్లె. దానికొమ్ములు రత్నఖచితములు. దానియుదరమిం
ద్రనీలమువలె సుందరమైనది. దానితోఁక యింద్రధను
స్సువలె నన్నివన్నెలది. అది చెట్లసందుల నాడుచు వన్య
మృగములఁగూడ నవి వాసనపట్టి తమవిరోధియని వివేక
మునఁదెలిసి దానిని జేరనీయక విడిచి పాఱెడు. అక
టా! సీతకప్పుడా తెలివిలేదు. మెలపును లేదు. మణుల
సోయగమునకుఁ జిక్కెరంపు, శీఘ్రముగ రండని యెలుఁ
గెత్తి రామలక్ష్మణులఁ బిలువ వారువచ్చిరి. ఆపసిండి యిఱ్ఱి
నిఁజూచినక్షణమే లక్ష్మణుఁడు సత్యసంధుఁడు గావున నది

మోసమని యెఱింగి రామచంద్రుని కిట్లనియె. అన్నా, యీమృగము మారీచుఁడు. ఇది కేవలము మాయ. ఇట్టి జింక లెందును లేవు. సందియమేల? అనుచుండఁ ద్వరపడి మఱఁది సాక్షేపించి మగని వీక్షించి తొట్రుపాటునిండ సీతయిట్లనియె. నాకీలేడి ప్రియమయ్యెడు. దానిని బట్టి తెమ్ము. ప్రాణముతోఁ దెచ్చినమేలు. కాదేని చంపియైనను దెమ్ము. ఏమివచ్చినఁగాని నరకుగొనక తెమ్ము. అని మోహితయై మైమఱచి గట్టిగ వేఁడిన రాముఁడు దానివేఁడికో లంగీకరించె. లక్ష్మణా! నీవిందుండి సీతను రక్షింపుమని నియమించి స్వర్ణమృగము వేఁటాడఁజనియె. ఇట్లు సీతారాము లెడఁబాసిరి. వారు చిరకాలము కష్టమున గడిపి గాని మరలఁ గూడరు.

౧౩౯. ఆవన్నెల జింకపాఱుచు నిట్టట్టుఱుకును. రాముని చేతకుఁ జేరును. వాఁడు పట్టునంతలో దూరముగఁ బాఱును. ఇట్లది పాఱంబాఱ మోసమునకు దగిలి రాముఁడు దానివెంట బాఱంబాఱ నతనికిఁ బర్ణశాల దూరమయ్యెను. తుదకు రామునియమ్ము దానిం దగిలినఁ జావుసమీపింప మారీచుఁడు సీతారక్షణమునందుండి లక్ష్మణునిం బాపువాఁడై యూర్ధ్వుఁడై రామస్వరంబున హాసీతా హా లక్ష్మణా యని యాక్రందించె.

౧౮౦. సీత యామాయార్తధ్వనిని విని లక్ష్మణునిఁగని దీనాలాపంబుల లక్ష్మణా మీయన్నకుఁ దోడరుగుము. వేవేగ అరుగుము. ఉగ్రాటవిలో మొఱయిడు నన్నుఁగావుము. అని వేఁడిన నన్న మాటను మఱువక కదలకుండిన లక్ష్మణునిం గని భయంపడి యున్మత్తయై రామునియందలి మోహమును చేధర్మ మెఱుఁగక తన్నతిభక్తితో రక్షించు మఱంది నతికఠోరముగ నక్కటా! నీవు తమ్మునిరూపంబుననుండు శత్రుడవై రాముని నాశనంబును నాపొందును గోరెదవు. అని దూఱెను. లక్ష్మణుండును దిన్నందనమునఁ దప్పి రాముని నోడింప నెవ్వరుఁ జాలరు. ఈకూయి మారీచుని మాయ. ఇంకుండి నిన్ను రక్షింపుమని రాముఁడు నియమించెను. నిన్ను విడిచిపోవ నేనోపను. అని వినమ్రదృష్టిఁ గార్యగతు లరసి రామునియందలి భక్తిశ్రద్ధలు చూపుచుఁ బలికిన సీత వెండియుఁ బరుషవాక్యముల నిట్లనియె. నేనెఱుంగుదు. స్త్రీలోభమున నీమనస్సు చంచలించెను. అన్న భార్యపైఁ గోరికతో రామునివనమునకు వెంబడించితివి. ఓదుష్టమతీ, నన్నుఁ బొందఁ గపటమునఁ జరించెదు. అనెను. ఇట్లు పలుకుట స్త్రీస్వభావము గాదే. లక్ష్మణుఁడు తనప్రాణములకంటె నెక్కుడు ప్రియంబున రాముని జూచువాఁడగుటచే నాసీతమాటలు శూలములవలె హృదయమ్మున నాటినను రాక్షసులమాయచే మోహితయై

యున్న వదినెనూరడించి దుఃఖించుచు నిట్లనియె. నీవునాకు సాక్షాద్దేవతవు. కావునఁ బ్రత్యుత్తరము చెప్పనోపను. రాముని గూర్చి నేఁబోయెద, వనదేవతలు నిన్ను రక్షింతురు గాక. అని సీతకుసాగిలి మ్రొక్కి వెడలిపోయెను. పోవుచో సీత పరితపించి తిరిగిరమ్మని పిలుచునోకోయని మాటిమాటికిఁ దిరిగిచూచును గాని సీతరమ్మనిపిలునదు. లక్ష్మణుండు కనుమఱుగు కాఁగా రావణుండువచ్చి జానకి మ్రోల నిలిచెను.

రావణుఁడు సీత నెత్తుకొనిపోవుట.

౧౮౧. ఆపాపిష్ఠిరక్కసుండు త్రిదండకమండలువులఁ దాల్చి భిక్షుకరూపంబున వశీకరణము చేయుమాడ్కి సీతను మోహింపఁజేయఁ జాలురూపమున సమీపించి పలుకరించెను. సీత జలాహారములనుదెచ్చి గ్రహింపుమని సైగ చేసిన జడదారుల కేమియు నొప్పని యధర్మవచనంబుల వాఁ డచ్చెలువచెలువంబు నమితముగ వర్ణింపసాగిన సీత మనంబునఁ గలంగె. రామలక్ష్మణులు రారోకోయని దిక్కులుచూచె. ఎచటఁ జూచినను వనభూమి విశాలముగ నెగడియుండెఁగాని రామలక్ష్మణు లొకరును గాన రారు. ఎట్లు కేలకుఁ దాను పలుకకున్న ముని శపించునని జంకి జానకి తన నామాదులను విపినావాస కారణంబును దెలిపి కొంతకాలము విశ్రమింపుము. క్షణములో రాముఁడు వచ్చునని ప్రార్థించెను.

౧౮౨. అంతట రావణుఁడు నిర్భరరాగంబునఁ గపటము దిగవిడిచి తనపేరును వచ్చిన పనియుఁ దెలిపి లంక కేగిరి పోవుదము. రమ్ము. అందగ్రమహిషివై సర్వసంపదలతో నేలుము. అని తనహృదయ మెఱింగించిన సీత యత్యంత ధైర్యము విజృంభింప నాఁడు సింగంబు చందంబునఁ గోపించి తన్నవమానించు నాదురాత్మునితో నిట్లనియె. ఏను రామునిదాసను. రామునిదాసనే. మూర్ఖా! సింగపుఁ గోఱల నూడఁ బెఱుకుదే. కృష్ణసర్పపుఁ గోఱలఁ బెఱుకుదువే. విషముఁ ద్రావుదువే. జిహ్వచే క్షురికాధారను నాకుదువే. అగ్నినిగుడ్డతోఁ గట్టుదువే. అయోశూలాగ్రముల మెట్టుదువే. ఇవి యెల్లఁ జేసినను బ్రదుకవచ్చునుగాని రామునిల్లాలిని జెనకి బ్రతుకరాదు. అని ధిక్కరించి పలికెను. రావణుండోహో యియ్యెడ మెప్పించి గెలువఁజాలను. భయముచేఁ గార్యసిద్ధియగు. అని తలఁచి సాభిప్రాయముగాఁ బరుష వచనంబుల నిట్లనియె. నేను రావణుఁడను. దశగ్రీవుఁడ. నాకు దేవతలెల్లరు భీతిల్లుదురు. వాయువునాపై విసర శంకించు. సూర్యుఁడు తనవేఁడికిరణములఁ జల్లఁగాఁ జేసి నాపై సోఁకనిచ్చును. నాకై నదులు పాఱక నిలుచును. నాకోడి వన వృక్షములయాఁకులు చలింపక నిలుచును. రాముఁడు నరమాత్రుఁడు. నేను రాక్షసేంద్రుఁడ. నన్నెదిరించు వారు లే

రు. నిరాటంకముగ నేలెద. అని యదలించె. రావణుఁడు భూమినంతరిక్షమును జడిపించుఁగాక. నిజేశునందు బుద్ధి నిలిపిన యబల సీతను నదలింపనోపఁడాయెను. వాఁడిట్లు పలికిన సీత సడలక వాని కిట్లనియె. ఇంద్రునిభార్య నపహరించియు నెక్కఁడు జీవించియుండిన నుండవచ్చును. రాముని ప్రేయసి దొంగిలి నెమ్మదినుండు వాఁడు లేఁడు. అనిన గోపమునఁ బ్రజ్వలించుచు రావణుఁడు నిజభీషణమహాకృతిని ధరించి సీతనుబట్టి విమానమెక్కి దక్షిణదిక్కునకుఁ గ్రక్కునఁ బాఱె. అయ్యంగననింగి పగులనెలుంగెత్తి యఱచె. ఆమొఱ్ఱ రిత్తపోయె. తనప్రక్కనుండి తఱిమిన లక్ష్మణునిఁ బిలిచె. అతఁడు కన్నులకుఁ గానరాఁడు. బంగరు జింకకై యరిగిన రాముని నోరెత్తి కూయిడె. రాముఁడు రాఁడు. నదులకును, బాదపములకును, మృగంబులకును, పక్షులకును, వనసత్త్వములకును జెప్పుకొనియె. రావణుఁడు సీతను గొనిపోయెనని రామునకుఁ జెప్పుమనియె. జటాయువుంగని గృధ్రపుంగవా, నాకీఘోరమైనచేటు చేపడియె. నీవు రామలక్ష్మణులకుం దెలుపవేయని కరుణంబుగా వేఁడెను.

జటాయువు రావణునితోఁ బోరుట.

౧౭౩. జటాయువు నిదురించుచుండ నాయార్తధ్వని విని తటాలున మేలుకొని మేలిమిపలుకులతో నిశాచరుని

వేఁడుకొనియె. సీత పరుని భార్య. పరుని యిల్లాలిని దొంగి లించుట ఘోరపాతకము. ఇది నీకుం దెలియనిదేయని పెక్కువిధంబుల వేఁడినను రావణుండు చెవిపెట్టక జటా యువుతోఁ బోరసమకట్టెను. సీతను విడిపించు నాశతో జటాయువు ముసలియయ్యు సంగరమునందుం గడంగె. వాఁడు పెద్దయుం బ్రొద్దు గడనుద్ధతితో యుద్ధమాడియు రాక్షసుని యరదంబును విఱుగఁగొట్టియు జానకిని గావ నేరఁడయ్యె. రాక్షసుఁడు పక్షిరాజు పక్షంబులనఱికిన నె త్తురులఁజొత్తిల్లి జటాయువు నేలంగూలె.

సీతను రావణుండు లంకయందుంచుట.

౧౮౮. రావణుం డంత సీతతో నింటికేగిరి పోవు చో జానకి కంకణంబులును బంగారుహారంబులు జారి నే లంబడియె. ఒక్కచోట నైదుగురు వానరపుంగవులం జూచి సీత తన పీతాంబరమును రత్నఖచితములగు నాభరణ ములను గ్రిందికి వైచె. వీరీ యాభరణముల రామునకుం గొనిపోదురుగాక. రాముఁడు నేఁబోయిన దిక్కు నెఱుంగఁ జాలుఁగాక యని యాసపడె. రావణుఁడు నిజాంకతలమునను నిజమృత్యురూపిణియగు సీతను నిడికొని తనపత్తనముగు లంకఁజేరి సీతను నిజమందిరమునఁ బదిలముగ నునిచె.

౧౮౯. ఇట్లు కొండొకకాలము గడువ రావణుం డిట్లు మనంబున వితర్కించెను. సీత తనకు రక్షకులు లే

రని యింత కెలంగి యుండును. దానికి దానినాథునకు
నడ్డమై మహాసముద్రమున్నది. అదియు నొంటరియై పగ
తుఱవఁడుమున్నది. ఇఁక దానిని డాయవచ్చును. అని
తలఁచి శోకించు జానకిచేతను వచ్చి దానిని బలిమిని
దననగరమునకుఁ గొనిపోయి తనసంపదలఁ జూపెను. అందుఁ
గాంచన స్ఫటికాదిచిత్ర స్తంభములుండె. గవాక్షములు
దంతములతో వెండితో నిర్మింపఁబడి వజ్రవైడూర్యాది
మణిఖచితములై యుండె. వానిని జానకికిఁ జూపె. సుందర
నందనవనంబులకుం గొనిపోయె. అవి తటాకంబులు గలిగి
నానాపక్షికులకలకలారావలలితంబులయియుండె. వా
నిని జూపి భూపుత్రితో రావణుం డిట్లనియె. చూచితే
నాభాగ్యములను. పెక్కువేల దాసీలనీకిత్తు. దివ్యభూ
షణములెల్ల నీయవి. అందఱు నీవేలి వైభవముల ననుభ
వింపుము. అనియూగర్వి తనశిరస్సును ఆమె పాదంబులపై
నునిచి రావణుండెన్నండును స్త్రీకిఁ దలవంచఁడనియె.
వాని పేఁడికో లోకింతయు నంగీకరింపక వాఁడిట్టునని చెప్పిన
వైభవంబుల నరకుసేయక వానిస్తోత్రములఁ జెవిసోఁక
నీయక ధృతితో సీత చలింపకనిలిచె. మఱియు నడలక
వానికిట్లనియె. రావణా, నీకును బురంబునకును రాక్షస
గణంబునకును జావు తెచ్చుకొనెదు. నాధర్మమునుండి
మరల్ప నేరవు. ఊరకుండుమనియె. అని నిబ్బరంబునఁ బలి

కినఁ గడునలిగి భయంకరుఁడై దశవదనుఁడు నాయిష్టంబు సేయవేని నిన్ను వధించి నీమాంసము రేపట భుజింతునని కొందఱు రక్కసులఁబిలిచి ఆమెను వారిచేతులకప్పగించి యిట్లని నియమించె. దీని నశోకవనంబునకుం గొనిపొండు. అందు నయభయంబుల నాయభీష్టమున కియ్యకొలుపుఁడు. అని పుత్తెంచిన బ్రహ్మ ఆమెను గరుణించి యింద్రునం పెను. ఇంద్రుఁడు సీతనోదార్చుచు నామెకు బలము తఱుగకుండ భుజింపనమృతము నిచ్చెను. సీతయాయోగిరంబునుమనంబున రామలక్ష్మణులకర్పించి పదంపడి భుజించె. ఇట్లారడిల్లి నెమ్మదినుండె.

రామలక్ష్మణులు పర్ణశాలకువచ్చి విలపించుట.

౧౮౬. అట రామచంద్రుఁడు స్వర్ణమృగమునుజంపి సత్వరముగఁ బర్ణశాలకువచ్చుచు సీత మారీచుని చావుకూతను వినియుండునో యనిభయంబున శంకించుచు విషాదమందెను. అతివేగమునఁ గ్రమ్మఱుచుండ నెదుట లక్ష్మణుని దన్నుఁగూర్చివచ్చువానిని విగతప్రభుని విషణ్ణుఁ జూచి రామునిఖేద మధికమయ్యె. లక్ష్మణా! సీతను విడిచి వచ్చితే. అది బ్రదుకునదే. కాదేని వైదేహిచచ్చినపిదప వచ్చితివేయని యల్లననిందించి రాముఁడు లక్ష్మణునితోఁ గూడి పర్ణశాలను జేరెను. అందు సీత లేదు. రాముఁడు మాటిమాటికి సీతను విడిచితేయని దూఱిన లక్ష్మణుఁడు

గతవృత్తాంతము నుడివి నన్ను సీత నీచవాక్యములఁ బొడిచెనని వివరించెను. అనిన మనోవ్యధచే రాముఁడు స్త్రీస్వభావ మెఱుంగవే. క్రోధమున నాఁడుది యాడువేఁడి మాటలఁ బాటించి దాని నొంటరిగా విడువఁదగునేయని తమ్ముని దూఱె. అంత నతం డెల్లదిక్కులకుం బాఱుచుఁ జేరువ నుండు పొదలెల్ల రోయుచు, నార్తస్వనంబుల నాప్రేయసిం గంటిరే యని చెట్టులను మృగగజశార్దూలములను వేఁడును. హాసీతా! సీతా! దాఁగియుండెదే. నాతో నవ్వుల కాటలాడెదే. చాలునే యింకఁ జాలునే. వేవేగ రాఁగదే. నీహాస్యము నాకుఁ జావయ్యెడునని కూయును. దీనికంతటను మాఱుమాట లేదు. సీత యెందు లేదని మనంబున నిశ్చయమయ్యె. అంతట నన్నదమ్ములు గోదావరి కేగిన నానది సీతావృత్తాంతం బేమియుఁ జెప్పదయ్యె. అందుండి మగిడి యడవికిం జనిరి. ఎల్లెడలఁ గలయ వెదకిరి. జింకలముందను గని సీత యెందేగె నని యడిగిన నవి సీతను రావణుఁడు గొనిపోవుటను జూచినవి కావున దక్షిణదిక్కునకుం దిరిగి యఱ్ఱులెత్తి యాకాశమునుజూచిన దక్షిణాభిముఖులై చనిచని పోవంబోవ నొక్కచో ఘోరయుద్ధముజరగిన గుఱుతులు కనఁబడియె. అది రావణునితో జటాయువు పోరినరణరంగము. అందు జానకి యాభరణంబులును హారములును దునిఁగిపడియుండినఁ గని దుఃఖవివశుఁడగు

చు భూపతి యగ్నిసందీప్తశరంబులఁ గోదండమున సంధించి జగంబు నాశముగావించెదనన్న లక్ష్మణుని తిన్నన వారించుచు మృదువచనంబులంబలికె. రామా, మున్నెల్ల నీవు మృదుఁడవై దాంతుఁడవై సర్వభూతముల హితము నుగోరుచుందువు. కోపవివశుఁడవై నిస్వభావమును నిప్పుడు వదలఁదగునే. ఒక్కఁడు చేసిన యపరాధమునకుఁ బ్రపంచము నాశముచేయఁజెల్లునే. అని చల్లనిమాటల ననునయించి ప్రియంబుగఁ బలికిన రాముఁడు తొల్లింటి చందమ్మున శాంతుఁడయి మరలఁ గాంతామణి నరయసాగె.

౧౪౭. వెదకుచువచ్చి వారు జటాయువునుజూచిరి. ఆశూరగృధ్రము నెత్తుటఁదడిసియుండఁజూచి రాముఁడు వీఁడు జానకిమరణమునకుఁ గారకుఁడని యొక్కక్షణము సంశయించెనుగాని యంతలో జటాయువు వారలకు రావణునితోఁ దానుబోరుటయును దనయపజయమ్మును సీత విలాపమును రాక్షసుఁడు దక్షిణదిశకుఁబోవుటయు నెఱింగించి కృతకృత్యుఁడై కూలి కాలధర్మమునొందెను. భ్రాత లావేతను దహించి దుఃఖించుచు సీత నన్వేషించుచుఁ బోయిరి.

కబంధవధ.

౧౪౮. మార్గంబున నతిఘోరరూపుఁడగు నొక్క రాక్షసుఁడు ఆరాజకుమారులఁబట్టుకొనెను. తమ్ముఁబట్టిన

వాని భుజములను వారుఖండింప వానికి శాపమోక్షము య్యెను. వాఁడు తనదేహమును దహింపవేఁడెను. అట్లు వారుదహింపఁ జితాగ్నినుండి వాఁడు నిజరూపమున వెడ లెను. అతఁడు సుందరుఁడగు కబంధుఁడు. దనుసుతుఁడు. అట్లువెలువడి కబంధుఁడు దాశరథులకిట్లనియె. మీరు సుగ్రీవునికడకేగుఁడు. అతఁడొక వానరుండు. వాఁడు సూర్యుని కుమారుఁడు. ఇంద్రునికుమారుఁడగు వాలియనువాఁడు సుగ్రీవునియన్న. ఇంటినుండి వాలి సుగ్రీవుని వెడలఁగొట్టె. సుగ్రీవునితో మైత్రి నెఱపుఁడు. వాఁడు సీతనువెదుక నానాదిక్కులకుఁ గోఁతులఁబంపును. వారవశ్యము సీతను జూచివత్తురు. అని సుగ్రీవుని జేరఁబోవ వనములలోఁ బోవలసినమార్గమును వివరముగ నెఱింగించి మార్గమధ్యమున శబరియను తాపసియున్నది. అది యతిపుణ్యవతి. దానిని జూడుమా. రామా, నిదర్శనమున దానికిమోక్షంబు (విమోచనము) ప్రాప్తించును. అనివెండియు నొక్కపరి సుగ్రీవుతో సఖ్యముసేయుమని బోధించి కబంధుఁడు దివ్యసుందరవిగ్రహుఁడై యదృశ్యుఁడయ్యె.

శబరి రాములఁ బూజించుట.

౧౮౬. కబంధుఁ డెఱింగించిన మార్గమున నన్నదమ్ములుపోవుచుఁ దోవలో శబరింగనిరి. శబరి కొందఱు తాపసులకు సపర్యలు సేయుచుండ వారు దేహములఁ దొఱంగి

పోవుచు ననుగ్రహించి రామలక్ష్మణులు ఇచ్చటికివత్తురు. వారిని బూజింపుమని శబరితోననిరి. శబరియు రామలక్ష్మణులకై ఫలాదులసేకరించియుండి యాతిథ్యసపర్యలను జేసెను. అంత రామచంద్రునియనుజ్ఞవడసి శబరి యగ్నిబ్రవేశించి యందుండి తేజోరూపమునుదాల్చి తనప్రియాగురువులుండు నూర్ధ్వలోకములంజేరెను. ధర్మబద్ధులై యిహలోకమును విడువనేరక రామలక్ష్మణు లటవిలోఁ బ్రవంజని సొంపారుపంపాసరోవరమును జేరిరి. [illegible] మునివసంతమాంబ మొత్తింగించిన శిష్యవర్గం బనంతర కథం దెలుపు వేయని ప్రార్థించిన దయావల్లియగు నుపాధ్యాయామతల్లి యిట్లనియె.

చ. కనకమకుటముం దళుకుఁగౌస్తుభముం వనమాల (యుక్ సుద
ర్శనమును బాంచజన్యమును శార్ఙ్గమునందకముం (గదాయుధం
బును వరవత్సలక్షణముఁ బూనిధరించి మనోజ్ఞదే (హాం
తిని జెలువొందు వక్షమున దేవిని దాల్చిన వెన్నుఁడే (దలంతు.

శ్రీ. శ్రీ. శ్రీ.

కిష్కింధాకాండము.

ఆఱవ యధ్యాయము.

క. శ్రీపద్మభవానుగ్రహ
దీపితదోర్బలమహాంధ దితిసుతచేష్టా
వేపిత తాపసదేవ వి
లాపాశ్రితచక్రధరుఁడు లక్ష్మీవరుఁడున్.

భల్లూకవానరములు దేవాంశజనితములగుట.

౧౫౧. విష్ణుమూర్తి పుడమిపై నవతరించెదనని దేవగణాప్రార్థితుఁడై నిశ్చయించినప్పుడు వేల్పులం దమతమ యంశముల వానరభల్లూక రూపముల సృజింపుఁడని యానతిచ్చె. అయ్యవి రామచంద్రునకుఁ గలిగిన విపత్కాలంబునందు సహాయములయ్యె. ఇదిమీ రెఱింగినదియకదా! అవి సాధారణములగు కోఁతులు నెలుఁగులుగావు. అవి దేవతాసంబంధములగు మృగములు. కామరూపములు. మృగములయ్యు నమానుషశక్తిగలవి. ఆర్యమతగ్రంథములందు మృగము లివియనియు నరులివియనియు స్పష్టముగ నేర్పడి విభజింపఁబడియుండలేదు. భగవదవతారములందు నర

దేహము లెట్లు ధరింపఁబడునో అట్లే న్యాసములను నందే
హ మొకింతయు లేక మృగరూపములు ధరింపఁబడు. తత్త్వ
ము విచారించిచూడ మనుష్యులును మృగములును
సస్యాదులును వేఱువేఱువర్గములుగావు. సర్వవ్యాపకము
గు భగవచ్చైతన్యమే అన్నింటియందును నిండి వేఱు
వేఱుగవ్యక్తమగు చున్నదిగాని యొక్కటనుండి మఱియొ
కదానియందు లేదనుట లేదు. ఈయంశము చక్కఁగ నర
యవలయు. ఉపాధులదేహములు మాఱినను అందలి చైత
న్య మొక్కటియేయనియు నది భగవచ్చైతన్యమనియుఁ
దెలిసి యెల్లెడల నెల్లరూపములనుండు చైతన్యమును వీ
క్షించి కని సేవించుటొప్పు. నరులమని గర్వించి యితర భూ
తములచేఁ బనిగొన నధికారులమనియు వానికై పాటుప
డఁ బూటుపడినవారము కామనియు నెంచరాదు. మన
మును సమస్తభూతములు నన్యోన్యానుబంధములచేఁ
గట్టుపడియున్నాము. కావున భూతముల కన్నింటికి నన్యో
న్య సంబంధ మనుస్యూతముగనున్నది. ఇట్లుతలంచినవారు
సర్వభూత దయాపరులగుట నిశ్చయము. పూర్వకాలము
నం దీభూతదయ యార్యావర్తమున నెగడియుండెనుగాని
యిక్కాలమున నాధర్మము మిగుల క్షీణించియున్నది. దాని
కింగారణ మిప్పటివారికిఁ బ్రాయశః ప్రాచీనధర్మపద్ధతులం
దభిరుచి తప్పియుండుటయే. అట్లగుటచే నరరూపము

వచ్చినదని మదించి మనలనడుగువారు లేరనియెంచి మన క్రిందిభూతములందు స్వేచ్ఛగా మనయధికారము నెఱపుచు వానినిదయతోఁ బ్రోవక కాఱియఁబెట్టుచున్నాము. అట్టిభల్లూక వానరములకు రాజు సుగ్రీవుఁడు. వాలితమ్ముఁడు. పంపాసరోవరతీరంబున ఋష్యమూకపర్వతమున నుండువాఁడు. సుగ్రీవుఁడే సీతావియోగ సంతాపమునఁ గుందు రఘునందనునకు సహాయుఁడయ్యెను.

రాముఁడు సీతకై తపించుట.

౧౫౧. రామలక్ష్మణులు పంపాసరోవరమును జేరిరి. [ఆసరోవరతీరంబున ఋష్యమూకపర్వతమున వానరభల్లూకరాజగుసుగ్రీవుని యన్న వాలియుండు వాఁడు] ఆసరస్సు శోభిల్లుప్రదేశము స్వచ్ఛము. అందలినీరుస్వచ్ఛము. గాలిచల్లనిది. విరులు సుగంధపరిపూరితములు. ఇవియన్నియు సుఖకరములయ్యును రామునకు సంతాపహేతువులయ్యెను. తనయనుంగుఁ జెలితో నెలమితో నట్టిమనోజ్ఞప్రదేశముల సలిపిన విహారములు మనసునకువచ్చె. చెలితోఁగూడి సంచరించుచో నాసౌందర్యములు ఇనుమడించి తోఁచె. ఇప్పుడప్పడఁతిలేమి రాముఁడు వానింజూచి విలపించె. లక్ష్మణుం డంతటఁ దియ్యని పలుకుల రాము ననునయించి యోర్పుగదురఁ దగుపనికింబురికొల్పుచు నిట్లు

నియె. పురుషోత్తమా! ఇట్లు వగవకుము. వగకుంజిక్కి పుణ్యాత్ములు వివేకమును విడుతురు. ఊరడిల్లుము. మనో దుర్బలము మానుము. తగిన ప్రయత్నము లేక బలవంతులును గోలుపోయిన వస్తువులఁ బడయఁజాలరు. పౌరుషశక్తి కార్యముల నిర్వహింపనోపును. దానిని మిగులుశక్తి వేఱొండు భూమిలో లేదు. దానిచే లభింపనిదియు లేదు. అని సౌమిత్రి శాంతివచనముల దృఢముగఁ బలికిన రాముఁడు తేఱి వ్యసనమును శాఁదోలి తాఁజేయంగల పనికి నుద్యమించె.

సుగ్రీవుఁడు హనుమంతుని రాముని కడకుఁ బంపుట.

౧౫౭. ఇట్లు సంచరించుచుండ దీర్ఘబాహువుల నాయుధపాణుల రాజకుమారుల రామలక్ష్మణుల సుగ్రీవుఁడును వాని యనుచరులును గని శోకించి వీరిని వాలిపంపె. నిశ్చయమని తలఁచి మిక్కిలియడలిరి. సుగ్రీవుఁ డంతధైర్యశాలిగాఁడు. అపాయ సమయముల జడియువాఁడు. హనుమంతుఁడు వానిమంత్రిలలో నిపుణుఁడు. వాయు పుత్త్రుఁడు. ధీరులలో నతిధీరుఁడు. అట్లగు టచే నతండు సుగ్రీవునకు బుద్ధిచెప్పి యూరడించి నేనేగి యావీర కుమారుల భావంబు లరసి వచ్చెదననిపలికి భిక్షువేషంబున దాశరథుల సమీపించి వినీతుఁడై పూజించి యిట్లనియె. అయ్యలారా! మీ రెవ్వరు? మీపని యెా

య్యది? నాకుఁ దెలుపవే. ఏను హనుమంతుఁడను. సుగ్రీవుని సచివుఁడ. వనచరుఁడ. మారాజుపంపున మీదర్శనముచేసితిని. అనిమధుర వాక్యములు పలికిన రామచంద్రుఁడతి మోదమంది తమ్మునకిట్లనియె. సౌమిత్రీ! ఈదూతయెంతయుఁ గుశలుఁడు. మనహృదయముల హరించె. ఏ
ని సచివుసిగఁ బడసిన సుగ్రీవుఁడు భాగ్యశాలి. ఏనికిం దగిన విధంబునఁ బ్రత్యుత్తరంబు లిమ్మనియె. లక్ష్మణుఁడు సుగ్రీవుని యెడఁ దమకుంగల సౌహార్దమును దెలిపి తమపనినంతయు నెఱిఁగించి యిట్లనియె. అయ్యా! సీతను గోలుపోయి వెదకుచు సుగ్రీవుని సహాయంబును గోరివచ్చితిమి. అనిన విని హనుమంతుఁడు మనంబున నీమహాశూరులచే సుగ్రీవుఁడు సోదరునోడించి రాజ్యంబుఁ బడయనోపునని తలంచి సంతోషమున నుప్పొంగె. అంత నద్భుతవానరరూపంబును గైకొని రామలక్ష్మణులను మోచికొని సుగ్రీవుని చెంగటికిం గొనిపోయి కార్యగతుల సంక్షేపముగ నెఱింగించె. అంత రామసుగ్రీవులు పరస్పరసహాయమును గోరువారగుటచే నిండారుల చేతులు గీలించికొని యగ్ని ప్రదక్షిణముచేసి మిత్రులుగ నుండుదమని ప్రతిజ్ఞసేసిరి. పిదప వారిద్దఱును దమకుఁ గలిగిన మిత్రలాభమునకును సంభాషించిరి.

రామసుగ్రీవుల మైత్రి.

౧౫౩. అప్పుడు సుగ్రీవుఁడు రామున కిట్లనియె. రావణుం డొక్క స్త్రీని బలిమిమైఁ గొనిపోవ నామె హా రామా, హా లక్ష్మణా యని వాపోవుచు నుత్తరీయమున నాభరణములఁ గట్టి దిగవిడిచె. నేనుదీసి భద్రముచేసితి. అని గుహనుండి తెచ్చి యిచ్చిన రాముఁ డాయాభరణములు సీతవని గుఱుతించి యక్కునఁజేర్చి చూచితే లక్ష్మణా, యీపయ్యెదకొంగు. ఈయాభరణముల వైదేహి యిందు జాఱవిడిచె. అనిశోకంబునఁ బలికిన యన్నకుఁ దమ్ముం డిట్లనియె. సీత కేయూరముల నేనెఱుంగను. కుండలముల నెఱుఁగ. ఎప్పుడుగాని సీత పాదములకు మ్రొక్కుచుందును. కావున నామె ధరించు నూపురంబుల బాగుగ గుఱుతించ నేర్తుననియె. బాలురారా! లక్ష్మణుఁడన్న భార్యయెడ నెఱపు కోమలభక్తిని జూడుఁడీ. ఇదివానిమాటలచేఁ దెలిసె. ఎన్నండును గన్నులెత్తి సీత మొగమేనియుఁ బాహువులేనియుఁ జూడఁడు. పలుమాఱులు సాగిలి మ్రొక్కుటం జేసి చిన్నికాలులం జెన్నొందు నగల నెఱింగె.

౧౫౪. భార్యకై విలపించు శ్రీరాము నోదార్చుచు వానరపతి సీతాన్వేషణమునందాఁ దోడయ్యెద ననిపలికిన

రాముండు సంతసించి తన క్రొత్త చెలికానికిఁ దానును దోడుపడుదునని మాట యిచ్చె.

—॥సుగ్రీవుఁడు రామునితోఁ స్వవృత్తాంతముఁ జెప్పుట॥—

౧౫౫. మఱునాఁడు రఘుకుమారులకు సుగ్రీవుఁడు తనవృత్తాంతము నిట్లు తెలిపెను. ఏనివిధంబున నన్న యగు వాలితోఁగలహించితి. వినుఁడు. నుడివెద. మాతండ్రి కాలగతుండైనఁ బెద్దకొడుకని వాలికిం బట్టముఁగట్టి సింహాసనాసీనుం జేసిరి. వాలి రాజ్యపాలనము సేయుచుండ మాయావియను నసురునకును వాలికిని గలహము సంభవించెను. ఒక్కనాఁడు నడురేయి మాయావి వాలిం బోరికిం జీరిన నేను వెంటరా వాలి పురంబు వెడలివచ్చె. నిశాచరుఁడు పగుగెత్తుడు వాలియు వానివెంటనంటి పోయెను. చనిచని యసుర యొకబిలంబుఁ జొచ్చె. దానింగని వాలి యేను దానవునిఁ దగిలిపోయెద. నీవిబిలద్వారమున నుండుము. అని నన్ను నియమించి లోనేగె. ఏనొక్క సంవత్సర మచ్చటఁ గాచి నిలిచితి. వాలి రాఁడాయె. అన్న చచ్చెనని తలంచుచుండ గుహానుండి నెత్తురు పాఱసాగెను. దాని చే రాక్షసుఁడు వాలిని జంపెనని నిశ్చయించి పెనుబండతోఁ గుహామూతఁబెట్టి మరలి కిష్కింధకు వచ్చితి. అందు మంత్రు లన్నరాజ్యమునకు నన్నుఁ బట్టము గట్టిరి. అట

వాలి యసురచేఁ జావకయసురుఁజంపి వచ్చుచో బిలద్వారమునఁ దా వెలువడకుండ నడ్డముయిన మూఁత రాతింగని మిక్కిలి కోపించి పురంబుఁజేరి గద్దియపై నేనుంటఁగని మఱియొకింత కుపితుఁడయ్యె. నేనెన్నియోవిధములుగ క్షమింపుమని వేఁడిన నంగీకరింపక నన్ను రాజ్యమునుండి వెలివేసి నాభార్యం గ్రహించెనియె. నాటంగోలె ఇల్లులేక దిక్కుమాలినవాఁడనై యొందేశిఁదిరుగుచుండుదు. రామా, ఇఁకనైన నీశక్తిచే నన్నను జయించి రాజ్యముచేకొందు. నని యాస గలదు.

వాలి సుగ్రీవుల ద్వంద్వయుద్ధము.

౧౫౬. అనిన రాముఁ డంగీకరించి ధైర్యముచెప్పిన సుగ్రీవుఁడు వాలిని బోరికిఁ బిలిచె. అన్నదమ్ములకు ఘోర యుద్ధము చెలఁగెను. చెలఁగిన సుగ్రీవుఁడోడిపాఱె. రాముఁడు కోదండపాణియై ప్రక్కన నిలిచియుండియు భండనంబునకుఁ గడంగకయుండె. సుగ్రీవుఁడు రామునిం దప్పుపట్టిన రాముఁడు అయ్యా! తోఁబుట్టువులు మీరిద్ద ఱొక్కరూపగుటంజేసి నీవనియు వాలియనియు వేఱుపఱుప నేరక ప్రమాదమున నిన్నుఁ జాఁకునోయని యమ్ముఁబఉపనోడితిని. కొంచొకపరి కయ్యమునకు నేగుము. సుగ్రీవా, నీవు పుష్పమాలికఁదాల్చిన నిన్ను నెఱిఁగి వాలిం

గూల్చెద. అనిన నల్లేయని యతఁడు చని వాలిని సంగర మునకు రమ్మని పిలుచనఱచె. ఆఘోరనినాదమును విని వాలి యుద్ధతితో నడుగత్తి నడిచిన వానిభార్యయగు తార వలదని వారించునదియై యిట్లనియె. సుగ్రీవునకు నీతోఁ బోరునంతటి ధైర్యముగలదే. ఇప్పుడు కయ్యమునకుఁ బిలువఁ గారణంబుండు. వానికెవ్వఁడో బలశాలి తోడు వచ్చియుండు. అయోధ్యనుండి రామలక్ష్మణులను రాకొమరులు వనంబున నున్నవారని నాకునూరుఁ డంగదుఁడు నాతోఁజెప్పె. వారు సుగ్రీవునికిఁ దోడగుదు రేమో. నాథా! తమ్మునితో సంధిచేయుము. వానిం బురమ్మునకు రప్పించి యౌవరాజ్యమునకుఁ బట్టము గట్టుము. ఇట్లు తన నాథునకిఁ బ్రాణభయంబగునోకోయని భయంబునఁ దార వివేకము నెఱపుచుఁ దిన్నని మాటలఁ జెప్పె.

రాముఁడు వాలిం జంపుట.

౧౫౭. వాలియుఁ దారను గూరిమితో నాదరించి పలికె. పోరికిం బిలువంబడి పోకుండుట పౌరుషంబే. నే రాముని మాఱుకొనను. తమ్మునింజంపను. అనిపలికి వెలువడి సుగ్రీవునిపై రభసంబున నుఱికిన నన్నదమ్ములు మరలఁ బోరిరి. వెండియు సుగ్రీవుఁడు క్రిందుపడె. అయ్యెడ రామచంద్రుఁడు నారాచము శరాసనమున సంధించి వాలి

వక్షస్స్థలంబున నాటనేయుటయు నతండు నేలంగూలె. వాలి మరణము నొందుచు రాముఁడు చేరరా వానింగని ధైర్యంబునఁ దిన్నని మాటల దూఱుచు నిట్లనియె. నీది కానిపోరున నీవేల కలిసితివి. వైరితోఁబోరు శూరుని గూలనేయ నగునే. ఇది ధర్మమే. క్షత్రియున కిది తగునే. రామా, నే నీకెట్టి యపరాధముం జేయను. నిన్ను వమానించను. నన్నేలచంపితివి. నేను గోఁతిని. వేఱొండు కోఁతితోఁ బెనుఁగులాడుచో నీవేల నన్నుఁ జంపితివి. నాకనిశోకింపను. మరణ మెల్లరకు సిద్ధము. రామా, నీకనియే విచారించెద. మరణకాలమున నిన్నడిగిన నీవెట్లు సమర్థించుకొనెదవు. అని నిందించిన రాముఁడు గంభీరవచనంబుల నిట్లనియె. వాలీ, ఇది మా రాజవంశమునకు లోఁబడిననేల. ఇందలి ప్రజలను న్యాయమార్గమున రక్షించుట ఱేని కుచితము. అట్ల చేసితి. నీవు తమ్మునిభార్య నపహరించితివి. ఈ మహాపాతకమునకు రాజగు భరతునకుఁ బ్రతినిధినై యపరాధివగు నిన్ను దండించితి. శూరుఁడని నీతోఁబోరితినే. అనిన విని వాలి యిట్లనియె. నేను బాపముచేసితిని. దానికై నన్నుఁ జంపితివి. ఇది నానేరమునకుం దగిన దండనమగును. అంగదుఁడు నాకొక్కకుమారుఁడు. వాని రక్షింపవేయని ప్రా

ర్థించె. అట వాలిభార్యయగు తారవాని దుర్దశవిని యం గదునితోవచ్చి మరణమాసన్నమై పడియున్న జీవితేశ్వ రునిపైఁబడి ప్రేమాస్పదంబులగు మృదువాక్యముల విలపిం చె. వాలియు రాజ్యమును గ్రహింపుము. అంగదుఁడు పసి వాఁడు. తండ్రిలేనివాఁడు. నీకొడుకునట్లు రక్షింపుమని సుగ్రీవునితో వాత్సల్యమునఁ బలికి తన కొడుకునకు మంచిబుద్ధులు గఱపి ప్రాణంబులవదలె. అట్లు పూనిన పని నెఱవేఱ సుగ్రీవుఁ డంత నన్నచావునకుఁ బశ్చాత్తాప మునిండ వివశుఁడయ్యెను. తారయు నోరామా, నన్నుఁ జంపుము. నాపతింగూడి స్వర్గంబున కరిగెదను. అనియే డ్చిన సీతాపతి దానిని మృదువాక్యముల నాశ్వాసించి వారల వారించుచు నీయార్తనాదంబులు మృతులకు మే లుసేయవు. వాలి దాఁజేసిన పుణ్యకర్మములచే నూర్ధ్వ లోకమున కరిగి సుఖంబున్నవాఁడు. ఇఁక నేమవకుఁడు. ప్రేతకార్యములు గావింపుఁడని నియమించెను.

సుగ్రీవుని పట్టాభిషేకము.

౧౫౮. ఎంతయు నాడంబరమున వాలికి నుత్తరక్రి యలు జరగె. తదనంతరము హనుమంతుఁడు వేఁడిన రా మచంద్రుఁడు సుగ్రీవునకుఁ బట్టాభిషేకము సేయుఁడనియు నంగదుని యువరాజుగఁ జేయుఁడనియు నియమించెను.

ఈమహోత్సవము కిష్కింధలో జరగెను. అందులకు రాముని బిలిచిరిగాని వనవాసవ్రతుండు గావునఁ బురిలోఁ జొరక మీరలు వర్షాకాలము గడుచునంతకు నగరంబున సుఖంబుండుఁడు. నేనును లక్ష్మణుండును గాననమున గుహాలో నుండుదుము. వానలు నిలిచిన సీతను వెదుకనగును. అని సుగ్రీవాదులఁ బుత్తెంచెను.

౧౬౫. అట్లు వానకాలము సెల్లిన హనుమంతుఁడు సుగ్రీవున కిట్లనియె. దేవా, మిత్రకార్యమును దలంపవే. నీవు సుఖంబున మునిఁగి దానిని మఱచితివే. అనిన సుగ్రీవుండు వానరసేనం గూర్పుమని యాజ్ఞాపించెఁగాని సీతను గొనివచ్చు మహాకార్యమందుఁ దానె మొనసి ప్రయత్నింపఁడయ్యె. దీనింగని రాముఁడు శోకోపహతుండై తమ్మున కిట్లనియె. లక్ష్మణా! వానకాలము నాలుగునెలలు నూఱేఁడులుగ గడిపితిని. సుగ్రీవుని జేరఁబొమ్ము. వాఁడు తాఁ జేయఁదగిన పనిని మఱచె. వానిని హెచ్చరింపుము. అని రాముఁడు పలికిన లక్ష్మణుఁడు రభసంబున సుగ్రీవుఁడు బొంకరి. వానిం జంపెద. అని కోపించిన రాముఁడు వారించి యట్లుకాదు. సుగ్రీవునితో మృదువచనంబులు వల్కుము. కఱకులాడకుము. అనియెఱుంగఁ దెలిపిపంచె. కిష్కింధకు సౌమిత్రియేగి రాజభవనముచేరి సుగ్రీవున

కేఱలింగింపుమని యంగదుని బంపె. అంగదుండు సుగ్రీ
వుం జేరి నాకుం జూడ లక్ష్మణుం డలిగి యున్నవాఁడని
తోఁచెడి. అనిన సుగ్రీవుఁడును భయంపడి సొదు చే
గక మసలె. హనుమంతుఁ డదిగని సుగ్రీవునికడ కేగి
నీవు రామునకుఁ దోడయ్యెదనని చేసిన వాగ్దానమును దలం
పుము. శరత్కాలము వచ్చియు నీవు చేసిన బాసను జెల్లింప
వు. రాముఁడు నీకుం జేసిన మేలునంతయు మఱువకుము.
లెమ్ము. చనుము. సౌమిత్రింగని వినయంబున వేఁడుము.
అనిబోధించె. అంతలో లక్ష్మణుఁడు నగరులోనికి వచ్చెఁ.
దానిం దెలిసి సుగ్రీవుఁడు వడవడ వడఁకుచుఁ దారా! నీవే
గి లక్ష్మణుని చిత్తమును మెత్తఁబఱుపుము. అనిపంచినఁ
దార లక్ష్మణునింగని మృదువచనంబుల వేఁడుచు నయ్యా!
కోపమునకు మూలమేమి యనిన సౌమిత్రి ప్రశాంతుఁడై
తారకు రాముని శోకంబును దెలిపి నీపతి విషయానంద
వివశుఁడై దానిని స్మరింపఁడు. నీవేని మీఁదఁ జేయఁదగు
కార్యమును మాకుఁ జెప్పుమా యని యడిగె. అంతటఁ
దారయు సుగ్రీవుం డొక్కింత కామాసక్తుఁడయ్యె. వాని
ప్రమాదమునకు సైరింపుమా. అతండు ప్లవంగముల నింతకు
మున్న రావించెఁగాదె. సౌమిత్రీ, యింతయేల ? నీవంతః
పురమునకు రమ్ము. అందు భార్యాపరివృతుఁడై సుగ్రీవుఁ

డును. సత్పురుషులు మిత్రభావంబునఁ బరభార్యలంజూచిన దోషావహముగాదు. అని వేఁడెను.

౧౬౦. లక్ష్మణుం డంతిపురింజొచ్చి సుగ్రీవుంగని కోపించి కఠినవాక్కుల వాని కిట్లనియె. నీవు కృతఘ్నుఁడవు. మాటజరపినలెస్స. కాదేని వాలివెంట యమపురంబున కేగెదవు. అనుచుండఁ దారమాఱొడ్డి యిట్లనియె. సుగ్రీవుని ప్రమాదంబును క్షమింపవే. ప్రాకృతునట్లు నీవు కోపమునకెడమీయఁదగునే. తియ్యందనమును జెలిమిని జూపవే. అనిన లక్ష్మణుండు తీవ్రకోపియయ్యు మృదుస్వభావుండుగావున శాంతిల్లె. సుగ్రీవుండును మన్నన వేఁడి రాముని చెంతకు వచ్చెదననియె. అంతట లక్ష్మణుండును దనకోపవచనంబుల క్షమింపుమని సుగ్రీవుని వేఁడి యిద్దఱు మహాసేనలంగొని రాముని జేర నరిగిరి.

సుగ్రీవుఁడు వానరుల సీతను వెదకుటకుఁ బంపుట.

౧౬౧. సుగ్రీవుఁడు నాలుగుదిక్కులకు వానరకోటి నంపి సీతను వెదకిరండని నియమించెను. దక్షిణసేన కధ్యక్షుఁడంగదుఁడు. అందు హనుమన్నీలాదులు పెక్కండ్రు పేరుపొందిన క్రోఁతులుండిరి. వారింజూచి సుగ్రీవుఁడు నెలదినములు వెదకిరండు. జానకినిగనివచ్చినవారికిఁ బసదనములనొసఁగెద. వారికి సుఖంబయ్యెడు నని పుత్తెంచెను.

౧౬౨. అట్టియెడ హనుమంతుఁడే కార్యనిర్వాహ

కుఁడని సుగ్రీవుఁడుంచిన విశ్వాసమును హనుమంతుని నిజస్వరూపమును వానిశక్తియును రామచంద్రుఁడెఱిఁగి చేరఁబిలిచి నీవు దీని గుఱుతుగ జానకి కిమ్ము. ఇచ్చితివేని తనముద్రయుంగరమిచ్చి నీవు తనమేలును దలంచువాఁడవని యెఱింగి సీత నిన్ను విశ్వసించును. అని రాముఁడు పంపెను. ఇట్లు నాల్గుదిక్కులకు వానరసేనలు తరలి యెగురుచు బీరములాడుచుఁ జనిరి. నెలచనుడు పూర్వపశ్చిమోత్తర దిక్కులకుంబోయిన మూఁకలు సీతనెందునుగానక తలలు వంచుకొని మగిడివచ్చిరి.

అంగదాదుల ప్రాయోపవేశము.

౧౬౩. అట నంగదుఁడును వానిదండును దక్షిణమున సీతను వెదకుచు నెందునుంగానక వేసరి నిరాశచేసికొని చేయునది తోఁచకుండిరి. దక్షిణసముద్రము దనుకఁబోయిరి. ఇఁక నెందుఁబోనేర్తురు? నెలదినములు చెల్లె. వచ్చిన పని నేఱవేఱమి మగిడి పోనోడి వివశులగుచు నేలవ్రాలిరి. హనుమంతుఁడు మరలిపోవుదమని పురికొలిపెంగాని యంగదుఁడు కార్యము నిష్ఫలంబయ్యె. సుగ్రీవునిజూడ నోల్లనని యన్నము విడిచి చావనిశ్చయించి నేలంగూరుచుండె. తక్కంగలవారలు తమకునదియ మేలని వానికడంగూరుచుండిరి. అట్లు భోజనము లేక మూర్ఛితులైయుం

డఁ జేయవనున్న గుహనుండి జటాయువున కన్నయగు సంపాతియను గృధ్రము తిండిదొరకేఁగదాయని సంతసించి వారిని డాసె. వానిరాకంగని యంగదుఁడు హనుమంతునితో హీనస్వరమున నిట్లనియె. హనుమంతా! రామకార్యమున జటాయువుచావఁడే. మనము నట్లు చచ్చువారము. అనిన నామాటలను సంపాతివిని సోదరుఁడు చచ్చెనని దెలిసి యిట్లనియె. అయ్యలారా! జటాయువు నాతమ్ముఁడు. వానికేమియాఁడె. ఒక్కచో సూర్యుని వాడి కిరణములు సోఁకనీయక యనుజునింగాచితి. అప్పుడు నాఱెక్కలుగాలెను. అతిశ్రద్ధతో నాతురంబున నడిగిన నంగదుండంతయు సవిస్తరంబుగఁ దెలిపి సీతాన్వేషణమునకుఁ దోడుసేయుమని ప్రార్థించెను. అనిన సంపాతి యిట్లనియె. ఒక్క రూపసంపన్నయగు తరుణిని రావణుఁడుబలిమిమైఁ గొనిపోవుచుండఁ నేఁజూచితి. ఆసుందరి సీతకాఁబోలు. రావణుని నగరము లంక. దక్షిణసముద్రమున నెనిమిదివందలమైళ్లదూరమున నొకద్వీపమున లంకానగరమున్నది. గృధ్రములు తమయాహారవీర్యమున నూఱు యోజనముల కెక్కుడుదూరమును జూడఁగలవు. కావున నేఁజూచిచెప్పెద. దవ్వగు లంకలో రావణుండును సీతయు నున్నవారు.

౧౬౪. అని సంపాతి పలికిన వారిట్లు విచారించిరి. ఇది నిశ్చయము. జానకియుండుచోటెఱింగితిమి. ఎఱింగియు నేమయ్యె? ఈవానరసేనలో నెవ్వండు నూఱుయోజనముల సాగరము దాఁటనేర్చును? అనుచుండ నొక్కండు పదియోజనము లెగిరిదాఁటుదుననియె. మఱియొకఁడు నేనిరువదియామడలు లంఘింతుననియె. తక్కుంగలవారు తమతమశక్తికొలఁదులఁ బలికిరి. మహాబలుఁడు వాయుపుత్త్రుఁడునగు హనుమంతుఁ డూరకుండె. వానిని సమీపించి వృద్ధభల్లూకమగు జాంబవంతుఁడిట్లనియె. హనుమంతా! నీవు వాయుపుత్త్రుఁడవుగాదే. నీతండ్రికి సాటివై యాకసంబున నెంతయు దవ్వు దాఁటనోపుదు. మనంబున దీనిస్మరింపుము. అనిన నామాటపైకొని హనుమంతుఁడు మేనుపెంచి యాకసమున కెగసి సముద్రముగడవనోపు మహాకృతినిబూని మనస్సమాధానమున నమ్మహానుభావుఁడు మనంబున లంకఁ జేరె.

౧౬౫. వాల్మీకిరామాయణమునందు "మనస్సమాధాయ మహానుభావో జగామలంకాం మనసామనస్వీ" అని యున్నది. ఇట్లుపలుమాఱులీ రామాయణాది సద్గ్రంథములయందు మనస్సుచేఁ గార్యములను గావించినట్లు ప్రమాణములుగలవు. మనంబునఁ జేయుటయే జయమునకుఁ

గారణము. ఇది పరమ రహస్యము. మనకుఁ గార్యసిద్ధికి మనోదుర్బలమే ముఖ్యదుర్బలముగాని దేహదుర్బలమంత దుర్బలముగాదు. ఏకార్యమునందేనియు మనంబునఁ జక్కఁగ విచారించి చేయఁదగిన కార్యమును స్పష్టముగ నిశ్చయించితిమేని యానిశ్చయమే కార్యమును చాలవఱకు సాధించును. అట్లు నిశ్చయించుచోఁ గాయికవ్యాపారమునఁ గార్యము సాధించుట దానికిలోఁబడి సులభమగును. ఘనకార్య నిర్వాహకుండగు హనుమంతుఁడు మనంబునఁ గార్యస్వరూపమును స్పష్టముగ నిశ్చయించి కార్యమునుబూని జయమును బ్రకటింపఁజేయును.

కిష్కింధాకాండము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ.

సుందరకాండము.

హనుమంతుఁడు సముద్రమును దాఁటుట.

౧౬౬. ఇట్లు నిశ్చయించి యొక్కకొండ నెక్కి సూర్యునకు మ్రొక్కి యెంతయు నద్భుతంబుగ వారిధిఁ దరించ నెగిరెను. కొడుకునకు గాలి తోడయ్యెను.

ఉ. అంబుదవీథిఁ బాఱియపు డప్పుడధోముఖుఁడై గభీరమా
నంబుధివీచులందొలఁగ నట్టిటు త్రోయుచు దొంగు లేచు
[మా
ర్గంబున వింతవిఘ్నములు రానెడమీయక గెల్చి
[ట్లు తీ
వ్రంబుగ నేగిలంకను బ్లవంగుఁడు చూచె దిగంతసీమలోన్.

లంకంగని యెప్పటియాకారంబు పూని
లంకాతీరమున దిగెను.

౧౬౭. తీరంబునఁ జీఁకటి పడునంతకు నిలిచి సీతాన్వేషణ కార్యమును జింతించుచుండె. రాక్షసులకుఁ గనఁబడక జానకిని వెదుకవలయును. కార్యము కుదురకమున్నె తన్నువారు గన్న కార్యసిద్ధి యెట్లగును? అని యుపాయంబులఁ జింతించి ప్రొద్దుగ్రుంకిన మారుతి మార్జారమాత్ర

శరీరమున నడంగి కావలివారు గాచుచున్న యాపురంబు సొచ్చె. గోపురద్వారమున నే నైరియడ్డమువచ్చెను. లంకాపురాధిదేవతారూపిణియగు నొకవికృతాంగి హనుమంతు నరసి పోనీయక వారించిన హనుమంతుఁడు దాని నేలం గూలనడిచె. అది లొంగి వాని నిచ్చగఁ బొమ్మనెను.

౧౬౮. ఇట్లు హనుమంతుఁడు లంకలోఁదూఱి వెదకుచు దానియందుఁ గలయందరిగి యెన్నియేని రమ్యహార్మ్యములఁ గోమలభామల నానందకందళితప్రదేశంబులఁ జూచిచూచి యెందును సీతనుజూడక సంకటమునిండ హృదయంబునఁ దపించెను. ఒక్కొక్కనగరునుజొచ్చి సీతను రోయును. రావణుని దివ్యహర్మ్యమందు నంతరాంతరములయందు మూలలందు నొక్కొక్కచోట నరయును. తుదకు రావణుకూర్కుటింటి లోని కేగి సకియలతోఁబరుండిన నిశాచరునింగని వాని చెంగట ననుపమ చారురూపను జవరాలినొకర్తెనుజూచి ప్రీతితో ననిలకుమారుఁ డే వెదకుసుందరి యిదియంచు నెమ్మనంబున క్షణకాలమెంచి సంతోషవివశుఁడై బుజములఁ గయిదోయిని దట్టును. తోఁకను జుంబనమొనరించును. సంతోషమున నెగిరిదుముకును. పాటలుపాడును. స్తంభంబుల కడకుఁ బోవును. వానినెగఁబ్రాఁకి యెక్కును. భూమిపైదుముకును. ఇట్లానంద సూచకములగు మర్కటచేష్ట లన్నియు సలిపెను.

౧౬౯. ఇంతలో నొకక్షణములో వానిచిత్తము స్వస్థమయ్యెను. ఈశుభాంగి సీతకానేరదు. సీత పతివ్రత. రామునిసాధ్వి. అనివివేకించి వెండియు వెదకఁబోయెను. ఎందును జానకిని గానక వానిమనస్సు శోకమున నిస్పృహమయ్యెను. అట్టియెడ నతండు మఱంబున రామునకు దేవతలకు నమస్కరించి మనస్సమాధానముచేసి ధ్యానంబున నశోకవనంబును బ్రవేశించి యందు సీతను జూచిన ట్లు నిశ్చయించెను. ఇట్లు మనస్సునందుఁ బ్రతీక్షించి కార్యమునకుం బూనె. అశోకవనంబునుజొచ్చె. నలుగెలంకులం గ్రుమ్మరివెదకె. తుద కొక్కయున్నతవృక్షమెక్కి దవ్వున నంతటంగలయంజూచి యొక్కచో నొక్కచైత్యప్రాసాదమును గనియె. అందు సీతంజూచి యంతింతనరాని సంతోషమునను బొందె. హను. దీనింగదా నే నింతకాలము వెదకితిని. ముఖము తెల్లఁబాఱియున్నది. ఆమలినవస్త్రముచూడు. ఆభరణములేమియు లేవు. శోకమునఁ దలవంచుకొనియున్నది. కన్నులు కాంతిహీనములై కన్నీరునిండియున్నవి. అనివితర్కించి యీమెకదా సీత. ఈమె యిట్లుండుట యేతగును. బంగారుమేడలనుండునే. పండు మండపములనుండునే. కొఱమాలిన స్త్రీలంగూడి యున్నదికదా. ఇది యీమెకుం దగుచోటు! దీనవదనయై పోలియున్నది. ఒంటరిగనున్నది. ఘోరరూపిణులగు కావలివారుగాక మఱియెవరును

లేరు. ఈయబలయే యకలంకయగు రాముసతి. ఇదియే నిశ్చయమని యూహించి యుప్పొంగె.

హనుమంతుఁడు సీతనుజూచుట.

౧౭౨. అంత హనుమంతుఁడు మనంబున సీతారాములఁ గీర్తించి సీతనుజూచుచు సంతోషించుచుండె. సీతనుగాచుచుండిన రాక్షసస్త్రీలంజూచియచ్చెరువందె. వారు విరూపలు. ఘోరదర్శనలు. కొందఱి మొగములు భయంకరములగు మృగములముఖములఁబోలియుండె. కొందఱు నానావిధవికృతాంగులు. చింపిరివెండ్రుకలు దేహములనిండియుండె. కొందఱియంగములు వడఁదిరిగి వికారముగనుండె. వారును రాపానము చేయుచుండిరి. పచ్చిమాంసమును మ్రింగుచుండిరి. వారు దినుచుండు ఘోరమాంసములనుండి జాఱురక్తము బొట్లు వారిపైఁబడియుండె. అంత నారాత్రి సమయమున రావణుఁడు సుందరీబృందము గొలిచినరువ సీతను జేరవచ్చెను. వానిఁజూచి వానికిఁ గనఁబడకుండ హనుమంతుఁడు వృక్షాగ్రమునకుం జని డాఁగియుండెను. రావణునిజూచి జానకి వ్యాఘ్రముఁ డాయ నడలు లేడి వడువున దిక్కులేనిదై గడగడ వడఁకె. దానింగని మధుర వాక్యముల రావణుఁ డిట్లనియె. భీతిల్లకుము. దయచేసన్నుఁ బ్రేమింపుము. దేవతాచిత్రకారుఁ డగు దివ్యసౌందర్యములను సృజించిన సృష్టికర్త నిన్నుఁ బుట్టించిన పిదప

నప్పనిని జాలించెను. మైథిలీ! నాకు భార్యవుగమ్ము. నా స్త్రీసుందరులందఱు రాణులు. నీవే నాగ్రమహిషి వగుము. మూఁడు లోకములలో నేఁ జూరలాడినరత్నము లెల్లను నారాజ్యంబును నీకిచ్చితిని. రాముఁడు నిన్ను మరలఁ బొందునాశ విడిచెను. రమ్ము. నన్నుమ్మతింపుము. సుఖము లనుభవింపుము. అని వినయంబున వేఁడెను. బలమున సీతను గ్రహింపనేరఁడు. తనను ఇచ్ఛయించని స్త్రీని బలవంతముగ గ్రహించిన మరణము గలుగునని * వానికి శాపము గలదు.

౧౭౧. సీత దుఃఖముచేఁ గృశించి దుర్బలయయి దీనస్వరయునయ్యు మనంబున శంకింపక సన్నతెలుంగున నిట్లనియె. నానుండి నీమనస్సును మరలింపుము. నీవారలగు నీభార్యలయందు నిలుపుము. నేనుబతివ్రతను. అకార్యములఁ జేయను. అని కన్నుల నిప్పులొలుకు రాక్షసునినుండి తన మొగమును మరలించి మఱియు మెత్తని పలుకుల ననునయించుచు నిట్లు బోధించెను. రావణా! సాధువృత్తినవలంబింపుము. నిన్ను రక్షించు కొనుము. ఐశ్వర్యంబునకు ధనంబునకును నేను జిక్కను. నానిని జూపి నన్నుఁ ద్రిప్పనేరవు. సూర్యప్రభ యెట్లు సూర్యునిది యగునో యట్లే రాఘవునకేనగుదును. రావణా! నీకు శుభంబగుఁగాక. న

* ఉత్తరకాండమున 247 వ ఘట్టమును జూడుఁడు.

న్న రాము నొద్దకు మరలఁ గొనిపొమ్ము. రామునితోఁ జెలిమి చేసికొనుము. ఆకరుణానిధి నిన్నుఁ బ్రసాదించును. ఆనరపతి యలిగిన నీకు క్షేమములేదు. నశించెదవు. ఇట్లొంటరియయి యాబలశాలి చేతిలోఁ జిక్కినదయ్యు నేమియుఁ గొంకక పలికెను.

రావణుఁడు సీతను బెదరించుట.

౧౭౨. అప్పలుకులు విని రావణుఁడు బెదరించుచుఁ బరుషంబులు ప్రక్కి యెట్టకేలకు రెండునెలలు గడవు పెట్టి యటుపై బలిమిమైఁ గొనుటొండెఁ జంపుటొండె యథార్థమని తెలిపె. సీత దానిని సరకుగొనక ధైర్యమున నీచేనగునంతయుఁ జేయుము. చూతముని మఱుమాట లాడకుండెను. అంత రావణుఁడు రాక్షసకాంతలఁ బిలిచి యిట్లులానతిచ్చె. దీని నెట్లేని నామాట కియ్యకొను నట్లుచేయుఁడు. మంచితనమునఁ గాదేని చెడుపోసంబున నైనసాధింపుఁడు. అని కోపంబున విఫలమనోరథుఁడై సీతను వదలి యరిగె. చూపుఁడీ. అట్టి దురంత వేదనలయందును జనకాత్మజ చిత్తమున్నతస్థితిని బాయదు. ఇదిసత్యము. నీలసరోజనేత్రయగు సీతకు నామె ధర్మశీలమే రక్షకమయ్యెను. ఇట్లెల్లయెడలఁ దన్నడలించు భయంబులన్నియుఁ బుట్టియుండఁ దా లంకయందుఁ బదినెల లుండియు సీతగుండెలు లోఁబడవు. ధైర్యము చెదరదు. మొత్తందన

ముండినవారల దుర్బలు లనరాదు. మాధుర్య ముండిన దార్ఢ్యము లేదనరాదు. సీత మెత్తనిదియై ప్రేమగలది యయ్యు ధైర్యమునఁ బతిభక్తి నెఱపు చుండె.

౧౭౩. రావణుం డరిగిన రాక్షస స్త్రీలు సీతను జుట్టి రావణుని మాట కియ్యకొలుపుచు నియ్యకొనక పట్టుపట్టి నిలిచినఁ జంపుదు మని బెదరించిరి. వారేమియిచ్చెద మన్న నుసీత యాశించదు. భయపఱచిన భయపడదు. పట్టుపట్టి నిలిచెను. మీకుం బ్రియమేని నన్ను నమలి మ్రింగుఁడు. మీమాటల విననుు. దీనుఁడు రాజ్యహీనుఁడు నయ్యు నా భర్తయే నాకుగురువు. వానిని నిత్యమనురక్తితోఁ గొలిచెద. అనుడు వారు ఆయుధములఁ జంపెదమనియుఁ బిడికిళ్లఁ బొడిచెదమనియు బ్రద్దలుబ్రద్దలుగఁ జేసెదమనియు జడిపించినఁ దోడేలుల గుంపులోఁ దగిలిన లేడిపిల్లచందమున సుక్కుంగాని యీాయకొనకకన్నీరొలుక నిట్టూర్పులఁబుచ్చుచు మీకుఁబ్రియమేని నన్ను నమలిమ్రింగుఁడు. మీామాటల విననుు. అనుచు బలహీనగావున నామె మెల్ల మెల్లన వారిఁ దొలఁగి పోవనారాక్షస స్త్రీలు వెనుదగిలిరి. ఇట్లు హనుమంతుఁడున్న చెట్టుఁ జేరి యందు నేలపైఁబడి తనదుర్గతికై యార్తధ్వనితో విలపింప సాగెను. హనుమంతుఁడు చెట్టుపైనుండి జరగునది యంతయు బాగుగఁ జూచుచుండెను. రాక్షసస్త్రీ

బృందమునఁ ద్రిజటయనునది సీతకుఁ దోడుపడుచుండెె.
త్రిజట వయస్సునం బెద్దది. జ్ఞానము గలది. అది తక్కిన
స్త్రీలంతో నేనొక్క దారుణస్వప్నమును గంటిని. మీరు
తొలఁగి నిలిచి వినుఁడు. అని వారిని వారించి యిట్లనియె.
దివ్యవిమానమున రామలక్ష్మణులఁ జూచితి. సీత శుక్లాంబ
రధారిణియై ప్రభ భాస్కరుని జేరినట్లు రామునిం జేరె. వెం
డియు నానాస్థితిగతులఁ జూచితి. అవి యన్నియు వారికి
జయ సూచకములు. ఇంతియేకాదు. రావణునింజూచితి.
వాఁడు తలలేని మొండెముతో నేలఁబడి దుర్గంధముగు
పంకమున మునింగిపోయె. వెండియు విభీషణుం డొక్కం
డు తక్కఁ దక్కిన రావణుని తమ్ములును, గుమారులును,
మృత్యుదేవుఁడగు యముని పొలికి దక్షిణ ముఖముగఁ
బోవుటంగంటిని. కావున సీతకు విజయంబగును. శీఘ్ర
ముగ సీతకు విజయమగును. ఇదిసత్యము. మీరందఱు సీ
తతోఁ జెలిమిసేయుఁ డని త్రిజటదెలిపెను.

సీతతో హనుమంతుఁడు సంభాషించుట.

౧౭౪. అటఁ జెట్టుపై హనుమంతుఁడు రాకాసులె
ఱుంగకుండ సీతతోసంభాషించు టెట్లని బహువిధములఁ
జింతించి రాముని చరిత్రము చెప్పుట మంచిదెఱఁగని మృ
దువచనముల సంస్కృత శ్లోకములఁజెప్పుచు రావణుఁడు

సీతను గొనుటయు, వానరులు సీతను వెదకుటయుఁ దా సీతను గంటిననియుఁ బలికి ముగించెను. దానిని విని సీత విస్మయమంది చెట్టుపై పుఁదలయెత్తిచూడ నందొక కొమ్మపై నెలకొన్న పెద్దకోఁతిని గనెను. అట్లుగన్నను సంతోషమొకింతయుఁ గలుగదయ్యె. భయమ్మధిక మయ్యె. కపియుఁ జెట్టునుండి దుమికి మోఁలనిలుచుటచే సీత భయంబుతగ్గదయ్యె. ఆకోఁతి వినయంబునఁ జేతులుమోడ్చి యల్లననిట్లనియె. అవ్వా! నీవెవ్వతెవు? ఏలదుఃఖించెదవు? నీవు రాముని దేవివే యనియడిగె. రామనామ స్మరణమున సంతోషించి సీత యుత్సాహముతోఁ దనపేరును బడుపాటులనుం దెలిపె. అంత నతఁడు రాముని క్షేమమును దెలిపె. దానిని విని సీత యుల్లముప్పొంగె. అంజనాతనయుఁడు చేరవచ్చెను. వచ్చినఁ దత్క్షణంబ రావణుఁడీమాయాదేహమున వచ్చెనోకో యను సందేహముగదుర మరల భయాక్రాంతయై యెుదిగియో కపివరా? మిత్రవేషమున వచ్చిన శత్రువుగావేని నిక్కంపుఁ గూరిమిగలవాఁడవేని రామునిగుణములను వర్ణింపుమనియె. అదివిని హనుమంతుఁడు రామునిస్తుతులను గీర్తించుచు రామశరీరలక్షణములను వర్ణించెను. కడపట రాముని ముద్రాంగుళీయక మిచ్చిన సీత విగతసందేహయై సంతసించెను.

౧౭౫. అంత సీత హనుమంతున కిట్లనియె. రాముని వేవేగరమ్మనుము. పదినెలలు గడచెను. మఱియు రెండు నెలలుగడిచిన నన్నుం జంపుదురు. అనిన హనుమంతుఁడు తల్లీ నావీఁపెక్కుము. నిన్నుమోఁచికొని రామునికడ కేగెద. రమ్ము. నావుడు నుల్లమునఁ గొంతభయంబును గొంత లజ్జయు గదుర నయ్యా, రామేతరుల నేఁ దాఁకనేరను. అదియునుగాక నాభర్త రాముఁడు నన్నువిడిపింపనోపును గాని పరులకు నొప్పదు. అని సీత యెఱింగించిన హనుమంతుఁ డీనిశ్చయము విమల చరిత్రయగు రాముని భార్యకుఁ దగునని మిగులఁగొనియాడి దేవీ, రామునకు గుఱుతుగ దేనినే నిమ్ము. దానిని జూచి రఘురాముఁడు నిన్ను నేను నిక్కముగఁ గంటినని నమ్మును. అనివేఁడిన జానకి తాను దాశరథియు నేకాంతమున నున్నప్పుడు నడచిన యొక కథనుజెప్పి వెండియు నీదివ్యచూడామణిని రాఘవున కిమ్ము. రామచంద్రుఁ డదినాదియని యెఱుంగునని వస్త్రమున దాఁచియుండిన మణి నిచ్చె. హనుమంతుఁడు రత్నమును జేకొని దేవీ! రాముఁ డచిరకాలమున వచ్చునని సీతకుం బ్రియంబుపలుకుచు వీడుకొనియె.

ఉద్యానమును హనుమంతుఁడు పాడుచేయుట.

౧౭౬. వీడుకొని హనుమంతుఁడు రాక్షసులను బోరికిఁ జేరకపోరాదని యోచించి దేవతాబుద్ధి చమత్కృతిగ

లవాఁడయ్యెఁ గ్రోఁతిచేష్టలమానక వింతపనులకుఁ బూనె. రావణుని యంతఃపురంబునకుం జేరిన దగు నశోకవనంబును సీతాదేవియుండు ప్రదేశము విడిచి తక్కినదంతయు విఱిచి చీకాఁకుపఱచె. పిదపఁ దనశరీరము నత్యద్భుతముగఁ బెంచి రాక్షసులు కలహమునకు వచ్చుటకై వేచియుండె. అశోకవనమునందలి రాక్షసులు రావణుని జేరి పెద్దక్రోఁతి యొకండువచ్చి సీతతో మాట్లాడి నీయుద్యానవనమును నాశనము చేసె. అనియెఱింగించినఁ బ్రజ్వలించుచు రావణుఁడు లంకకు సాహసమునఁ దూఱివచ్చిన యాక్రోఁతిని దండింపఁ గింకరులఁ బంపెను. వారలం గని హనుమంతుఁడు సింహనాదము చేసి

తే. జయము శ్రీరామవిజయము జయము జయము
శత్రుసూదనుఁడౌ రామ జనపతీంద్రు
సేవకుఁడ నాంజనేయాఖ్యఁ జెలఁగువాఁడ
వాయుపుత్త్రుండ సుగ్రీవుభటుఁడ నేను.

అని యార్భటించి తన్నుఁ జుట్టుముట్టిన శత్రువులపైఁబడి చెల్లాచెదరుగఁ జెండాడెను.

౧౨౨. హతశేషులు పాఱిపోవఁ గపివీరుండు లంకాపురియందలి ముఖ్యదేవాలయ గోపురమునఁ గూరుచుండి మరల

తే. జయము శ్రీరామువిజయము జయము జయము
శత్రుసూదనుఁడై రామ జనపతీంద్రు
సేవకుఁడ నాంజనేయాఖ్యఁ జెలఁగువాఁడ
వాయుపుత్త్రుండ సుగ్రీవభటుఁడ నేను.

అని జయధ్వనులు చేసిన నమ్మహాశబ్దము పట్టణమున నెల్లనిండినఁ బౌరులెల్ల భయమున గుండెలువగుల బెదరిరి. దేవాలయపుఁ గావలివారు పైఁబడిన నతం డొక్క భూరి స్తంభంబు పెకలించి గిఱగిఱఁద్రిప్పి విసరివైచె. దేవాలయమున కగ్గిఁ బెట్టె. కావలివారిని జంపి యంతటఁ బోనీయక హనుమంతుఁడు గర్జనలుసేయ నానాదములు దిక్కుల నిండె. రావణుఁడు రాక్షసశూరుల నొకరివెంట నొకరిఁ బోరికిఁ బంపెను. కపివరుండు వెక్కిరించి ఘోషించుచు వారిని జంపెను. ఇందు నందు దుముకును. నింగికి లంఘించును. శిఖరములపై కెగురును. మిద్దెపై నిలుచును. మోటుతనంబున రభసంబున నాఁడునట్లు గుద్దులు గుద్దును. రాక్షసుల నిట్లు జంపుచుండెను. రావణుం డెట్టకేల కితఁడు కోఁతిగాదు. యోగబలంబున నేదో యొక భూతంబు మనల బాధింపఁబూడమినదని క్రుద్ధుఁడై మంత్రుఁ బలికి యుద్ధంబునకు నేవురు నాయకులఁ బంపెను. వారును ముందుఁబోయిన వారువలె యముని నగరము నకుం బోయిరి. అంత నక్షుండను నతిభయంకరుం డగు

శూరుండు ఘోరంబుగ మల్లయుద్ధమునం బోరి నేలం గూలె. తుట్టతుదకు రావణుని కుమారుండును మహాబలుండు నగునింద్రజిత్తు పోరాడ సంగ్రామంబు భీమంబయ్యె. ఇరుదెసల విజయంబు సేకూరదయ్యె. అట్టియెడ నింద్రజిత్తు ధ్యానము చేసి హనుమంతుని కట్టుబంగట్టవచ్చుం

ఇంద్రజిత్తు హనుమంతుని బంధించుట.

గాని చంపనోపనని యెఱింగి వానిపై బ్రహ్మాస్త్రంబును బ్రయోగించె. ఆయస్త్రము బాధించిన హనుమంతుండా కట్టులం ద్రెంపనోపక చెట్టలుడిగిపడి యీరాక్షసులు నన్నస్త్రపాశనిబద్ధుని రావణునికడకుం గొనిపోదురేని తెన్నయగు. వానింజూడం గుతూహలంబుండెం గదా! నా కోరికం దీర్ప దైవం బిట్లుచేసెం గాంబోలును. రావణుని తోటి సంవాదమున నాకెంతయు మేలగునని తలంచి యుల్లమునం బట్టరాని నవ్వుల నవ్వుచుండెను. అంత రాక్షసులు నారత్రాళ్లతో నాలుత్రాళ్లతోం గట్టుచుండంగాం జేయం బూనిన వేడుక చెప్పకుండం జూచువారికి సూచించువానివలెం బోలె నార్తస్వరములు మూలుగుచుండెను. కట్టులు గట్టిన బ్రహ్మాస్త్రబంధనము వదలిపోవును. అట్లగుటచే నేనోపిన పుడీకట్టులం దునియలుగాం ద్రెంచివేయనోపుదును. ఇది తెలియక యీరాక్షసులు నన్ను బంధించిరి గాంబోలు. అని యంతరంగమున వారి యజ్ఞానమునకు సంతసించుచుం

డెను. దానింగని యింద్రజిత్తు మనంబున విచారించె. అక్కటా! యీరక్కసులు నాచేసిన మహాకార్యమును నిరర్థకముచేసిరి. మంత్రగతు లెఱుఁగరు. బ్రహ్మాస్త్రము చెడిన నితరాస్త్రము లేమియుఁ జేయనోపవు. నిక్కముగ మేము ప్రమాదకరమగు చిక్కునఁ జిక్కితిమి. అని జ్ఞానవంతుఁడగు నాశూరుండు దివ్యాస్త్రకోవిదుఁడు గావున విచారమున మునిఁగె.

౧౭౮. అట్లు కట్టి రావణుని మ్రోలకుంగొనిపోవ హనుమంతుఁడు మనంబున హర్షము చెందియు వెలుపల సంకటపడు నార్తుని బోలి నటించుచుండె. రావణుఁడు పరిచరులతో వీని వృత్తాంత మరయుఁ డనియె. మారుతాత్మజుఁడు కొంటెలమారియై నే రాయబారిని. అనుడు వెండియుఁ బృచ్ఛసేసిరి. తోఁటనేల పాడు చేసితివి? ఏల వనపాలకులఁ జంపితివి? రాయబారు లిట్లు చేయుట చిత్రము గాదే. అనిన నడఁకువతో హనుమంతుఁ డిట్లనియె. యశోనిధియగు రాక్షసరాజు దర్శనముపడయఁగోరి యతుల సుందరోద్యానమును జెఱిచితిని. రాక్షసులు నన్ను మార్కొనిరి కావున నేఁ బోరితిని. నా దేహమును రక్షించుకొనవలదే. రామునిపనికై రాక్షసరాజును జూడవలదే. ప్రభూ! నావార్తను వినుము.

హనుమంతుఁడు రావణునకు బుద్ధిసెప్పుట.

౧౭౯. రాముఁ డమితవిక్రముఁడు. అతని నెవరును బోరి జయింపనోపరు. సీతను విడువుము. అని గంభీరముగ జ్ఞానము నెఱుపుచు వేఁడెను. రావణుఁడు వీనింజంపి వీనినో రడంచుఁడని కింకరులం బంచె. అంత విభీషణుఁడు చెచ్చెఱ వారించుచు నిట్లనియె. దూతనుజంపరాదు. ఇది యెల్లెడల రాజధర్మము. ఎల్లరును విశ్వసించునది. దూత పాలనిపను లొనరించిన వానిని దండించుటొప్పు. చంపుటొప్పదు. అనిన రోషమున మండుచుండియు రావణుఁడు ధర్మమునకుం గట్టుపడి దూతప్రాణంబు లంటరానివనియొప్పి తమ్మునిం బొగడుచు నిష్ఠుర తిరస్కారవచనముల హనుమంతున కిట్లనియె. క్రోఁతికిఁ దోఁక యందు మోహముండును. కావున నిక్రోఁతితోఁకను గాల్చుట తగుదండన మగుననియె. అంత రాక్షసులు నూనియలోఁ నానినప్రత్తితో హనుమంతునితోఁకను జుట్టి దాని వెలిఁగించి శత్రువుల వేఁగులవాఁ డితఁడని కేకలిడుచు నగరములోఁ బ్రదక్షిణముచేసిరి. ఆవార్త నెఱింగించిన సీత మిత్రుఁడు పడుపాట్లు తన మృదుహృదయమందు శూలములై నాఁటఁ దపించి యగ్నిహోత్రుసిం జేరి హుతాశనా, దేవా, నేను రామునకుం దప్పినదానవకుంటినేని హనుమంతునకుఁ జల్లగనుండుమని ప్రార్థించె. "తథాస్తు" అని అగ్నిశిఖలు

విజృంభించె. వాయుదేవుఁడును కుమారునిపైఁ జల్లగవీచె. హనుమంతుఁడు నాకేలొకో నొప్పి తెలియరాదు. పెను మంటలంటియుఁ దోఁకయేలొకో చల్లగనుండెను. అని యాశ్చర్యమునొందుచు హాస్యమిఁకఁజాలునని దాఁజేయుచున్న వేడుకనుజాలించి పనిపూనె. అంతఁ దటాలునఁ దనకట్లు త్రెంచివైచి తనపైనుండు కావలివారిని జంపి ముందుఁ జేయుదాని నాలోచించెను. రాక్షసు లగ్నిహోత్రమును బ్రజ్వలింపఁజేసిరి. ఆహుతులువేయుట ధర్మము గదాయని నిశ్చయించి హనుమంతుఁ డరుదుగ నటనమాడె. గృహమునుండి గృహమునకు లంఘించె. కోటనుండి కోటకుదాఁటె. నగరునుండి నగరునకెగరెను. తాఁబోవు చోటులకెల్లఁ గాలుచున్న తోఁకతో నిప్పుపెట్టె మెఱపు మెఱయు జ్యోతిభంగి నింగిపైఁబాఱసాగె. తోఁకతాఁకిన దంతయుఁ గాల్చుచుంబోయె. ఇట్లింతయుఁ బాడుసేయుచు హనుమంతుఁడార్చి జయధ్వనులు చెలంగనార్చిన సర్వభక్షకుఁడు ప్రతిధ్వనిం గావించెనో యనునట్లు పురంబున మంటలు పెట్లు పెట్లుమనియె. తుదకుఁ బురమంతయు నొక్కసుదీప్తమగు గొప్పమంటంబోలి ప్రజ్వలించె. పురప్రాసాదంబులు పాడువడియె. పురలక్ష్మిగుంకె. అంత హనుమంతుఁడు సముద్రములోఁ దోఁకఁజల్లార్చి మనంబున విశ్రాంతినొందె.

౧౮౦. అంతటఁ దటాలున సీత మంటలోఁబడిసె నేమోయని పేరడలుగదిరెను. రభసమున నాకోఁతియాటలో సీతను మఱచితిని. సీత యగ్నిపాలాయెనే. అని భయపడుచో దివ్యవాణి జానకి చెక్కుచెమర్పక సుఖంబున్నదని నుడివె. హనుమంతుఁడును జెచ్చెఱనేగి కన్నులారఁజూచి సీత క్షేమంబున నున్నంగని మగిడి సముద్రమును బూసి గడిచి యుత్తరతీరంబు సేరె. సంతోషమునఁ బెల్లుగ నార్చె. తక్కుంగల కోఁతులు కోరిక లడర వానిం జూచి చుట్టుముట్టి స్వాగతం బడిగిరి. సంతోషమున నెగిరిరి. కేకలు వేసిరి. వారలకు హనుమంతుఁడు తనచారిత్రము దెలిపినంత నాకోఁతు లుల్లాసంబునఁ బెల్లార్చి పెద్దయుం బ్రొద్దునకుఁ గొంతశాంతిల్లి మరలి దరలిరి.

౧౮౧. మార్గంబునఁ గ్రోఁతులు స్వాభావికంబులగు చేష్టలంజూపించి సుగ్రీవుని శిబిరముచేరి తమకథను చెప్పుకొనిరి. రాముఁడు సీతావృత్తాంతమువిన నువ్విళ్లూరుచుండ నెల్లరు హనుమంతునిఁ జెప్ప నియమించిరి. హనుమానుఁ డశోకవనంబునఁ గన్నదంతయుఁ జెప్పి సీతపుత్తెంచిన వార్తఁ దెలిపి సీత శిరోమణిని సీతాపతి కిచ్చెను. రాముఁ డారత్నమునుజూచి నిన్నెల్లెడల సొంపారధరించు సుందరాననం బాసితివే యని కుంది వెచ్చనూర్పుచు నెనరు చిగురొత్త హనుమంతుని గాఢాలింగనముచేసికొనియె. హనుమంతుఁడు ప్రేమతోఁ జేసిన మేలున కిది తగు సన్మానమగును. శ్రీ. శ్రీ. శ్రీ.

యుద్ధకాండము.

రాముఁడు కపిసేనతో లంకకుఁ బ్రయాణమగుట.

౧౮౨. రామచంద్రుఁడు సీతావృత్తాంతంబును విని మనంబున సంతసించియు మరల నలజడిఁబడెను. మనము చేయఁబూనుపని సామాన్యము గాదు. దీని నెట్లు సాధింపనగును? సముద్రము నెట్లుగడుతుము. దవ్వులనుండు లంక నెట్లు సేరుదుము. అని చింతించియు సదాయుత్సాహముగల రామచంద్రుఁడు వేవేగబయలువెడలుమని సుగ్రీవునిఁబురికొల్ప నాతని మహాసేన పయనమయ్యె. శీఘ్రమున దక్షిణసముద్రముచేర నది తరంగకల్లోలములచే నుప్పొచు విశాలముగ వారలకుం గానఁబడెను.

౧౮౩. అటలంకాపురంబున యుద్ధసన్నాహములు సెల్లె. రాక్షసులు బలవంతుఁడగు తమరాజునకు జయంబు నిశ్చయమని నమ్మిరి. రాముని శౌర్యమునుగుఱించి తాము విన్నకథల లక్ష్యపెట్టరు. విభీషణుఁడొక్కఁడు నకు శంకగలిగె. వాఁడు శుచి. దైవభక్తిగలవాఁడు. రాక్షసరూపముదాల్చినను ధర్మపరుండు. కావున నన్నం గని రామునిఁజేర సీతనంపుమని వేఁడుకొనియె. అచటి

గుంపంతయు విరోధముచేయుచుండ వాఁడొక్కరుం డేమి సేయనగును? వానిమాటలన్నియు వమ్ములయ్యె. రావణుఁడు సభలోఁ గఠోరముగ వానినిదూఱెను. అంతట విభీషణుఁడు విధిగతికి నిస్పృహుఁడై వానినివిడిచి రామచంద్రునికడ కేగెను.

౧౮౪. విభీషణుఁడు వానరసేనను జేరరాఁ దొలుదొల్త వానిని ప్రియంబున నాదరింపరైరి. సుగ్రీవుఁడు యోచనలేక వీఁడు వేఁగువాఁడని నిందించెను. ఇది సహజమే. అందఱుఁ బెక్కువిధంబులఁ జర్చించుచుండ హనుమంతుఁడు విభీషణునిప్రక్కవాదించి వానిని జేర్చుకొనుటలగ్గనియె. రామచంద్రుఁడు వానియెడఁ బ్రసన్నుండయ్యె. విభీషణుఁడు మిత్రుఁడేని వానినిరక్షించుటయేధర్మము. శత్రుభావమున వచ్చినను గాచుటతప్పుగాదు. అనిరాముఁడు పలికినఁ జెచ్చెఱసుగ్రీవుఁడిట్లనియె. ఆపత్కాలంబున నన్నుంబాసిన సోదరు నెన్నండును నమ్మరాదు. అనిన సత్వరంబుగ వానిని వారించి శ్రీరాముఁ డిట్లనియె. ఈరాక్షసుఁడు నాకెగ్గొనరింపనేరఁడు. అది యట్లుండ మిత్రుండేని శత్రువేని శరణాగతుఁడైనఁ గాపాడుటనావ్రతము. రావణుఁడేని శరణమును గోరిన నభయంబిచ్చువాఁడ. అని రామచంద్రుఁడు విభీషణునికి శరణంబొసంగెను. లంకాపురి సింహాసనమున

నిన్నుంచెదనని యనుగ్రహించి యప్పుడే వానిని రాక్షసాధిపతిగ నభిషేకించెను. వారు సముద్రమెట్లు దాటవచ్చునని విభీషణుని నడిగిన వాఁడు శ్రీరాముఁడు సముద్రరాజును సహాయము వేఁడుట మేలని విన్నవించెను. రామచంద్రుఁడు త్రిరాత్రములు సాగరతీరంబుననుండి ప్రార్థించినను సముద్రుఁడు సాక్షాత్కరించకయుండెను. రాముఁ డంత నలిగి నేబాణంబుల సముద్రము శోషిల్లఁ జేసెదఁగాకయని బాణప్రయోగమునకుఁబూనిన నందలి మహాభూతములడలి యార్చె. అంతట సముద్రుఁడువచ్చి రాముని నాగమని యడిగియిట్లనియె. విశ్వకర్మకుమారుఁడు నలుఁడను కోతి నాపై సేతువుగట్టనోపును. దాని నే భరించెదను. ధరణిపై నడుచుకరణి దానిపై వానరసేన నడిచి నన్నుఁ దరించు ననియె.

౧౮౫. అంతఁ గోఁతులు చెట్టుల గుట్టలఁ బెకలించి సముద్రములో నొకదానిపై నొకటిగఁగూర్చుచు నైదు సేతువునైదు దినంబుల ముగించిరి. సేనకదలె. హనుమంతుఁడు రాముని, అంగదుఁడు లక్ష్మణుని మోచుకొనిరి. కొందఱు క్రోఁతులు సేతువునండన నీఁదివచ్చిరి. కొందఱు మింటికెగయుచు సేతువుపైనుఱుకుచు వచ్చిరి. అప్పుడు కలకలములు తుముల నాదములు సెలంగె. జయజయ

ధ్వనులు నిండినిండె. పెదబొబ్బలుబ్బె. రామచంద్రుఁడి ట్లు సముద్రమునుదాఁటె. చెఱపడి పదినెలలు పెనువగలఁ బొగిలి తనకై సీతవేచియున్న దేశమును రాముఁడిట్లుచేరె ను. అనిన నావలి కథనెఱుంగఁ జెప్పుమని శిష్యగణంబడిగి న ననివసంతమాంబ యిట్లనియె.

సప్తమాధ్యాయము.

౧౮౬. రాముఁడట్లు లంకాద్వీపముచేరి వేగముగఁ గపిసేనను వ్యూహములుగఁబన్నెను. అంత శుకుఁడను రావణుని వేఁగులవానిని క్రోఁతులు పట్టియుండ రాముఁడు విడిపింప సుగ్రీవున కాజ్ఞాపింప విడిపించెను. శుకుఁడును వేవేగ పాఱి రావణునిగని యిట్లనియె. రాముఁ డనేకసహస్రప్లవంగ భల్లూకములఁతో మనతీరమున విడిసియుండెను. సీతనుబంపుము. కాదేని సీతాపతితోఁ బోరుము. ఇది నిశ్చయము. అనినఁ గినిసి రావణుఁడు దేవతలురానిమ్ము. దానవులురానిమ్ము. మఱియెవ్వరైనరానిమ్ము. వారికై నేను సీతను విడువను. చుమ్ము నేనింద్రయమవరుణులతోఁ బోరాడి గెలువనే. నాతో యుద్ధమున నిలిచిపోర నీరాముఁ డెంతటివాఁడు. అనియె.

౧౮౭. అని శుకునకు నీవు సారణునితోఁగూడి కొండొకపరి నరిసేనల నరసిరమ్మని నియమించె. వారు క్రోఁతి రూపములఁదాలిచి చని సుగ్రీవుని మూఁకలు లెక్కకు మించియున్న నెన్న నేరక మిన్నకుండిరి. విభీషణుఁడు వారినిబట్టుకొని రామచంద్రుని చెంగటికిఁగొనిపోవ దయాపరుఁడగు రాముఁడు వారినివిడిపించి మీరుచూచినవెల్ల మీవారకుఁ జెప్పుఁడనియనిచె. వారు రావణుని జేరి యొడంబడిక మేలనిచెప్పి దేవా, కలహమున నాసయేమియు లేదు. దాశరథికి మైథిలి నిమ్మనిన నేనెవ్వరి భయంబునకు సీతనువిడువనని రావణుఁడు కఠినముగఁ బలికె.

౧౮౮. శుకసారణులు వెంటరా రావణుఁడు సౌధంబుపైనెక్కి శత్రుసైన్యమును బరీక్షించెను. ఆమహాసేనయపారమై మార్కొనరాసియైయుండె. అందలి పోటుమగల శుకసారణులు రాజునకుఁదెలియ వివరించిరి. వారిలో నీలమేఘశ్యాముఁడు పుండరీకాక్షుఁడు నగువీరుఁడే రాముఁడు. శుద్ధస్వర్ణప్రభాకరుఁడు విశాలవక్షస్స్థలుఁడు నీలకుంచిత శిరోరుహుఁడు వీరుఁడు లక్ష్మణుఁడు. ఇట్లింతయు నరసియు ధైర్యంబు విడువక మాటిమాటికి నేనెవ్వరి భయంబునకు సీతను విడువననుచుండె.

౧౮౯. శత్రువులు గ్రమ్ముచుండియు రావణుఁడు సీతపై నున్నయీడేరని కామమును మఱువఁడు. మాయావిదుఁడ

గు విద్యుజ్జిహ్వునిరప్పించి నీవు మాయామయమగు రామశిరస్సు నొక్క మహాధనుస్సునుగొని నావెంట సీతకడకు రమ్మి. అని వానిం దోడ్కొని సీతను డాసి రావణుండు రాముండుచచ్చె. యుద్ధమునం బడియె. నాసేన రాముని సేనం దాంటిపోగి నుగ్గొనరించె. అందు రాముండు నిదురించుచుండం బ్రహస్తుండు చూచి తలం దెగనఱికి తెచ్చె. పెక్కండ్రు యోధులు మడిసిరి. లక్ష్మణుండు పాఱె. అని గర్జించి రాముని శిరస్సును దెచ్చిన విద్యుజ్జిహ్వుని బిలువుండనిపంచిన వాండు వచ్చి యాతలను బెను విల్లును సీతమ్రోలం బడవైచెను.

౧౯౦. అక్కటా! అంత సీత దానెన్నండు పడని శోకంబునం బడియె పూజ్యంబైన యాశిరంబు నెత్తుటం దోంగియు ధూళియుక్తంబయ్యు నుండినం గని జానకిమూర్ఛిల్లె. మఱియును దేరి మవ్వంపుం దలంజిక్కంబట్టి యార్తాలాపంబుల నేడ్చుచుం దనప్రియుని గుఱించి విలపించెను. ఓరావణా! రాముని వెంట నన్నును జంపుము. నాదుశిరస్సును రాముని శిరస్సుతోం జేర్చుము. అని పలువిధముల నేడ్చుచుండ రావణుండు పనివడి నాతురమున నరిగె. వాండు పోవ శిరంబును శరాసనంబు నదృశ్యమయ్యె. సీత మరల మూర్ఛిల్లి నేలంబడియె. శరమయను రక్కసి సీతకుం గూర్చునది

గావున వచ్చి సీత నాదరించె. ఇంతలో సీత తేఱిన శరము యిట్లనియె. దేవీ, మాయచే మోసపోతివి. ఇత్తఱి రావణుఁడు శత్రుసేన నెట్లు మార్కొనఁ దగును? జయించుటెట్లని మంత్రులతో మంతనంబు లాడెడు. ఇందువచ్చి యీసేనను గెలిచితినని బొంకులాడె. నీవోడకుము. అని యూఱడిలంబలికిన సీత శాంతిల్లె.

౧౯౧. కొందఱికి యసాధ్యము. కన్నులఁ గనఁదగి చేతులఁ దాఁకఁదగిన తల నింద్రజాలమున నెవ్వరును జేయలేరు. ఈకథ నమ్మరాదనియందురు గాక. మనంబునఁ గొంకుదురుగాక. యథార్థముగ నది యట్లుగాదు. యూరోపు దేశీయులును నిట్టి యింద్రజాలముల హిప్నోటిజమ్ (Hypnotism) అనుపేరఁ జూపుదురు. ఇట్టిమాయల సులభముగఁ జేయనగుననియు, యథార్థముగ నుండనివస్తువుల మనశ్శక్తిచేతఁ గల్పించిచూచువారికిఁ గనఁబడునట్లును, దాఁకువారికిఁ దాఁకునట్లును, జేసి మోహింపఁజేయుదురు. సీతకుఁజూపినతలయు నిట్లు కల్పితమని తెలియనగు. మనోబలముచే సీతను మోహింపఁజేసిన రావణుండుండుదాఁక నదియుండెఁ. వాఁడుపోయిన నది తటాలున నదృశ్యమయ్యెను. ఇక్కాలమునందును ఇట్లు కల్పించినదానిని మేమనేకపర్యాయములు చూచియున్నాము. కావున నీ పురాణకథలు కట్టుకథలనియు వానిలోఁజెప్పినట్లు జరగ

నసాధ్యమనియు నెంచరాదు. నిజమనియు మనమిప్పుడు నిట్టివి నిదర్శనముగఁ జూడనగుననియుఁ దెలియఁదగు.

౧౯౨. అట రావణుండు మంత్రులతో నాలోచనము చేయుచుండ వాని మాతామహుఁడు మాల్యవంతుఁడు సంధిచేయుమని సహేతుకముగ నొక్కి వాదించెను గాని రావణుఁడు వినఁడు. పెనుఁగినుకతో వానిమాటలను ద్రోసివేసెను. ఇది యేటిబుద్ధి? రాముఁడు మనుష్యమాత్రుఁడు. క్రోఁతులనెలుఁగుల గుంపుగఁ జేర్చికొనివచ్చినవాఁడు. నన్ను మార్కొన నతఁడు సమర్థుఁడే. రణరంగమున నేను సురలజయించనే. ఎవ్వనిమ్రోల నాలమున నిల్చి పోరాడ దేవతలుచాలరో యట్టిరావణున కెట్లు భయముగలుగును? నన్ను రెండుగఁజీల్చినను లొంగను. అని పురిని రక్షింపఁదగు సన్నాహముచేసి తాను త్తరగోపురమును గాచుచుండెను. సైన్యమునుదీర్చి రాముండును బల్లిదుఁడైన శత్రువున కెట్టయెదుటఁ దనసైన్యముతో నిలిచె.

౧౯౩. మఱునాఁడు రేపకడ రాముఁడు సేనాప్రముఖులును సువేలాద్రినెక్కి లంకాపురిని గలయఁ జూచుచుండ సుగ్రీవుఁడు రావణునిబొడఁగాంచి తటాలున నుత్సాహము పొడమ రావణుఁ డుండుగోపురంబున కెగరి వానికి

రీటమును బడఁడన్నె. అంత వారిద్దఱు పెనుఁగులాడి పెద్దయుం బ్రొద్దు భీకరంబుగఁ బోరాడియు మేలుసేయినేనని చూపలేకుండిరి. ఎట్టకేలకు బలవంతుఁడగు కపిరాజు లాఘవమున మెఱసి యసురరాజు నలయించి గంతులు వైచుచు మగిడి సంతసమున నిజస్నేహితులం జేరెను.

అంగదరాయభారము.

౧౯౮. అంతట రామచంద్రుఁ డంగదుని రాయబారమంపెను. ఇది నావచనము. దీని రావణున కెఱింగింపుము. "భర్తను జేర సీతను బంపుము. కాదేని సీతభర్తతోఁ బోరాడుము." అని తెలిపి పంపిన నాకుమారుఁడు వెడలి రావణునిం గని యట్లు నుడివెను. దానం గనలి రావణుఁడు వీనిని వధింపుఁడనిన నలుగురు రాక్షసు లంగదుని బిగియం బట్టిరి. పట్టునఁ జిప్రుక్కుసుని తప్పించుకొని ప్రాసాదాగ్రమున కెగసె. ఆ యుద్ధతిచే బిగువుసడలి వానింబట్టిన రాక్షసులు నేలంబడిరి. అంగదుండును నానగరుకప్పును బలిమిమైఁ దన్ని బ్రద్దలు చేసి మింటికెగిరి తనవారిని జేరెను. దానింగని వానరులు పోరికిం గడంగిరి. చెట్లుగుట్టలం బెఱికి లంకాపురద్వారములఁ బొడుచుచు వాకిటి బంగరు పనిసింగారముల నుగ్గు చేసిరి. అంత నిరువాగులవారును బ్రాణములపై నాశలేక మొనసిపోరిన నెల్లెడల యుద్ధఘోషము వ్యాపించె.

రామలక్ష్మణులు నాగపాశబద్ధులగుట.

౧౯౫. సూర్యాస్తమయమయ్యెఁ గయ్యము నిలువదు. విడువక చీఁకటి రాత్రిలోఁ బెనుఁగులాడుచుండిరి. అంగదుఁ డింద్రజిత్తునుదాఁకి వానిపై గ్రమ్మి క్రిందవడసెను. అంత నింద్రజిత్తు మంత్రబలంబునఁ దన నెదిరించు ప్రాయంపు వీరుని కదృశ్యుఁడై రామలక్ష్మణుల శరపరంపరలం గప్పె. ఆనాగాస్త్రంబులు ప్రజ్వలించుచు రామలక్ష్మణులఁ దగులుచు వారింగఱచి కట్టివైచెను. కట్టువడి రాముఁడు మైమఱచి పుడమినొరగె. లక్ష్మణుండును వెంట భూమిపైఁబడియె. అదృశ్యుఁడగు నింద్రజిత్తు సంతోషించి పెలుచనఱచి దాశరథుల గెలిచితినని ప్రకటించియు భల్లూకాధిపతియగు జాంబవంతుని నొప్పించియు నాంజనేయాంగదాదుల గాయపఱచియు రామలక్ష్మణులు చచ్చిరని సమ్మోదము నిజపురమున కరిగె. వాని విజయంబును గని రాక్షసులు జయార్భటుల లొనరించిరి.

సీత రామలక్ష్మణులంజూచి విలపించుట.

౧౯౬. ఇదిగదా రావణునకు జయమున పెట్టపేఁగు సమయము. రావణుండు రాక్షసాంగనలం బిలిచి మీరు సీతం గొని రణరంగమున కేగి కన్నులారఁ దనభర్త మృతుఁడై పడియుండునది చూపుఁడని చెప్పపంపెను. వారలు పుష్పకంబుపై సీత నెక్కించుకొని రణరంగమును జేరిరి. ఆ

పుష్పకంబు ధనపతియగు కుబేరుని తేరు. ఈయద్భుతరథం
బును గుబేరునినుండి రావణుండు బలిమిఁగొనియె. ఆరణ
రంగమందుఁ జచ్చినవారును, జచ్చువారును బడియుండిరి.
అచ్చట సీత బంగారు లేడిని నాకుఁగొనిరమ్మని తానంపిన
నాఁటనుండి దాఁజూడని వానిని బుడమిపైఁబడి యున్న
వానిని శరపీడితుని బ్రజ్ఞావిహీనుని విధ్వస్తకవచుని, సాయ
కచ్ఛిన్న సర్వాంగుని బ్రాణనాథుని జూచి దుఃఖార్త
యయ్యెను. ఏడ్చి యేడ్చి కన్నీరు గంటఁగార్చియుండియు
నాథుంజూచి బోరున నేడ్చెను. అక్కటా! ఎల్లరునన్నుఁగని
నాథునితో రాజ్యమేలెదవనిరే. కాలజ్ఞు లిట్లు పలికిరే.
శకునంబు లప్పగిదిఁ దోఁచెనే. వైధవ్యము ప్రాప్తించి దుర్గ
తిగలుగు సూచనలు గానరాలేదే. అవియన్నియు బొంకు
లయ్యెనే. రాముఁడు విగతదేహుఁ డయ్యెనే. అయ్యో!
యందఱిలోనఁ గౌసల్యాదేవి దుర్గతి యెక్కుడు. అనుఁగుఁ
గొడుకు రాకకై వేచియుండునే. అని పలు దెఱంగుల విల
పించుచుండె. ఇట విభీషణుండు రామలక్ష్మణులంగని తా
ను మృతులైరని నమ్మక మూర్ఛ తేరునందాఁక వారలఁ గా
చియుండ సుగ్రీవున కాజ్ఞాపించియుండె. వారట్లు
గాచుచుండుటం జూచి వివేకవతి యగు త్రిజటజానకి
నోదార్చుచు నిట్లనియె. చూడుమా! వీరు లా శరీరములఁ
గాపాడుచుండెదరు. భయంపడరు. సందియమందరు. అని

యెత్తింగించిన సీత యూరడిల్లి యది యట్లయగుంగాక యనియె. వారు మగిడి లంకకుం జనిరి.

౧౯౭. అంతలో రాముఁడు తెలిసి కూరుచుండి దుర్బలుఁడై చుట్టు తిరిగిచూడఁ దనప్రక్కన ముద్దులతమ్ముఁడు భూమిపైఁ బడియుండె. వానింజూచి రాముఁ డుమ్మలికంబునఁ గడు వాపోయె. సీతను మరలఁ బొందిన నాకేమి ప్రయోజనము; నా ప్రాణములు దక్కిన నాకేమి ఫలము గలుగును? అక్కటా! నేఁడిదె నాతమ్ముఁడు యుద్ధమున నోడి పడియుండెను. లోకమున వెదకినను సీతంబోలు నాతిం జూడవచ్చుంగాని లక్ష్మణునింబోలు తమ్ముని మిత్రుని బోటుబంటును జూడనగునే. అయ్యో! కౌసల్యాదేవితో నేమందును? కైకకేమని చెప్పుదు; పుత్త్రదర్శన కుతూహలయగు మాతల్లి సుమిత్ర కేమి చెప్పుదు? శత్రుఘ్నునకుఁ దేజస్వియగు భరతునకు సౌమిత్రి నాతో వనమునకు వచ్చె. వానిని విడిచి నే మరలి వచ్చితినని నే నెట్లు చెప్పఁగలను. నాకుఁజూడ లక్ష్మణుఁడు సంగ్రామభూమిం బడి ప్రాణములఁ బాసినట్లున్నది. హా! లక్ష్మణా, నీవిప ట్టుండ నగుచున్నయెడ నన్ను నాశ్వాసించుచుంటివి. నేఁడు నీ ప్రాణంబులఁ దొఱఁగి నేదుఃఖించుచుండ నోదార్చ నేరవు. నావెంట నీవడవికి వచ్చితివి. ఇప్పుడు నే నీతోఁడ

యమునింటికి వచ్చెద. అని శోకించి నేఁ దమ్ముని పార్శ్వమునఁ బ్రాణములు విడిచెద. మీరు తొలఁగి చనుఁడని సేనం బుత్తెంచె. ప్రేమాస్పదమగు రాముని హృదయము సీతావియోగముచే నొచ్చియుండె. తమ్ముని మరణంబునఁ దుత్తునియలై విఱిగె ననుటకు సందేహము లేదు.

౧౯౮. హా, హా, యప్పుడాకాశమున గాలి చలించిన శబ్దము వినవచ్చె. మెఱపులు మిఱుమిట్లు గొలిపె. పెను ఱెక్కలు గొట్టుట తోఁచె. ఆపెనుగాలి మధ్యమున నగ్ని జ్వాలలంబోలి రభసమున వచ్చు నుల్కయో యనఁగ గరుత్మంతుఁడు విష్ణువాహనము పక్షికులరాజు పన్నగకులవైరి వచ్చె. అటు వచ్చుచుండ మంత్రప్రయుక్తములగు నాగాస్త్రములు బుసకొట్టుచుఁ దొలఁగిపోయె. గరుడుని నొడలు సోఁక గాయంబులుమానె. అన్నదమ్ము లిద్దఱు బలంబినుమడింపఁ దేజోవీర్యసహితులై లేచి కూర్చుండిరి. రాముఁ డాశ్చర్యపడి నీవెవ్వండవని యడిగిన మహావీర్యవంతుండగు వైనతేయుండానందంబునఁ దనకన్నులు వెలుంగ నిట్లనియె. నేను నీసఖుఁడ. వెలుపల సంచరించు నీ ప్రాణంబు నేన. గరుడుండ. అని రాముని నాదరంబున నిమురుచు వెండియు నిట్లనియె. సఖా! రాఘవా, శత్రువులందేని వాత్సల్యము గలవాఁడా, నేనేగెద. నాకానతి

యిమ్ము. మన సఖ్యమెట్లు గలిగెనో యని యరయఁబోకుము. జయలక్ష్మి నిన్నుఁ బొందినంతట మన చెలిమి తెలియనగు. రావణుం జంపి సీతను జేకొందువు. అని గరుడుండు చనియె. పాంచభౌతిక దేహంబునఁ జిక్కి రాముఁడు తన్నుఁ దా నెఱుఁగకుండె. వీరకుమారుండగు రాముఁడు విష్ణువనియు, లోకములం దెల్లఁ దనపైనెక్కి విహరించువాఁడనియు గరుడుఁ డెఱుఁగు.

౧౯౯. పగతుఱు చచ్చిరంచు సంతసించుచుండు రావణుఁడు శత్రుసైన్యమున దీనార్తస్వనంబు లుడిగి యానందనిర్ఘోషములు సెలంగంగని వ్యాకులచిత్తుఁడగుచు నాయుత్సాహం బాకస్మికముగఁ గలుగఁ గారణం బరసిరండని వడిగల దూతలం బనిచె. వారు పోయి భయంబున నడలుచు మగిడి వచ్చి రాక్షసేశ్వరా, నీకొడుకు మంత్రబలంబునఁ బఱగించిన శరములనెడు మృత్యుపాశములకుం జిక్కియుండి విడిపించుకొని రామలక్ష్మణులు కట్టుత్రాళ్లం ద్రెంచుకొని తిరుగు గజముల తెఱంగున రణరంగమునందు విచ్చలవిడిగ నిప్పుడు తిరిగెదరు. అనిన రావణుండు విషణ్ణవదనుఁడయ్యె. వైరులిద్దఱు నాగాస్త్రములనుండి విడిపించుకొనిరి. ఇఁక నాబ్రదుకు స్థిరమగునే యని చింతాక్రాంతుఁడగుచు ధూమ్రాక్షుని బలశాలిని బిలిచి ససైన్యముగ రాముని జంపి రమ్మని పనిచె.

౨౦౦. మరల సంగ్రామము భీమమయ్యె. అంత ధూమ్రాక్షుండు నాంజనేయుఁడు నొండొరులఁ జంపక విడువమని కలిసి పెనంగిన హనుమంతుఁడు శైలంబొక్కండెత్తి మొత్తిన నారాక్షసుఁడు నేలంగూలె. రాక్షససైన్యంబు మగిడి లంకకుఁ బాఱఁ గపులు జయంబున విజృంభించుచుఁ దఱిమిరి. అంతటఁ బెనుగోఱలుగల వజ్రదంష్ట్రుఁడంగదుఁడు రణమున నిలిచి యున్నయెడఁ జేరిన వా రిరువురకు ఘోరయుద్ధమయ్యె. అం దంగదుఁడు జయించె. మఱియొక రాక్షసవీరుఁడు తలదెగియిలఁబడియె. వాఁడు పడిన నకంపనుఁడు నిక్కి జగడమునకు వచ్చె. జనస్థానమునుండి రామునివార్తఁదెచ్చిన యామేటిని హనుమంతుఁడు మార్కొని యొకచెట్టు పెకలించివైచి చంపెను. ఇఁక మరణవర్షముగురియు పోరికెవ్వరు మొనయుదురని రావణుఁడు శంకించుచు హతశేషులగు సేనానాయకులఁ గలయఁజూచె. వానిదృష్టి ప్రహస్తునిపైనిలిచె. ప్రహస్తుఁడు రావణుని ముఖ్యసేనానాయకులలోఁ జేరినవాఁడు. రణమున మొనసి మేలుగఁదేఱిన మేటిగావునఁ బ్రహస్తుఁ డిట్లనియె. సీతను భర్తకప్పగింపకయున్నఁ బోరువాటిల్లునని చూచి మరల నిచ్చుటమేలని మున్నె యెఱింగించితి. నన్నెన్నండును దానసన్మానప్రియవచనంబుల మన్నించెదవు.

నీకేది మేలొనరించునో దానింగడంగి సేయకుందునే. నా ప్రాణంబులెంత ? భార్యాపుత్త్రులెంత ? నేను దానిని గణింపను. ఇదె చూడుము. నీకొఱకు రణయజ్ఞమున నా ప్రాణముల వేల్చెద. అని యారావణుని కూరిమిబంటు చావునొడిగట్టుకొని వెలువడి విజృంభించిపోరె. తుదకు నీలుండు పెనుగొండతో మోది వాని నలిపిచంపె. అంత వానిదండు బెండుపడి చెదరి లంకకుం బాఱె.

౨౦౧. పిమ్మట రావణుండు మనంబున నోహో యింద్రుని సేనను జెండాడిన ప్రహస్తుండు వైరిచే మడిసె. నా వైరి నింక నిర్లక్ష్యము సేయరాదు. నేనే యుద్ధరంగము సొచ్చెద. మున్ను ఛీ! కీశభల్లూకసేన యెంత ? దానిని గూర్చుకొని నడుపుచున్న నరమాత్రులిద్దఱెంత? బలశాలి రావణుండు వారిసమూర్కొనునే. అని నిర్లక్ష్యము చేసితి. నేనే యిప్పుడేగి వారిని వారిసేనల నెల్లను దునుమాడెదనని నిశ్చయించెను.

రావణుని మొదటి యుద్ధము.

౨౦౨. లంకాధిపతి యుద్ధమునకుం బోవ వెనువెంట నింద్రజిత్తు నికుంభుండు మొదలగు విశ్రుతవీరులుం బరివేష్టించి నడిచిరి. రావణుండు దివ్యాంబరాభరణభూషితుండై మహాతేజంబున దీపించి సూర్యునివలెం బ్రకాశించె. వాని భాసురకాంతి రాముని కనుదోయికి మిఱుమిట్లుగొలి

పె. రావణుఁడును దళంబునుజూచి వెనుకకుంబోయి సుఖంబుండుఁడని నియమించి తా శత్రుసైన్యమును రథసంబునఁజొచ్చి నిక్కంబుగ నక్కడ నవతరించిన యముఁడువోలె నాశముచేయుచుండె. సుగ్రీవుండు మూర్ఛిల్లినేలం గూలె. హనుమంతుఁ డెదిరించి తాఁకిన భళిరా మర్కటా! నీవు నాకుందగువైరివి. అని పెనుదెబ్బనడచి హనుమంతుని బలముడిగించెను. నీలుండును మాఱుకొని యుద్ధతిత్రోఁబోరాడి చూపరులాశ్చర్యమొందఁ గొంతవడి బల్లిదుఁడగు రాక్షసాధిపతి యాటోపంబు నివారించి నిలిపెను. నిలిపియు నెట్టకేలకు నీలుండోడి మృత్యువు వాఁతంబడినట్లయి తప్పించుకొని నేలపైఁదొరలె. వానింగని లక్ష్మణుఁడు మోహరించి పైకొని చిక్కనుక్కిన రావణుండు వానిశక్తికి నచ్చెరువందె. ఇరువురు గాయములచేఁ గడు నొచ్చియు విడువకపోరుచుండఁ దుదకు సౌమిత్రి భుజంబున నొక్క వాడిబాణంబు గాఁడిన నతండునొచ్చె. చెచ్చెఱ రావణుండు వానింబట్టికదలింపసమకట్టెంగాని నేరఁడయ్యె. హిమవన్మేరుపర్వతముల బిట్టాడించిన రావణునకు సుమిత్రాతనయుని గదలించుట యలవిగాదయ్యె. అయ్యాపత్కాలంబున లక్ష్మణుండు విష్ణ్వంశమునఁ బుట్టినవాఁడుగాఁ దన్నుం దెలిసికొనియె. ఆజ్ఞానబలముచేత జగద్రక్షకుఁడగు విష్ణువంతశక్తిగలవాఁడయ్యె. రావణుం డతనింగ

దలింపనేరక శ్రమపడుచుండ హనుమంతుఁడు రాక్షసాధి పునిపైకెగిరి పిడికిటంబొడిచిన నతండు విస్మృతుఁడై ధాత్రిపైఁగూలె. హనుమంతుఁడు లక్ష్మణుని నాయొత్తడి నుండి యెత్తికొనిపోయె. అంత రాముండు రావణునిపై నుఱకంబోయిన హనుమంతుఁడో రామా! నన్నెక్కి పరాక్రమము నెఱపుమని వేఁడిన గరుత్మంతునిపైని విష్ణువోయన హనుమంతునిపైనెక్కి పోరె. ఇట్లు రామరావణులు ఘోరముగఁ బోర రాముని భయంకర శరజాలమున రథరథ్యసారథులు తుత్తునియలైరి. వెండియు రాముఁడశనిపాతంబునం బోలు కొండొకయమ్మునంబున నాఁటవైచిన రావణుండు సొక్కుచుఁ దనవిల్లును దిగవిడిచె. మఱియొక్కమెఱుఁగుటమ్మున వాని మణిమయ కిరీటంబు రెండు తునియలయ్యె. రాముఁడంతఁ దన బాణప్రయోగంబు నాపి మృదుగంభీరస్వనమున విశదంబుగ నిట్లనియె. నీవు తేజోవంతములగు మహాకార్యములను జేసితివి. నీచే నా సేనయందలి వీర శ్రేష్ఠులు పడిరి. నివు పరిశ్రాంతుఁడవైతివి. నేనిప్పుడు నిన్ను మృత్యువశునిం జేయను. లంకకుంబొమ్ము. నీవును నీవారును విశ్రమించిరండు. రథమెక్కి మగిడివచ్చిన నాబలంబును జూపెదఁగాక. అని పుత్తెంచెను. అట్టియెడ రామునకుఁ దా విష్ణుమూర్తియనియు, రావణుఁడు తనభక్తుండనియు స్మరణకు వచ్చెనో, భక్తుఁడు

శీఘ్రకాలమునఁ దన చరణారవిందములను మగిడి చేరఁ గోరెఁగబోలునని తలఁచి కరుణాకటాక్షములు వికసించెఁగాఁబోలు. ఇదికలయో నిక్కువమో. ఆస్మరణంబున రామచంద్రుఁడు తియ్యందనమున నయ్యా! యింటికింబోయి విశ్రమించి రమ్మని పంపెనేమో.

—కుంభకర్ణుని మేలు కొలుపుట.—

౨౦౩. అట్లు మృగరాజసద్మశుఁడగు రాక్షసరాజు మృగరాజగర్వముడిగి ధైర్యముచెడి లంకంజేరి తనదుష్కార్యములచేఁ దాఁదెచ్చుకొన్న యనేకశాపముల స్మరించె. ఇట్లు భయంపడియుఁ గట్టకడగ నొక్కపరి తెగించి పోరనిశ్చయించి బంటులనంపి మహాబలశాలియుఁ దన తమ్ముఁడును నగు కుంభకర్ణుని మేలుకొలుప నియమించె. కుంభకర్ణుని నిద్ర మంత్రబలమునఁ గలిగె. వాఁడు పెక్కునెలలొక్కుమ్మడి నిద్రించు. వాఁడు మేలుకొన్నచో వాఁడు పేరాఁకలిచే లోకమును మ్రింగఁబూనును. కావున వాని యాఁకలిఁదీర్ప వానిని లేపకమున్న శాల్యన్నరాసులును, మృగమహిష వరాహసమూహములును వాని కన్నంబుగ కొండలుగాఁ జేర్చిరి. కాలుసేతులుసాచి కుంభకర్ణుఁడు పెనుఁగొండవలె సాగిలిపడి నిదురించుచుండె. మహామారుతమున కెనయై వానియూపిరి యెదుటనరుగువారి నెగురఁగొట్టుచుండె. అందుఁ జని రాక్షసబృందము భేరీ

వాద్యముల వాయించిరి. శంఖంబులొత్తిరి. కూసిరి. బొబ్బరించిరి. బండలచే గట్టిగమోదిరి. నిద్ర తెలియక సుఖంబుగ నిదురించుచుండె. చుట్టుప్రక్కలనెల్లరుం దరంగములంబోలి మ్రోగుచుండ వాఁడొకరుండు గదలకయుండె. అందుఁ గొందఱు వాని చెవులు కొఱికిరి. జలమ్ము గుమ్మరించిరి. ఢక్కాల మ్రోయించిరి. కుంభకర్ణుఁడు నిదుర మేలుకొనఁడాయె. వేయియేనుంగులు కొండను దాఁకుచుందంబున వానిం దాఁకిన నెట్టకేలకు నావలించుచు లేచె. వాఁడు లేచినఁజూచి యచటివారు భయంకరముగఁ దమపైఁబడునో యని భయమున వానితోఁబలుక నోడి చుట్టునఁ జేర్చియున్న యన్నరాసుల వానికి సైగతోఁజూపిరి. అంత వాఁడా రాసులపైఁబడి కబళించెను.

౨౦౮. అంత నాఁకలిదీరినఁ దన్నేల లేపిరని విస్మితుఁడై తనమ్రోల భయంబున వడఁకాడుచున్న వారింగని నన్నేల మేలుకొలుపవలసె. రాజునకు సౌఖ్యమా. కాక యుపద్రవమూఁడెనే. నాతోడుపాటు కావలసెనే. నాయంటివాని నెవరును అల్పకారణమున నిద్రనుండి మేలుకొలుపరు. అని యడిగిన వారు సంక్షేపమున నయ్యా లంకానగరము ముట్టడివేయఁబడినది. రాముఁడు నరమాత్రుఁడయ్యు దేవదైత్యదానవుల కెవరికి నలవిగానిపనులం జేసె. రావణుండు వానిచేఁజిక్కి ప్రాణములు గోలుపోనుండియు

వాఁడు పోమ్మని పంపిన మిగిలివచ్చె. అనినఁ గుంభకర్ణుఁడు రోషభీషణుండై నే రామలక్ష్మణులఁ గ్రోఁతిమూఁకలఁ జంపెద. అనుచో నొక్కకింకరుండు వచ్చి రావణుఁడు నిన్ను రమ్మనియెనని తెలిపినఁ గుంభకర్ణుఁడు కుంభిని గదల నడిచివచ్చు పర్వతమునుబోలి లంకకుఁ దరలె.

౨౧౫. రావణుఁడు తమ్ముని సంతోషమ్మున మన్నించి లంకాపురికిఁ బ్రాప్తించిన విపత్తుల సంగ్రహముగ నుడివి రాక్షసబలంబు పెల్లుగంజచ్చుటయు లంకంజుట్టియుండు వానరబలంబులు చూడంజూడం దఱుగకయుండుటయుఁ దెలిపి యిట్లనియె. మున్నెన్నండును సహాయమునుగోరను. ఇప్పుడు మనంబున భయంబుపుట్టె. అనినం దమ్ముండిట్లనియె. అన్నా! యీయవస్థ నీదుష్కార్యముచే నీవే తెచ్చుకొంటివి. అని దూఱినఁ గోపంబుగదుర నేను పెద్దవాఁడను. నన్ను సేవింపుము. కఱకులాడఁదగదు. గడచినది దూఱనేమగును? ఇప్పుడున్నపనికై యోచింపవలయు. అనిన రావణునూఱడించి కుంభకర్ణుఁడు పగవారలఁ బరిమార్చెద. సంతాపంబు విడువుము. అతులమగు నాబలమును నమ్ముము. అని బంగరు కవచంబుదొడిగి కడింది యాయుధముల ధరించి యొక్క మహాశూలంబుఁ గొని యనికి వెలువడియె. ఇట్లుత్సాహంబునఁ బోరికివ

చ్చు పర్వతసన్నిభుఁడగు వాని నెదిరింపనోడి కోఁతులెల్ల నెల్లెడలఁ బాఱె.

౨౦౬. పాఱిన నంగదుఁడు కలగుండుపడక బెదరిన దళంబునుగూర్చి పోరికిఁ బురికొలిపె. అంతఁ గోఁతులు కుంభకర్ణుని పైఁ గవిసియు వాని యపారబలంబు నెదిరింపనోర్వక వెండియుఁ జెల్లాచెదరైరి. అంగదుఁడు వారిని వెగడియుఁ గోపపూరితంబులగు వచనంబులాడియు మఱియొక్కతేప గుమిగూర్చినఁ గ్రోఁతు లాకుంభకర్ణునితోఁ బెనఁగిరి. హనుమంతుఁడు వానిమార్కొని మహాశైలంబుతో మోదినఁ వాఁడును గడునొచ్చియు హనుమంతుని వెడఁదవక్షంబునఁ బొడిచిన క్షణకాలం బాంజనేయుఁడు బలంబుడిగి విహ్వలుఁడయ్యె. అంత నంగదుఁడు తలపడి రాక్షసుని సొమ్మసిల్లఁజేసెంగాని వాఁడంతన లేచి యంగదుని మూర్ఛిల్లనేసె. దానింగని సుగ్రీవుఁడు చెనకినిలిచినఁ గుంభకర్ణుఁడు వానిం బొడువ శూలంబెత్తి గిఱగిఱం ద్రిప్పిన హనుమంతుఁడు దానింబట్టి మోకాల మోపెట్టి విఱిచె. విఱిచిన విడువక కుంభకర్ణుఁడు శైలంబున సుగ్రీవునడచి మూర్ఛితునింజేసి జేనింగానక వానరసేనలు చీకాకు పడుఁగాక యనితలంచి వానిమోసికొని లంకకరిగె. అట్లులంకఁజొచ్చి పోవుచుండ సుగ్రీవుఁడు మూర్ఛ తెలిసి క్రోఁతియాటలతోఁ దన్నుఁజెఱగొన్న రక్కసుని ము

ముక్కు సెవులం బెఱికి ప్రక్కలం జించినఁ గుంభకర్ణుండు తన్నుఁ గుట్టినట్టి పురుగుంబోలె సుగ్రీవునింబట్టి నేలం బాఱవైచి కాలం జఱమఁబోయెను. అంతలో మహాలాఘవంబున నెగిరి యతఁడు తన సేనం జేరెను.

కుంభకర్ణుని మరణము.

౨౦౨. అంతఁ గుంభకర్ణుఁడు కినిసి సంగరరంగమునకు మగిడివచ్చి మర్కట సంఘమును మ్రింగుచుండ లక్ష్మణుండు వాని కెదురేగి నిలిచి వానిని బాణముల నొంచె. ఆతని విక్రమంబునకుఁ గుంభకర్ణుఁ డచ్చెరువంది దేవతాపరివృతుఁడై యైరావతంబెక్కి వచ్చు దేవేంద్రుఁడు నా మ్రోల సలీల నిలువఁడు. నీనికిం దొలఁగుట మేలని లక్ష్మణునటు విడిచి రామునిం గని వానిపైకురికె. ఉఱికిన రాముండు తూపుల వేవేగ నెఱపి వాని యాయుధముల విఱిచియు వానియొడలెల్ల నమ్ములు నాఁట నేసెను గాని దాన వాని బలము తగ్గకయుండె. వాని నొప్పింపనైనను జాలకయుండె. అంత వాఁడు భూరిభుజములచే గదను ద్రిప్పుచుఁ గవిసిన రాముం డొక కఱకుటమ్ముఁ బఱపి యాభుజమును ద్రుంప నాగదయు భుజమును నింగిని బాఱి పెక్కండ్రు కోఁతులపైఁ బడి చంపి పుడమిం బడియె. రాముఁడు మఱియొక బాణంబునఁ దక్కిన భుజమును ద్రుంచి యర్ధచంద్రబాణములరెంటిని బ్రయోగించి వాని పెందొడలు విఱిచి

న వాఁడు దొడ్డ మొండెము తలయును మిగిలి నోరు తెఱచి బొబ్బరించుచు నిలిచె. అంతనిలువక మెఱుఁగుఁదూపులు ప్రయోగించి వాని గొప్పతలను నఱికిన నది పర్వతము నుంబోలె నేలందొరలె. డొక్కయుఁ జేరువనున్న సముద్రమున నొక్కింతయు గోపురద్వారమున కడ్డముగ నొక్కింతయుఁబడియె. ఇట్లు కుంభకర్ణుఁడు దేహము విడిచె. వాఁడు మహాబలవంతుఁడు. వానింజూచిన పారమార్థికవాసన లేమియు లేక యిహలోకవాసనలుమూర్తీభవించినట్లుండె. వాఁడు మడిసిన రావణునడియాసయు మడిసె.

౨౧౮. సోదరునిచావు విని రావణుఁడు శోకాక్రాంతమానసుఁడై మూర్ఛిల్లి తెలిసి పెలుచన విలపించె. ఓవీరా, వైరిదర్పసంహారా, కుంభకర్ణా, మహాబలా, నన్నుం బాసి యమసదనంబును జేరితివి. ఇఁక నాకు రాజ్యమేల? ఇఁక సీతతో నేనేమి చేయుదును. కుంభకర్ణుఁడు లేమి ప్రాణంబును గుడువను. తమ్మునిం జంపిన రాఘవుని యుద్ధమున నేఁడు జంపకున్న నాకు మరణంబు శ్రేయస్సగును. నాజీవితము వ్యర్థము. నేఁడే నే నాతమ్మునిం జేరఁబోయెద. అని యిట్లు కృపణాత్ముఁడై దమ్మునికై విలపించుచు శోకమున నేలం బడియె.

౨౧౯. మిగిలిన రాక్షసరాజకుమారులు రావణుం జేరి యూరడించి మేము శత్రువుల మార్కొని యపజ

యంబు దోలంగ జయంబుఁగొనియెదము. అని తెలిపి చెచ్చెర నావీరులు శత్రుసేనపైఁగవిసినఁ గయ్యంబు భయంకరముగనయ్యె. ఇరువాఁగుల వారును బెక్కులు సాహసకృత్యములఁ జేసిరి. అంగ దాంజనేయు లపూర్వపరాక్రమంబు నెఱపిరి. మహోదర నరాంతకాది రాక్షసులును వారి కిసుమంతయు వెనుదీయరైరి. అట్లయ్యు నొకరి వెంబడి నొకరుగ రాక్షసవీరులు గూలిరి. పగవారిబంటుమగలు మిగిలి రణరంగమునందు విక్రమంబున వెలసిరి.

అతికాయుని మరణము.

౨౧౦. అట్టియెడ దేవతలజయించి దానవులఁ బలుమాఱు పాఱఁదోలిన బలశాలి యగు నతికాయుఁడను రావణపుత్త్రుఁడు తండ్రిసేనయందలి శూరాగ్రేసరులు మడిసిన రోషంబున మైమఱచి బవరంబునఁ గరంబుమెఱసె. అంత శూరశిఖామణియగులక్ష్మణుండు విల్లెక్కుపెట్టి మార్కొనిన నతికాయుఁ డతని వారించి తొలఁగిపొమ్ము. నీవు బాలుండవు. కాలుంబోలు నాతో నేలపెనఁగెదవనిన నే బాలుఁడనైననేమి? వృద్ధుఁడనైననేమి? పోరిలో నీవుచచ్చెదవని లక్ష్మణుండు వానిపై మొనసిన నాద్వంద్వయుద్ధంబు భీమంబై యడరె. మంత్రపూర్వకముగ దివ్యాస్త్రప్రయోగ నిపుణతయందు సములగు నావీరు లిద్దఱు పెద్దయుంబ్రొద్దు సమముగఁ బోరిరి. ఎట్టకేలకు నేలొకో నాయ

ణ్ములు వీనిం దాఁకి మొక్కపడి నేల వ్రాలుచున్నవని లక్ష్మ ణుఁడు విచారించుచో వాయుదేవుఁడు వచ్చి శత్రువుపై బ్రహ్మాస్త్రంబుఁ బ్రయోగింపుము. తక్కినయస్త్రంబులు వానిం దాఁకవు. అనియె. లక్ష్మణుఁ డంతనభిమంత్రించి బ్రహ్మాస్త్రంబును వైన నది యాకసంబున బుసకొట్టుచు నతికాయుంగని సె. అతికాయుఁడు దానిమరల్చి రెండుగఁ దుంపఁ బూనిన నయ్యది యనివారితమై మంటలెగయుచు వచ్చి వానికిరీటాలంకృతశిరంబుపై మొనసి ఛేదించిన వానిపనిముగిసె. దానింగని రాక్షసులు భయపీడితులై పలవించుచు లంకకుం బాఱ హరిమొఱలు రోదసి నిండె.

ఇంద్రజిత్తు రెండవయుద్ధము.

౨౧౧. ఇట్లయ్యు నింద్రుని జయించి యింద్రజిత్తను పేరు వడసిన మేఁటి మగం డొక్కండు మిగిలియుండెను. రావణుం డు దనవారందఱు నశించి యుండుటం జూచి చింతించు చుండ శూరుండగు వానికుమారుఁడు వచ్చి తండ్రీ! యిం ద్రజిత్తింకను బ్రాణములతో నుండఁగా. శోకింపకుము. అని యుత్సాహము పుట్టించి యుద్ధమునకు వెడలెను. రణ రంగమున నక్షతలతోడను బుష్పములతోడను అగ్నిని ముందుగ వ్రేల్చి రథంబును విల్లును అభిమంత్రించి యారా తి బలంబుపైఁ గవిసె. అందలి వీరవరుల వెదక మూర్కొ ని సుగ్రీవుని, నంగదుని మఱియుఁ బెక్కండ్రను మూర్ఛల

ములుగఁ జేసి నేలం గూలిచె. మఱియు నగోచరుఁడై నా నాదిక్కుల నమ్ములు పఱపి హనుమంతుఁడు జాంబవంతుఁడు నీలుఁడు లోనగు మేటిమగలఁ బడనేసె. అట్టియెడఁ జేయున దేమియును లేకుండుటచే శ్రీరాముఁడు తాలిమి వహించుచు లక్ష్మణునకిట్లనియె. ఈశత్రువు బ్రహ్మాస్త్రంబును బొందెె. తానదృశ్యుఁడై మనపైఁబడెడు. శరీరమును దాఁచిన వీని నెట్లు జయింపవచ్చు. తమ్ముఁడా, నామాటవిని సహించియుండుము. నేఁడితఁడు తనయమ్ముల నెల్లెడల నెఱపనిమ్ము. మనము మూర్ఛిల్లినట్లు నేలవ్రాలిన నీయసురారి యింటికి మగిడిచనును. అనియ భేద్యంబగుతాలిమి మిగుల రామచంద్రుఁడు పలికె. వారు యుద్ధము సేయక నేలపై వ్రాలిరి. అదిచూచి యింద్రజిత్తానందించుచు మందిరము చేరి తండ్రికి సువార్త నెఱింగించె.

౨౧౨. అట విభీషణ హనుమంతులు యుద్ధ భూమి యందుఁ బడియుండుజీవులలో సజీవులెవరో యని యరయుచు నేగి ఋక్షపుంగవుని జాంబవంతుని గనిరి. అతఁడు మూలియు బ్రదికియుండెె. బుద్ధిమంతుఁ డగుజాంబవంతుఁడు హనుమంతునకిట్లనియె. నీవు వాయువేగంబునంబోయి హిమవంతమునఁ గైలాసప్రాంతమున నోషధి పర్వతమును జూచి యందుండు [మృతసంజీవని, విశల్యకరణి, సావర్ణ్యకరణి, సంధానకరణి యను] నాలు గౌషధరాజములం దెమ్ము.

అని ప్రార్థించిన వాయు పథంబున వాయువేగంబున హను
మంతుఁడు పఱచి హిమగిరిని జేరి కైలాసంబుఁ గాంచి యా
పుణ్యక్షేత్రమందలి వినోదములఁ బరికించి యచ్చట దేదీప్య
మాన ప్రకాశంబునఁ దేజరిల్లుమందుల కొండఁగని యందు
జాంబవంతుఁడు చెప్పిననాలుగు మందులఁగానక కోపంబున
నాపర్వతంబును మూలమునుండి పెకలించి చండమారుత
ము చెట్లులఁ బాషాణముల రభసంబున నీడ్చుకొని పీచుచుఁ
బోవుచందంబున నాపర్వతంబును మోచికొని యాకసంబు
నవచ్చె. అట్లుమగిడి లంకను జేర నందలి యోషధులవాసన
దాఁకినంత మాత్రమున మర్కటసైన్యము తేటితెలిసెఁగా
యంబులు గలవారి గాయములు మానె. చచ్చిన వారు
బ్రదికి కూరుచుండిరి. ఇంద్రజిత్తుపనియంతయు వమ్మయ్యె.
హనుమంతుఁడు క్రమ్మఱ నాగిరిని గొనిపోయి యున్న
యెడనునిచి సంతుష్టుఁడై రాముని జేరవచ్చెను.

౨౧౩. నాఁటిరేయి సుగ్రీవుని బలంబు లంకపైఁ బడి
దాఁకినఁ గుంభనికుంభులనుకుంభకర్ణుని కుమారుల నిద్దఱం
బిలిచి ముట్టడించు మూఁకల వెడలఁగొట్టిరండని రావణుం
డంపెను. వారు వానరులతో సత్క్రూరముగఁ బోరిరి. అందు
సుగ్రీవుండునొచ్చియుఁగుంభునిం జంపె. నికుంభుఁడు హను
మంతునిచేఁజావ్రనందె. అంత ఖరునికొడుకు మకరాక్షుఁడు
తలంపడి కయ్యమొనరించి దండకారణ్యమునఁ దన తండ్రి

మఱిసినట్లు రామచంద్రుఁడు విడిచిన యొక్క బాణంబునన ప్రాణంబులు విడిచె. పిమ్మట రావణుఁడు మరల నింద్రజిత్తు నంపెను. అతం డగ్నిని ప్రేల్చి యదృశ్యుఁడై శత్రువుల కగపడక రణం బొనరించె. రామలక్ష్మణులు వానిని గానక వాని బాణములు వచ్చు దిక్కులు గుఱిగా నస్త్రల నేసిరి. ఇంద్రజిత్తు నానావిధమాయలఁ బన్నుచు మాయామయముగు సీతవంటి రూపము సృజించి దృశ్యుఁడై దాని కేశములం బట్టి తల దెగనేయఁబూనె. హనుమంతుఁడు కోపమునఁ దన్నుఁ దామఱచి వలదు వలదని వారించినను వినక పరిహాసించుచు నింద్రజిత్తు దాని శిరస్సు నఱికె. అక్కటా! సీత చచ్చెనని నమ్మి క్రోఁతులు పాఱిరి.

ఇంద్రజిత్తు లక్ష్మణునిచేఁ జచ్చుట.

౨౧౮. పాఱిన నిర్భరకోపంబున రేఁగి హనుమంతుఁడు వానరసేనను జేర్చి రాక్షసులపైఁబడి పోరెను. కొంతవడికిఁబోరి సీత చచ్చె. ఇఁకఁ బోరుట నిష్ప్రయోజనమనుచు యుద్ధము చాలించి రామునిఁ జేరి జానకి చావు నెఱింగించెను. ఆవార్తవిని రామచంద్రుఁడు మైమఱచి వేఱు తెగిన వృక్షంబట్లు నేలంగూలె. లక్ష్మణుఁడు రాము నోదార్చెంగాని రాముఁడూఱడిల్లకయుండ లక్ష్మణుం డిట్లనియె. రామా! ధర్మంబు నిరర్థకంబు. చూచితే నీయట్టి ని

ష్కళంకున కిట్టి యనర్థకంబులువచ్చె. నీధర్మంబె కాదేనికిక్కష్ట
ములుదెచ్చె. అని చెప్పుచుండ విభీషణుండువచ్చి సీతవార్త
ను విని ఇది నిక్కంబుగానేరదు. సీతను రావణుండు తెచ్చి
నది చంపుటకుఁగాదు. వాని యుద్దేశ్యము వేఱుగనున్నది.
ఇంద్రజిత్తు మాయలువన్ని యిదంతయుఁ జూపించె. అతం
డిప్పుడు హోమములు చేయఁబోయె. అదిముగిసిన నా
తఁడ జేయుఁడగు. ముగియకమున్న వానినిజంపవలయు.
అట్లు సలిపినచో వాఁడు మడియునట్లు వానికి శాపముగ
లదు. అనిన రాముఁడు తమ్మునితో నీవు హనుమంతునితో
జాంబవంతునితోఁ బోయి మాయామంత్ర కోవిదుండగు
వానింజంపిరమ్మని పంపెను. అంతఁ దనయన్న కోరికను
దీర్ప లక్ష్మణుండు సంతోషంబునఁ జనియె. ఆసైన్య మిం
ద్రజిత్తు చేయు హోమమును రక్షించుచున్న రాక్షసు
లపై రభసముగఁ గవిసి పైకొనిరి. అంత నింద్రజిత్తు నిరా
శ చేసికొని చేయునది లేక హోమమును ముగించక విడిచి
లేచి తన తలను మరణపాశంబునఁ దూర్చుకొనియె. అది
యెట్లన్న. లక్ష్మణుఁడు హనుమంతునిపై నెక్కి వానిం గలి
సిన ఘోరంబగు ద్వంద్వయుద్ధము వెలసె. ఇట్లు దీర్ఘకా
లము క్రూరముగఁ బోరియు నొక్కఁడేని వెనుదీయఁడయ్యె.
ఇంద్రజిత్తు తేరు తునకలయ్యె. వాఁడెక్కిన వేఱొండు తేరు
నట్లయయ్యె. ఒకండభిమంత్రించి యస్త్రములం బ్రయో

గింప మఱియొకఁడు వాని నుపసంహరించు. ఇట్లిరువురును బోరుచుండఁ దమదోర్బలంబును నస్త్రవిద్యాకుశలతయు సంపూర్ణముగ వినియోగించిరి. ఎట్టకేలకు లక్ష్మణుం డైంద్రాస్త్రమునుగొని రాముఁడు ధర్మాత్ముఁడేని సత్యసంధుఁడేని నీవు రావణకుమారునిజంపుమని ప్రయోగింప నది ఇంద్రజిత్తు శిరంబును ఖండించె. దేవతలజయించినవాఁడును బలవంతుఁడగు తనతండ్రికి రక్షకుఁడునునగువాఁడిట్లు మడిసె. ఇట్లు వానిశరీరము నేలంగూలియుండఁ గళంకముగనుండిన యాకాశము తేజోవంతమయ్యె. నిర్మలోదకంబులఁ బ్రవాహంబులుపాఱ భూలక్ష్మి చిఱునవ్వులనవ్వినట్లుండె. పుష్పవర్షముగురిసె. దేవతలెల్ల సంతసిల్లిరి. ఋక్షమర్కటసైన్యము లక్ష్మణునిచుట్టుముట్టిబొబ్బలుపెట్టి గర్జనలుచేసిరి. వీరుఁడగు దశరథకుమారుని బెలుచన పొగడిరి.

౨౧౫. అతికష్టమగు నావార్తవిని రావణుఁడు గుండెలుపగిలి పేరడలుపోఁక నిశ్చేష్టితుఁడై యంతలోన దెలిసిలేచి కేవలపావకసమ్మగురీతిని బగఁదీర్చెదనని దారుణనిశ్చయముచేసె. నాగాదిలిపట్టి వనచరుల వంచనచేయ మాయచే సీతరూపమునుగల్పించి దానినిజంపి సీతయే యనిచూపించె. ఆమంగళకార్యమును దథ్యంబుచేసెదఁ. క్షత్రియమిత్రుఁడగు రామునకు భర్తురాలగు సీతనుజం

పెద. అని ఖడ్గంబుఁగొని సీతనుజంపఁబూని యుద్ధతిం దో నశోకవనమునకుం బాఱె. అంత వానియమాత్యులలో నొకఁడు సుపార్శ్వుఁడనువాఁ డెంతయు సాహసించి దోషపూరితుఁడగు వాని కడ్డపడి నివారించుచు వలదు వలదు. ఈపాపిష్ఠి కార్యముసేసి నీకీర్తిని జెఱుచుకొనకుము. అనదయైన మానిసిని జంపకుము. దానినాథుని జంపుటొప్పదే. అంత మైథిలి నీదగును. అని వారించిన రావణుఁడు నిలిచి విన్నఁదనంబున మరలి యిల్లు చేరెను.

మూలబల యుద్ధము.

౨౧౬. ఇట్లు రావణుఁడు దుఃఖించుచుఁ గూరుచుండియుండ వాని సైన్యము సాహసంబును విడువక మరలఁ దరలిరి. రావణుఁడు వారికి నిట్లాజ్ఞాపించె. మీరు రాము నొక్కనినే మార్కొనుఁడు. వాఁడు మీచేఁజావఁడేని యెల్లి నేన నాశముచేసెద. అనిన వారట్లు చేయఁబూనిరి. వారు రాముని వెదుక నవసరము లేదయ్యె. ఎల్లెడలఁ దానయై రాముఁడేయగపడెను. సంగ్రామభూమిలో రాములు వేల కొలఁదిగనుండిరో యనఁదోఁచె. ఇందునందు నతిజవంబునఁ దిరుగుచుఁ గన్నుల నిలిపిచూడ నెందున్నదియుఁ దెలియనట్లును, ఒకసారి చూచువారికిఁ గనఁబడకయుండ మాయమైనట్లునుండె. లంకలోని రాక్షసస్త్రీలు భర్తలను సోదరులను బుత్త్రులను బోఁగొట్టుకొని యేడ్చుచు

రాక్షస నాశకారణమగు స్త్రీయొకతె పుట్టునని తాము తొల్లివిన్నమాటను స్మరించి యదియేసీతయని విలపించిరి. రోదన ధ్వనులతోఁ బురమెల్ల నిండియుండె.

౨౧౭. ఆయార్తనాదంబులు విని కినిసి రావణుఁడుతన బంధువులును నాయకులును జచ్చియున్నందునఁ గసిదీర్చువాఁడై రథమునకు గుఱ్ఱములఁ గట్టుఁడు. ఆయుధములు గొనితెండు. అనియాజ్ఞాపించి హతశేషులగు శూరులతో యుద్ధమునకు వెడలె. వెలువడుచో దుర్నిమిత్తంబులు దోఁచె. వాని కోపంబునకును, దేజస్తిమిరములకుఁ గలుగఁ బోవు పోరునకును నడలినట్లు భూమియంతయు వడఁకె. కడపటి పోరుకైకదా శ్రీరాములవతరించినది. అధర్మమునంతయుఁ జేర్చుకొని యేలు వానితోఁ బోర సమయము వచ్చె.

రావణుని రెండవ యుద్ధము.

౨౧౮. రావణుఁడు ఘోరంబుగఁ బైఁబడి యురవడించినం జూచి కోఁతులమూఁక విచ్చిపాఱె. అయినను సుగ్రీవుం డొక్కటికయ్యమున మహోదర విరూపాక్షులం జంపె. అంగదుఁడు మహాపార్శ్వుని నోడించె. రావణుండు పురము వెడలు తఱి వాని రథంబు నెక్కివచ్చిన మువ్వురు నాయకులు మడిసిరి. ఈనష్టముచేఁ గోపము హెచ్చి రావణుఁడు రాములతోఁ మాఱ్కొనినంత వారి ద్వంద్వ

యుద్ధముత్కటమయ్యెఁ. ఒక్కని నొక్కండు నొప్పింపనేరఁ డయ్యెఁ. ఒకనియమ్ముల వేఱొకండుపసంహరించె. వారస్త్రవిద్యయందును గౌశలమునందును సము లగుటం జేసి వారియస్త్రంబు లన్నియు మొక్కలై పడియె. అట్టియెడ లక్ష్మణుండు రావణుని సారథిపైఁ గవిసి వధించె. విభీషణుఁడు తేరిగుఱ్ఱములఁ గూల్చె. ఐనను ధైర్యము వదలక రావణుఁడు తమ్ముని మూర్కొన భూమిపైకి లంఘించిన లక్ష్మణుఁడు శూరుఁడై విభీషణునకడ్డము సొచ్చె. సొచ్చిన రావణుఁడు విభీషణునిపైఁ బ్రయోగించిన శూలంబు లక్ష్మణునిఁదాఁకె. ఆశూలంబు బుస కొట్టుచు నాకసంబున వచ్చుచుండ రాఘవుండు చూచి తమ్ముని గావ వానికి స్వస్తియగుఁ గాక యాశీః కీవించెఁగాని యది నిష్ఫలమయ్యెఁ. రాముఁడు ప్రేమచేఁ బన్నిన కవచంబును రాక్షసుని రోష దీప్తి భేదించె. శూలంబు లక్ష్మణుని

లక్ష్మణ మూర్ఛ.

దాఁకిన వాఁడు మూర్ఛిల్లి నేలంబడె. వాని వీక్షించియు నది విషాదమునకుఁ గాలంబు గాదని రాముఁడు రావణునిపై మొనసెం గాని యంతలోన నట లక్ష్మణుని వక్షంబున నాఁటిన శూలమును గోఁతులు పెఱుకఁజాలక యున్నం జూచి కయ్యంబు చాలించి తమ్ముని రక్షణార్థము

పోయెను. అంతఁ దన్ను రక్షించుకొనకుండిన రాముని శరీరమునుపై రావణుండు శరవృష్టిని గురిసె. క్షణకాల మున శూలము నూడఁదీసి రాముఁడు మగిడి శత్రుఘ్నను నతి రౌద్రంబుగఁ దాఁకిన రావణుండు వెఱగు పడి పాఱె. రాముఁ డంత లక్ష్మణుని కడ కరిగి వాఁడు చచ్చె నని యెంచి యార్తధ్వనుల విలపించె. ఇఁక నాప్రాణ మేల? లక్ష్మణుఁడు నొచ్చి రణరంగమునఁ బడియున్న వాఁడు. ఇఁక నాకు యుద్ధమేల? దేశదేశములందు భార్యలఁ బడయవచ్చు. దేశదేశముల మిత్రులఁ గనవచ్చు. కాని తమ్మునిఁ జూడనగు దేశము గానరాదు. హా, హా! తమ్ముఁడా, పురుషసింహుఁడా, బల్లిదుల మేటి మగండా, ఏలరా, నన్నొడఁబాసి పైలోకములఁ ద్రిమ్మరియెదవు? తమ్ముఁడా, నీకై విలపించు నాతో మాఱుమాటాడ వేల? లెమ్మా. ఏలయిట్లు పడియుండెదవు? కన్ను విచ్చి నన్నుఁ జూడుమా, అని పనరుచుండు సుషేణుఁడు లక్ష్మణునం దుఁ బ్రాణచిహ్నములంజూపి రామునోదార్చి హనుమంతు నంపి యొక్క మంత్రౌషధిని దెప్పించి నలిపి ముక్కునఁ బిండిన సౌమిత్రి తెప్పిరిల్లి లేచె. అంతరాముఁడు సంతోషించి తోఁబుట్టువును బ్రియంబున నక్కునం గ్రుచ్చిపట్టి యోశూరా! చచ్చియు నదృష్టవశంబున మరలఁ బుట్టి

తివి. నీవు లేకుండినఁ బ్రాణంబును జయమ్మును సీతయు నిరర్థకంబులని యేడ్చెఁ.

౨౧౯. లక్ష్మణుం డనవరతము రాముని యక్షేమంబును గోరువాఁడు గావున రావణుండు జయింపఁ బడకుండ రాముఁడు నాకుపచారము సేయుచుండెఁ దగునే యని యప్రియమంది రాక్షసుని నాశముచేసెద నన్నమాట జరపవేయని రాముని వేఁడెను.

రావణ వధ.

౨౨౦. రఘునందనుఁ డంతటఁ గ్రమ్మఱ రావణుని వెదకుచు నేగె. వాఁడును వేఱొండు తేరెక్కి వచ్చిన నింద్రుఁడు మాతలిసారథిగ నడుపు తనరథంబును దనకవచంబును విల్లును బాణములను శూలమునిచ్చె. ఇట్లు వారిరువురు సమానబలులై తమయరదంబులందుఁ గూడుచుండి పోరిరి. రావణుఁడు బాణములు వైచిన నవి యగ్నిమయసర్పములయిన వానిని జంపు గరుడరూపములు దాల్చిన బాణములఁ బ్రయోగించి రాముఁ డుపసంహరించెను. అట్లయ్యు రావణుఁడు రాముని పైఁబడి నొక్కిన దేవతలు తల్లడిల్లిరి. సముద్రము కల్లోలమందె. సూర్యునికాంతి మందమయ్యె. రావణుఁడు వజ్రతుల్యమగు శూలంబు వైవ నదిరాముని బాణంబులచేఁ జెడక మించి యగ్నిశలభంబుల దహించునట్లు వానిం దహించె. రాముఁ డంతఁ

గోపానల దీపితాంతరంగుఁడై యింద్రశక్తిం బ్రయోగిం
చి రావణుని శూలమును ఖండించి శరవర్షము గురిపించి
న దిగ్భ్రమచెంది రావణుఁడు పోర నేరక నిలిచె. వాఁడు
దుర్బలుఁడగుటఁ జూచి రాముఁడంత యుద్ధమును నిలిపె.
వానిసారథి తేరును రణరంగమునుండి తొలఁగించి కొని
పోయె. అంతలో రావణుఁడు తెలిసి లేచి యతి రోషం
బున వానిని దూఱుచు నోరీ! నేను యుద్ధముచేయు కో
రికచే దహింపఁ బడుచుండఁ బగవానియెదుట నన్నుఁ బి
ఱికివానిఁగఁ జేసితివి. రాముఁడెరుఁగకమున్న సమరభూమిఁ
జేరవేవేగ రథమును మరలించితోలుము. అని యాజ్ఞాపిం
చె. అట పోరుఁజూడవచ్చిన యగస్త్యమహర్షి రాముని
దరియవచ్చి యాదిత్యదేవతాకమగు నాదిత్య హృదయ
మహామంత్రమును జపింపుమని బోధించిన రాముఁడట్ల
చేయువాఁడై చిత్తము నేకాగ్రముగఁ జేసి తనశక్తినంత
యు వినియోగించి జపించె. తదనంతరము రామ రావణు
ల యరదంబులు రెండు నొండొంటిని నీలమేఘమును బో
లి తాఁకిన నాఘోషము మేఘ గర్జనం బయ్యె. శరాగ్ని
జాలంబులు మెఱుపుఁదీఁగెలయ్యె. గ్రద్దలు గుమిగూడె. న
క్కలఱచె. చండమారుతము వీచె. ఆకాశమున మబ్బు
గ్రమ్మె. వారొండొరులఁగలియు నితరులందఱు యుద్ధంబు
చాలించి కోఁతులును రాక్షసులును ఆమహాహవంబును

జూచుచుఁ గదలక నిలిచిరి. వారి యరదంబులు రెండును మండలవీథి గిఱిగిఱఁ దిరిగె. వారొండొరులఁ గడచిపోరఁ జూచిరి. శరములు సోనవానవలెఁ గురిసె. రాముని దివ్య శరంబున రావణుని శిరంబొక్కండు తునిఁగి పడినఁ దత్క్షణం బ వేఱొండు తలయచట మొలిచె. ఇట్లెన్నియో పర్యాయములు తలలు తెగఁ దలలు మొలుచు చుండె. అట్లయ్యు రావణుండు వెనుదీయక పోర నాభీమసంగ్రామమ్మొ డహోరాత్రములు విడువక చెల్లె. ఎట్టకేలకు రాముండు తనకుంగలయుత్తమోత్తమాస్త్రంబును గ్రహించె. ఆ యస్త్రంబును సర్వభూతసారమునుగొని బ్రహ్మసృజియించి యింద్రునకిచ్చె. అది బలంబున యమునింబోలియుండె. రాముండు దాని వైదికమంత్రముల నభిమంత్రించి ప్రయోగించిన నది రావణుని వక్షస్స్థలమధ్యమును దూఱివచ్చె. అంత నాయుధములు రావణుని చేతులనుండిజాఱె. వాఁడరదంబుపైఁ గూలి యందుండి నేలకుం దొరలె. తామసాధిపతి యిట్లు తనువు దొరఁగె. రాముఁడవతరించిన పని ముగిసె. అప్పుడు విభీషణుఁడు వేఁడిన రాముఁడు సాభిప్రాయములగు వచనముల నిట్లనియె. మావైరంబు మరణంబున ముగిసె. మా పనితీరె. నీకుంబోలె నాకును రావణుఁడు ప్రియుఁడు. వాని కుత్తరక్రియలఁ గావింపుమనియె.

విభీషణ పట్టాభిషేకము.

౨౨౧. ఉత్తరక్రియలు చెల్లినంత రామచంద్రుఁడు విభీషణుని లంకాధిపత్యమునకు నభిషేకించి యాంజనే యునిం బిలిచి నీవేగి సీతసరసిరమ్మనియె. ఆపరమభక్తున కిది కాదేసంతోష సమయము. తొల్లియాదేవి పెనుసంకట ములఁ జిక్కియుండ నాదేవి సాన్నిధ్యమునకుఁ బోయియుం డె. ఇప్పుడు ఆనందంబున సాన్నిధ్యమునొంది జయవార్తను దెలిపి దేవి, రావణుండు చచ్చె. ఇఁకనిక్షేమము నిరపాయ మన్యోన్యసిన సంతోషమున మేనుమఱచి సీత ప్రత్యుత్తరం బీయకుండియు నంతన తెలిసి స్నిగ్ధములగు మృదువచనంబు లవాని సంభావించి కొనియాడె. అంత హనుమంతుఁడు దేవి, నిన్ను బాధలు పెట్టిన రాక్షస స్త్రీలఁ జంపనా నతీయవే యనిన సీతమెల్లన వాని వారించి వీరు కేవల భ టులు. రాజాజ్ఞకులోఁబడి నడిచిరి. అది యట్లుండఁ గష్టము లన్నియు మనము చేసికొన్న దాననే వచ్చును. మనల్ఁ గష్ట పెట్టు వారు నిమిత్తమాత్రులై వచ్చుచున్నారు. మ నము వారియెడఁ గారుణ్యముచూపుట ధర్మము. పగదీర్చు కొనరాదు. అని భక్తప్రియుఁడగు భర్తనుజూడవలఁతు నని హనుమంతుని రామచంద్రుని కడ కనిపిన నతండరిగి సీత పలుకుల రాఘవున కెఱిఁగించెను.

౨౨౨. శ్రీరాముఁ డించుక సేపూరకుండి ధ్యానించి నిట్టూరుపు నిగుడించుచు సీతను రాజకీయాలంకారసంయుతను గాఁ జేసి తోడుకొనిరమ్మని విభీషణు నియమించిన హర్షంబున రాక్షస రాజుచని రామసందేశమునుసీత కెఱింగించెను. సీతయువిని రాక్షసాధిపా! నేను స్నానమైనను లేకయే నాభర్తను జూడఁ గోరెదననిననతండుమందస్వరంబున నీభర్త రాముని యాజ్ఞానుసారము గావించుట లెస్సయనియె. సీతయు నట్లయగుంగాక యని వినయంబునఁ బలికి స్నానమొనరించి దివ్యాంబరాభరణములఁ దాల్చి రాజకీయాలంకారములఁ జేసికొని శిబిక నెక్కిన నాదేవిని భర్తను జేరఁ దోడి తెచ్చిరి. అట రామచంద్రుఁడు సమాధినిష్ఠుఁ డై యుండి కన్నులు విచ్చిచూచి విభీషణా సీతను చేరువకుఁ గొనిరమ్మనియె. అట్టియెడఁ జుట్టుముట్టి గుంపులుగఁ జూడవచ్చిన జనుల విభీషణుండు తొలఁగఁ ద్రోచిన రాముఁడు వానిని వారించి వారలనుండనిమ్ము. వా రెల్లరు నావారెకదా. వైదేహిని శిబిక నుండి దిగి రమ్మనుము. మేము కలియుట నెల్లరుఁ జూడవలయు నని నియమించెను.

౨౨౩. రాముని గంభీర వాక్యముల తాత్పర్య మెఱిఁగి లక్ష్మణసుగ్రీవహనుమంతు లిది చిరకాల మెడఁబాసిన భార్యాభర్తలు కౌతుకంబునఁ గలియుటయే గాదని యుల్లములఁ దల్లడిల్లిరి. విభీషణుఁడు కొనిరాఁ బాదచా

రిణియై సీత రాముని డాసె. ఆదేవి దివ్యాంబరములం గట్టుటం జేసి వాడిన మోమును గృశించిన దేహమును జక్కఁగ వెల్లడి యయ్యెను. ప్రేమహర్షములచే సౌమ్య వదనంబు తేజరిల్లె. నిజమనః కమలంబునకు సూర్యుఁడగు నమ్మహానుభావుని జూడఁ దమకమున నాఁకొన్న భంగిఁ గన్నులు రామునంద నిలుకడఁ నిలిచియుండె. అంత రాముఁ డల్లన విశదముగ నిట్లనియె. శాంతాత్మురాలా! రణమున శత్రువులఁజంపి నీవగవాని జయించితిని. ఒక్క పెట్టునఁ నాయవమానమును నాశత్రువును నాశనము చేసితి. అని సంగ్రహముగఁ దాఁ జేసినపనిం దెలిపె. సీత చింతాక్రాంతయై మృదునయనములఁ గన్నీరు దొరుగఁ దనపతిని ఱెప్ప వేయక చూచుచు మనంబున నివి యొక్కడియుపచారములు? భార్యకు స్వాగతవచనంబు లిట్టి వియగునే, యని తలంచెను. తన ప్రియకాంత యాగు సీత సమీపించుచుండఁ జూచి గాఢముగ యోచించి "తులువయగు రావణుని యింట నొక్క సంవత్సరంబు సీత యుండె. అదియనిద్యచరిత్రయనినిరూపించకమున్న దాని యందలి గాఢప్రేమకు లోఁబడి దానిని గ్రహించిన నన్ను రాజునుగాఁ బాటించు ప్రజలకుఁ జెడ్డత్రోవను జూపినవాఁ డనగుదు. నాకామమును ప్రధానము చేసి ప్రజలమేలు ను సత్ప్రవర్తనమును రక్షించుటను విడనాడినట్లగును."

అని యెలుంగి గాఢమగు తనయాశ నడంచుకొని సీతతోఁ గఠిన వాక్యముల నిబ్బరమున నిట్లనియె.

228. "రావణుఁడు చేసిన యపరాధమును దండించితిని. నీకై శ్రమపడితిని. యుద్ధము చేసితిని. నీవు చిరకాలము పరగృహమున వసించితివి. రావణుఁడు తొడలపై నిన్నెక్కించుకొనియె. మదనాతురదృష్టితో నిన్ను నతఁడు చూచెను. నీయిచ్చ మెయి నరుగుము. నీకిష్ట మగు చోట వసింపుము." అని

229. తననిష్కళంక చారిత్రమును బ్రాణేశ్వరునికై తాఁబడిన పాటులన్నియుఁ, జిరకాలము తాననుభవించిన వేదనలును, దననిశ్చల పాతివ్రత్యమును నెఱుంగు సీత దీనికేమననేర్చు? ఆఁపుదిగాన కొంత సేపు కన్నీరు విడిచి యేడ్చె. పిదప నిల్లి కాన్పున వేవేగ ధైర్యంబుఁ బూని యిట్లనియె. "ప్రాణనాథా! ప్రాకృతపురుషుఁడు ప్రాకృతాంగనలఁ బలుకుచందమున నీవుంబోలని కఠినవాక్యము లేల పలికెదవు? నేను నీవు తలంచు నట్టి దానను గాను. నన్ను నమ్ముము. నాశీలముసాక్షిగా సత్యమాడెద. నాథా! నా దేహంబు నొరుండంటఁగాని నేను బరవశనై యుంటిని. నేనొక్కటియుం జేయను. నాహృదయము నాయధీనము. అది నీయందవర్తించును. నా శరీరమునకో నేనేమిచేయుదును? అది పరాధీనమయ్యె. నా యధీనమున లేకయుం

డె. పెద్దకాలంబు మనము కూడియుంటిమి. నీవు నన్నెఱుంగ నోపవేని నిశ్చయముగ నే నెప్పటికిని జెడినదాన నగుదు. ఇక్కడికి రాకమున్న త్యజింప రాదే. అట్లయిన నీ ప్రాణమున కపాయము గలుగకుండు. నీ మిత్రులకును భారంబు లేకయుండు. హనుమంతునితో నిట్లు చెప్పియున్న నే నప్పుడ ప్రాణంబుల విడువనే. సర్వజనుల శీలము లెఱుంగు నీవు నాశీలము నేల గమనింపవు? అని పలికి లక్ష్మణుని దెసఁ దిరిగి దృఢంబుగఁ దడఁబడక యిట్లనియె. సౌమిత్రీ! నా కొక్క చితిం బేర్చుము. అదియే యీ విపత్తునకు మందు. నిష్కారణముగ నిందుకు లోఁ బడి జీవింప నిచ్ఛయించను.

సీత యగ్నిలోఁ బ్రవేశించుట.

౨౨౬. అనిన సందియమ్ముతో లక్ష్మణుండు రామునిం గని రాముసైఁగవలన భావ మెఱింగి చితిం బేర్చె. ఎల్లరు రాముం జూడను, వారితోఁ బలుక నోడిరి. రాముఁడు యమునివలె నిలిచి మాటాడకయుండె. అంత సీత రాము ననుజ్ఞనుగోన మాటాడక యతనికి వలగొని వచ్చి కావు మని యడుగక కరుణింపుమని సంజ్ఞలనైనఁ జూపక యగ్నిం జేరి పావకా! లోకసాక్షీ, నాహృదయము రాముని నెప్పు డెడఁబాయదు గాన నన్నుఁ గావుము. లోకసాక్షీ, శుద్ధచారిత్రను, నన్ను రాముఁడు నీచురాలిని

గఁ దలంచుఁ గాన నన్నెల్లభంగులఁ గావుము. అనిప్రార్థించి వినయంబును, అతుల గాంభీర్యంబును బ్రకాశింప దీపించుజ్వాలలలోఁ బ్రవేశించెను. మంటలు సుడివడి యావరించిన నాదేవి బంగారమ్మును బోలి తేజరిల్లె. అంతలోన నాజ్వాలలకాంతిచే నాదేవి మఱుఁగుపడి యగోచరయయ్యె. ఎల్లరు హా హా నినాదంబు లొనరించిరి. అగ్నిజిహ్వాలు విజయంబు నొందెనో యన మించి ప్రజ్వలించె.

బ్రహ్మాదులను రాముఁడు చూచుట.

౨౨౭. అంత రాముఁడు మరల సమాధిం గూరుచుండె. అపుడు బ్రహ్మయు శివుఁడు, వరుణుఁడు, యముఁడును గనఁబడిరి. దేవగణంబున విష్ణువేల లేఁడని చూచుచున్న రామునకు నిట్లనిరి. ఓ యీశ్వరా, దేవోత్తమా, నీ వేల నిన్నెఱుంగవు. నీవు సర్వలోకరక్షకుఁడవు. జ్ఞానవరేణ్యుఁడవు. అగ్నిఁ బ్రవేశించిన సీత నేల రక్షింపవు. ప్రాకృతుండవుపోలె వైదేహి నేల యుపేక్షించెదవు. అనిన రాఘవుఁ డిట్లనియె. నేను మానవుఁడ నని యెఱుంగుదు. దశరథ సుతుఁడగు రాముఁడ. నేనెవ్వఁడను. ఎందుండి వచ్చితిని. పితామహా వినిపింపవే. అనిన బ్రహ్మయిట్లనియె. నీవు నారాయణుఁడవు. చక్రగదాధరుఁడవు. పురుషోత్తముఁడవు. విష్ణువు. ఋషుల కాశ్రయుండవు. లోకంబుల కాధారంబవు. సీత లక్ష్మి. రావణుని జంప మ

నుష్యదేహము ధరించితివి. నీవనియయ్యె. సంతోషము న దివంబునకు మగిడిరమ్ము.

౨౨౮. అని బ్రహ్మపలికిన నగ్నిదేవుఁడు జ్వాలల లోనుండి యావిర్భవించె. సీత యా దేవుని యంకతల మునఁ దేజరిల్లె. అగ్ని శాఖలు రాజసింహాసనము నఁ గ్రాలు తోరణము వలె తన ప్రభువుఁ జుట్టి గ్రాలె. అట్లు తోఁచి యగ్నిదేవుఁ డిట్లనియె. రామా, యిదె నీ వైదేహి. ఏ పాపం బీదేవిం బొరయదు. రాక్షస సంఘము చుట్టుముట్టి గాచియుండియు నెప్పుడు నీయందె యీ దేవి మనస్సు నిలిచి భక్తితో నుండె. ఈదేవి నిర్మలచిత్త. పాపము దీనిం బొరయదు. కావున మైథిలిని మరలఁ గైకొనుము.

౨౨౯. అనిన రాముఁడు మరల ధ్యానము చేసి యిట్లనియె. ఈ శుభాంగి దీర్ఘకాలము రావణుని యంతఃపురంబున నుండెఁ గావున నెల్లరుఁ జూడ నిట్లు పునీతఁ జేయవలసె. ఇట్లు సేయక జనక తనయను నేను గ్రహించి యుంటినేని దశరథ సుతుఁడగు రాముఁడు కామ వశుఁ డనియు ధర్మమును దెలియఁ డనియు లోకులందురు. జనకాత్మజ భక్తితో నాయందు మనస్సు నిలుపునది య నియు నితరులఁ దలంపనిదియనియును బూర్ణముగ నే నె ఱుంగుదు. సముద్రము చెలియలికట్టను గడువనేరనట్టులు

నిజ పాతివ్రత్యముచే రక్షింపఁబడును. సీతను రావణుండం టనేరఁడు. ప్రజ్వలించు నగ్నిశిఖంబోలి డాయరాని మైథిలిని జెనక నేరఁడు. రావణు నంతఃపురమున నుండియు నా దేవి మనస్సు చలించనేరదు. సీత మఱియొకరిది గాదు. ప్రభ భాస్కరుని దగునట్లు సీత నాది. ముజ్జగంబుల యెదుట సీత పునీతయయ్యె. కావున నా దేవిని నేను త్యజింప నేరను. ధర్మనంతుఁడు కీర్తిని విడనాడునే. అని సీతను జేకొనియె. ఇట్లు మరల సీతారాములొండొరులఁ గూడిరి.

అని యెఱింగించి తదనంతర కథాకర్ణన కుతూహాలులైన మాణవకుల కనివసంతమాంబ యిట్లనియె.

అష్టమాధ్యాయము.

230. శ్రీరాముని దేవతలు వీడుకొనుచో మహేశ్వరుఁడు శ్రీరామా ఈసమయమున నీసంతోషమును మాతోఁగూడ ననుభవింప వచ్చియుండు మీతండ్రి దశరథుని దర్శనము సేయు మనుటయు రాముఁ డట్లు చేసె. దశరథుఁడు రామునిఁ గౌఁగిలించుకొని తండ్రీ నీవియోగము వలన స్వర్గము నాకు సుఖంబిఁ జాలకున్నది. అని వెండియు నీవనవాసకాలము గడిచె. నీమాట చెల్లె. రాజ్యప్ర

తృప్తితుఁడవై తమ్ములతో దీర్ఘాయువు కమ్ము. అని దీవించిన రాముఁడు తండ్రీ నాఁడు కోపంబునఁ గైకను, ఆమె కొడుకుతోడఁ ద్యజించితివి. ఆశాపమును మరల్పుము. అనిన దశరథుఁడు అట్లగుం గాక యని లక్ష్మణునిం జూచి నీవు భక్తితో సీతారాముల శుశ్రూషఁ గావించితివి. అని యాశీర్వదించి సీతంగని యిట్లనియె. వైదేహీ, రాముఁడు నన్నుఁ ద్యజించె నని వానియెడ నలుగుట నీకొప్పదు. నీహితంబును గోరి నీకు శుద్ధిగావింప నిట్లొనరించె. బిడ్డా, నీసుశీలమును స్థిరపఱుప నీవు చేసిన యీకార్యము దుస్సాధ్యము. నీవు చేసిన యీమహాకార్యము స్త్రీవర్గమున కంతకును గీర్తికర మైనది. అని దశరథుఁడుచనియె.

౨౩౧. అంత నింద్రుఁడు రామునిం జూచి వరంబడుగుము. నీమనస్సునఁ గోరునది యిచ్చెద ననవుడు రాముఁడు దేవేంద్రా! నాకై యుద్ధము చేసి చచ్చిన క్రోఁతులకు భల్లూకములకు మరలఁ బ్రాణమీయవే. వీరు సంచరించు స్థలములం దెల్ల ఫలంబులును మూలములును బుష్పములును విమలజలమును నిండియుండుఁ గాక. అని ప్రార్థించిన నింద్రుఁ డట్ల యగుంగాక యనియె. అంతఁ గ్రోఁతులు నెలుంగులును గాయంబులుమాని లేచె. సురలు రాముని నయోధ్యకుం జని రాజ్యాభిషిక్తుఁడవు కమ్మని పనిచి దివంబున కరిగిరి.

౨౩౨. మఱునాఁడు శ్రీరామచంద్రుఁడు అయోధ్యకుం బయనమయ్యె. విభీషణునిం బిలిచి యుద్ధమున విక్రమంబునఁ బోరిన సైన్యమునకు బహుమతు లొసంగ నియమించి పుష్పకంబును రప్పించె. ఆదివ్య విమానము రావణుఁడు తనసహోదరుఁడగు కుబేరునొద్దనుండి తెచ్చె. అది స్వర్ణమయము. రత్నఖచితము. మధురస్వనఘంటాజాలములతో రాజిల్లునది. పై యంతస్తును గ్రింది యిల్లును వేదికలపై గృహములును గలిగి పర్వతముం బోలె గొప్పదై యొప్పు. కామగమనముగల యీ దివ్య విమానమున రాముఁడు సీతాలక్ష్మణులు నెక్కిరి. విభీషణ సుగ్రీవులును వారి పరివారమును వెంట రాఁగోరి వారు నెక్కిరి. ఇట్లు వాయు మార్గమునఁ బోవుచో రాముఁడు సీతను చూడుము. యుద్ధభూమియిది. ఇది సైనికులు నేను సముద్రము దాఁటి విడిసిన రేవు. ఇది కిష్కింధ. సుగ్రీవుని రాజధాని. అని చూపుచుఁ జనియె. సీతకోరికపై కిష్కింధయందు విమానమును నిలిపి వానరశ్రేష్ఠుల భార్యలంగొని మరలఁ బ్రయాణమైరి. అటుపోవుచో సీతను వెదకునపుడును, వనవాసకాలమందును విశేషకార్యములు జరగిన స్థలములను రామచంద్రుఁడు సీతకుఁ జూపుచుఁ బోయెను. ఇట్లు చని, లంకనుండి వెలువడిన యేనవదివసం

బున నయోధ్యను బొడగని విమానమును నిలిపి మునీం
ద్రు నాశ్రమంబు విడిసిరి.

౨౩౩. భారద్వాజుని వలన నంతయుఁ గుశలం బని
తెలిసి రాముఁడు హనుమంతునిబిలిచి నీవేగి నారాక గు
హునకును భరతునకుఁ దెలుపుము. భరతుఁ డీవార్తనువిని
మోదమందునో ఖేదమందునో దీనిని జక్కఁగ నరయుము.
చిరకాలము రాజ్య మనుభవించెఁగాన వానిమనస్సు మా
ఱియుండ నగు. భరతునకుఁ బ్రియంబేని రాజ్యము వాని
యంద నిలుపందగు. అని పనిచినఁ బవనతయుఁడతిత్వరి
తగతిం జని యాశుభవార్త గుహున కెఱింగించిన గు
హుఁడు హృదయమున నానందమందె. అంత మారుతి
భరతుని జేర నేగె. అయోధ్యాపురంబునకు వెలిగఁ గ్రో
సెడుదూరమున నాశ్రమమున నున్నవాని, వాడి వరుసై
మునివృత్తినిదాల్చినవానిని, నన్నకు గుఱుతుగనుండు పాదు
కల నెప్పుడు తనముం దునుచుకొని యుండువాని సనూ
త్యసైనికులతోఁ గూడియుండి లోకుల నెల్ల రక్షించు
వాని భరతునిజూచి హనుమంతుఁడు నమస్కరించి తటా
లునఁ దనవార్త నెఱింగించెను. భరతుఁడు చిరకాలోపవా
సముచే దుర్బలుఁడై యుండెఁ గాన నావార్తను విని హర్ష
మున మూర్ఛిల్లిపడియె. అంతన తెలిసి యిందువచ్చిన నీవు
దేవుఁడవో, మానవుఁడవో యనుచు హర్షమున నన్నవృ

త్తాంతములఁ బరిపరివేఁడి తనయన్న నెప్పుడుచూతునో యని పైఁబైఁ గోర్కెలనెఱపె. హనుమంతుఁడు జరగిన వృత్తాంతమును దెలుప భరతుఁడాకథామృతమును గ్రోలిగ్రోలి రాముఁడతిసమీపమున నున్నవాఁడనియు రేపు వానిఁ జూడనగుననియు విన్నంతనె హా, చిరకాలము నకు నాకోరిక యీడేరెనని యత్యంత సంతోషముగ నఱచె.

భరతుఁడు రాముని జూడఁ బయనమగుట.

౨౩౭. అంత రాజురాకకు సిద్ధము చేయ నియమించి భరతుఁడు భరద్వాజాశ్రమమునకుఁ బయనమయ్యె. అప్పు డయోధ్యయం దెల్ల హర్షంబుచేఁ గలకలము పుట్టె. వేలకొలఁది దండుచేరి భరతుని వెంటవచ్చె. కౌసల్యా సుమిత్రలును దక్కుఁగల దశరథుని భార్యలు నయోధ్య నుండి వచ్చిరి. భరతుఁడు పాదుకలవెంటఁ గొని నడిచె. వారు చని యాకాశంబునఁ బుష్పకంబును గనిరి. కనిన నదె శ్రీరాముఁడదె శ్రీరాముఁడని ఘోషలుపుట్టె. పెక్కేండ్లు లెడ పడియున్న యన్నదమ్ము లొండొరులఁ జూచి యానందించిరి. భరతుఁడు రాముని పాదములకు మ్రొక్కిన లేవనెత్తి రాముఁడు భరతు నక్కునఁ జేర్చి కౌఁగిలించి పరస్పర కుశలం బడిగిరి. అంతట నలుగురన్నదమ్ములు సుగ్రీవు నతి ప్రియంబున గార

పించి నీవు మాకై దవవాఁడ వని చెప్పెనిది. రాముఁడు కౌసల్యాదేవి పాదంబులకు మ్రొక్కి సుమిత్రా కైకల నట్లు మన్నించె. అంత భరతుఁడు పాదుకంబుల రామ పాదములకుఁ దొడిగి యిట్లనియె. నీవు నా స్వాధీనముం దుంచిన నీరాజ్యము మరల గ్రహింపుము. ఇదె యిచ్చితి. నీవు మరలి యయోధ్యకు వచ్చి రాజగుట నేను నేఁడు చూచుటం జేసి నాజన్మము కృతార్థమయ్యె. నామనోరథము నెఱవేఱె. నీకోశకోష్ఠాగార పురబలంబు లరయుము. నీయనుగ్రహముచే దీని నంతయుఁ బదంతలు గాఁ జేసితిని. అని భరతుఁడు తనమీఁది భారమును దీర్చుకొనె. రాజ్యమును విడుచుచో రాజ్యమును బొందిన వారలకంటె నెక్కుడుగ సంతోషించెను.

శ్రీరామపట్టాభిషేకము.

౨౩౫. వెనువెంట నమ్మహోత్సవము మోదంబునఁ గదలి యయోధ్యం జేరఁ జనియె. రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు రాజవైభవంబుల రాజిల్లిరి. సీతయు వానర శ్రేష్ఠుల భార్యలును రత్నభూషణముల శోభిల్లిరి. ఎల్లరకు నెక్కుడై రాముఁడు లావణ్యమునఁ బ్రాలె. వానిం జూచి యెల్లరు హృదయోత్సాహ మందిరి. ఇట్లు మహోత్సాహమున నగరమును బ్రవేశించిరి. తొల్లి పదునాలుగేఁ

ములనాఁడు నగరమునుండి రామునితో వెలువడిన పౌరశ్రేష్ఠు లనేకులు నేఁడు రామునితోఁ బురప్రవేశము చేసిరి. ఆదుఃఖ నిర్గమనం బెక్కడ? ఈసుభాగమనం బెక్కడ? అట్లు మహావైభవంబునఁ బురముఁ జేరిన మఱునాఁడు వసిష్ఠుఁడు రత్నమయసింహాసనమున సీతారాములఁ గూర్చుండఁజేసి రాముని రాజుగ నభిషేకించి వంశానుగతమగు రత్నఖచిత కిరీటమును రామచంద్రుని శిరంబున నమర్చెను. దశరథ కుమారుఁడగు రాముఁడు తన రాజ్యమును బొంది యయోధ్యారాజుగ నభిషేకింపఁ బడెనని సురలు పుష్పమాలిక లంపిరి. గంధర్వులు పాడిరి. అప్సరసలాడిరి. పుడమి పంటలనిండియుండె. ఎల్లరు సంతసించిరి.

౨౩౬. ఆయభిషేక మహోత్సవమున రాముఁడు నిజ సుందరికి నతులాభరణములనిచ్చె. అందు దివ్య ముక్తాహార మొక్కటి. సీత యాముక్తాహారమును మెడనుండి తీసి భావగర్భితముగ మగనిని వానరులంజూచె. రాముఁడు చిఱునవ్వునవ్వుచు భామినీ. సౌభాగ్యవతీ. ఎవ్వనికో సంగ ముదమయ్యెనో వానికీ ముత్తెములదండ నిమ్మనియె. సీత యంత హనుమంతుని దెసఁ దనచేయి సొంపుగఁ జాఁచి నేనొంటరినుండి దుఃఖించుచుండ శ్రద్ధతో నాకడకు వీఁడు వచ్చెనని వానికా యమూల్యహారము నిచ్చె.

౨౩౭. అంత రాముఁడు లక్ష్మణుని యువరాజుగ నుండి తనతోఁగూడి రాజుగఁ గూర్చుండు మనిన వాఁడొల్లక నేను నీతోఁ గూడి రాజునై యేల నాకుం బ్రియంబుగాదు. నీకుఁ గేవల పరిచరుఁడనై యుండుటయే నాకుఁ బ్రియంబనియె. అంత భరతుని యౌవరాజ్యంబున కభిషేకించిరి. రాముఁడు పదునొకండు వేలేండ్లు రాజ్య మేలెం గావున.

౨౩౮. క. ఎలమియుఁ గలిమియు నెల్లెడ
నెలకొనె; జనమానసముల నెమ్మదనరె; భూ
తలమునఁ బతిసుతశోకా
ర్తులు లేరఁట ముదిమినిండ బ్రదుకుట జనముల్.

క. కఱవును జ్వరమును వానల
కొఱఁతయు హత్యలును నాఁచి కోలులులే వె
త్తెఱఁగున వర్షాతపములు
తఱి తప్పక చెల్లుఁ జెల్లుఁ దద్దయుఁ బంటల్.

క. లేమియు లేపటి వగయు వి
రామముఁ బొరయనిభయంబుఁ గ్రమ్మెడు నెగులున్
దా మొఱఁగక లోకులు స్వ
ర్గామోదమున మన భూమి యానందించెన్.

౨౩౯. ప్రాచీన గ్రంథానుసరణిగ నీయుద్ధకాండాంతమున గ్రంథము పఠించు వారికిం గలుగు ఫలస్తుతి యుండుటం జేసి పూర్వమున వాల్మీకిమహర్షి చేసిన రామాయణ మీకాండముతో ముగిసెనని యనేకుల మతము.

యుద్ధకాండము సంపూర్ణము.

శ్రీ. శ్రీ. శ్రీ.

ఉత్తర కాండము.

౨౮౦. వారుత్తరకాండము ప్రసిద్ధమగు వాల్మీకికృత రామాయణమునందలిది కాదనియెంచెదరు. దానియందలి విషయములనుబట్టి కొందఱిట్లనుకొనియుండవచ్చును. అనింద్రితులును శ్రేయాస్పదులును నగు సీతాలక్ష్మణులకుఁ దుదకువచ్చినగతులు బాహ్యదృష్టికి దుఃఖకరములుగఁదోఁచవచ్చును. ఇట్లయ్యు నుత్తరకాండము మనకుఁ దెలియఁజేయఁదగిన విషయములతో నిండియున్నది. పూర్వకథయందలి కార్యగతుల కుత్తరకాండమునఁ గారణంబులు తెలియుచున్నవి. ఇందు గహనమగు కర్మగతి పోవుమార్గము నిదర్శనముగఁ జూపఁబడియున్నది. కర్మముగాదే సర్వలోకాధారమగు భగవత్సంకల్పమును మనకు వ్యక్తముచేయుచున్నది. ఈయనాదియగు కర్మమంతట వ్యాపించియున్నది. దానినుండి యుత్తమోత్తముఁడగు నీశ్వరుఁడు మొదలధమాధమమగు కీటము పర్యంతము నెయ్యదియును దప్పించుకొనఁజాలదు.

౨౮౧. ఈకర్మ మెల్లెడలఁ జెల్లునదియను ముఖ్యాంశ మీయుత్తరకాండమునందు బోధింపఁబడియున్నది.

దానికి లోఁబడనిది బ్రహ్మాండమున నేదియులేదు. ఈగ్రంథమువలన దేవతలు మానవులు రాక్షసులు నసురులు నెల్లఁ బొక్కరీతిగ దానికి లోఁబడుట తెల్లమగును. దానికి లోఁబడకుండు టెట్లగును? జగన్నిర్మాణ వ్యాపార మహాప్రవాహమం దొకకల్పము వెంట మఱియొకకల్పమువచ్చి బ్రహ్మాండమును లోకములును బుట్టి పెరిగి లయించుచుండ నెచటఁజూచిన నీకర్మగతి వెల్లడియగుచుండు. ఎల్లరును దాని వశవర్తులై మెలఁగుచున్నారు. దానినెవ్వరును దప్పించుకొననోపరు. దానిని గెలువ నెవ్వరికిని శక్యముగాదు. మఱికొన్ని యంశములతోఁడ నీయంశమును బోధింప విష్ణువు రాముఁడగును. బ్రహ్మాండమునకంత దాఁకి విష్ణువుతో నెడఁబాయకయుండు లక్ష్మీదేవి సీతగను బ్రాకృతులై యీలోకమునకువచ్చి మనుష్యులవలె వర్తించిరి. వారి సంకల్పమే కర్మరూపముగఁ బరిగణింపఁబడియున్నదిగాదే. వారు కర్మస్వరూపులే గావున నందఱిలో వారే దానిని బాగుగ ననువర్తించుచుందురు. ఇట్లుండ దుర్గుణబీజములనునాఁటి యుగములకొలఁది వృద్ధినొందించుటకంటె నాబీజములు క్షిప్రముగ నశించునట్లు మానవులకు రాఁదగిన బాధల నన్నింటిని రానిచ్చి కర్మమంతయు ననుభవించి దానిని బూర్ణముగఁ దుదముట్టింప నట్టి మహానీయులుగాక మఱియెవరు సమర్థులగుదురు?

రామున కగస్త్యుఁడు రావణవృత్తాంతమును జెప్పుట.

౨౭౨. ఉత్తరరామాయణకథ యెట్టిదనిన వినుండు. శ్రీరాముఁ డయోధ్యాపురిలో రాజ్యపరిపాలనముఁ జేయుచుండ నగస్త్యాదిమునిసత్తము లనేకులువచ్చి రామా, రావణుని జయించితివి. అంతబలశాలియగుతండ్రినిమించిన యింద్రజిత్తును గెలుచుట దానికంటె నెక్కుడు. అని రామునితో సంతసంబునఁ బలికిరి. అంత రాముఁడు రావణునిశక్తులకుఁ గారణంబడిగిన నగస్త్యుం డిట్లనియె. తొల్లి ప్రజాపతిసుతుండగు పులస్త్యుండు తపస్సుచేయుచో నప్సరసలును నరకన్యకలును నచట నర్తనాది క్రీడల సలుపుటం జేసి వానితపస్సునకు విఘ్నంబగుచుండ నేనుండుస్థలమున కతిసమీపమునకువచ్చిన కన్య వేఁకటియగును గాకయని శాసించెను. దాని నెఱుంగని యొకకన్య ముని పెట్టియున్న మేర మీఱివచ్చినంత దాని నెఱింగి దాని తండ్రి పులస్త్యునిం జేరి తనకూఁతు భార్యగాగ్రహింపుమని ప్రార్థించెను. మునీశ్వరుండియ్యకొని దానిం బెండ్లియయ్యె. అదియుఁ దపస్సుచేయుచున్న పతికి వినయమున శుశ్రూషలుచేయుచుండి మునియనుగ్రహంబున నుత్తముఁడగు పుత్త్రునిగనియె. అతఁడు విశ్రవసువను నామంబునొంది యధ్యయనపరుండును దపోనిరతుఁడయ్యెను. వానికి భర

ద్వాజముని తనయవలనఁ గుమారుండుపుట్టి వైశ్రవణుఁ డనంబరఁగి మహాతపస్వియయ్యె. బ్రహ్మ వానికి వరంబిచ్చెద నడుగుమనిన వైశ్రవణుండు ప్రజలభరించి రక్షించు శక్తి నియ్యవేయని ప్రార్థించె. బ్రహ్మ వానిని నాలవలోకపాలునిగఁ బ్రతిష్ఠించి ధనేశ్వరునింజేసి పుష్పకవిమానమిచ్చె. వానికి నివాసంబుగఁ దొలుత విశ్వకర్మచే నిర్మాపఁబడి యక్కాలమున విజనంబై యున్న లంకాపురి నిచ్చె.

౨౮౩. వెండియు విశ్రవసు వొక్కనాఁడగ్నిహోత్రముచేయుచుండువేళ సుమాలియను రాక్షసరాజునకుఁ గుమార్తె కైకసియనునది సంతానాభిలాషిణియై యాతని నిష్ఠకుంజెఱుపు సేసె. అంతవిశ్రవసుఁడునీకుబిడ్డల నిచ్చెదఁగాని నాయత్నంబుఁ జెఱచినందుచే నీపిల్లలలోఁ గనిష్ఠుఁడొక్కఁడే ధర్మనిష్ఠుఁడగు. తక్కినవారలు రాక్షసులయ్యెదరు. అని చెప్పె. కైకసికి దశాననుఁడును, కుంభకర్ణుఁడును, శూర్పణఖయు, ధర్మాత్ముఁడగు విభీషణుఁడును బుట్టిరి. ఒక్కనాఁడు వైశ్రవణుఁడు విహరించుచుండఁ గైకసి వానిని దశాననునకుం జూపి యిదె మీయన్నఁజూచితే. వానివిధంబున నీవు పాటుపడి యట్టి యాధిక్యమును బొందుమాయని యాజ్ఞాపించె. అంత దశవదనుఁడు తన యిద్దఱు తమ్ములతోఁగూడి తాపసవృత్తి నవలంబించె. తపంబున నాహుతిగా దశాననుఁడు తన తలల నొక్కొ

క్కటిగఁ దొమ్మిదింటిని వ్రేల్చియు మిగిలిన యొక్క శిరంబు నఱుకనున్న బ్రహ్మ వారలకుఁ బ్రత్యక్షమై వరంబిచ్చెద ననుగుమనియె. దశాననుఁ డమరత్వమును గోరెను. దాని నియ్య శక్యముగాదనిన వాఁడు విహగోరగ సురయక్ష దైత్య దానవ రాక్షసులచేఁ జావకయుండఁగోరె. తదితరుల నరకుఁగొనఁడయ్యె. ఆవరంబిచ్చి వెండియువాఁడు గోరిన రూపములఁదాల్ప శక్తినిచ్చి వాఁడగ్నిలో వ్రేల్చినతలలు మగిడి వానికొసంగె. విభీషణుని వరంబడుగు మనుడు వాఁడు నామనము ధర్మంబున నిశ్చలమై దృఢముగ నిలుచుఁగాకయనిన బ్రహ్మయు నట్లగుఁగాక యని యతఁడడుగకుండినను వానికమరత్వమిచ్చెను. అంతఁగుంభకర్ణుని వరంబడుగుమనిన సరస్వతీదేవి వానివాక్కునావేశించి యనేకసంవత్సరములు నిదురింపఁ గోరెదనని వానిచే నడిగించెను. బ్రహ్మ వాని కట్లు వరంబిచ్చెను. కావున యుద్ధకాండమునఁ జెప్పినట్లు కుంభకర్ణుఁడాశ్చర్యముగ నిదురించె.

కుబేరునోడించి రావణుఁడు పుష్పకమునుగొనుట.

౨౨౨. వైశ్రవణుఁడు లంకయందుఁ జేరఁబో నది విజనంబై యుండెఁగాని యంతకుము న్నందు రాక్షసు లుండిరి. దశాననుఁడు దనమాతామహుఁడగు సుమాలిప్రేరణచే లంకను దనకిమ్మని వైశ్రవణునడిగిన నుదారచిత్తుఁ

డైన యాధనపతి దానిని దమ్మునకిచ్చి తాఁ గైలాసమున కరిగె. దశవదనుఁడు మయుఁడిచ్చిన మందోదరిని భార్యగాఁ గ్రహించి దానవులఁ గాలాంతరమున నింద్రజిత్తను పేరునఁబరఁగిన మేఘనాదుండను పుత్త్రునిం బడసె. రావణుఁడు తన్నుఁ (జంపనోపు) వారికెల్లను బ్రహ్మవరమున నజేయుండనై లోకుల భయము విడిచి తనవరమునకుఁ గారణమగు ధర్మమును ద్యజించి లోకముల భంజింపసాగెను. అంత వాని యగ్రజుండగు వైశ్రవణుండట్లు చేయరాదని వార్త నంపె. దశముఖుఁడు వచ్చినదూతను వధించి కైలాసమునకుఁ జన్ని దండెత్తిపోయి ధనపతి యనుచరులగు యక్షులఁ జెండాడి ధనపతిని ద్వంద్వయుద్ధమునఁ బరాజితుం జేసి ప్రసిద్ధమగు నాతని పుష్పక విమానమును గొనియె. అప్పుష్పకమెక్కి కైలాసంబు వెలువడుచుండ [illegible] పుష్పకము [illegible] [illegible] అంత [illegible] నంది వచ్చి యచ్చో [illegible]. ఈగ [illegible] వేళ [illegible]. అతఁడు గర్వితుండై [illegible] నను [illegible] సింహనాదము [illegible] [illegible] వెక్కి [illegible] గర్భములు [illegible] చేయునని శపించె. అట్లయ్య వాఁడాగిరిని బట్టి మూల

మునుండి యాక్షుఁజూచిన మహాదేవుం డవలీలగాఁ దన కాలి బొట్టనవ్రేల నణఁగఁదొక్కె. వాని బాహువులందుఁ జిక్కిన వాఁ డఱచుచుఁ బడియెట్టకేలకు నీలకంఠునకు విధేయుఁడైన హరుండు వానిని విడిచి వాఁడు రావము చేసెఁ గావున రావణుం డను పేరిచ్చి పంపె.

౨౬౫. ఇట్లు గర్వభంగ మొందియు భయములేక భూమిని జీకాకు పఱచుచు నొక్కనాఁడు హిమవంతంబున కుంజని యం దతిసౌందర్యమున నొప్పు తపోనిష్ఠయగు కన్యకను జూచెను. ఆమె దా విష్ణువున కర్పింపఁబడితి నని మొఱంగించినను వినక దుర్బుద్ధితో దానింబట్టిన నామెబలవంతముగ విడిపించుకొని చితిఁబేర్చి నేను మాతృగర్భమ్మునఁబుట్టక పుడమికిమరలవచ్చి నీకువధంబేఁగూర్చెదనని శపథంబుచేసి చితికగ్గిఁబెట్టి దానిపైమడిసె. కృతయుగంబు నట్లుజరగె. ఆకన్య యే త్రేతాయుగమునజనకుండుపొలము దున్నుచుండ నాఁగటిచాలున సీతయై పుట్టె.

౨౬౬. ఇట్లు రావణుఁడు జయంబులు గొనుచు భూలోకంబు నందలి రాజులనందఱఁ దనతోఁ బోరాడుఁ డటు గాదేని పరాజితులమని యంగీకరింపుఁ డని నిర్బంధించుచుండె. అనేకులు వానికి విధేయులైరి. అయోధ్యాధిపతి యిక్ష్వాకు కుల సంభవుఁ డనరణ్యుండు పోరి రావణునిచే హతుఁడైపడి మహాత్ముఁడగు నిక్ష్వాకు వంశమున

దశరథ నందనుఁడగు రాముఁడను నొక్కండుపుట్టి నీప్రాణంబులఁ గొనునని చెప్పి మృతుండయ్యె. ఇట్లు రావణాసురుఁడు దానే చేసికొన్న దుష్కార్యములచేఁ దన మృతికి వి త్తనము వేసి ఫలముకు దా ననుభవింప వలసి వచ్చెను.

యమ రావణుల యుద్ధము.

౨౮౭. రావణుండొందేని తిరుగువాఁడొక్కచో మునిపుంగవుని నారదునిం గనిన నతం డిట్లనియె. ఓ రావణా, ముందె కష్టనిష్ఠములకుఁ బాల్పడియుండు మానవుల నీవు గాఱింపకుము. యముఁ డెల్లర నిగ్రహించు. నీవు యముని నిగ్రహింపుము. అనినఁ బ్రహృష్టమానసుండై రావణుండు దక్షిణ దిక్కునకుంజని తన్నెదిర్చిన యమభటులఁ దునుముచుఁ జనుచుండ యముండు వరద నొక్క మృత్యుపాశమునఁ గాలదండ ధరుండై వాని మొనకుఁ బోవెను. వానిం జూచి రావణుని పరివారము పరుగెత్తి వాని నొంటరిగ విడిచి చనియె. అట్లయ్యు రావణుఁడు వెనుదీయక సర్వసంహారకుఁడగు కాలునితోఁ బోరెను. ఇట్లేడు సహస్రాహోరాత్రములు పోరి తుదకు యముండు వానిం జంపఁ గాలదండమెత్తిన బ్రహ్మ ప్రత్యక్షమై యముని వారించి ప్రాణభయము లేకుండ నేను రావణునకు వరమిచ్చితి. నావచనముల బొంకు చేయకుము. నీకాలదండమును నేన స్వ

జంచి యెల్లరం జంపు శక్తి దానికే నిచ్చితి. రావణునిపై నది పడిన నమృత మవశ్యము చేయుదును. ఇది స్వభావ సిద్ధముగ రావణుం జంపిన వానికే నిచ్చిన మాట తప్పును. వానిం జంపదేని దానికి శక్తి నిచ్చిన నా మాట తప్పును. కావున లంకేశునిపై నెత్తిన దండమున్ను నిలుపుము. లోకంబుల మేలొకింతయుం గోరుదేని సత్యంబును నిలుపుము. అనిన యముండు చాలించి యదృశ్యుండై యుద్ధమును ముగించె. రావణుండును యముని జయించి యమసదనమునుండి మరలి దైత్యులతో నాగలోకంబునకుం బోయి జయించి వారితో సమాధానము చేసికొని వరుణునిపై దండెత్తిపోయె. వరుణుండత్తఱిం బురంబున లేడు. వాని తనయులు రావణునితోం బోరి యోడిరి. అంతట దనుజుఁడగు రావణుండు వెడలి బలిసద్మముం జేర ద్వారమునం గావలియుండు మహాకాయుం డొక్కరుండు లోనికిం గొనిపోయెను. వికుం బ్రియంబేసి బలితోం బోరుము. అనినం జొచ్చి బలిం గనియె. బలియు నవ్వి రావణుని [illegible] పై నెక్కించుకొని నీకేమి వలయునని యడిగిన నమస్కరించి రావణుండు నన్ను విష్ణువు కట్టిన బాధములనుండి విడిపింపవచ్చితి ననియె. అనిన మఱియు బలి నవ్వి యావల నెల్లప్పుడును దీప్యమాన చక్రమును గొని తెమ్మనియె. రావణుండు దానింబట్టి కదలింప నేరక కొండొకపరి యెత్తంబూని నేలం

బడి నెత్తుటనోఁగె. అంత వానింగని బలి యిట్లనియె. ఇది నా పెద్దలలోఁ జేరిన హిరణ్యకశిపుని కుండలము. విష్ణువు నరసింహుఁడై వాని వధించె. ఇఁక నీవే యోచింపుము. నీచేఁ గదలింపరాని కుండలమును ధరించిన దైత్యుని జయించిన హరిని నీ వెట్లు మార్కొనియెదవు. ద్వారమున నిన్ను జూచినవాఁడు విష్ణువే. హరినారాయణుఁడు లోకరక్షకుఁడు. అనిన విని రావణుఁడు హరిం బోర ద్వారమునకుం బోయెను బ్రహ్మకైన హరి వానిం జంపఁగోరక యదృశ్యుండయ్యె. రావణుఁడు సుఖంబున నేఁగె. ఇట్లనేక సాహస కార్యములు రావణుఁ డొనరించె. వాని మీఁదుం దీరని యెగ్గులనోఁ జనుదెంచు. ముఖ్యముగ నందొక్కఁచో వానికి విరోధమగు సీతకుం గోడయ్యె. వానివినుము. అట నోక సుందరీమణింగని దానిం బొందఁగోరిన నాయబల నన్నుఁ బోనిమ్ము. నే నీయన్నకొడుకునకు భార్యనైన దాని మున్ను యాఁచిననే దానిం బొందెను. అంత నైర్రృతణుని సుతుం డాగి నన్నుఁ గోరిన పడఁతిని జెఱచితి వేని నీవు స్వాతంత్ర్య మడచి సతి వోవంచిచ్చెను. ఆశాపంబు సీత కినుకఁ గలదాయెను.

-:| రావణుఁడు కైలాసిం బెకలింపఁబోవుట. |:-

౧౫౬. రావణుఁడు సురల నెందఱు నోర్చినచుఁజోఁ దన పుత్రుని మేఘనాదుని నోడ్కొని యేఁగెను. అప్పుడు

రాక్షసులకును దేవసైన్యమునకును మహారణంబు ఘోరంబుగఁ జెల్లెను. రాక్షసులు పరాజయంబునందు సమయమువచ్చిన మేఘనాదుఁడు రాక్షసులఁ జేరఁగూర్చి మాయాబలంబున నంధకారము చేఁగప్పి సురల యుక్కడంచిన దైత్యాధిపుఁడగు పులోముఁ డింద్రసుతుని కొనిచనియె. అంత నింద్రుఁడు వెలువడి రావణునిపైఁ గవిసిన మేఘనాదుఁడు వాని మార్కొనియె. ఇంద్రుఁ డతనిదెసఁ దిరిగిన వాఁడదృశ్యుఁడై పోరి సురపతినలయించి మాయాబలంబున వానిం గట్టి లంకకుం జెఱఁగొని పోయె. వేలుపులంత బ్రహ్మను మున్నిడుకొని లంకకువచ్చిరి. పితామహుండు మేఘనాదునకు ఇంద్రజిత్తను పేరొసంగి యింద్రునకు మాఱేమిగోరెదవనిన నతఁడమరత్వం బడిగె. అది చేకూరదు. వేఱొండువరమును గోరుమనిన నింద్రజిత్తిట్లనియె. యుద్ధమునకు మున్ను నేనగ్నిని వేల్చిన నందుండి తేరును గుఱ్ఱంబులును వెడలిన నాయరదంబుపై నేను నిలిచినచో నమరత్వం బుండుఁగాక. హోమంబు ముగింపక కయ్యంబునకుఁ గడంగిన మృతిం బొరయుదుంగాక యని వరంబడిగె. ఇట్లు మేఘనాదుఁడు తనమరణంబునకుఁ దానె విత్తనము నాటుకొనియె. ఇట్లోడి చెఱఁగొనఁబడిన కారణంబున నింద్రుండును గౌతమసతియగు నహల్యపైఁ జేసిన దోషంబునుండి ముక్తుండయ్యె.

౨౮౯. ఇవి మొదలగు కారణములనుండి రామా
యణమందుఁ జెప్పఁబడిన కార్యములు ఫలరూపముగాఁ బరి
ణమించినవి. ఆ గ్రంథమందలి తక్కుంగల కథలను జెప్పెద.

రాముఁడు చారులవలనఁ బౌరవార్తల నాలించుట.

౨౯౦. ఒక్కనాఁడు సాయంసమయమున సంధ్యాది
దేవకార్యములు జరిగినపిమ్మట సీతతో నీప్రియం బెయ్య
ది నేఁ గావించెద నని యడిగిన సీత గంగాతీరమున వసిం
చు ఋషులఁ జూడ నతికుతూహలము గలదని చెప్పె. అంత
రాముఁ డెల్లి యేర్పాటుచేసెద నని రాముఁ డచటనుండి
తన చెలికాండ్రు తమలోఁ దా విస్తారగోష్ఠిగ మాటలాడు
చుండ నచ్చటికరిగె. అందు మాటాడుచు నగరంబుల దే
శంబుల జను లాడుకొనువార్త లేమి? నాతమ్ములంగూర్చి
భార్యనుగూర్చి కైకనుగూర్చి యేమనియెదరు? అనిన భ
ద్రుఁడు జనులు మంచివార్త లనేకము లాడెదరు. రావ
ణుని వధనుగూర్చి యెంతయు ననుకొందురు. అని యను
చుండ భద్రుఁడు చెప్పురీతిని సంశయించి బాగుగఁ బరిశీ
లించి రాముఁ డిట్లనియడిగె. శుభము లేని యశుభము లేని
జనులమాట లన్నింటిని దెలుపుము. వాని నెఱింగి జనుల
కయిష్టములగునవి సవరింపనగు. అనిన జనులు కలిసినచో
వారు మాటిమాటికాడు నప్రియంబులం జెప్పెద. నీచేసి
న సేతుబంధనంబును, రావణవధయు నద్భుతకార్యము

అని పొరపడువారలు రావణునింట నుండిన సీతను నీవు గ్ర హించుట చెల్లదని దూఱెదరు. సీత రావణుని తొడపైనె క్కె. వారు రాముడు స్త్రీప్రియలోలుండని నానా నుడిచె. అట్లయ్యెడు రాజును దనభార్యల చెడునడతల సహిం చవలయు. 'యథాహికురుతే రాజా ప్రజాతమనువర్తతే' అని యందురు. అనిన మిక్కిలి నొచ్చి రఘునందనుం డెల్ల ర వినికిఁ జేయని యడుగ నొక్కరొక్కరు దైన్యము తోఁ బ్రజ లిట్లాడుదు రనిరి.

౩౪౧. రామచంద్రుఁ డంతఁ బ్రణిధుల వీడుకొలిపి తమ్ములఁ బిల్పించి వారిని గౌఁగిలించి కన్నుల నీరునిండ మీరే నా సర్వస్వము. మీరే నా ప్రాణమని పలికి కూరుచుండ నియమించి లోకాపవాదముల వినిపించి యి ట్లనియె. ఏనెట్లు సీతను మన్నింతు నట్లు జనులును దాము నింద్యచరిత్రలగు భార్యల మన్నింపవలసె నను న్యాయ మును వాదించెదరు. ఇది లోకమున సుశీలమునకు భంగ కరముగదా. నేఁబోలి లంకయందు వెనుదీసినదియు సీత యగ్నిప్రవేశముచేసి దోసము లేదని నిరూపించినదియును మీ రెఱుంగుదురు. సీత శుద్ధచరితయు, నిష్కళంకయుని యు నా యంతరాత్మ యెఱుంగు. అట్లయ్యు మానము సుఖమునకంటెఁ బ్రాణమునకంటెను బ్రియతరము.

కావున నాభార్యను విడువవలయును. లక్ష్మణా! సీతను వాల్మీకియాశ్రమమునకుఁ గొనిపొమ్ము. సీత యిప్పటికిఁ బోఁగోరినది. సీత యుండయుండుఁగాక. అనుచు లక్ష్మణుండు మాటాడఁబోయిన సైఁగతోఁ దక్షిణాలనవారించి యేమియుఁజెప్పకుము. నన్నేమనుగకుము. సీతనుగొనిపొమ్ము. అని యాజ్ఞాపించెను. ఇట్లు రామచంద్రుఁడు దాఁ జేసిన త్యాగములలో గొప్పదగు త్యాగముచేసెను.

౨౯౨. రామచంద్రుని కార్యముల మెంచుగఁ గొందఱాక్షేపించి దూఱుదురు. అపనిందలుచేయువారి దుర్బుద్ధికినోడి భార్యను దిగనాడుట తగదని పెక్కండ్రు రామునిపై నిందమోపుదురు. రాముఁడు భార్యను నిర్దోషియని నిరూపించి సంరక్షించుటకుఁగాఁ బడినపాటుల వలన రామునకామెయందుఁగల గాఢానురాగము విశదమగుచున్నది. ఐనను సీతకుఁ దానెట్లు భర్తయో యట్లు ప్రజలకుఁ బ్రభువు. కావునఁ బ్రజాపాలనమునఁ దాను జరపఁదగు ధర్మము ధర్మములన్నింటిలో మొదటిది. ఆధర్మములు భార్యాభర్తల కిరువురకును సమానము. వారు రాజును రాణియు నగుటచే వారు నడుచురీతిని లోకులు ననువర్తింపఁగా లోకమందు సుశీలమునకు వృద్ధియు హానియుఁగలుగు. వారు కూడియుండిరేని వారి

మానమునకుఁ గళంక మేమాత్రమైనను రాకతీరదు. వారినిజూచి స్త్రీలు సన్మార్గమును దప్పుటకెడమిచ్చును. కావున ధర్మమును గాపాడుట శ్రేష్ఠమని చూపుటకు వారు వేఱుగనుండుటకంటె నెక్కుడగు నిదర్శనమును వారేమిచూపఁగలరు? ఇట్లు రామచంద్రుఁడు ధర్మచింత చేసి నిశ్చయించెను. రాముఁడును దానును నొక్కటియై యుండుటంబట్టి సీతయు నట్లె నిశ్చయించెను. రాముఁడు సీతను ద్యాగముచేసెను. అది రామునకుంబోలె సీతకును విషప్రాయమయ్యె సీతయు నొడంబడి తానును రాము నితోసరిగ త్యాగముచేసెను. అదియెట్లనిన. లక్ష్మణుఁడు సీతను వాల్మీకియాశ్రమంబునకుం గొనిపోవఁ దనకిచ్చిన యాజ్ఞను గద్గదస్వరంబున నుడివిన సీత పలికినపలుకులను వినుఁడీ శిష్యులారా! సహజముఁగ దిగ్భ్రమను చెంది దుఃఖముతో మొట్టమొదట కొన్నిమాటలాడెను. తరువాత లక్ష్మణునితో నిట్లనియె. ధర్మాత్ముఁడగు రామున కిట్లనుము. "రాఘవా, సీత సుశీలయనియు, నీయందు నిశ్చలమగు భక్తిగలదియనియు నీహితము సీతయుఁ గోరు నదియనియు నీకుం దెలియును. అపకీర్తికి భయమంది నీ విట్లుచేసితివని నేనును బాగుగ నెఱుఁగుదును. నీవేనాకుఁ బరమశరణ్యుఁడవు. కావున నీకువచ్చు నపవాదమును దూషణయుఁ దొలఁగించుట నాకు ధర్మము. అని లక్ష్మ

ణుఁడు వెడలిపోయినంత మానవులందఱుంబోలె సీత దుఃఖంబునఁ గుందుచు నేలం గూలె.

సీత వాల్మీకియాశ్రమమున నుండుట.

౨౫౩. మునిపుత్త్రిలాయార్తనాదముల విని వాల్మీకి నామెనుగావ రమ్మనిపిలిచిరి. వేగిరముగ మునీశ్వరుఁడువచ్చి మధురవాక్కుల సీత నోదార్చి నాయాశ్రమము నియిల్లుగ భావింపుము. అని పలికి తనతో నుండు తన శిష్యురాండ్రగు యోగినులచెంతకుం గొనిపోయి సీతను స్నేహగౌరవములతోఁ గాపాడుఁడని నియమించెను అచట నివసించి సీత యిద్దఱుకొడుకులంగనియె. వారలకు వాల్మీకి కుశలవు లను పేరు లిడెను. వారును మునిసంఘమున సుగుణోన్నతిఁగాంచి యౌవనమునఁ గ్రాలిరి.

౨౫౪. లక్ష్మణుఁడు తాఁజేసిన దుఃఖకార్యమునకు సంతాపమున మఁగిడి చనుచోఁ దనదుఃఖమును గడుఁగూర్చు సుమంత్రునితోఁ జెప్పిన నాఁ డిట్లనియె. పూర్వమే దుర్వాసుఁడు దశరథునితో రాముఁడుం భార్యను భ్రాతలను విడనాడు ననియె. దశరథుఁడు దానిని రహస్యముగఁ గాపాడుమని నాతో నుడివెను. అదివివరించెదను. ఒక్కనాఁడు దుర్వాస మునిని

దశరథుఁడు దుర్వాసుని నా పుత్త్రులకు రాఁగలఫల
ములఁ దెలుపవేయని యడిగిన నాఋషి తొల్లి దేవాసుర
సంగ్రామమున నసురులు భృగుపత్ని శరణముఁ జొచ్చిననా
మె వారలఁ గాచుచుండె. దానికి విష్ణువు గినిసి చక్రంబున
దాని శిరస్సును దెగవేసెను. అంత భృగువు నీవు మానిసివై
పుట్టి దీర్ఘకాలము పత్నీవియోగము నొందుమని శా
పమిచ్చె. విష్ణువు రావణుని వధించి శాపం బనుభవించెదఁ
నని యా శాపము నుద్దేశించి యనెను. విష్ణువే రాము
డై పుట్టెను. తాను పదునొకండువేలేండ్లు పాలించి సీతవ
లనఁ గాంచిన యిరువురు పుత్త్రులను నయోధ్యకుఁ బట్టము
గట్టును. అని దుర్వాసుఁడు పలికె. అనిన సుమంత్రుని వచ
నములకు మిగుల సంతసించి సౌమిత్రి యయోధ్యఁ జేరి
రాముఁడు దుఃఖసాగరమున మునిఁగియున్నంగని దుఃఖ
ము విడిచి లెమ్ము. రాజధర్మమును జరపుము. అట్లు కా
దేని లోకహితార్థము సీతం ద్యజించితి వది వృథగాదే.
అని బోధించెను.

శత్రుఘ్నుఁడు లవణాసురుం జంపుట.

అటుపై. పిదపఁ గొన్నికాలమునకు శత్రుఘ్నుని మధు
రాజ్యమునకుఁ బట్టము గట్టిరి. ఆ దేశమున లవణుండను
నసుర ప్రజలఁ బీడించుచుండెను. వానితో యుద్ధముచేసి
రాజ్యమాక్రమింప శత్రుఘ్నుఁడు దండుతో వెడలెను.

మార్గమునఁ దనసేనను ముందుపంపి తా వాల్మీకి యాశ్రమంబున వసించెను. వాఁడచటనుండ సీత కిరువురుపుత్త్రులు పుట్టిరి. అందుండి యేడు దినములునడిచి శత్రుఘ్నుఁడు మధునగరమును జేరెను. అపుడు మునివరులు శత్రుఘ్నున కిట్లు హెచ్చరిక చేసిరి. శివుఁడొక్కశూలంబితని తండ్రి కిచ్చె. తండ్రివలన నితండు దానిం బడసె. ఆశూలంబు ప్రయోగించినచో నది చంపకమానదు. అది లేకుండినఁ గాని వానిఁజంప శక్యముకాదు. వానిచేతిలోనది యుండు నందాఁక వానిని జయింప నెవరికి నలవిగాదు. వాఁడాశూలంబునఁ బగతుఱ భస్మముచేయును. అనినవిని ఆహారమునకై ప్రభాతంబున లవణుఁడు పురినుండి వెడలిన శత్రుఘ్నుఁడు వాఁడు పురమునకు మరలఁజేరకమున్న వానినడ్డగించి యుద్ధమునుఁగోరెను. లవణుఁడు తనయాయుధములఁ దేఁగోరెదనన్న శత్రుఘ్నుఁడు వానినప్పుడే పోరుమని నిర్బంధించె. వారిద్దఱు పోరిన శత్రుఘ్నుఁడు పడియు లవణుఁడు నగరమును జొచ్చుటకు మున్నులేచి వానిందాఁకి విష్ణు నిర్మితమగు దివ్యశరంబున వానింజంపె. అంత శత్రుఘ్నుఁడు మధునగరమున నిలిచి చక్కఁగఁ బాలించెను. అట్లు పండ్రెండు వత్సరములు గడచిన నన్నను రామునిం జూచు కుతూహలంబునఁ బ్రయాణమాయెను.

౨౫౬. ఏడుదినంబు లరిగి వాల్మీకియాశ్రమంబును బ్రవేశించె. ఆ మునిశ్రేష్ఠుండు శత్రుఘ్నున కతిథి పూజలు గావించి గారవించెను. నాఁటిరేయి భోజనంబగుడు సంగీతముతోడ రామచరిత్రంబును గానము చేయఁబడియె. శత్రుఘ్నుఁడు పరమానందమున మునిఁగియు సంకోచమున మునిపుంగవు నేమియు నడుగకుండె. మఱునాఁడు తరలి యయోధ్యం జేరి నేనిచ్చో నుండెదనని రాముని బ్రార్థించిన రాముఁ డంగీకరింపక సప్తరాత్రంబులుండి నీ రాజ్యమ్మునకు మగిడి పొమ్మనుఁడు శత్రుఘ్నుఁడు దీనుఁడై యానతికీతి మరలి మధునగరమునకుం బోయెను.

రాముఁ డశ్వమేధయాగమును జేయుట.

౨౫౭. కొంతకాలము పిదప రామచంద్రుఁడు అశ్వమేధయాగము సేయ నిశ్చయించిన నయ్యజ్ఞమునకు ననేకమునులతోడఁ గూడి వాల్మీకివచ్చెను. వారిశిష్యులతో రాజవైఖరి నొప్పియు మునివేషములతో నిద్దఱు కుమారు లుండిరి. ఆకుమారులంగని వాల్మీకి మీరు నేనురచించిన శ్రీరామచంద్రుని చరిత్రమగు రామాయణమును నేనేర్పినవిధమున గానముచేయుఁడు. ధనమున కాశపడకుఁడు. ఎల్లచోటుల దానిని బాడనగు. రాజుకోరిన భయపడక వారిమ్రోలఁ బాడుఁడు. అని నియమించె. అట్లుకుశల

వులు పోయి పాడుచుండిరి. రాముఁడు వారిపాటలు విని దానినంతయు వినఁగోరి మహాసభం జేర్చి యాబాలురఁ బాడమనియె. వార లిరువదిసర్గలఁ బఠించిన నెల్లరుల్లసిల్లిరి. వీరలిద్ద రత్యద్భుతముగ రామునిపోలిక నున్నారు. మునివేషమున నుండుటయే రామునకు వీరికిని భేదము. అని వారొండొరులతోఁ బ్రజ లనుకొనుచుండిరి. రాముఁ డప్పుడు లక్ష్మణా వీరికిఁ బదునెనిమిదివేల సువర్ణంబు లిమ్మనినఁ గుశలవులు మేమువనవాసులము. సువర్ణముతో మేమేమి చేయఁగలము. అనిన నరపతి విస్మయము నొంది యీకావ్యము నెవ్వరు చేసిరని యడిగిన బాలురు వాల్మీకి యీగ్రంథమును జేసెను. అమ్మహర్షి దర్శనమునకు వచ్చితివేని దానినంతయు విననగునని చెప్పిరి.

౨౫౮. ఇట్లు రామాయణకథను వినుచుండఁ బెక్కు-దినములు గడచెను. ఎట్టకేలకుఁ గమనియు తేజోవంతులగు నాగాయకులు వైదేహీపుత్త్రులని రామచంద్రుఁడు విని సీత వనవాసంబున నిష్కళంకయై యుండెనేని నీయనుమతి మెయి వచ్చి బహిరంగముగఁ దన నిష్కల్మషత్వమును గుఱించి శపనచేయునగు నని వాల్మీకమునికిఁ జెప్పిపంపిన నా ఋషి యంగీకరించె. అంత మహాసభ చేరిన వారి నడుమకు వాల్మీకియును, వానివెంట సీతయు వచ్చిరి. సీత [illegible] చం

దమున మాహాత్మ్యమును సొంపును గలిగియుఁ గృశించి దుఃఖాకులనై యుండెను. వాల్మీకి తన తపస్సు నొడ్డి గంభీర వచనంబుల జానకి నిష్కళంక యనియు, గంభీరులగు నీదు కుశలవులు నీకుమారులనియుఁ బ్రమాణమ్ముగఁ బలికిని రాముఁ డిట్లని పల్కెను. నీవచనములు నాకుం బ్రమాణములు. నే వేఱు ప్రమాణమును గోరను. కాని జానకి యీసభయెదుట తాను పరిశుద్ధురాలనని తానే పల్కనేని నెంతయుఁ దనియుదు. అనుఁడు వైకుంఠపు ముద్దుల రాణి పాపినరుల యెదుటఁ దన సుశీలమును గూర్చి ప్రమాణముచేయ నంగీకరించె. బ్రహ్మను ముందిడుకొని దేవతలందఱు నలుదిక్కులనుండి వచ్చిరి. దేవతలను జూచి రాఘవుం డిట్లనియె. "మునిశ్రేష్ఠా! మహాత్ములగు ఋషివాక్యంబుల కల్మషంబులు. కావున నీవచనంబులనే మైథిలి శుద్ధచారిత్ర యని నేనెంతును. కాని యిచ్చటి కెల్లరు సీత మాటయిచ్చునని చూడవచ్చిరి. కావున వారి యెదుటఁ దాను సుశీలయని నిదర్శనముగఁ జూపిన నాకెంతయుఁ బ్రియంబయ్యెడు."

సీతను భూదేవి తోడ్కొనిపోవుట.

౨౭౯. అనిన జనకతనూజ సీత సురనరులు విన నిట్లు పలికెను. ఆపలుకులు మృదువులై విస్ఫుటధ్వనితో

నామహాసభయందు ద్రోఁగె. తనపై నపవాదమును మోపిన వారియెడ నపారమగు కనికరంబునఁ బరితపించుచు నిఁక భూమిపై నుండనొల్ల నను నిశ్చయమును జూపె. * "నేను రామేతరు నెవరిని నామనస్సునం దెన్నఁడును దలంపను. దానసౌశీల్యబలమున వసుంధరాదేవి నా కెడ మిచ్చుఁ గాక. నేను నిత్యము మనోవాక్కాయ కర్మముల రాముని మేలు ప్రార్థించితి. ఆకారణమున వసుంధరాదేవి నా కెడమిచ్చుఁ గాక."

౨౬౭. అని ప్రార్థించిన నేలచీలి భూదేవి దివ్యసింహాసనమునఁ గూరుచుండి వచ్చి చేతులు సాఁచి సీతను జేరువకుఁ దీసికొని తనసింహాసనమునఁ గూర్చుచుండఁ జేసె. బళిరా! ఎంత బాగుగఁ జేసితివి సీతాయని కొనియాడుచు వేలుపులు సీతపైఁ బూలవానఁ గురిసిరి. ఆరత్నఖచిత సింహాసనము పుష్పములతో నిండి భూమిలోనికి దిగెను. ధరణీజాతయగు సీత తాఁ బుట్టినచోటఁ బ్రవేశితమయ్యె.

౨౬౮. సీత యిట్లు పోవుచుండ రామచంద్రుఁడు పలుకకుండెను. పిమ్మట రాముని చెక్కులఁ గన్నీరు దొరఁగి

* రామస్వామిపదాంబుజంబు లెద నారాధింతు నేనేని సదా
రామాప్తిన్ జరియింతు నేనిఁ దగ జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలన్
రాముం దప్పనిదాన నేటయిన యథార్థంబయేని నాతల్లి గదా
భూమీ యీయెడఁ ద్రోవఁ జూపి ననుఁ గొంపోవమ్మ నీలోనికిన్.

పాకె. ప్రసన్నమాగమను కలుగుతఱి సీత విడిచిపోయె. క్షణకం బుడమిపై సీత సుందరాకారము చూచు నయనోత్సవము రానేరదు. ఓదేవీ! నాసీతను నాకిమ్ము. అనుచుం దుష్టుతుదకు నాకు సీతను మరలం గొనితెమ్మా యని కూయుకె. ఆకూయి సీతను జేరదయ్యె. సీత భూమియందలి శబ్దములు విన రాని స్థానమును జేరియుండె. అది యాశబ్దముల కతీతము. శాంతిస్వరూపము. అంత బ్రహ్మ యిట్లనియె. ఓరామా, నీవు సంతాపముఁ బొందఁ దగదు. విష్ణువువలనఁ బుట్టితినని మరల స్మరింపుము. సీత స్వభావముగ సిద్ధ విశుద్ధశీలయనియు నెప్పుడు నీయనుచారిణియనియు నెఱుంగుము. సీతను మరల స్వర్గంబునఁ గూడెదు. అనిన రాముఁడు ప్రాసాదము సేరి సీతకై విలపించుచు రాతిరి పుచ్చె.

౨౬౨. అదిమొదలు మనోవ్యథతో రాముఁడు రాజ్యమును బాలించెను. పునర్వివాహ మొల్లఁడు. కనక విగ్రహ మొకదానిని పగరున నిలిపి నిత్యనైమిత్తిక విధులందు దానిని సీతాస్థానమున నుంచుచుండె.

౨౬౩. రాముఁడు భూమిని విడుచు సమయ మాసన్నమగుడుఁ దనవంశమున ముందు జరగు పనులకు నేర్పాటులుచేసెను. భరతలక్ష్మణ కుమారులను జేరువ నున్న రాజ్యముల నునిచె. ఈయేర్పాటులు చేయుచుండఁ

గాలపురుషుఁడు తాపస రూపమున వచ్చి రామునితో నేకాంతమున సంభాషింప వేఁడి వెండియుఁ దమపలుకు చోనడుము వచ్చు వానిని వధింపవలయునని ప్రార్థించె. అందులకు రాముఁ డొడంబడి లక్ష్మణునిం గావలియుంచె. అంతఁ గాలపురుషుఁడు రామునితో నీవు విష్ణుమూర్తివి. భూలోకమున నీవుండవలసిన కాలము గడచినది. ఇఁక భువినుండిన నుండుము. స్వస్థానమునకు వచ్చిన రమ్ము. అనిన రాముఁడు చిఱునవ్వుతో నేనును దానినే తలంచుచుంటిని. నీవునువచ్చితివి. నా స్వస్థానమున కరుగ నలఁతు ననియె.

లక్ష్మణుఁడు మృతినొందుట.

౨౬౪. ఇట్లు సంభాషించుచుండ దుర్వాసుండు వచ్చి రామునిం జూడవలయు ననిన లక్ష్మణుం డయ్యా, రాజు కార్యాంతరమున నుండు వాఁడు. నిలువవే యని వేఁడిన కోపముతో దుర్వాసుఁడు నీవు క్షణంబున నేగి రామునకు నా రాక నెఱింగింపవేని నిన్ను నీతోఁబుట్టువులను నీవంశమును రాజ్యము నంతయు శపింతు ననియె. సౌమిత్రి తనలో నెల్లర చేటు పాటిల్లుటకంటె నాయొకని చావు మేలనుకొని రాముని కడ కేఁగ మునిరాక నెఱింగించెను. రాముఁడు మునివరునకు సత్కారము చేసియుఁ గాలునకిచ్చినమాటను స్మరించి దుఃఖించెను. పిమ్మట లక్ష్మణుండు రామునిఁగని కాలుని కిచ్చిన మాటను స్మరించి సమా

టను జరపవేయనిన రాముఁడు సభఁగూర్చి వారలకావిష యము నెఱింగించెను. సభలో వసిష్ఠుఁడు రామునకిట్లనియె. మాటనుబొంకు సేయరాదు. ప్రతిజ్ఞ చెడిన ధర్మమునశించు. ధర్మముపోయిన లోకములు నశించు. త్రిలోకముల క్షేమ మునుజూచి లక్ష్మణునెడఁబాటున కోర్చి లోకములరక్షిం పుము. అనిన నందఱు దాని కంగీకరించిరి. అంత రామచం ద్రుఁడు ప్రియతముఁడగు లక్ష్మణునకిట్లనియె. లక్ష్మణా! విరోధముగ నడుపఁ బోలదు. కావున నిన్నుఁ ద్యాగము చేసెదను. సాధువులకుఁ ద్యాగము వధయు నొక్కరూ పయగు. అని శాసించిన లక్ష్మణుండు మరలి యయోధ్య చెంతనుండు సరయువు తీరంబున కరిగి తపంబొనరించి త నువుఁ దొఱంగి దివంబున కేగిన దేవతలు విష్ణువు చతు ర్థాంశంబని పూజించిరి. ఇట్లు లక్ష్మణుఁడు తన నిష్కలంక భక్తికి ఫలముగ శాంతినొందెను. తానెప్పుడు ననుగమిం చు రామునకు స్వాగతంబొసంగ నాస్థానమును రాము న కంటె ముందుగఁజేరి వారి రాకకై వేచియుండెను.

౨౬౭. లక్ష్మణుండు చనిన రామచంద్రుఁడు భర తునకుఁ బట్టముగట్టి లక్ష్మణుని వెంటనంటి పోవఁ దలంచి న భరతుఁడు దానికి సమ్మతింపక కుశలవుల సింహాసనా సీనులంజేయుము. శత్రుఘ్నునకు మనగమనము నెఱింగిం పుము. అనిన వల్లెయని రాముఁడు తనసుతులకు రాజ్య

ము పంచియిచ్చి శత్రుఘ్నుని బిలిపించెను. అయోధ్యాన గరమునను న్న జనులు లోకత్యాగము చేసి గాదిలి రాజుతో నడవులకేనియుఁ జాపున కేనియు ననుగమింప నిశ్చయించి రి. శత్రుఘ్నుండును జీవితకాలమందు బలె మరణంబు నందును భ్రాతలవెంట నరుగ నిశ్చయించి తనసింహాసన మునఁ గుమారు లిద్దఱను నిచి యయోధ్యకు వచ్చెను. అప్పుడు చూడుఁడీ. కోఁతిదండు, భల్లూకానీకములును, గుమిగూడె. సుగ్రీవుఁ డంగదునకు రాజ్యమప్పగించి వచ్చె. విభీషణుండును భక్తుఁడగు హనుమంతుఁడును జాంబవంతుఁడును వచ్చిరి. అంత రాముఁడిట్లనియె. సుగ్రీవుఁ డిచ్చమెయి నాతోరానగును. విభీషణుఁడు హనుమంతుఁడును భూలోకమునందు నందాఁక నిండె యుండవలయును. జాంబవంతుఁడును సహచరులేడుగురును గలియుగాంతమువఱకు భూమి నుండవలయును. మిగత కోఁతులును భల్లూకములును పార్థివశరీరముల నుండు దేవతలను నారవతరించిన కార్యము ముగిసె. కావున నాతో రానగునని రాముఁడు నియమించెను.

రామ నిర్యాణము.

౨౬౬. మఱునాఁడు రేపకడ వారందఱునుదరలిరి. వసిష్ఠుఁడు మహాప్రస్థానికవిధిని యథావిధిగఁ జేసెను. రా

ముఁడు దక్షిణపార్శ్వంబున సీతయై పుట్టిన శ్రీదేవియు సవ్యపార్శ్వమున వసుంధరాదేవియు నుండఁ బురము వెడలినఁ దమ్ము లనుగమించిరి. రామునితోడ నిర్యాణ మొందనిశ్చయించి పౌరమహాసంఘము సుఖముగ నిశ్చింతతో వారి వెంట వెడలెను. అట్లు సరయువును జేరిన బ్రహ్మ సర్వదేవపరివృతుఁడై తోఁచెను. అంత రాముఁడు సరయువు నీరంబులోఁ దిగుచుండ బ్రహ్మస్వాగతంబిడుచు నిట్లనియె. ఓ విష్ణుమూర్తీ! రమ్ము. నీకు భద్రంబగుత. సర్వభూతశరణ్యా! మనసున కగోచరుఁడవు. నీ తొల్లింటిపత్నియగు మాయయే నిన్నెఱుంగు. అన్యులు నిన్నెఱుంగరు. నీవు కోరినరూపమునఁ దేజరిల్లి రమ్ము.

౨౬౮. అనిన రాముఁడు మహాతేజోవిరాజమానుఁడై విష్ణురూపమునఁ దమ్ములతోఁగూడఁ బ్రకాశించిన నెల్లరు నమస్కరించిరి. ఎల్లయెడల మహాశాంతి నిండియుండె. రామచంద్రుఁడు తనచుట్టును బ్రేమకిరణములఁ బఱపుచుఁ జావునకని తనవెంట వచ్చినవారిని కరుణాకటాక్షములఁ గలయఁజూచి బ్రహ్మతో వారలకు స్వర్గంబున సుఖస్థానము లుంచుమని పలికి యిట్లనియె. వీరు నాభక్తులు. నాకు మాన్యులు. నాకై ప్రాణంబులు త్యజించిరి.

౨౬౮. ఇట్లెల్లరు నానందస్థానమును బ్రవేశించిరి.
దియే ధర్మము. రామచంద్రుఁడు మరణమునకు నరుగు
ఁతలఁచి తత్స్నేహమునఁ బ్రాణత్యాగము చేయువార
గ్గలంబగు జీవితములఁ గాంతురు. అతనింబోడి యానంద
మును బొందుదురు.

పరమేశ్వరార్పణమస్తు.

శ్రీ శ్రీ శ్రీ.

మ. కడఁకన్ సంతతమున్ జగత్ప్రభవయోగక్షేమ [సంకల్ప మే!

ర్పడఁ దద్ధారణమూలబంధమగు ధర్మంబున్ విభాగించి చో

ప్పడు వేళన్ బ్రభవంబుఁగూర్ప గురులన్ బ్రహ్మాదిమన్వా [ద్యులం

బోడమం జేసెడు నద్వితీయు సకలాపూర్ణున్ దలంతున్ [మదిన్.

ఉ. శాలి శకంబులెక్కడఁగఁ జంద్రజగంబులు నాగ [ములు సిజా

పాలుఁడు సౌమ్యయందమరఁ బ్రాజ్ఞవిధేయుఁడ వింధ్యచె [ర్యాగో

పాలకనామధేయుఁడ స్వభాషగడించితి బాలబోధకుం

బోలఁగ రామచంద్రుకథ భూవర ధర్మనిదర్శన ప్రథన్.

శ్రీ రామాయణసారము

సంపూర్ణము.